ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, మార్చి 28, 2007

12 వ శా. స. IX స. వాల్యూం -- V నంబరు --3

శక సంవత్సరము - 1929, చైత్రం - 7

**WEDNESDAY, THE 28th MARCH, 2007**

**12 L.A. IX S. VOL-- V No. - 3**

**7 - Chaitra, 1929 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( తొమ్మిదవ సమావేశము ః ఇరవై ఏడవ రోజు )

బుధవారము, మార్చి **28, 2007**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము -1)

3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము - 2)

4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

5. విశేషాధికారాల సమితి నివేదిక సమర్పణ(ఆమోదించబడినది)

6. ప్రభుత్వ బిల్లు

2007, ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ, హిందూ మత సంస్థలు, దేవాదాయాల (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

7. 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. II (2) - గవర్నరు, మంత్రి మండలి

అభ్యర్థన నెం. IV(4) -సాధారణ పరిపాలన, ఎన్నికలు

అభ్యర్థన నెం. XIX(19)-ఇన్ఫర్మేషను, పౌర సంబంధాలు

అభ్యర్థన నెం. III (3) - న్యాయ పరపాలన

అభ్యర్థన నెం. I (1 ) -రాష్ట్ర శాసన మండలి

అభ్యర్థన నెం. IX (9)-విత్తపాలన, ప్రణాళికలు, సర్వేలు, గణాంకాలు (ప్రతిపాదించబడినవి )

8. ప్రకటన ( బిల్స్‌కు ఎమెండ్‌మెంట్స్ తీసుకొనుట గురించి )

9. జీరో అవర్

10. సభా కార్యక్రమము

11. ప్రకటన

సి.పి.ఐ(ఎం)పార్టీ శాసన సభ్యులు శ్రీ ఎం. నరసింహ అరెస్టు మరియు విడుదల గురించి

12. ప్రభుత్వ బిల్లులు

1. 2007, ఆంధ్రప్రదేశ్ అధికార భాషల (సవరణ) బిల్లు (2007/ ఎల్.ఎ.బిల్లు నెం.1 ) (ఆమోంచబడినది)

13. ప్రభుత్వ తీర్మానము

తెలుగు దేశం పార్టీ శాసనసభ్యుల సస్పెన్షన్ గురించి

14. ప్రభుత్వ బిల్లులు(కొనసాగింపు)

1. 2007, ఆంధ్రప్రదేశ్ అధికార భాషల (సవరణ) బిల్లు (2007/ ఎల్.ఎ.బిల్లు నెం.1 )

2. 2007, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు (2007/ ఎల్.ఎ.బిల్లు నెం.2 ) మరియు

3. 2007, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాల (సవరణ) బిల్లు (2007/ ఎల్.ఎ.బిల్లు నెం.3 )

4. 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను ( రెండవ సవరణ) బిల్లు

(2007/ ఎల్.ఎ.బిల్లు నెం.6 )

5. 2007, ఆంధ్రప్రదేశ్ చెరుకు (సరఫరా, కొనుగోలు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు

(2007/ ఎల్.ఎ.బిల్లు నెం.5)

6. 2007, ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయాల (సవరణ) బిల్లు

(2007/ ఎల్.ఎ.బిల్లు నెం.4 ) (ఆమోదించబడినవి)

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

The First Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding the need to place on the Table of the House the Report of Koneru Ranga Rao Committee is disallowed.

The second Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the need to place on the Table of the House the Report of Koneru Ranga Rao Committee is disallowed.

The third Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the alleged non-transparency in the acquisition of private and assigned lands and the allotment of lands to various private companies is disallowed.

The Last Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding the need to constitute Metpally into a Revenue Division is disallowed.

You are all well aware that the issues raised are already listed in the Agenda. There is already 304 listed.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : 304 కోసం అడగటం లేదు సార్. కోనేరు రంగారావు కమిటీ రిపోర్టును టేబుల్ మీద పెట్టమనండి.

శ్రీ చాడ వెంకట రెడ్డి (ఇందుర్తి) : సిఫార్సులు పెట్టడానికి అభ్యంతరం ఏమిటి సార్?

శ్రీ ఎం.ఏ. గఫూర్ (కర్నూలు) : ఈరోజు, రేపే సభ జరిగేది. కాబట్టి ఈరోజు రికమండేషన్స్ పెట్టమనండి. రిపోర్టు ఏదో పెట్టాలి కదా !

మిస్టర్ స్పీకర్ : ఈరోజు ఆల్‌రెడీ అజెండాలో ఉంది.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : మీరు రోజూ అజెండాలో వేస్తున్నారు, కాని చర్చకు రావడం లేదు. కమిటీ రిపోర్టును టేబుల్ మీద పెట్టమనండి.

మిస్టర్ స్పీకర్ : మీరు ఏదయితే 304 అడిగారో, దానికి సంబంధించి, 304 is already there in the Agenda.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : కేవలం రిపోర్టును టేబుల్ మీద పెడతారా, లేదా చెప్పమనండి.

శ్రీ చాడ వెంకట రెడ్డి : ఆల్‌రెడీ మినిస్టర్‌గారు రిపోర్టు ఇచ్చారు. పెట్టడానికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ ఎం.ఏ.గఫూర్ : అది రహస్య డాక్యుమెంట్ కాదు కదా !

శ్రీ నోముల నర్సింహయ్య : పెద్దాయన మనసు కలత చెందుతుంది సార్,రిపోర్టు పెట్టకపోతే.

మిస్టర్ స్పీకర్ : మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ కింద ఇచ్చిన అంశమే 304 కింద ఉంది. It is already listed in the Agenda.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : అవునండీ, నిజమే మేము కాదనడం లేదు....

MR. SPEAKER: You kindly facilitate that your subject comes up for discussion. ఈరోజు తొందరగా క్వశ్చన్ అవర్ అయిపోతే, 304 టేకప్ చేద్దాము. అప్పుడు అన్నీ చర్చకు వస్తాయి. ఆల్‌రెడీ అజెండాలో ఒక ఐటెమ్ పెట్టుకున్నాము. దానికి ముందే మీరు స్టేట్‌మెంట్ కావాలంటే ఎట్లా? ఆల్‌రెడీ 304 నోటీసు ఇచ్చారు కోనేరు రంగారావు కమిటీ రిపోర్టు మీద. కాబట్టి 304 చర్చకు వచ్చినపుడు దానికి సంబంధించి మీరు మాట్లాడే అవకాశం ఉంటుంది.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : ఈరోజు, రేపే సభ జరిగేది. ఎల్లుండి అప్రాప్రియేషన్ బిల్లు ఉంటుంది. కాబట్టి చర్చకు రాదు. కాబట్టి రిపోర్టును ఈ రోజు పెడితే, అందులో ఏముందో మేము చూసి, ప్రజలకు చెప్పాలి కదా ! 304 చర్చకు రావడం లేదు.

మిస్టర్ స్పీకర్ : ఈరోజు క్వశ్చన్ అవర్ తొందరగా కంప్లీట్ చేసుకుంటే, 74, 304 తీసుకుందాము. We will try to take up today.

(ఉభయ కమ్యూనిస్టు పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

శ్రీ నోముల నర్సింహయ్య : ఈ రోజు పెడతారా లేదా చెప్పమనండి. శాసనసభ్యులు ఆ రిపోర్టు గురించి తెలుసుకోవాలా వద్దా?

MR. SPEAKER: You are all senior Members. మీ అందరికీ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అండ్ ప్రొసీజర్స్ గురించి తెలుసు. మీరు 304 నోటీసు ఇచ్చారు. అది ఆల్‌రెడీ అజెండాలో లిస్టు అయింది.

శ్రీ నోముల నర్సింహయ్య : రిపోర్టు పెట్టమనండి. దాన్ని బేస్ చేసుకుని ఆర్గ్యుమెంట్ చేస్తాము. లోపల దాచుకుంటే ఎట్లా? అదేమైనా ప్రయివేటు డాక్యుమెంటా? అది పబ్లిక్ డాక్యుమెంట్. పెద్దాయన మనసు కలత చెందుతుంది.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : మేము ప్రజలకు చెప్పకూడదా?

MR. SPEAKER: When the subject comes for discussion, you can raise all the issues. ఆ సబ్జెక్టు ఈ రోజు అజెండాలో లిస్టు అయింది.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : డిస్కషన్‌కు రాకుండా చేస్తున్నారు.

MR. SPEAKER: You see that it has been on the Agenda for the last three days. మూడు రోజుల నుండి పెండింగులో ఉంటోంది. ఈ రోజు పూర్తి చేద్దాము.

(అంతరాయం)

ఈ రోజు we will try to take up both of these 74 and 304.

శ్రీ చాడ వెంకట రెడ్డి : రిపోర్టు పెడతారా లేదా, గవర్నమెంట్ వైఖరి ఏమిటో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : ఈరోజు అజెండాలో లిస్టు అయింది. షెడ్యూల్ ప్రకారం, 11.30, 12 గంటలకు చర్చ స్టార్ట్ అవుతుంది. ఆ టైమ్ రాకముందే, ఉదయం ఎనిమిదన్నరకే, సభ ఇంకా స్టార్ట్ కాకుండానే రిపోర్టు పెడతారా లేదా అని అడగటం ఏమిటండీ? ఆ అంశం చర్చకు వచ్చినపుడు మీ మీ డిమాండ్స్ ఏమి ఉన్నాయో చెప్పండి.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : ప్రతి రోజు అజెండాలో లిస్టు అవుతోంది. కాని చర్చకు రావడం లేదు.

మిస్టర్ స్పీకర్ : ఈ విధంగా హౌజ్‌ను స్టాల్ చేసుకుంటూ పోతే, ఎట్లా చర్చ జరుగుతుంది? నేను చెప్పాను కదా, after Question Hour, we will take 74 and 304.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : రూల్ 74 అంటే మళ్లీ అటే పోతుంది. చర్చకు రాదు. 304 కింద తీసుకోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : సార్, ఈ రోజు మధ్యాహ్నం తర్వాత కూడా సెషన్ కంటిన్యూ చేసి చర్చకు తీసుకోండి.

శ్రీ నోముల నర్సింహయ్య : ఈవెనింగ్ సెషన్ పెట్టండి.

MR. SPEAKER: After Question Hour during Tea Break I will call you and fix up time - అని చెప్పాను కదా ! I will call you and fix up time. మనం దానికి టైమ్ ఫిక్స్ చేద్దాము.

(ఉభయ వామపక్షాల నుండి అంతరాయం కొనసాగింపు)

శ్రీ నోముల నర్సింహయ్య : ఒక మాట చెప్పమనండి పెడతారా లేదా అని.

మిస్టర్ స్పీకర్ : మీరు టీ బ్రేక్‌లో కలవండి నర్సింహయ్యగారూ. 304ను ఎప్పుడు టేకప్ చేద్దామో మీతో మాట్లాడి, టైమ్ ఫిక్స్ చేసుకుందాము.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, గవర్నమెంట్ దాచివేత, సాచివేత వైఖరి అవలంభిస్తోంది.

MR. SPEAKER: Kindly co-operate. We will take up Question Hour now.

(అంతరాయం)

You kindly meet me during Tea Break. I will take up.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, సమావేశాలు మొదలై 25,26 రోజులైపోయింది. మిమ్మల్ని కలుస్తూనే ఉన్నాము. కలిసి, కలిసి ఇక్కడకు వచ్చాము. మిగిలింది ఒకటే రోజు.

MR. SPEAKER: You kindly meet me during Tea Break. I will fix up time.

శ్రీ నోముల నర్సింహయ్య : ఇప్పుడు ఏదో ఒకటి చెప్పమనండి.

MR. SPEAKER: There are certain practices. ఇప్పుడు మీరు లేవనెత్తిన అంశం ఆల్‌రెడీ 304 కింద అజెండాలో లిస్టు అయింది. ఆ సబ్జెక్టు వచ్చినపుడు మీ డిమాండ్స్ ఏమిటో, గవర్నమెంట్ యాక్షన్ ఏమిటి అనేది చర్చకు వస్తుంది. ఇప్పుడు Impartial గా ముందే చెప్పమంటే ఎట్లా?

శ్రీ నోముల నర్సింహయ్య : ఆ రిపోర్టు కాపీ ఇవ్వమనండి.

MR. SPEAKER: When the subject comes up you can demand. చర్చ స్టార్ట్ అయినపుడు, you can put forward.

(అంతరాయం కొనసాగింపు)

The matter is already listed in the Agenda.

శ్రీ నోముల నర్సింహయ్య : రిపోర్టు కాపీ గురించి అడుగుతున్నాము సార్.

మిస్టర్ స్పీకర్ : ఆల్‌రెడీ ఈ రోజు 304 కింద చర్చకు వస్తున్నప్పుడు, మళ్లీ కాపీ ఎందుకు? When the subject comes for discussion, you take it up then.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఇప్పటికి 26 రోజులయింది. రోజూ అడుగుతూనే ఉన్నాము.

మిస్టర్ స్పీకర్ : మరి రోజూ ఇలా స్టాల్ చేస్తే ఎట్లా వస్తుంది?

శ్రీ నోముల నర్సింహయ్య : మేము చేస్తున్నామా సార్. కావాలని గవర్నమెంట్ చర్చకు రాకుండా చేస్తున్నారు.

MR. SPEAKER: Narasimhaiah garu, during Tea Break you kindly meet me. I will fix up time for 304. Let the Question Hour be completed first. After Question Hour, I will call you and fix up time. మొదట, క్వశ్చన్ అవర్ కానీవ్వండి.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఇంకొక రోజు మాత్రమే మిగిలింది. గవర్నమెంట్ strategic గా ప్లే చేస్తున్నది. ఇప్పటికి 25,26 రోజులు సభ సమావేశమయింది. అయినా రిపోర్టును ఇంతవరకు టేబుల్ మీద పెట్టలేదు. ఇంతకంటే దారుణం మరొకటి ఏముంటుంది సార్? ఇదొక పెద్ద strategy సార్. ఇది అన్యాయం సార్.

ఉ. 8.40

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఈ విషయం గత 10 రోజుల క్రితం శాసన సభలో చర్చకు వచ్చినపుడు మీరు చెప్పారు. వారితో మాట్లాడతామన్నారు. వారి కోరిక మేరకు ప్రభుత్వం ఇష్టం మేరకు మీరు 304లో చేర్చారు. ఈనాడు అజెండాలో లిస్టు అయింది. అందరితో మాట్లాడి ఈ రోజు టేకప్ చేయండి. ప్రభుత్వం జవాబిస్తుంది. దీని మీద ఒకసారి కమిటీని నియమించినపుడు రికమెండేషన్సు తర్వాత ప్రభుత్వం చాలా కార్యక్రమం చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఫైనల్‌గా తీసుకున్న నిర్ణయాలు ఎలాగూ అందరికీ తెలుస్తాయి. ఇదేమీ సీక్రెట్ డాక్యుమెంటు కాదు. వాళ్ల వద్ద కూడా రికమెండేషన్సు కాపీ ఉంది. దీనిని వివాదం చేయాల్సిన అవసరం లేదు. ఈ రోజు 304 టేకప్ చేస్తే ప్రభుత్వం అవసరమైన సమాచారం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. అవసరమైన విషయాలు వారి ముందు పెట్టడానికి అభ్యంతరం లేదు. మీరు నిర్ణయం తీసుకోండి. ఆ నిర్ణయం ప్రకారం ప్రభుత్వం ముందుకు వస్తుంది.

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్య గారూ, అడ్జర్నుమెంటు మోషన్సు ఇచ్చారు. దయచేసి వినండి. ఈ సబ్జెక్టు ఆల్‌రెడీ అజెండాలో ఉన్న సబ్జెక్టు మీద ఇచ్చారు. మినిస్టరు గారు fix up time xxx xxx మాట్లాడదామన్నారు. ఈ 304 ఎప్పుడు చేయాలనేది, హౌసు ముందు ఉంది. నేను after qn hr xx

శ్రీ నోముల నర్సింహయ్య : అమలు చేస్తారా? అసలు రిపోర్టు బయట పెట్టమనండి.

MR. SPEAKER: During Tea Break I will call you and fix up time.

శ్రీ నోముల నర్సింహయ్య : ఇన్ని రోజుల నుంచి నానుస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, తమ ద్వారా నర్సింహయ్య గారు, వెంకట రెడ్డి గారు, ఇతర మిత్రులను కోరేది, జనరల్‌గా ఇటువంటి సమస్యల మీద ప్రత్యేకంగా స్టడీ నిమిత్తం ఒక కమిటీని నియమిస్తారు. ఆ కమిటీ రిపోర్టు ఇచ్చేక గవర్నమెంటు స్క్రూటినైజ్ చేసి, కొన్నిటి మీద యాక్షను తీసుకోవచ్చు, కొన్నిటి మీద యాక్షను లేకుండా ఉంటుంది. నివేదిక రంగారావు గారి కమిటీది. అది గవర్నమెంటు స్క్రూటినీలో ఉంది. స్క్రూటినీ

చేశాక రిపోర్టు కంటెంట్ కూడా కలిపి మీకు తెలియజేయడానికి అభ్యంతరం లేదు. ఎటు తిరిగీ మిత్రులు చెప్పినట్లు మీ వద్ద కాపీలు ఉన్నాయి. దానికీ, దీనికీ తేడా ఏమీ లేదు. ఫైనల్‌గా టేబుల్ మీద పెట్టడానికి కొంత ప్రీ రిక్విజషను ఉంటుంది. గవర్నమెంటు స్క్రుటినైజ్ చేసి, దాని మీద కొన్ని యాక్షన్సు తీసుకున్నాక తర్వాత it can be placed on the Table of the House. ఇది టెక్నికాలిటీ తప్ప భేషజానికి గాని పోవడం కాదు. ఈవేళ ఒక గంట ఆలస్యం అయితే మాకు కలిసి వచ్చేదేం లేదు. టెక్నికాలిటీ ఒక్కటే. గవర్నమెంటు యాక్షను తీసుకున్నాక it will be placed on the table of the House.

శ్రీ నోముల నర్సింహయ్య : మీరు పెద్ద మనుష్యులు. అట్లా ఎట్లా చెబుతారు?

శ్రీ చాడా వెంకట రెడ్డి : రిపోర్టు పెట్టేక ఏమైనా చేయవచ్చు.

( అంతరాయం)

MR. SPEAKER: The matter is very clear - అని మినిస్టరు గారు చెప్పారు. ఈ రోజు I will take 304. In that your opinion or demand whatever you want can be put forward.

శ్రీ నోముల నర్సింహయ్య : రిపోర్టు కాపీ అడుగుతున్నాము.

MR. SPEAKER: Even the Report aspect can be mentioned. ఇంకా వేరే ఇష్యూస్, మీరు అడిగినవి లిస్ట్ అయి ఉన్నాయి. We will try to take up.

శ్రీ నోముల నర్సింహయ్య : రిపోర్టు కాపీ టేబిల్ మీద పెట్టడానికి అభ్యంతరం ఏమిటి? 27 రోజులైంది.

మిస్టర్ స్పీకర్ : ఆ సబ్జెక్టు వచ్చినపుడు, you may put forward your demand.

శ్రీ నోముల నర్సింహయ్య : కావాలని డ్రాగాన్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : మీరు 304 వచ్చినపుడు you express your opinion. ఈ రోజుకే ఉంది. kindly co-operate. మొదట క్వశ్చనవర్ పూర్తి కానివ్వండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## వివిధ ప్రాజెక్టులకు చేసిన చెల్లింపులు

ప్రశ్న నెం . 191(6807)

సర్వశ్రీ జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్), కె. నగేష్ (ఆలేరు), ఇ. రాజేందర్ (కమలాపూర్), ఎం. పద్మాదేవేందర్ రెడ్డి (రామాయంపేట), టి. పద్మా రావు (సికింద్రాబాద్), ఎస్. రామలింగా రెడ్డి (దొమ్మాట) – గౌరవనీయులైన భారీ మధ్యతరహా సాగు నీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) జల యజ్ఞం ద్వారా భారీ, మధ్య తరహా, సాగు నీటి ప్రాజెక్టుల కింద అభివృద్ధి పరచాలని ప్రతిపాదించిన సాగు విస్తీర్ణం, బిల్లు చెల్లింపులో తీవ్ర వ్యత్యాసం వున్న మాట వాస్తవమేనా; తెలంగాణ, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ప్రాజెక్టు వారి చెల్లింపుల వివరాలు, సాగు నీరు కోసం అభివృద్ధి చేసిన ప్రాంతం ఎంత?

ఆ) జల యజ్ఞాన్ని పర్యవేక్షించడానికి వివిధ స్థాయిలలో అధికార వర్గం రెగ్యులర్ సమీక్షలను నిర్వహిస్తున్నదా?

ఇ) అయితే, ఈ విషయంలో సాధించిన ఫలితాలేమిటి?

**భారీ, మధ్య తరహా సాగు నీటి శాఖ మంత్రి ( శ్రీ పి. లక్ష్మయ్య):**

అ) లేదండీ. 2004-05 నుండి 7-3-2007 వరకు రూ. 14,485.16 కోట్ల వ్యయాన్ని ఖర్చు చేయడమైంది. ఈ మొత్తంలో, ఎల్.ఓ.సి విడుదల చేసిన రూ. 8720.47 కోట్లకుగానూ ఈ సంవత్సరంలో రూ. 7085.54 కోట్లు కూడా కలిసి ఉన్నది.

రాష్ట్రంలోని తెలంగాణా, ఇతర ప్రాంతాలలోని 11,51,327 ఎకరాలకు సాగు నీటి సామర్థ్యం కల్పించడమయింది.

ఆ) అవునండీ.

ఇ) భూ సేకరణ, అటవీ, రీసెటిల్మెంటు, పునరావాసం మున్నగు వాటికి సంబంధించిన అంశాలను పరిష్కరించే విషయంలో సమీక్షా సమావేశాలు ఉపయుక్తంగా ఉన్నాయి.

ఉప ప్రశ్నలు వేస్తే సూటిగా వేయండి. వివరణతో కాకుండా నేరుగా ప్రశ్నలు వేస్తే, సమాధానాలు వచ్చే అవకాశం ఉంటుంది.

డా. జి. విజయ రామారావు : స్పీకర్ సార్, మంత్రి గారి సమాధానంలో 'ఎ' కు సమాధానం లేదు అన్నారు. అంటే దేనికి లేదు? ఈ ప్రాజెక్టుల కింద ఈ మధ్య కాలంలో రూ.14,485 కోట్లు ఖర్చు చేసిన తర్వాత విస్తీర్ణం ఏ పాటికి అయింది? ఖర్చుకు, అభివృద్ధికి తేడా ఉందా అంటే లేదన్నారు. నిజానికి ఎంత విస్తీర్ణం అయిందన్నది నమ్మశక్యంగా లేదు. 11,51,327 ఎకరాల సాగునీటి ప్రాంతం డెవలప్ అయినట్లు

చెబుతున్నారు. అందులో తెలంగాణా ఇతర ప్రాంతాలను కలిపి చెబుతున్నారు. తెలంగాణా ప్రాంతానికి కేవలం ఎ.ఎం.ఆర్. ప్రాజెక్టు కింద 50 వేల ఎకరాలకు తప్ప, తెలంగాణాలో ఏ జిల్లాలోనూ కూడా కొత్తగా జలయజ్ఞం ద్వారా సాగునీరు వచ్చే విస్తీర్ణం ఎక్కడా లేదు. కాని 11 లక్షల చిల్లర ఎకరాలు చూపిస్తూ తెలంగాణాలో బాగానే చేశామని చెబుతున్నారు. జలయజ్ఞం కింద 2 సంవత్సరాలలో పూర్తి చేయగలిగిన ప్రాజెక్టు. 5 సంవత్సరాలలో పూర్తి చేయగలిగిన ప్రాజెక్టు. 2 సంవత్సరాలలో భారీ ప్రాజెక్టుల కింద 8, తర్వాత 3 కొత్తగా చేర్చారు. మీడియం ఇరిగేషన్ కింద 6, అన్నీ కలిపి 23 లక్షల ఎకరాలకు సాగునీటి వసతి కలగాలి. మరి 2 సంవత్సరాలు అయిపోయింది. ఇది 3వ సంవత్సరం. తెలంగాణా ప్రాంతంలో దేవాదుల, అలీసాగర్, గుత్ప ఉన్నాయి. వీటిలో దేవాదుల కింద ఒక లక్ష ఎకరాలు ఉన్నా . నిజామాబాదు జిల్లాలో కొత్తగా సాగునీటి కిందకు వచ్చే విస్తీర్ణం ఒక్క ఎకరం కూడా లేదు. మొత్తం తెలంగాణాలో, మంత్రి గారు సమాధానం చెబుతూ మొత్తం, రూ.14 వేల కోట్ల కేటాయింపులో దాదాపు రూ.9 వేల కోట్లు వ్యయం చేసినట్లు చెబుతున్నారు. ఖర్చు అయింది చెబుతున్నారు. రూ.9 వేల కోట్లు ఖర్చు చెబుతూ, రాష్ట్రవ్యాప్తంగా రూ.14 వేల కోట్లు ఖర్చు చేశామంటున్నారు. తెలంగాణా ప్రాంతంలో 2 సంవత్సరాల కాలంలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు 3 సంవత్సరాలు అయినా ఇప్పటి వరకూ పూర్తి కాలేదు. తర్వాత 5 సంవత్సరాలకు సంబంధించిన ప్రాజెక్టు. 3వ సంవత్సరం నడుస్తోంది. మిగిలింది 2 సంవత్సరాలు. ఇందులో తెలంగాణాకు సంబంధించి ఎస్ఆర్ఎస్పి సెకండ్ స్టేజ్, ఫ్లడ్‌ఫ్లో కెనాల్, ఎల్లంపల్లి, ప్రాణహిత– చేవెళ్లలలో ఎల్లంపల్లి సెకండ్ స్టేజ్‌లో ఇంతవరకూ భూ సేకరణ జరగలేదు. దానికి ఎస్ఆర్ఎస్పి మెయిన్ కెనాల్ తవ్వితే నీరు ఎక్కడ నుంచి రావాలి? మహరాష్ట్రలో బాబ్లీ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఎస్ఆర్ఎస్పి పూర్తిగా ఎండిపోయే ప్రమాదం రాబోతున్న తరుణంలో ఎస్ఆర్ఎస్పి సెకండ్ స్టేజ్‌కి నీరు ఎక్కడ నుంచి రావాలి?

ఉ. 8 . 50

మీరు ఎల్లంపల్లి పూర్తిచేయరు . అట్లాగే ప్రాణహిత చేవెళ్లకు గత సంవత్సరం లోనే, ఈ సంవత్సరంలో కానీ బడ్జెట్ కేటాయింపులు లేవు . పని కూడా పూర్తి కాలేదు . మిగిలింది రెండు సంవత్సరాలే . ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు మీరు పూర్తిచేయకుండా ఎస్ఆర్ఎస్పి సెకండ్ స్టేజ్ కు నీళ్లు ఎక్కడనుండి తెస్తారు ? ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఎక్కడిది ? ఎల్లంపల్లి పూర్తిచేయకుండా , దాని క్రింద జలాశయాలు నిర్మాణం పూర్తిచేయకుండా సాగునీటిని ఎట్లా ఇస్తారు ? ప్రాజెక్టులనింటికీ ప్రధానమైనది గుండెకాయ వంటిది ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును మీరు చేపట్టక ఈ ప్రాజెక్టుల మీద విపరీతంగా ఖర్చులు పెడుతూ, కాంట్రాక్టర్లకు టెండర్ల రూపంగా వేల కోట్లు చెల్లింపు చేస్తూ, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టకుండా తెలంగాణా ప్రాంతంలో ఈ ప్రాజెక్టులకు మీరు వరదనీరు ఇవ్వగలుగుతారా ? నికరజలాలు ఇస్తారా ? ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో వేల కోట్లు ఖర్చుచేసినప్పటికే ఇంకా రెండు సంవత్సరాలతో ఏమవుతుంది ? మిగతా రెండు సంవత్సరాలలో ఇంకా 5, 6 వేల కోట్లు ఖర్చుచేస్తామని చెబుతున్నారు . 5 సంవత్సరాలలో ఈ ప్రాజెక్టులకు నీళ్లు తెచ్చే అవకాశం లేదు . నెట్టెంపాడు, బీమా, కల్వకుర్తి అక్కడ కూడా ఏమిజరిగింది ? అక్కడ కూడా 90 రోజులు, 30 రోజులు వరదనీటి పంపిణీ జలాల గొడవ అట్లాగే ఉంది . నెట్టెంపాడు జలాశయం నిర్మాణం కాలేదు . పిల్లకాలువల నిర్మాణం పూర్తికాలేదు . పోతిరెడ్డిపాడుకు సంబంధించిన ప్రాజెక్టు పనులు అయితే అతివేగవంతంగా జలాశయాల నిర్మాణాలు, కాలువల నిర్మాణాలు జరుగుతుంటే, తెలంగాణా ప్రాంతంలో పని జరగడంలేదు . ప్రధానంగా ఎల్లంపల్లి, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టకుండా తెలంగాణా ప్రాంతానికి ఎస్ఆర్ఎస్పి సెకండ్ స్టేజ్ ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు ఇతర ప్రాజెక్టులకు నీళ్లు ఎక్కడనుండి తెస్తారు ? ఇది కేవలం ప్రాజెక్టుల

పేరుమీద పంపిణీ చేయడమేనా ? నీరు ఇచ్చే అవకాశం ఈ 5 సంవత్సరాలలో ఉంటుందా లేదా చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ పి. లక్ష్మయ్య : అధ్యక్షా, నా సమాధానాన్ని గౌరవసభ్యులు తప్పుపట్టారు . లేదండీ అని ' ఎ ' ప్రశ్నకు సమసాధానం చెప్పాను .

( ప్రతిపక్షాల నుండి సూటిగా చెప్పండి అని ఒక గౌరవసభ్యుడు అన్నారు )

సూటిగానే చెబుతున్నాను . కాకపోతే మీరు ఈ పక్కన ఉన్నారు . సూటిగా వచ్చినట్లు కనిపంచడంలేదు వారికి . ప్రశ్న ప్రతిపాదించిన సాగువిస్తీర్ణం, బిల్లు చెల్లింపులలో తీవ్ర వ్యత్యాసం ఉన్నమాట వాస్తవమేనా ? అంటే లేదండీ అని సమాధానం . ప్రాజెక్టులకు ప్రాతిపాదించిన సాగు విస్తీర్ణానికి , ప్రతిపాదిత ప్రాజెక్టు పూర్తయితే తప్ప ఈ సమాధానం అవునండీ అని రాదు .

( టిఆర్ఎస్ గౌరవసభ్యుల నుండి 'కాదు ' అని అనడం జరిగింది )

అందుకే చాలా సంతోషంగా వున్నారు . కాదు అని అంటూ, ఒకవైపు తెలంగాణా అంశం మీద మాట్లాడుతూ, తెలంగాణా ప్రాజెక్టులకు ఎక్కువ నీళ్లు కావాలని కొట్లాడుతూ, తెలంగాణా ప్రాజెక్టుల మీద ఎక్కువఖర్చు పెట్టాలని చెబుతూ, కాదండీ అని సభలో చాలా సంతోషం గా వారు మాట్లాడుతుంటే దాని మీద ఎంత నమ్మకం గాని, పనిచేయాలనే ఆతృతగానీ బయటపడుతుంది . గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణా ప్రాజెక్టులకు పెద్దపీట వేశారనే మాట చాలా స్పష్టంగా అయే ఖర్చులో , ప్రతిపాదిత ప్రాజెక్టు నమోదు అయింది అనే విషయం చాలా స్పష్టంగా చెప్పగలుగుతున్నాను . రాజకీయాల కోసం ఉపయోగించుకునేది కాకుండా మానవీయ కోణంలో , వెనుకబడిన ప్రాంతం, సాగునీటి అవసారాలు త్రాగునీటి అవసరాలు దుర్భిక్ష ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని చేపడుతున్న జలయజ్ఞం అని ఈ సభద్వారా గుర్తుచేస్తున్నాను . తెలంగాణా ప్రాజెక్టులలో నీళ్లు ఎక్కడ ఇచ్చారు అని చెబుతున్నారు . ఈ మూడు సంవత్సరాలలో 2004-05 లో ఆంధ్రప్రాంతంలో 54436 ఎకరాలకు సాగునీటి వసతి కల్పించబడింది . 2005-06 లో 42850 ఎకరాలు, 2006 -07 లో 244950 ఎకరాలకు సాగునీటి అవసరాలు కల్పించే దిశలో ప్రభుత్వం ఆయకట్టులకు నీరు అందించేవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసింది . తెలంగాణా ప్రాంతంలో 2004-05 లో 99926 ఎకరాలు, 2005-06 లో 82775, 2006-07 లో 221000 ఎకరాలకు నీటివసతి ఇచ్చింది . రాయలసీమ రీజియన్‌లో 2004-05 లో 83524 ఎకరాలు, 2005-06 లో 94866 ఎకరాలకు, 2006-07 లో 227000 ఎకరాలకు సాగునీటి అవసరాలు కల్పించే దిశగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసింది . నీటి విడుదల చేయడం జరిగిందనే విషయం సంబంధిత ప్రాజెక్టులకు అనుగుణంగా, నీటి లభ్యతకు అనుగుంగా నీటిసరఫరా చేయబడింది .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ (మేడ్చల్) : స్పీకర్ సర్, ప్రశ్న చాలా స్పెసిఫిక్‌గా ఎక్స్‌పెండిచర్ ఎంత అయింది ? సాగులోకి ఎన్ని ఎకరాలు తెస్తున్నాము అనేది ప్రశ్న . కాస్ట్ బెనిఫిట్ రేషియో మనం చూసుకుంటాము కనుక మీరు పెట్టిన డబ్బులు, వచ్చిన బెనిఫిట్ ఏమిటి అనేది, రెండు సంవత్సరాలలోపల కంప్లీట్ చేస్తామని మీరు చెప్పారు . ఒక అయిదు సంవత్సరాల ప్రాజెక్టులు చెప్పారు . ఆ విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆ ప్రకారంగా పోతున్నామని మొదటినుండీ చెబుతూ వస్తున్నారు . మీరు వచ్చి ఇప్పటికి మూడు సంవత్సరాలు పూర్తయింది . మీ జవాబుకు బ్రేకప్

ఇవ్వాల్సిన అవసరం ఉంది . ఏ ప్రాజెక్టు క్రింద ఎక్స్‌పెండిచర్ ఎంత ? ఎంత ఆయకట్టు డెవలప్ అయింది అనేవిధంగా ఇవ్వకుండా చెబుతున్నారు, తెలంగాణా ప్రాంతంలో , కోస్టల్, రాయలసీమ ప్రాంతాలలో 99 వేలు, 82 వేలు, 2 లక్షల 40 వేలు అని చెబుతున్నారు . నేను మంత్రిగారిని అడగదలచుకుంది ఏ ప్రాజెక్టు క్రింద ఎన్ని ఎకరాలు డెవలప్ చేశారు ? మీరు ఇప్పుడు మెన్షన్ చేసినట్లు మనకు ఈ ప్రాంతం మొత్తం మీద ఆ రోజు మేము ప్రభుత్వంలో ఉన్నపుడు చేసిన ఎఎంఆర్ ప్రాజెక్టు క్రింద కొంత ఆయకట్టు డెవలప్ అయింది . గుల్బా అలీసాగర్ అప్పుడు ప్రారంభం చేసినా ఇంతవరకు ఒక్కచుక్క నీళ్లు కూడా రాలేదు . తమరి జిల్లా, తమకు తెలియంది కాదు . అదేవిధంగా దేవాదుల అప్పుడు స్టార్ట్ చేసినా ఆ పనులు ఇంకా కంప్లీట్ కాలేదు . కొత్తగా దేనిమీద ఖర్చుపెట్టారు అని అడిగితే మొత్తం మనకు వచ్చే ఫ్లడ్‌ఫ్లో కెనాల్, ఎస్ఆర్ఎస్పి సెకండ్ స్టేజ్ వీటికి నీళ్లు ఎక్కడనుండి ఇస్తారు ? చెప్పాలని రిక్వెస్ట్ చేస్తున్నాను . నీళ్లు లేని ప్రాజెక్టులకు అక్కడ వున్న పరిస్థితులకు అనుగుణంగా ఖర్చుచేస్తున్నారు . నీళ్లు రావడానికి కావలసిన ప్రాణహిత వస్తే తప్ప ఇక్కడ నీళ్లు రావండీ . నీళ్లు లేనపుడు ఎన్ని కాల్వలు త్రవ్వినా లాభం లేదని చెప్పాము . బాబ్లీ దగ్గర పైన ప్రాజెక్టు కట్టిన తరువాత , ఈ ప్రాంతంలో మేము 11 లక్షలు ఇస్తున్నాము, 12 లక్షలు ఇస్తున్నాము అని చెప్పి మోసం చేయడం కాకపోతే ఏమవుతుందో ఒకసారి చెప్పాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను . మీరు దయచేసి ఆ వివరాలు ఇవ్వండి . ప్రాజెక్టువారీగా మీరు పెట్టిన ఖర్చు ఎంత ? ప్రాజెక్టు వారీగా మీరు ఈ మూడు సంవత్సరాలలో ఎంత ఆయకట్టు డెవలప్ చేశారు స్పష్టంగా తెలియజేయాలి . ఆ విషయం సభకు తెలియజేయాలి . ఎందుకంటే మీరు స్ట్రెయిట్‌గా అడగమని అంటున్నారు . స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను . ఇందులో రాజకీయం లేదు . సమాచారం సభ ముందు పెట్టండి . ఎంత ఖర్చు పెట్టారు ? ఎంత ఆయకట్టు డెవలప్ అయింది ? మీరు చెప్పిన విధంగా రెండు సంవత్సరాల కాలంలో చేస్తామన్న ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి ? అయిదు సంవత్సరాల కాలంలో చేస్తామన్న ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి ? తెలంగాణాలో నీళ్లు రావడానికి గోదావరిపైన రెండే రెండు ప్రాజెక్టులు జరుగుతున్నాయి . ఎల్లంపల్లికి కాలువలు లేవు.. ఉన్న ఎన్‌టిపిసికి నీళ్లు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు . క్రింద వున్న దేవాదుల పరిస్థితి వాళ్లు చెబుతూనే వున్నారు . 24 టిఎంసికి పనులు చేసుకుంటూ ప్రతి ఎకరాలని నీళ్లు ఇస్తామని అంటే, పైన వన్న బాబ్లీ ఆ 11 ప్రాజెక్టులు వచ్చిన తరువాత ఎస్ఆర్ఎస్పిలో వున్న ఆ 60 టిఎంసి తగ్గిపోయిన తరువాత ఉన్నదంతా ఎడారే అవుతుంది తప్ప, కొత్తగా మీకు పైసలు మిగిలిపోయి, మొత్తం అప్పులు మిగిలిపోతాయి తప్ప ఒక్క ఎకరం కూడా రాదు . దీనిపై స్పష్టమైన సమాధాం చెప్పాలి . వూరికే నువ్వు సిగుమూగడం కాదు లక్ష్మయ్యగారూ, కరక్టు చెప్పండి . దయచేసి చెప్పండి . ఏమిటి మరి ? మాట్లాడితే వూగుడు తప్ప దీనికి కరక్టు జవాబు చెప్పకపోతే ఎట్లా ?

ఉ.9.00

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను తమరి ద్వారా మంత్రి గారిని, వారు ఇచ్చిన రికార్డులను ఆధారంగా చేసుకుని స్పెసిఫిక్‌గా అడుగుతాను. 2004-05 నుంచి 7-3-2007 వరకూ రు.14000 కోట్లు ఖర్చు పెట్టామని అంటున్నారు. 2004-05లో సుమారు రు.8000 కోట్లు, 2005-06లో రు.12000 కోట్లు పై చిలుకు అంటే, 2 సంవత్సరాలలో మొత్తం రు.20,000 కోట్లు ఖర్చు పెట్టామని అంటున్నారు. మీరు ఇంత వరకూ ఖర్చు చేసినట్లుగా చెబుతున్న రు.14000 కోట్లలో సగమైనా విస్తీర్ణం అక్కడ వాస్తవంగా వుందా లేదా అనేది చెప్పండి. మీరు కాగితాల మీద ఇచ్చిన రికార్డును చూస్తే, 11000 ఎకరాల పై చిలుకు సాగులోకి

తెచ్చినట్లుగా చెబుతున్నారు. కాని భూమి దగ్గరకు వెళ్లి చూసినట్లయితే, మీరు ఆ ప్రాజక్ట్‌కు నీరు ఇచ్చిన మాట వాస్తవం, ఇచ్చిన వారంలో ఆపిన మాటా వాస్తవం, భూమి వెంటనే ఎండిపోయిన మాటా నిజమే.

అందుకని, మీ ఖర్చు కరెక్ట్‌గా లేకుంటే, మీ సేద్యం కరెక్ట్‌గా వుండదు. ఒకే ఒక ఉదాహరణ చెబుతాను. నల్గొండ జిల్లాకు సంబంధించి రు.1100 కోట్లు పై చిలుకు కేటాయిస్తే, ఖర్చయింది రు.400 కోట్లు మాత్రమే. మిగతా మొత్తం ఖర్చు కాలేదు. అందుకని ఈ ప్రాజక్ట్ సక్రమంగా జరగడం లేదని చెబుతున్నాను. దీనికి సంబంధించినంత వరకూ మీరు ఇచ్చిన లెక్కలతో మీ అఫీషియల్స్ కరెక్ట్ చేసుకోరు., ఒప్పుకోరు. వారు కరెక్ట్ చేసుకోవాలంటే, మీరు క్యాటగారికల్‌గా వెంటపడాల్సి వుంటుంది. అలొకేషన్ ఎంత, ఖర్చు ఎంత అనే వివరాలను స్పష్టంగా మంత్రిగారి జవాబులో చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు దేవేందర్ గౌడ్‌గారు ప్రాజక్ట్‌వైజ్ ఎక్స్‌పెండిచర్, ఆయకట్టు వివరాలను గురించి అడిగారు. I have this paper with me and if the Hon'ble Members do require it, I am ready to circulate among them.

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి (అద్దంకి ): మీరుచదివి వినిపించండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నన్ను చదవమంటే చదువుతాను. ఎందుకు తొందరపడతారు ? వంశధార ప్రాజక్ట్ - ఫేజ్ 1, 2 లలో కలిపి, 2004-05 లో 10000 ఎకరాలు, 2005-06లో 10000 ఎకరాలు, 2006-07లో 10000 ఎకరాలు, సోమశిల ప్రాజక్ట్‌లో 2004-05లో 4500 ఎకరాలు, 2006-07లో 25000 ఎకరాలు, చాగలనాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్ట్ క్రింద 2004-05 లో 8300 ఎకరాలు, తెలుగు గంగ పథకంలో నెల్లూరు జిల్లాకు 2004-05లో 1337 ఎకరాలు, 2006-07లో 70000 ఎకరాలు, తారకరామ కృష్ణవేణి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్ట్ క్రింద 6130 ఎకరాలకు నీరు అందించడం జరిగింది.

మైనర్ ఇరిగేషన్‌లో ఎర్ర కాలువ క్రింద 2004-05లో 9500 ఎకరాలు, 2005-06లో 1000 ఎకరాలు, మద్దువలస ప్రాజక్ట్ క్రింద 2004-05లో 2200 ఎకరాలు, పెద్దేరులో 2006-07లో 10000 ఎకరాలు, కొవ్వాడ కాలువ క్రింద 2004-05లో 2000 ఎకరాలు, 2005-06లో 6000 ఎకరాలు, జంఝావతి ప్రాజక్ట్ క్రింద 2005-06లో 9000 ఎకరాలు, 2006-07లో 10000 ఎకరాలు, పెద్దగడ్డలో ఈ సంవత్సరం 10000 ఎకరాలు సాగులోకి తేవడం జరిగింది.

అదే విధంగా తెలంగాణా రీజియన్‌లో చూస్తే, జూరాల ప్రాజక్ట్ క్రింద 2004-05లో 6036 ఎకరాలు, 2005-06లో 16,124 ఎకరాలు, ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 1 క్రింద 2004-05 లో 40,078 ఎకరాలు, 2005-06లో 5,784 ఎకరాలు, ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2 క్రింద ఈ సంవత్సరం 20,000 ఎకరాలు, ఎ.ఎం.ఆర్.పి. ఎస్.ఎల్.బి.సి. క్రింద 2004-05లో 30000 ఎకరాలు, 2005-06లో 18000 ఎకరాలు, 2006-07లో 75000 ఎకరాలు, సుద్దవాగులో గత సంవత్సరం 14000 ఎకరాలు, ఈ సంవత్సరం 14000 ఎకరాలు, రాయలసీమ రీజియన్‌లో తెలుగు గంగ ద్వారా 2004-05లో 1960 ఎకరాలు, 2005-06లో 25000 ఎకరాలు, 2006-07లో లక్ష ఎకరాలకు, శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ ద్వారా 2004-05లో 70,000

ఎకరాలు, 2005-06లో 60000 ఎకరాలు, 2006-07లో లక్ష ఎకరాలు, గురురాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా 2006-07లో 30000 ఎకరాలు సాగులోకి తీసుకురావడం జరిగింది.

ఈ విధంగా మొదటి సంవత్సరం 2,37,886 ఎకరాలు, 2005-06లో 2,20,491 ఎకరాలు, అదే విధంగా 2006-07లోనూ - మొత్తం 6,92,950 ఎకరాలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రొవైడ్ చసి నీటిని విడుదల చేయడం జరిగింది. ఇక్కడ ఒక విషయాన్ని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది.

(టిఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం )

ఇరిగేషన్ మీద మీరు ప్రశ్న వేయండి, నేను జవాబు చెబుతాను. మీరు మధ్యలో అడ్డుకుంటే, నేనేమి సమాధానం చెప్పగలుగుతాను ? నేను ఏ ప్రశ్నకైనా సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నాను. ఒక్క విషయాన్ని సభ్యులందరూ బాగా అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. సాంకేతిక విషయాలను అర్థం చేసుకోకపోతే అనేక అనుమానాలకు, అపోహలకు తావు ఏర్పడుతుంది కాబట్టి, ఇది అర్థం చేసుకోమని కోరుతున్నాను. సెంట్రల్ వాటర్ కమీషన్ నార్మ్స్ ప్రకారం ఏ ప్రాజెక్ట్‌లోనైనా సుమారు 60 నుంచి 70 శాతం వరకూ ఖర్చు పెట్టేవరకూ కూడా నీటిని విడుదల చేసే అవకాశాలు వున్నాయని అర్థం చేసుకోవలసిన అవసరం వుంది.

గౌరవ సభ్యులు దేవేందర్ గౌడ్ గారికి ఆయకట్టు వివరాలే కాదు, ప్రాజెక్ట్ ఎక్స్‌పెండిచర్ కూడా నేను ఇస్తాను. If I am permitted by the Hon'ble Speaker, I am ready to place a copy of this total report before this august House. దేవాదుల విషయంలో వారు మాట్లాడారు. ఎస్.ఆర్.ఎస్.పి. విషయంలో ఫ్లడ్ ఫ్లో కెనాల్ విషయంలో నీళ్లు ఎక్కడ నుంచి వస్తాయనే మాట మాట్లాడారు. ఈనాటికి ఈ విషయం వారికి గుర్తుకొచ్చినందుకు సంతోష పడుతున్నాను. ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2 కు మూడుసార్లు పునాది రాయి వేసినపుడు ఈ ప్రశ్న ఎందుకు గుర్తుకు రాలేదో అర్థం కావడం లేదు. సమస్య మీద సానుకూలంగా స్పందించడం కోసం, సమగ్రంగా నీటి సరఫరా చేయడానికి గాను తెలంగాణా ప్రాంతంలో అక్కడ ఎల్లంపల్లి కాని, ఫ్లడ్ ఫ్లో కెనాల్ కాని, ప్రారంభం చేసింది ఈ ప్రభుత్వం. పెద్దఎత్తున అక్కడ పనులు జరుగుతున్నాయనే విషయాన్ని గమనించాలని కూడా కోరుతున్నాను.

ప్రాణహిత, చేవెళ్ల ప్రాజక్ట్ గురించి అడిగారు. మార్చి 31 వరకూ ' వాప్కో ' సంస్థ బి.పి.ఆర్. సబ్మిట్ చేస్తామని అన్నారు. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజక్ట్ ఎప్పుడు పూర్తవుతుందని వారు అడిగారు, వాటికి సంబంధించిన పూర్తి వివరాలను, ప్రాజక్ట్‌వైజ్ ఎక్స్‌పెండిచర్‌ను, ఆయకట్టు డవలప్‌మెంట్‌ను, సభ ముందు వుంచడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. జి.విజయ రామారావు : అధ్యక్షా, మంత్రిగారు శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ స్టేజ్ 2కు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 3 సార్లు పునాదిరాయి వేసారు, ఇప్పుడు మేము 40,000 ఎకరాలకు నీరు ఇవ్వగలుగుతామని చెబుతున్నారు. ఇది చాలా హ్యాస్యాస్పదం. దీనికి నీటి కేటాయింపులు ఎక్కడ వున్నాయి ? 40 టి.ఎం.సి.ల నీరు కావాలి. శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ లో నీరే లేదు. శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ క్రింద వున్న ప్రధానమైన కుడి కాల్వకు నీటిని తీసుకెళ్లగలిగిన సామర్ధ్యం కేవలం 6000 క్యూసెక్కులు మాత్రమే. దాని ద్వారా 2.5 లక్షల ఎకరాల నుంచి 3 లక్షల ఎకరాల కంటే కరీంనగర్ జిల్లాలోనే నీటిని అందించలేనపుడు ఆ కాల్వ ద్వారా నీరు

శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ సెకండ్ స్టేజ్‌కు, వరంగల్లు, నల్గొండకు ఎట్లా ఇస్తారని అడుగుతున్నాను. నీరు లేకుండా కాల్వలు తవ్వి వారు 3 సార్లు ప్రారంభోత్సవం చేసారు కాబట్టి మేము ఇస్తున్నామని మాట్లాడితే ఎట్లా సర్ ? ఎల్లంపల్లి పూర్తి చేయకుండా ప్రాణహితకు నీరు ఎట్లా ఇస్తారు ? అసలు నీరే లేదు. నీరు లేకుండా కాల్వలు తవ్వడంలో మీ ఆంతర్యం ఏమిటి ? కాంట్రాక్టర్లకు పనులు ఇవ్వడం లో మీ ఆంతర్యం ఏమిటి ?

మంత్రిగారు చెప్పిన సమాధానంలో తెలంగాణా ప్రాంతంలో డబ్బు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టినట్లుగా చెప్పారు. జూరాల ప్రాజక్ట్ క్రింద, శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ క్రింద సాగు నీటిని డవలప్ చేసినట్లుగా చెబుతున్నారు. ఎ.ఎం.ఆర్. ప్రాజక్ట్ ఇప్పటిది కాదు. గతంలో పూర్తి స్థాయిలో నిర్మాణం చేసి, ఈ ప్రభుత్వం రాకముందే పిల్ల కాల్వలు త్రవ్వడం వంటి ప్రధానమైన పనులు పూర్తయిన తరువాత, ముఖ్యమంత్రి గారు దానికి ప్రారంభోత్సవం చేసారు. ఈ 5 సంవత్సరాలలో, మీరు 2 సంవత్సరాలలో పూర్తి చేస్తామన్న ప్రాజక్ట్ ఇది కానే కాదు. గతంలో వారు చేసిన పని ఇప్పుడు మీ లెక్కల్లో చూపుకుంటారా ? తెలంగాణాలో జరగని పనిని జరిగినట్లుగా చూపించడంలో మోసం కాకపోతే ఇంకేమిటి ? శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ కాని, ఫ్లడ్ ఫ్లో కెనాల్ కాని, నీరు అందుబాటులో లేని సందర్భంలో ఇరిగేషన్‌ను డవలప్ చేసామని అంటే ఎట్లా నమ్మమంటారు ?
ఉ.9.10

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ పరిధిలో దాని పూర్తి సామర్ధ్యం ప్రస్థుతానికి 90 టి.ఎం.సి.లు. ఈ ప్రాజక్ట్ మొదలు పెట్టినపుడే అంచనాల ప్రకారం కేంద్ర జల సంఘం సమర్పించిన నివేదిక ప్రకారం ఆరుతడి పంటలు మాత్రమే ఈ ఆయకట్టలో పండించడానికి నిర్ణయం జరిగింది. కాని ఆరుతడి పంటల బదులు చాలా ప్రాంతాలలో వరి నాట్లు వేసుకోవడం ఒక ఎత్తయితే, చివరి ఆయకట్టుకు నీరు రాక పోవడం మరొక సమస్యగా వుంది. శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ స్టేజ్ 2 గురించి మిత్రులు విజయ రామారావు గారు అడుగుతున్నారు. 4.4 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయడానికి 3-4-96 నాడు కేంద్ర జల వనరుల సంఘం అనుమతిని అప్పటి ప్రభుత్వం తీసుకుంది.

అయినప్పటికీ నీటి కొరత వుందనే ఉద్దేశ్యంతోనూ, తెలంగాణా ప్రాంతంలోని కరీంనగర్, వరంగల్, నిజామాబాదు, మిగతా ప్రాంతాలలో ఈ నీటిని సరఫరా చేసే విషయాన్ని సమగ్రంగా ఆలోచన చేసి, ఎల్లంపల్లి పథకం, ప్రాణహిత పథకం వీటికి తోడ్పాటుగా వుండే విధంగా ఆలోచన చేయడం జరిగింది. దేవాదుల విషయంలో ఇంతకు ముందు ప్రస్థావించారు, ' వాప్కో ' సంస్థ ఇచ్చిన రిపోర్టుకు భిన్నంగా మొదటి దశలో 7 టి.ఎం.సి.లకు బదులు 5 టి.ఎం .సి.లు పంపిణీ చేసే విధంగా, గతంలో అంటే 2003లోనే నిర్ణయం తీసుకున్నారు, మరి ఆ నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఏమొచ్చిందో మాకు తెలియదు. దానిని సవరించడానికి, బ్యాలెన్స్ వాటర్‌ను పంపింగ్ చేయడానికి ఫేజ్ 3 కార్యక్రమాన్ని త్వరలోనే మొదలు పెట్టడం జరుగుతుంది.

( టిఆర్ఎస్ సభ్యులచే తీవ్ర అంతరాయం )

MR. SPEAKER : That is enough. We will leave it here. You have already taken more than half an hour. That is enough Srinivasa Rao Garu. ఈ ప్రశ్నకు అరగంట సేపు దాటిపోయింది. మీరు అడిగేది మీరు చెప్పారు, మంత్రిగారు చెప్పేది వారు చెప్పారు. ......... విజయరామారావు గారూ, Please listen to me.

(INTERRUPTIONS CONTINUED)

Now, Vijaya Rama Rao Garu, will you please listen to me? We are in the question hour. The Minister has replied. That is enough. We will leave it here.

(INTERRUPTIONS)

What is that you want to say? If you want to register your protest, yes. Vijaya Rama Rao Garu, kindly register your protest.

డా. జి.విజయ రామారావు : అధ్యక్షా, ఎల్లంపల్లి, ప్రాణహిత ప్రాజక్ట్‌లను అనుబంధంగా తీసుకుంటున్నాము, తద్వారా నీటిని ఇవ్వగలమంటే ఎట్లా సాధ్యమవుతుంది ? ఎల్లంపల్లి, ప్రాణహిత ద్వారానే తెలంగాణా ప్రాంతానికి గోదావరి నదీ జలాలను అందించగలుగుతారు. ప్రాణహిత, ఎల్లంపల్లి ప్రాజక్ట్‌లను పూర్తి చేయకుండా క్రిందన వున్న శ్రీరాంసాగర్ ప్రాజక్ట్, ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌కు ఎట్లా నీరు వస్తుంది ? ప్రధానమైన ప్రాజక్ట్ అయిన ప్రాణహిత ప్రాజక్ట్‌కు ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయింపులే లేవు. అక్కడ పనే మొదలు కాలేదు. ప్రాణహిత, ఎల్లంపల్లి ప్రాజక్ట్‌లను పూర్తి చేయకుండా తెలంగాణా ప్రాంతంలో ఇరిగేషన్‌కు ఎక్కడా నీరు ఇచ్చే అవకాశం లేనే లేదు. ప్రాణహిత, ఎల్లంపల్లి ప్రాజక్ట్‌లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది.

ప్రాణహిత పైన శ్రద్ధ చూపించకుండా పోలవరం ప్రాజక్ట్ మీద రు.1000 కోట్లు ఖర్చు పెట్టారు. ఇచ్ఛంపల్లి ప్రాజక్ట్ గురించి ఆలోచించనే లేదు. పోతిరెడ్డిపాడు మీద రాత్రికి రాత్రే కోట్లాది రూపాయలను కేటాయింపులు చేసి, చాలా వేగవంతంగా పనులు జరుపుతున్నారు. ఆ విధంగా పనులు జరుగుతున్నాయి. కాని ప్రాణహిత, చేవెళ్ల ప్రాజక్ట్‌ను చేపట్టకుండా తెలంగాణా ప్రాంతానికి నీరందించే అవకాశమే లేదు. ప్రభుత్వం సభనూ, ప్రజలనూ తప్పుదారి పట్టిస్తోంది. తెలంగాణా ప్రాంత ప్రజలను మభ్య పెట్టడం, మోసం చేయడం తప్ప మరొకటి కానే కాదు. అందుచేత తక్షణమే ప్రాధాన్యతతో ఈ ప్రాజక్ట్‌ను చేపడుతుందా లేదా అని అడుగుతున్నాను. అన్ని ప్రాజక్టుల కంటే ముందుగా ఈ ప్రాజక్ట్‌కు ఎక్కువ డబ్బులు కేటాయించి త్వరలో పూర్తి చేసి నీరు ఇస్తారా లేదా అని అడుగుతున్నాను.

MR. SPEAKER : You have not registered your protest. Please register your protest. You please continue. Already, the Minister has replied. You cannot continue like this for hours. Yes. You please register your protest.

DR. G. VIJAYA RAMA RAO : I will register my protest after the reply.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, నేను ఇంతకు ముందు 5 నిమిషాల క్రిందటనే ప్రాణహిత, చేవెళ్ల ప్రాజక్ట్ గురించి చెప్పాను. మరొక 3, 4 రోజులలో రిపోర్టు రాబోతోంది, వెంటనే పనులను చేపట్టే దిశలో కార్యక్రమాలను మొదలు పెడతామని చెప్పాను. ఇంకొక ఆరోపణ చేసారు. నేను కూడా తెలంగాణా వాడిని. అయినా కాని, తెలంగాణా విషయాలు మాట్లాడుతూ ఇంకా వేరే విషయాలను జొప్పించి మాట్లాడితే ఎట్లా సర్ ? పోలవరం ప్రాజక్ట్‌కు రు.1000 కోట్లు ఖర్చు పెట్టారు, తెలంగాణా ప్రాజక్ట్‌లకు డబ్బులు కేటాయించనట్లుగానే వారు చెబుతున్నారు.

ఇంత వరకూ అంటే, 7-3-2007 నాటికి రు.14,486 కోట్ల 16 లక్షల రూపాయలను ప్రాజక్ట్‌ల మీద ఖర్చు చేయడం జరిగింది, ఆంధ్రా ప్రాంతం ప్రాజక్ట్‌ల మీద రు.2,311 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. వారు

ఆరోపిస్తున్న పోలవరం ప్రాజక్ట్ కూడా అందులో వుంది. నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు రు.1289 కోట్లు, రాయలసీమ ప్రాంతంలో వున్న ప్రాజక్ట్‌లకు రు.2,717 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. తెలంగాణాలో వున్న మహబూబ్‌నగర్, నల్గొండ, కరీంనగర్, ఆదిలాబాదు, వరంగల్లు, ప్రాజక్టుల మీద రు.7967.72 కోట్లు అంటే సుమారు 58 శాతం మేరకు తెలంగాణా ప్రాంతంలో ఖర్చు చేస్తే, తెలంగాణా ప్రాంతంలోని ఆయకట్టలకు నీరు అందించే దిశగా ప్రభుత్వం వెళుతూ వుంటే, ఈ రకమైన ఆరోపణలు చేయడం మంచిది కాదు, అసత్యాలను మాట్లాడడం మంచిది కాదు. తెలంగాణా ప్రాంతంలో పెద్దఎత్తున ప్రాజక్టులను ఈ ప్రభుత్వం ప్రారంభించినదని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : Please be brief and complete it. I have to take up the next question.

డా. జి.విజయ రామారావు ః అధ్యక్షా, తెలంగాణా ప్రాంతం మీద ఈ ప్రభుత్వం అత్యంత శ్రద్ధ చూపెట్టి ఇరిగేషన్ ప్రాజక్ట్‌లను పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టినట్లుగా మంత్రి గారు సమాధానం చెబుతున్నారు. తెలంగాణా ప్రాంతంలో ప్రాణహిత ప్రాజక్ట్ చేపట్టకుండా, ఎల్లంపల్లి ప్రాజక్ట్‌ను పూర్తి చేయకుండా, దానికి అనుబంధంగా జలాశయాలను నిర్మించకుండా, పిల్ల కాల్వల పని పూర్తి చేయకుండా తెలంగాణా ప్రాంతంలో శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ స్టేజ్ 2 కు కాని, ఫ్లడ్ ఫ్లోకు కాని ఎక్కడా కూడా నీరు ఇచ్చే అవకాశం లేనే లేదు.

ఒకవేళ ప్రాణహిత ప్రాజక్ట్‌ను ప్రభుత్వం చేపట్టి, గోదావరీ నదిలో లభ్యమయ్యే నీటిని తెలంగాణా ప్రాంతానికి ఇస్తే, భవిష్యత్తులో కృష్ణానది వద్ద వున్న ఇరిగేటెట్ ఏరియాకు కాని లేక నాగార్జునసాగర్ ఆయకట్టకు కాని గోదావరి నీటిని తరలించే అవకాశం వుండదు కాబట్టి ఈ ప్రాజక్ట్‌ను పేరుకు మాత్రమే మొదలు పెడతున్నారు కాబట్టి ప్రభుత్వం పూర్తి స్థాయిలో తెలంగాణా ప్రాజక్ట్‌లను నిర్లక్ష్యం చేస్తూ, పట్టించుకోనందుకు నిరసనగా, పనులను చేపట్టకపోతున్నందుకు నిరసనగా మేము సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ ః అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత జలయజ్ఞం పేరుతో, సంక్షేమ కార్యక్రమాలతో సహా ఇతర కార్యక్రమాలన్నిటినీ నిలుపుదల చేసి, సరియైన కేటాయింపులు చేయకుండా, సాగునీటి ప్రాజక్టుల పేరుతో వేలాది కోట్ల రూపాయలను బడ్జెట్‌లో పాస్ చేస్తూ, – ఈ సంవత్సరం కూడా రు.13000 కోట్లు పెట్టుకోవడం జరిగింది – ఇప్పటికే రు.14,400 కోట్లకువ పైన ఖర్చు పెట్టినట్లుగా చెబుతున్నారు.

అయినా కూడా ఎక్కడా సరియైన ఆయకట్ట డవలప్ కాలేదు. వారు చదివిన ప్రాజక్టులు కూడా గతంలో మా ప్రభుత్వం వున్నపుడు టేకప్ చేసినవి, కంప్లెషన్‌కు దగ్గరలో వున్నటువంటి వాటిని, ఇప్పుడు కంప్లీట్ చేసి కొద్దిగా నీరు ఇచ్చి ఆయకట్టను డవలప్ చేసినదే తప్ప, మీరు వచ్చిన తరువాత ఎక్కడా కూడా కొత్తగా చేసిందేమీ లేదు. మీరు చేసిన ఖర్చుకూ, అక్కడ వాస్తవంగా వున్న ఆయకట్టుకూ, మీరు చెప్పే మాటలకూ పొంతన లేదు.

రు.8000 కోట్లు మీరు తెలంగాణాలో ఖర్చు పెట్టామని అంటున్నారు. రు.8000 కోట్లు తెలంగాణాలో ఖర్చు పెట్టినపుడు అదనంగా 8000 ఎకరాలు కూడా ఎక్కువగా సాగులోకి తీసుకురాలేదు. ఎ.ఎం.ఆర్. ప్రాజక్ట్

స్టార్ట్ చేసి, చాలా వరకూ కంప్లీట్ చేసిన ప్రాజక్ట్. మీరు కొద్దిగా ఆయకట్టను డవలప్ చేసారు. ఆ తరువాత వచ్చిన చిన్న చిన్న మైనర్ ఇరిగేషన్ ప్రాజక్ట్లు చేసారు తప్ప ఈనాడు మీరు ఖర్చు పెడుతున్న ఖర్చులకూ, అక్కడ వున్న నీటి లభ్యతకూ ఎక్కడా పొంతన లేదు.
ఉ. 9.20

నీళ్లు లేని ప్రాజెక్టులకు ఏదో మీరు ఖర్చు పెట్టి, కమిషన్ల కోసం కార్యక్రమాలు చేస్తున్నారు తప్ప, ఏదో బడ్జెట్ కోసం చేయడం అన్నది తప్పు. సంవత్సరం పైన అయినా మేము ఆ రోజు పాద యాత్ర చేస్తూ వుంటే, ఇదే మంత్రి గారు ఆ రోజు మొత్తంగా శుద్ధి యాత్ర మొదలు పెట్టారు. శుద్ధి యాత్ర చేస్తూ మేము నీళ్లు తెస్తూ వుంటే మీరు ఎందుకు పాద యాత్ర చేస్తారని అన్నారు. ఇప్పుడు అసెంబ్లీ కంప్లీట్ అవుతున్నది. రేపు 31 న అసెంబ్లీ క్లోజ్ అవుతుంది.

అప్పుడు ప్రాజెక్టు రిపోర్టు వస్తుంది. ఆ రిపోర్టులో నానా గందరగోళాలు చేస్తున్నారు. హౌస్ అయిన తర్వాత ఆ రిపోర్టు తెచ్చి, దానిలో నీళ్లు లేవనో, లేదా ఏదో రకంగా దానిలో ఒక రూపాయి కూడా బడ్జెటులో పెట్టలేదు. బడ్జెటులో ప్రాణహిత, చేవెళ్లకు ఒక్క రూపాయి కూడా పెట్టకుండా ఆ నీళ్లు ఉన్న ప్రాజెక్టు తెలంగాణాలో అది ఒక్కటే. నీళ్లు ఉన్న ప్రాజెక్టులకు కేటాయింపులు చేయకుండా పనులు మొదలు పెట్టకుండా ఎటువంటి ఇబ్బందులూ లేని even పర్మిషన్లకూ ఇబ్బందులు లేని ప్రాజెక్టులను పక్కన పెట్టి, ఈనాడు కమిషన్ల కోసం కాంట్రాక్టుల కోసం చేపట్టే కార్యక్రమాలు. ఈ కార్యక్రమాలలో అప్పే మిగిలిపోతుంది తప్ప, కాల్వలు తవ్వితే మిగిలేది అప్పే. తెలంగాణా ప్రాంతానికి నీళ్లు కాదు వచ్చేది. ఆ విధంగా ఈ ప్రభుత్వం మోసపూరితమైన కార్యక్రమానికి నిరసనను తెలియజేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌ. శాసన సభ్యులు విజయరామారావు గారు, దేవేందర్ గౌడ్ గారు తమ నిరసన తెలియజేశారు. వారు నిరసనలతో సానుభూతిని పొందుదామనే దానిలో భాగంగా దీనిని రాజకీయం చేస్తున్నారు తప్ప, వాస్తవాలను ఇప్పటికీ గుర్తించినట్లు లేదు. నిరసనలతో సానుభూతిని పొందాలనుకుంటే నేను ఏమీ అడ్డు రాను. కానీ వాస్తవాలు ఈ విధంగా ఉన్నాయి వాళ్లు చాలా బాగా చెబుతున్నారు. 21 ప్రాజెక్టులు తెలంగాణా ప్రాంతంలో తీసుకుంటూ ఉంటే, ఎ.ఎమ్.ఆర్ కి ఇప్పటి వరకూ రూ. 1243 కోట్లు గత రెండు సంవత్సరాల నుంచి చేసిన ఖర్చు కూడా ఇందులో ఇమిడి ఉంది. అలీ సాగర్ కు రూ. 214 కోట్లు, గుత్పా ప్రాజెక్టుకు రూ. 145 కోట్లు ఈ 2004 నుంచి చౌటుపల్లి హనుమంత రెడ్డి గారి నియోజక వర్గంలోని ప్రాజెక్టు అధ్యక్షా, దానికి రూ. 10 కోట్ల 11 లక్షలు, చొక్కారావు ప్రాజెక్టుకు రూ. 1695 కోట్ల, శ్రీరాం సాగర్ ఫేజ్ –2 లో రూ. 441 కోట్లు, ఫ్లడ్ ఫ్లో కెనాల్లో రూ. 1159 కోట్లు, శ్రీపాద సాగర్ కు రూ. 724 కోట్లు, కల్వకుర్తి మహాత్మా గాంధీ ఇరిగేషన్ మహబూబ్ నగర్ జిల్లాలో రూ. 872 కోట్లు, కోయిల్ సాగర్ రూ. 69 కోట్లు, రాజీవ్ బీమా లిఫ్ట్ ఇరిగేషన్ రూ. 613 కోట్లు, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్లో నెట్టెంపాడు కు రూ. 438 కోట్లు, కిన్నెరసాని కి రూ. 3 కోట్ల 89 లక్షలు, పాలెంవాగు రూ. 28 కోట్ల 85 లక్షలు, మోడికుంటు వాగు కు రూ. 7 కోట్ల 69 లక్షలు. గొల్లవాగు కు రూ. 47 కోట్ల 86 లక్షలు, రాలి వాగు కు రూ. 40 కోట్ల 85 లక్షలు, నీలివామ్ కు రూ. 44 కోట్ల 62 లక్షలు, కొమెరం బుం కు రూ. 110 కోట్ల 50 లక్షలు, పెద్ద వాగు కు రూ. 20 కోట్ల 26 లక్షలు, మత్తడి వాగు కు రూ. 35 కోట్లు. మొత్తం రూ. 7,967 కోట్లు ఇక్కడ ఖర్చు పెట్టాము. వారు నిరసన చేయడం, వాళ్లు గతంలో అధికారంలో ఉండి సంవత్సరానికి రూ. 1500 కోట్లు కూడా ఖర్చుపెట్టలేని స్థితిలో ఉన్నారు. ఈ రోజు రెండున్నర సంవత్సరాల కాలంలో తెలంగాణా ప్రాంతంలోనే మేము 58 శాతం

ఖర్చు పెట్టాము.  21 ప్రాజెక్టులలో నీళ్లు తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తూ ఉంటే దానిని వారు అపహాస్యం చేస్తూ ఉంటే, ఇది తెలంగాణా ప్రజలకు, తెలంగాణా ప్రాంతాన్ని అపహాస్యం చేస్తున్నట్లని నేను భావిస్తున్నాను. ఇది వారికి మంచిది కాదని హితవు చెబుతున్నాను.  అదే విధంగా నిర్లక్ష్యం అసలే లేదు.  తర్వాత గౌరవ పెద్దలు సంక్షేమం మరచి మొత్తం బడ్జెటు ఇందులో పెట్టాము అన్నారు.  ఇక్కడ నేను ఒక మాట చెప్పాలి. నీటి పారుదలకు సంబంధం లేకపోయినా, వారు సంక్షేమం అని మాట్లాడారు కాబట్టి చెబుతున్నాను.  ఈ చరిత్రలో, ఈ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ విధంగా, ఈ రాష్ట్రంలో జరిగే విధంగా సంక్షేమ కార్యక్రమాలు ఇంత పెద్ద ఎత్తున జరగలేదు.  ఈ రోజు గృహ కార్యక్రమాలు రూ. 5,700 కోట్లు ఈ ఒక్క సంవత్సరమే దాదాపు రూ. 678 కోట్లు రాష్ట్రంలో బడ్జెటు కంటే మరీ అత్యధికంగా నీరు కేటాయించి, పేదలకు గృహ నిర్మాణ కార్యక్రమాల, అదే విధంగా ఇతర కార్యక్రమాలను , ఉపాధి హామీ పథకం కార్యక్రమాలను ఈ ప్రభుత్వం జరుపుతూ ఉంటే, సంక్షేమం మరిచారు అని వారు ఆరోపణ చేయడం ఏ మాత్రం సబబు?  ప్రజలను తప్పు త్రోవ పట్టించడానికి, అసత్యాలు చెప్పి రాజకీయ లబ్ధిపొందాలనుకుంటున్నారు.  ప్రజలు అందుకు తయారుగా లేరు అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఈ అన్ ఫినిష్డ్ కార్యక్రమాలు, గతంలో ప్రారంభించిన వాటికి ఇందులో నీరు ఇచ్చారని వారు అంటున్నారు.  మీరు గతంలో ప్రారంభించిన ప్రాజెక్టులు, దశాబ్దాల పాటు పెండింగులో ఉన్న వాటికి సంబంధించిన నేపథ్యంలో ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి గారు వచ్చిన తర్వాత పెండింగు ప్రాజెక్టులను తీసుకోవాలన్న ఉద్దేశ్యతో ఒక కార్యాచరణ పథకం తీసుకుని , 26 పెండింగు ప్రాజెక్టులతోబాటు, మధ్యతరహా ప్రాజెక్టులు పెద్ద ఎత్తున జలయజ్ఞంలో భాగంగా నిధులు ఖర్చు పెడుతూ, నిధులు ఖర్చు చేసి ఆయకట్టులో నీటిని తీసుకురావడానికి అనుసంధానం చేస్తూ కార్యక్రమం చేస్తూ ఉంటే, దానిని వారు అపహాస్యం చేసి మాట్లాడుతున్నారు.  కమీషన్ను కోసం కాంట్రాక్టులు ఇచ్చారని గౌరవ పెద్దలు మాట్లాడుతున్నారు.  చట్ట సభలో వారి సుదీర్ఘ పరిపాలనలో వారు ఖర్చు చేసిన దానిని దృష్టిలో పెట్టుకుని మాట్లాడుతున్నట్లుగా కనిపిస్తున్నది కానీ, జలయజ్ఞం కార్యక్రమాలను ప్రజలు చూస్తున్నారు, కాల్వలు, చెరువులు నిర్మాణం చేస్తున్నాము.  ఫీడ్ బ్యాక్ వస్తున్నది.  తప్పుడు ఆరోపణలు చేయవద్దని వారికి తెలియజేస్తున్నాను.

ఉ.9.30

.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు విజయరామారావు గారు మాట్లాడుతూ కొంత సత్యదూరమైన విషయాలు మాట్లాడారు. దాని గురించి క్లారిఫికేషన్ యివ్వదలచుకున్నాను. ఎయంఆర్ ప్రాజెక్టుకు సంబంధించిన పిల్ల కాల్వలు కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడే పూర్తయినాయని ఆయన అన్నారు. అది పూర్తిగా సత్యదూరం అధ్యక్షా. ఎయంఆర్ ప్రాజెక్టుకు సంబంధించి తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా కేవలం కొన్ని చెరువులకు నీళ్లు యిప్పించే ఏర్పాటు చేశారు తప్ప ఆయకట్టు అంతా ఆరోజు డెవలప్ కాలేదు. మన నోముల నర్సింహయ్య గారు యిక్కడే వున్నారు. He is able to say about this అధ్యక్షా. నోముల నర్సింహయ్య గారు విన్నట్లు లేరు. మరలా చెబుతున్నాను నోముల నర్సింహయ్య గారి శాటిస్‌ఫ్యాక్షన్ కోసం . ఎయంఆర్‌పి ప్రాజెక్టులో తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా 2002-04 సంవత్సరంలో పిల్ల కాల్వల ద్వారా ప్రాజెక్టు ఆయకట్టుకు నీరు యివ్వలేదు. వారు యిచ్చిందల్లా కొన్ని చెరువులకు మటుకే అప్పటివరకు నీరు యివ్వగలిగారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఎయంఆర్

క్రింద 30 వేల ఎకరాలకు , 2004-05 సంవత్సరంలో యిచ్చాము. 18 వేల ఎకరాలకు 2005-06 సంవత్సరంలో యిచ్చాము. 75 వేల ఎకరాలకు 2006-07 సంవత్సరంలో యిచ్చాము. మిగిలిన ఆయకట్టుకు వచ్చే సీజన్‌లో యివ్వబోతున్నాము అధ్యక్షా. అదే విధంగా యింతకుముందు మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. అన్ని ప్రాంతాలలో, మరీ ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి పెద్ద పీట వేసి, ప్రాధాన్యత యిచ్చి సేద్యపు నీటి రంగంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. అధ్యక్షా, గడచిన మూడు సంవత్సరాల్లో మేము అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు రు. 14,485 కోట్లు ఖర్చు పెడితే దాదాపు 12 లక్షల ఎకరాలకు నీరు యిప్పించే ఏర్పాటు చేశాము. అధ్యక్షా, ఈరోజు 12 లక్షల ఎకరాలకు నీరు యివ్వగలుగుతున్నాము. మొదటి సంవత్సరం 2 లక్షల 37 వేల ఎకరాలకు, రెండవ సంవత్సరం 2 లక్షల 20 వేల ఎకరాలకు, మూడవ సంవత్సరం 6 లక్షల 92 వేల ఎకరాలకు, వచ్చే సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం కనీసం 12 లక్షల ఎకరాలకు తగ్గకుండా నీరు యిప్పించే ఏర్పాటు చేస్తున్నాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఈరోజు మా ఆలోచన అంతా ఫోకస్డ్‌గా వుంది . మేము ప్రాజెక్టులు కట్టాము, కాలువలు త్రవ్వాము అంటే ప్రజలకు మేలు చేసే కార్యక్రమం కాదు. కాల్వల ద్వారా , ప్రాజెక్టుల ద్వారా రైతులకు, రైతు పొలాలకు ఏమేరకు నీరు అందాయనేది ఫోకస్ . ఆవిధంగా ఫోకస్డ్ ఆబ్జెక్టివ్‌తో పోతున్నాము. వచ్చే సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం కనీసం 12 లక్షల ఎకరాలకు నీరు యిప్పించే కార్యక్రమం చేస్తున్నాము. తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా వారి లెక్కల ప్రకారం దాదాపు అధికారంలో వున్న 9 సంవత్సరాల్లో 11 లక్షల ఎకరాలకు కూడా నీరు యిప్పించే కార్యక్రమం చేయలేకపోయారు అధ్యక్షా. వచ్చే సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం - వారు తొమ్మిది సంవత్సరాల్లో చేసిన కార్యక్రమం - 12 లక్షల ఎకరాలకు నీరు యిప్పించే కార్యక్రమం చేస్తాము. గడచిన మూడు సంవత్సరాల్లో - మరలా చెబుతున్నాను - మొదటి రెండు సంవత్సరాలు 2 లక్షల 30 వేల ఎకరాలకు, 2 లక్షల 20 వేల ఎకరాలకు నీరు యిస్తే, గడచిన సీజన్‌లో 6 లక్షల 90 వేల ఎకరాలకు నీరు యిచ్చాము. వచ్చే సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం 12 లక్షల ఎకరాలకు నీరు యిప్పించే కార్యక్రమం చేస్తాము. సేద్యపు నీటి రంగానికి సంబంధించి మిగిలిన పార్టీల వారు ఏ ఒక్కరు మమ్ములను తప్పుపట్టడానికి వీలులేదు. మరీ ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ వారు సేద్యపు నీటి రంగపు ప్రాజెక్టులను గురించి మాట్లాడితే - చాలా సవినయంగా చెబుతున్నాను - వారికి సేద్యపు నీటి రంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

వారు అధికారంలో వున్నప్పుడు ఒక్క ప్రాజెక్టును కూడా యుద్ధ ప్రాతిపదిక మీద తీసుకొని పూర్తి చేసే కార్యక్రమం చేయలేకపోయారు. వారు ఎంతసేపు యింకుడు గుంతలనో, యింకొకటనో, యింకొకటనో ఏదో కాలం వెళ్లబుచ్చి పబ్లిసిటీ గురించి మాట్లాడారు తప్ప మరొకటి కాదు. ఈరోజు చూడండి అధ్యక్షా, యిప్పుడు బాబ్లీ కాంట్రవర్సీ వుంది. అంతకుముందు మరొకటి వుంది. దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ ప్రాణహిత చేవెళ్ల గురించి మాట్లాడారు. ప్రాణహిత చేవెళ్ల గురించి ఆయన పాదయాత్ర చేశారు. పోయిన సంవత్సరం పాదయాత్ర చేశారు. పాదయాత్ర చేయడానికంటే ముందు ఆయనగారు మంత్రివర్గంలో, చంద్రబాబునాయుడు గారి దగ్గర ఎన్ని సంవత్సరాలు మంత్రిగా వున్నారు? ఆయన ఆల్‌మోస్ట్ నంబర్ టు కదా. అటువంటి దేవేందర్ గౌడ్ కాని, వారి అధినేత చంద్రబాబు నాయుడు గాని ఈ ప్రాణహిత చేవెళ్ల గురించి ఎప్పుడైనా కనీసం ఆలోచించే కార్యక్రమం చేయగలిగారా? వారికి ఎప్పుడైనా అటువంటి ప్రేరేపణ వారి మనసులో అయినా వచ్చిందా? ఇటువంటి ప్రాజెక్టులను గురించి వారు కనీసం కలగన్నారా? ఈరోజు మేము

యిన్ని కార్యక్రమాలు చేస్తూ వుంటే న్యాయంగా – We cannot expect – ప్రధాన ప్రతిపక్షం మేము చేస్తున్న పనులకు సంబంధించి బాగా చేస్తున్నారు అని అనాలంటే యిబ్బందిగా వుంటుంది, నామోషీగా వుంటుంది. వాటి గురించి నేను పట్టించుకోవడం లేదు.

ఆ మాట అనలేదు. కనీసం ఊరుకొని ఉండవచ్చు కదా. ప్రతి రోజు ఎక్కడ వీలు ఉంటే అక్కడ బురదచల్లే కార్యక్రమం చేస్తున్నారు. లేటెస్టుగా బాబ్లీ విషయం చెపుతున్నారు. నాలుగు రోజుల క్రితం ఇదే సభలో తెలుగుదేశం పార్టీ సభ్యులు, ఒక డెలిగేషన్‌ని ఏర్పాటు చేయండి, ప్రభుత్వం తరఫున డెలిగేషన్ వస్తే అంద రం కలిసి ఢిల్లీకి వెళదాము, అన్ని ప్రతిపక్ష పార్టీలు ఉంటే బాగుంటుందని అన్నారు. మేము ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన సజషన్‌ని ఒప్పుకొని డెలిగేషన్ వెళదామంటే, మళ్లీ చంద్ర బాబునాయుడు గారు అంటారు ... ఆ రోజు ఆయన సభలో లేరు అనుకొంటాను.... 'ఢిల్లీ వెళ్లి రావడం వల్ల ఏమి ప్రయోజనం వస్తుంది, ఢిల్లీ వెళ్లి అక్కడే శాశ్వతంగా ధర్నా చేయాలి, బాబ్లీ ప్రాజెక్టు పనులు ఆగేవరకు ఢిల్లీలో ఉందాము' అని అంటారు. బాబ్లీ ప్రాజెక్టుకి సంబంధించి రెండు టి.ఎమ్.సి.ల ప్రాజెక్టు కడితే, ఇంత ఆవేశ పడి, ఇంత ఆత్రంగా మాట్లాడుతున్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, తాను గీచిన గీటు దాటని ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, కేంద్రంలో చక్రం తిప్పిన చంద్రబాబునాయుడు, వీరి ప్రాపకంతో కేంద్రంలో అధికారంలో ఉన్న దేవెగౌడ గారు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో, అదే దేవెగౌడ సొంత రాష్ట్రంలో ఆయన పార్టీనే అధికారంలో ఉన్నప్పుడు, అక్కడ 130 టి.ఎమ్.సి. ల ఆల్‌మట్టి డ్యామ్ కడుతుంటే, కనీసం వారు కడుతున్నారనే విషయమైనా ఆయనకు తెలిసిందా? మా కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు, ఆ రోజు ప్రతిపక్షనాయకుడుగా ఉన్న జనార్ధనరెడ్డి గారు, మిగిలిన శాసనసభ్యులు అందరు అక్కడకు వెళ్లి ఆల్‌మట్టి కడుతున్నారన్న విషయం అసెంబ్లీలోప్రస్తావనకు తీసుకువచ్చి చెప్పేంత వరకు వారు కుంభకర్ణుని నిద్ర పోయిన మాట అవాస్తవమా లేదా అని అడుగుతున్నాను. ప్రతిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉండి గట్టిగా చెప్పింది. వీరు అధికారంలో ఉండి, వీరి చెప్పు చేతల్లో ఉన్న ప్రభుత్వం కేంద్రంలోఅధికారంలో ఉంటే, వారి పార్టీకి సంబంధించిన ప్రభుత్వమే కర్నాటకలో అధికారంలో ఉన్నప్పుడు వారితో ఆపించగలిగారా? ఒక టి.ఎమ్.సి. నీటి కెపాసిటినైనా తగ్గించగలిగారా అని అడుగుతున్నాను. 130 టి.ఎమ్.సి.ల నీటి పరిమాణంలో వారు ప్రాజెక్టు కడుతుంటే కనీసం దానిని ఆపలేదు. అది కడితే కృష్ణా డెల్టాకి పూర్తిగా, శాశ్వతంగా అన్యాయం ఔతుంది. 150 సంవత్సరాల కృష్ణా డెల్టా నాశనము అవుతుందన్న విషయం చెపితే, అటువంటి పరిస్థితిలో పులిచింతల లాంటి ప్రాజెక్టులైనా వదిలి పెడదామనే ఆలోచన వారికి వచ్చిందా అని అడుగుతున్నాను. ఈ రోజు బాబ్లీ గురించి మొసలి కన్నీరు కారుస్తున్నారు. బాబ్లీ ప్రాజెక్టుని ఆపలేకపోయాం కాబట్టి, మమ్మల్ని రాజీనామా చేయాలని అంటున్నారు. బాబ్లీ గురించి మేము ఏమి చేయలేదని అడుగుతున్నాను. బాబ్లీ ప్రాజెక్టుని అక్రమంగా కడుతున్నారని మేము ప్రధాన మంత్రికి చెప్పాము. సి.డబ్ల్యు.సి.తో చెపితే వారు క్యాటగారికల్‌గా, నిర్ద్వంద్వంగా ఇది కట్టకూడదని ఇన్‌స్ట్రక్షన్స్ పంపించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగార్ని ఢిల్లీకి పిలిపించి, వాటర్ రిసోర్సెస్ మినిస్ట్రీ దగ్గర మీటింగ్ ఏర్పాటు చేసి, దాంటో ఆయనను ఒప్పించాము. ఇది కట్టము అనే మాట ఆయనతో అనిపించాము. ఒక రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమంత్రి, తాను ఆక్కడ చెప్పిన మాట తప్పి మళ్లీ కట్టే కారక్రమం చేస్తే, ఒక మోసపూరిత కార్యక్రమం చేస్తే, కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన వాట తప్పితే, అప్పుడు న్యాయంగా మేము చేయాల్సిన కార్యక్రమం సుప్రీమ్ కోర్టుకి వెళ్లడం. మేము సుప్రీం కోర్టుకి వెళ్లామా లేదా. సుప్రీం కోర్టుకి వెళితే, వీరు అంటారు, సుప్రీం కోర్టులో మీరు సరైన అడ్వకేటుని పెట్టలేదు అంటారు. సుప్రీం కోర్టు లో పరాశరం లాంటి అడ్వకేటును పెట్టి కేసును ఆర్గ్యూ చేయిస్తే ఒకటి రెండు వాయిదాలు పడ్డాయి మళ్లీ వచ్చే నెలలో 3 వ వాయిదా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్య యుతంగా మేము చేస్తున్నాం తప్ప , విరుద్ధంగా ఏమీ చేయలేదు. మేము

ప్రజాస్వామ్యయుతంగా ప్రతి కార్యక్రమం చేస్తూ ఉంటే, వారు ప్రతి దానిని రాజకీయం చేసే కార్యక్రమం చేస్తున్నారు. గురువింద గింజ అనే సామెతలు ఊరికే పుట్టలేదు. ఇటువంటి వాళ్లను చూసే అవి పుట్టాయి. ఇప్పటికైనా మనవి చేస్తున్నాను ఒక్క ఆంధ్ర ప్రదేశులోనే ఇటువంటి ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి మిగిలిన రాష్ట్రాలలో ఎక్కడా కూడా , ఆ రాష్ట్రానికి సంబంధించిన ఒక సమస్య వస్తే మరీ ముఖ్యంగా సేద్యపు నీటి రంగానికి సంబంధించిన ఏ సమస్య వచ్చినా ఆ రాష్ట్రానికి సంబంధించిన అన్ని రాజకీయ పార్టీలూ ఒక్క త్రాటిపై నిలచి పోరాడుతాయి కానీ, దురదృష్టం ఇది మన రాష్ట్రంలోనే దీనికి విరుద్ధంగా ఉంటుంది. మన రాష్ట్రానికి సంబంధించి పులిచింతల ప్రాజెక్టు కడుతూ ఉంటే కోర్టుకు పోయి మన రాష్ట్రానికి చెందిన రాజకీయ పార్టీలు ఆపాయి. సంవత్సరాలు, నెలలు పోరాడి, నానా కష్టాలూ పడి మళ్లీ కోర్టు అనుమతి తీసుకు వచ్చి ప్రాజెక్టులు కట్టే కార్యక్రమం చేస్తే , అందుకు సంవత్సరం, సంవత్సరంన్నర రోజులు అనవసరంగా కాలం వృధా అయింది. ఈ రోజు పోలవరం ప్రాజెక్టు మేము కడుతూ ఉంటే ఇటువంటి మహత్తరమైన ప్రాజెక్టులు కడుతూ ఉంటే, 40-50 సంవత్సరాలుగా కట్టమని రాష్ట్రానికి సంబంధించిన ప్రతి ఒక్క తెలుగు వాడూ కుడా ఎదురు చూసిన ప్రాజెక్టు మేము కడుతూ ఉంటే అభినందించాల్సింది పోయి, అభినందించకపోతే పోయె దీనిని ఆపాలని మళ్లీ కోర్టుకు పోయిన ఘన కీర్తి ఈ రాష్ట్రానికి సంబంధించిన కొన్ని రాజకీయ పార్టీలది. అయినా కూడా మనవి చేస్తున్నాను. ఎన్ని రకాల ఇబ్బందులు వారు పెట్టినా లెక్క చేయము. తప్పనిసరిగా ముందుకు పోతాము. అ చిత్తశుద్ధి మాకు ఉంది. ప్రతి రోజూ దీనికి సంబంధించి బురద జల్లే కార్యక్రమం వారు ఎంత చేసినా మేము లెక్క చేయము. ఈ రాష్ట్ర ప్రజలకు మేము బాధ్యులం . తప్పని సరిగా రాష్ట్రానికి , రాష్ట్ర ప్రజలకు సంబంధించి మేము పూర్తి స్థాయి బాధ్యత వహిస్తాము. ఈ రాష్ట్రంలో ప్రతి సేద్యపు నీటి రంగానికి సంబంధించిన ప్రతి ప్రాజెక్టుకీ కూడా మేము కాలపరిమితి విధించి పూర్తి చేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తాము. ఏ విధంగా వారు మాట్లాడినా దానిని మేము లెక్కపెట్టము. అనుకున్న కార్యక్రమాలను సాధించి తీరుతామని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాము.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మేము ప్రొటెస్ట్ చేస్తాము.

MR.SPEAKER : Already you have registered your protest.

Sri P.Keshav: He cannot make further allegations.

(Interruptions)

MR.SPEAKER: Whatever you have referred those matters have been addressed including Babli. The Government has reacted. That is the normal practice. From your party as Dy.Leader of the Opposition you have expressed and the Government has reacted .The matter is closed.

(Interruptions)

Now I cannot convert this into a debate.

ఉ.9.40

This is Question Hour. When you are registering your protest you have raised many issues. Government has reacted to it. Now the matter is closed.

Dr. N. JANARDHANA REDDY (Nagar Kurnool): He has taken his name.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు దానిని మరల ఒక చర్చక్రింద మార్చమంటారా? మీరు నిరసన తెలిపే సమయంలో అనేక అంశాలు ప్రస్తావించారు. దానికి ప్రభుత్వం జవాబు చెప్పింది.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి: ఇది కరెక్ట్ కాదు. వారు మమ్మల్ని ఏమైనా తిట్టవచ్చా?

( తెలుగుదేశం సభ్యులనుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్ క్లోజ్ అయినది. మీరు ఆ క్వశ్చన్‌పై సమాధానంతో శాటిస్‌ఫై కాకపోయినందువల్లే you have expressed your protest. మీరు మాట్లాడి కూర్చున్నారు. వారు వాకౌట్ చేశారు. On the protest, Government has reacted. We will leave it here. Let us not convert it into a debate. This is the normal practice. You will be getting an occasion. We are already in the 2nd Question. You have to understand. I cannot convert this into a debate. మీరు నిరసన తెలిపినప్పుడు రెండు, మూడు ఇస్యూస్ మాట్లాడారు. గవర్నమెంట్ దానిపై వారి జవాబు చెప్పింది. On the matters raised by you they have reacted. Now, leave it here please. We will take up the Question Hour. This is the practice. I am sorry. It cannot be done. It cannot be converted into a full-scale debate. ఈ మ్యాటర్ క్లోజ్ చేయటానికి ముందు మీరు నిరసన తెలిపి కూర్చున్నారు. గవర్నమెంట్ సమాధానం చెప్పింది. That is how it goes on. We cannot continue like this further.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్ (విశాఖపట్నం ఒకటి ): అధ్యక్షా,.................(అంతరాయం)

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, ఇదేమిటి సర్? వారు బురదచల్లితే మేము కడుక్కోవాలా?

MR. SPEAKER: As a principle I am telling you. I am coming to your rescue only. Do you want a debate on this?

SRI P. KESAV (Uravakonda): Sir, we want to clarify one thing.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మనం క్వశ్చన్ అవర్‌లో ఉన్నాము. గవర్నమెంట్‌నుండి రిప్లై వచ్చిన తరువాత ఒకసారి, రెండుసార్లు సప్లిమెంటరీస్ అడగవచ్చు. You were not satisfied with the Government's reply. దానిపై మీరు నిరసన తెలిపారు. ఆ సందర్భంగా అనేక అంశాలపైన మీ నిరసన వ్యక్తంచేశారు. ఒక పార్టీవారు వాకౌట్ చేశారు. మీరు ప్రొటెస్ట్‌చేసి కూర్చున్నారు. Government has a right to reply. While replying, the Government apart from mentioning on all the issues, మీరు ఏయే అంశాలపైన నిరసన తెలిపారో ఆయా అంశాలపైన స్పందిస్తూ ఓవరాల్‌గా on the policy matter they must have made a mention. The matter is closed. వారు మాట్లాడిన తరువాత మరల మీరు మాట్లాడతామంటున్నారు. క్వశ్చన్ అవర్‌లో ఈవిధంగా జరగదు కదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం): అధ్యక్షా, నేను సబ్జక్ట్‌లోకి పోవటంలేదు. ఈ క్వశ్చన్ నేను అడగలేదు. మా డెప్యూటి లీడర్ అడిగారు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. ప్రజలంతా వాచ్ చేస్తున్నారు. మీరు కూడా ఆలోచించాలి. పదేపదే నా మీద ఆరోపణలుచేస్తూ, ఆల్బమ్‌ట్టిని తీసుకువచ్చి నన్ను

ఎటాక్ చేస్తున్నారు. అన్ని రాజకీయపార్టీలవారము కోఆపరేట్ చేస్తాము, అందరినీ రిక్వెస్ట్‌చేసి ఢిల్లీకి తీసుకువెళ్లి ఫైట్ చేయమని మేము చెబితే దానిపై ఎదురుదాడి చేయటం ఏమిటి? మేము బి.ఎ.సి.కి కూడా రావటంలేదు. మాకు సరైన అవకాశాలు రావటంలేదని ప్రొటెస్ట్ చేస్తూ మేము బి.ఎ.సి.కి కూడా రావటంలేదు. అందరు ఫ్లోర్ లీడర్స్ ఉన్నారు. వారిని అడగండి. ఈరోజు ముఖ్యమంత్రిగారు మాట్లాడిన దానిపై అపోజిషన్ లీడర్‌గా ఉన్న మాకు అవకాశం ఇవ్వాలా, లేదా? అపోజిషన్ లీడర్ మాట్లాడాలి కదా? ముందు దీనిపైన రూలింగ్ ఇవ్వండి. తరువాత నేను మాట్లాడతాను.

MR.SPEAKER : There is already a ruling. I will quote the ruling. This is the ruling given on 31-3-1999 with regard to making comments on the Members who staged walkout or suspended from the House. It is stated by the then Hon'ble Speaker:

> " if any allegation of defamatory or incriminating nature is made, while registering the protest, before walkout, the Chief Minister or Minister or any other Member affected by such remarks, has a right to rebut comment and elucidate or explain, to make the records straight, even though the Member who made such comment was not present in the House.
>
> To preserve the reputation and to prevent the Floor being used for levelling un-substantiable charges, it is not possible to impose total embargo to comment on protests and suspensions as suggested by the then Member, unless the protest is free from personal charges and accusations.
>
> I therefore, reiterate my earlier ruling that the Minister and Members are free to comment on the charges made while protesting or getting suspended from the House even though such Members are not present in the House."

ఆరోజు ఉన్న గౌరవ సభాపతి ఉద్దేశ్యం ఏమంటే వాకౌట్ చేసిన సమయంలో.......... ..........(అంతరాయం)

SRI P. KESAV: Does it apply here?

MR. SPEAKER: Kindly listen. Let me make it clear. To cut the matter short, the Question is very clear. మీరు నిరసన ఎందుకు తెలిపారంటే you were not satisfied with the reply. దానిపైన మీరు నిరసన తెలిపారు. నిరసన తెలిపే సమయంలో అనేక అంశాలపై మాట్లాడుతూ మీరు మీ నిరసనను తెలిపారు. Lot of allegations or whatever could be your point of view, you have made while protesting. ఈ ప్రొటెస్ట్ అయిన తరువాత, like I read out it is very clear, the Government has right to reply and they have given their reply and during the course of the reply, the question of allegation does not arise. It is only rebutting the allegations. That is the point. Now we will leave it here. Just to express myself I have to make the matter very clear to the House. So I have made the matter very clear.

(Interruptions)

This is not my ruling. It is the previous ruling. I have only quoted that. I am only enlightening you on the ruling.

SRI P. KESAV: Is it applicable here?

MR. SPEAKER: Definitely it is. Because the Hon'ble Member registering his protest has expressed himself in the way for which it has come. Now we will leave it here.

(Interruptions)

What is that you want? You want to register your protest again.

(Interruptions)

Kindly listen. I have made the matter abundantly clear. This is the option available. These are the rulings given by the earlier Speaker. It is very clear. Now you please resume your seats.

(Interruptions)

మీరు నిరసన తెలిపే సమయంలో ఆరోపణలు చేసినా, ఒకవేళ మీరు అసంతృప్తిని వ్యక్తంచేసినా తరువాత మీ నిరసనపైన ప్రభుత్వానికి వారి అభిప్రాయం తెలిపే హక్కు ఉందనేది గతంలో ఉన్న సభాపతిగారు ఇచ్చిన రూలింగ్. Now, Second Question, Srinivasgaru.........

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు: అధ్యక్షా, విశాఖపట్నంలో ఎడ్యుకేషనల్ జోన్ ప్రతిపాదన పరిశీలనలో ఉందని చెప్పారు..........

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: నిరసన తెలిపే సమయంలో ఆరోపణలు చేశారు. దానిపై రిప్లై చెప్పారు. If you want I will show you the records also. Whatever was stated by this side I will send you the transcript.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: ఇది కరెక్ట్ కాదు. ఆ రూలింగ్‌కు, దీనికి సంబంధం ఏమిటి? What is this?

(అంతరాయం)

ఉ.9.50

శ్రీ ద్రోణం రాజు శ్రీనివాసరావు : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌కి పారిశ్రామిక కేంద్రంగా వెలుగొందుతున్న విశాఖను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు గ్రేటర్ విశాఖగా రూపుదిద్దిన తరువాత వివిధ రంగాలలో........

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR. SPEAKER: I gave you opportunity to register your protest. You have registered your protest. Now, the matter has to be closed there. This is the practice. ఒకసారి మీ ప్రొటెస్ట్ రిజిస్టర్ అయిన తరువాత మేటర్ క్లోజ్ అయిపోతుంది. It has to end somewhere.

(Interruptions)

The matter has to end somewhere. It has to be closed. మీ నిరసన తెలిపిన తరవాత మళ్లీ మేం మాట్లాడతామని అటువైపు వారు, ఇటువెపు వారు అంటే ఎట్లా? The matter is closed now. క్వశ్చనవర్ ఇది. It cannot go beyond that. Kindly understand. Please resume your seats now.

Allegations came from this side and that side. The matter is closed now. మీరు ఆరోపణలు చేశారు. వారు సమాధానం చెప్పారు.

(Interruptions)

It is over. క్వశ్చనవర్ క్లోజ్ చేశాను. You have expressed your protest. There ends the matter now. So, I have already enlightened the House on the procedures. I have enlightened the House on the ruling. I have told you what happened here previously. Kindly understand. We will leave it here. You see. వారి సమాధానానికి అసంతృప్తి చెందితేనే కదా మీరు నిరసన తెలుపుతారు. మీ నిరసన తెలిపారు. దానితో క్లోజ్ అయిపోయింది. ఎప్పుడైతే ఈ క్వశ్చన్ చర్చకు వచ్చిందో There have been a lot of issues, which are not relevant to the main question came up. I will send the transcript to you. Kindly go through it and find it. Now, we will leave it here.

శ్రీ పి. కేశవ్: ఆ రూలింగ్ ఇప్పుడు అప్లికబుల్ అవుతుందా సార్?

మిస్టర్ స్పీకర్: One thing that I would like to tell the Members. మీరు నిరసన తెలిపిన తరువాత కూర్చున్నారు.. What is that you want? What is that you want? Do you want a debate? మీరు దయచేసి అర్థం చేసుకోవాలి. మీరు అన్ని వివరాలు చెప్పి ప్రొటెస్ట్ తెలిపారు. You have registered your protest. అంతటితో ఆ సబ్జెక్ట్ క్లోజ్ అయిపోయింది.

(Interruptions)

క్లోజ్ అయిన తరువాత మీరు మాట్లాడేటప్పుడు కొన్ని ఆరోపణలు చేశారు. yes. I will show you the transcript. అప్పుడు ఏమేమి జరిగిందనేది I will show you the transcript. మీరు చూసుకోండి. Please confine yourself only to the question అని నేను క్వశ్చన్ స్టార్ట్ అయినప్పుడే చెప్పాను. Yes. క్వశ్చన్ స్టార్ట్ అయినప్పుడు మొదలే నేను చెప్పాను. Confine yourself to the main question. అందుకే దానికి సంబంధమున్న ఉప ప్రశ్నలు అడగండని మొదలే చెప్పాను. కాని ఎటెటో వెళ్లిపోయారు. Inspite of my cautioning you have registered your protest. There ends the matter. The matter is very clear.

(Interruptions)

You see. ఇప్పుడు కొత్త సాంప్రదాయం వద్దు. The matter is closed. If you want to discuss it, you can come in a different form and I will allow.

(Interruptions)

I will allow you under a different form. But not like this. Once you have registered your protest. మీ నిరసననే దానికి అర్థమండీ.నిరసన అంటేనే You are not satisfied. You are not happy with the reply అనేదే మీ నిరసన. There ends the issue. That is how it is. I will show you the transcript.

(Interruptions)

You see the whole transcript. The whole thing how it went through. Then you will understand.

(Interruptions)

I am sorry. We have to close the issue. The whole House is on a very small trivial issue. We are converting it into a debate and the rest of the agenda is getting wasted. Now, we have to close the matter.

(Interruptions)

We have to draw a line somewhere, close the issue and move on. You are not satisfied and you have registered your protest. The matter is closed. We are still stuck to the first question.

శ్రీ ద్రోణం రాజు శ్రీనివాస్ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌కి పారిశ్రామిక కేంద్రంగా వెలుగొందుతున్న విశాఖను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు గ్రేటర్ విశాఖగా రూపుదిద్దిన తరువాత వివిధ రంగాలలో........

(Interruptions)

What is this? Please take your seats now. It will not be allowed. That is enough.

(Interruptions)

Kindly go back to your seats. Again, it cannot be converted into a full-fledged debate. Please go back to your seats. Please go back to your seats. Please go back to your seats. Please go back to your seats.

(Interruptions)

I have only quoted the procedures that are being adopted in this House. ఇక్కడ జరుగుతున్న సందర్భాలు ఏమేమి వున్నాయో అవి మీకు చదివి వినిపించాను. గతంలో వున్న రూలింగ్ చదివి వినిపించాను. What more do you want on this? I am sorry. This is not done. This is not proper. Please go back to your seats. I request the Members to kindly go back to their seats. With due respect to the Leader of the Opposition I have made it very clear. I set the record very straight. I have made it very clear. గతంలో వున్న రూలింగ్ ఏమిటో కూడా చదివి వినిపించాను. This is how it is. We have to draw a line somewhere. (Interruptions) ప్రతి దానిని చర్చ క్రింద మార్చి గంటలు గంటలునడిపిస్తామంటే ఎట్లా?

(Interruptions)

I have already made it clear. The Question-Hour will close at 10.00 A.M. అందుకే క్వశ్చనవర్ స్టార్ట్ అయినప్పుడేచెప్పాను. Not more than one to two supplementaries. Now, you have converted into full-fledged debate. మళ్లీ దీనిని ఎక్కడికి తీసుకెళతారు? But it cannot just go on like this. మొదటి ప్రశ్నకే గంటన్నర అయితే ఎట్లా ఉంటుంది? I am sorry. I will call for the records and I will pass on them to you.

(Interruptions)

I will pass on the records to you and you go through the transcripts. మీరు నిరసన తెలిపే సమయంలో ఏయే అంశాలు వచ్చాయో ఒకసారి చూసుకోండి. You will not be able to understand that. Please go back to your seats. Kindly go back to your seats. మీరు నిరసన తెలిపే సమయంలో ఏయే అంశాలు వచ్చాయో ఒకసారి చూసుకోండి. They have replied to that. That is all. దయచేసి వెళ్లి కూర్చోండి.

(తెలుగుదేశం సభ్యులు ఇది అసెంబ్లీనా లేక గాంధీ భవనా అనేది కారిఫై చేయాలని స్పీకర్‌ను ప్రశ్నించారు )

We will continue with the Question-Hour. Kindly understand. Ample opportunities have been given to you. Please understand. That is enough.

(అసెంబ్లీని గాంధీ భవన్‌గా డిక్లేర్ చేయండి అని తెలుగుదేశం సభ్యులు ఈ సందర్భంగా అన్నారు)

(Interruptions)

You have expressed your protest.

(Interruptions)

I am sorry. Yes. I am sorry. I am telling you. అందుకే ప్రొసీజర్స్, రూలింగ్ చదివి వినిపించాను. I am sorry. Kindly understand.

SRI P. KESHAV: It does not give respect to you.

MR. SPEAKER: We have to keep the House in order. The House has to function through certain discipline.

SRI K. ROSAIAH: Sir,

MR. SPEAKER: It cannot go on like this. Minister garu, I am very clear on this. There is no issue about this. The matter is very clear. The House has to be disciplined. Come what may.

(Interruptions)

Yes. It has to be disciplined. As a part of bringing discipline in the House I have only quoted the procedures. గతంలో ఇచ్చిన రూలింగ్ ఏమిటో, హౌస్ ప్రాక్టీసెస్ ఏమిటో అవన్నీ కోట్ చేసి చెప్పాను. ఇంతకుముందు జరిగిన ఆ ప్రాక్టీసెస్ కూడా మీకు పంపిస్తానని చెప్పాను. పంపిస్తాను. I will send you transcript also. I am sorry. It cannot go on like this. Please co-operate. We cannot continue like this.

(Interruptions)

I am sorry. I request the Members to co-operate. The matter is closed. We go to the next agenda. Kindly understand and co-operate. Please.

(Interruptions)

Please. We cannot keep dripping like this. గతంలో ఇచ్చిన రూలింగ్‌ను చదివి వినిపించాను. మీకు పంపిస్తానని చెప్పాను. మీరూ చదవండి You go through it and then if you have anything you come back to me. Not more than this. I am sorry. You please sit down.

(Interruptions)

We have to continue. You cannot be so insisting when I have set the record very straight. నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.

(Interruptions)

Nothing more on this. I am sorry. Kindly go back to your seats. Yes. Please go back to your seats.

(Interruptions)

I am sorry. The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 9.59 A.M)

## (After break, the House reassembled at 10.19 a.m)
## (The Hon'ble Speaker in the Chair. )

***********

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్ కంటిన్యూ చేద్దాం . క్వశ్చన్ నెం . 7158..... శ్రీనివాసరావుగారు మాట్లాడండి. అంతకంటె ముందు, డాక్టర్ శైలజానాథ్‌గారూ, ఈరోజు అంటే 28.3.2007 మీ పుట్టిన రోజు సందర్భంగా సభ తరపున మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం .

డాక్టర్ యస్. శైలజానాథ్ (శింగనమల) : థ్యాంక్యూ సార్ .

### విశాఖపట్టణంలో ఎడ్యుకేషన్ జోన్ ఏర్పాటు

ప్రశ్న నెం.192(7158)

సర్వశ్రీ ద్రోణం రాజు శ్రీనివాసరావు – గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) విశాఖపట్టణం నగరంలో విద్యా జోన్‌ను నెలకొల్పుతున్నారన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**ఉన్నత విద్యా శాఖా మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు):**

అ) అట్టి ప్రతిపాదన పరిశీలనలో ఉంది

ఆ) ఆ వివరాలు ఇంకా ఖరారు కాలేదు

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు : అధ్యక్షా, విశాఖపట్నంలో ఎడ్యుకేషన్ జోన్ ఏర్పాటు ప్రతిపాదన పరిశీలనలో వుందని చెప్పిన విద్యాశాఖ మంత్రిగారికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం . ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు పారిశ్రామిక కేంద్రం విశాఖపట్నమని గుర్తించి, మన రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారి కృషి వల్ల గ్రేటర్ విశాఖపట్నంగా రూపుదిద్దుకున్న తర్వాత వివిధ రంగాలలో జరుగుతున్న అభివృద్ధితో భవిష్యత్తులో విశాఖపట్నంకు అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చే అవకాశాలున్నాయి. స్పెషల్ ఎకనామిక్ జోన్, ఫార్మా సిటీ, ఐటి పరిశ్రమలు విశాఖపట్నానికి మరింత కీర్తిని తెస్తున్నాయి. అటువంటి తరుణంలో పెద్ద సంఖ్యలో వస్తున్న వివిధ రకాల పరిశ్రమల్లో పెరిగే ఉద్యోగావకాశాలను అంతర్జాతీయ స్థాయిని సైతం తట్టుకుని స్థానిక యువత చేజిక్కించుకునే విధంగా విద్యాసంస్థలను ప్రోత్సహించవలసిన అవసరం వుంది.

ఉ.10.00

విద్యారంగంలో నాణ్యతా ప్రమాణాలకు అగ్రతాంబూలం ఇచ్చే పలు విద్యా సంస్థలు ఇప్పటికే ఉన్నాయి. 1978లో మిసెస్ జేవియల్ కాల్జ్ మణిహారంగా ఉంది. 1926లో స్థాపించిన ఆంధ్ర విశ్వకళా పరిషత్తు యూనివర్సిటీకి మేధా సంపన్నుడు డా. సర్వేపల్లి రాధాకృష్ణుడుగారు 1931–36 వరకు వైస్ ఛాన్సలర్‌గా పని చేశారు. 1902లో ఆంధ్రా మెడికల్ కాలేజి ప్రముఖ వైద్యులను అందించింది. ప్రాథమిక విద్య సైతం ఘనతకెక్కింది. నగరంలో ఎన్నో స్కూల్సు 75 సంవత్సరాలకు పైగా నడుస్తున్నాయి. సెయింట్ యాన్స్ హైస్కూలు మన దేశంలో లేటెస్ట్ ఇన్‌స్టిట్యూట్ . మంత్రిగారు చెప్పిన ఎడ్యుకేషన్ జోన్ స్వరూపము ఎలా ఉంటుంది? అది ఏ ప్రాంతంలో ఎంత ఎక్స్‌టెంట్ ల్యాండ్‌లో , ఎటువంటి మౌలిక సౌకర్యాలతో , ఎప్పటి లోగా ఏర్పాటు చేస్తున్నారు? ఫ్రీ స్కూల్సు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తారా? వాటిలో మేనేజ్‌మెంట్, బయో టెక్నాలజీ, బయో ఇన్ఫర్మేషన్ వంటివి ఇటీవల బాగా ప్రాచుర్యం పొందిన వాటిని నెలకొల్పుతున్నారా? నాలెడ్జ్ ఎకాడమీగా అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థలను ప్రోత్సహిస్తారా?

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుః అధ్యక్షా, వైజాగ్ పోర్టు సిటీ అవడం వల్ల అక్కడ ఎడ్యుకేషన్ జోన్ పెట్టాలని ముఖ్యమంత్రిగారు అన్నారు. అక్కడ గ్యాస్ నిక్షేపాలున్నాయని, ఫార్మాసిటీ త్వరలో ఏర్పాటు అవుతుందని, ఐటి రిలేటెడ్ ఇండస్ట్రీస్ డెవలప్ చేస్తున్నారని, హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్ చేయాలనే ఉద్దేశ్యముతో ఎడ్యుకేషన్ జోన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేయడం జరిగింది. దానికనుగుణంగా రూపకల్పన చేస్తున్నాము. విధి విధానాలకు సంబంధించి రూపకల్పన దిశలో ఉంది. వారు వైజాక్ శాసనసభ్యులు కాబట్టి అక్కడున్న ప్రజాప్రతినిధులతో మాట్లాడి చేయడం జరుగుతుంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ వైజాక్‌లో ఏర్పాటు చేయాలని రాజశేఖర్ రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్రానికి ఒక లేఖ వ్రాయడం జరిగింది. ఆ ఇన్‌స్టిట్యూట్ ఏడవది . అది వైజాక్‌కు వస్తుందని ఆశాభావంతో ఉన్నాము. వాటన్నిటిని రూపకల్పన చేసిన తరువాత వైజాక్‌ను ఎడ్యుకేషన్ జోన్‌గా ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నాము. టైమ్ చెప్పలేము. విధి విధానాలు అయిన తరువాత ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## అదిలాబాద్ జిల్లా, దేవపూర్‌లో ఓరియంట్ సిమెంట్ కర్మాగారం 1/70 చట్టాన్ని ఉల్లంఘించుట

ప్రశ్న నెం . 193 (7681)

సర్వశ్రీ చాడా వెంకటరెడ్డి,జి. దేముడు (చింతపల్లి), పి. వెంకటరెడ్డి (మునుగోడు), షేక్ నాజర్‌వలి (విజయవాడ పశ్చిమ),ఆర్.రవీందర్ కుమార్ (దేవరకొండ), పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారాః

అ) ప్రకటిత ప్రాంతాలకు చెందిన గిరిజన గ్రామాలలో గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) ఆదిలాబాదు జిల్లా, దేవపూర్‌లోని ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కలెక్టరు ఉత్తర్వులను 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసా?

ఇ) సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం గిరిజనులకు చె ందిన భూములను స్వాధీనం చేసుకొని భూములు కోల్పోయిన గిరిజనులకు నష్టపరిహారం చెల్లించడం గానీ , పునరావాసం కల్పించడం గానీ చేయలేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఈ) అయితే గిరిజనుల హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం చేపట్టె చర్యలు ఏమిటి?

సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్):అధ్యక్షా,

అ) అవునండీ, అయితే, అట్టి సంఘటనలు ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడల్లా తగిన చర్య చేపట్టడ మవుతున్నది.

ఆ) అవునండీ, భూములు కోల్పోయిన 10 కుటుంబాలలో ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించా లని 3.3.2000 తేది ప్రొసీడింగుల నెం .బి6/6619/99లో ఆదిలాబాదు జిల్లా కలెక్టరు జారీ చేసిన ఉత్తరువులను ఓరియంట్ సిమెటర్ ఫ్యాక్టరీ అమలు చేయలేదు. ఈ ఉత్తరువుల వల్ల నష్టపోయిన సిమెంట్ ఫ్యాక్టరీ గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్‌పిటీషన్ నెం .6145/2000ను దాఖలు చేసి, డబ్ల్యుపిఎంపి నెం ..8113/2000లో స్టే ఉత్తరువులను పొందింది. అందుచేత ఈ విషయం కోర్టు విచారణలో ఉన్నది.

ఇ) లేదండీ.

ఈ) గౌరవ హైకోర్టు నుండి ఉత్తరువులు అందిన వెంటనే , జిల్లా కలెక్టరు అందుకు సంబంధించి తదుపరి చర్య చేపట్టడం జరుగుతుంది.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో గిరిజన గ్రామాలలో చేసిన గిరిజన చట్టాల ఉల్లంఘన జరిగిందని వారే ఒప్పుకుంటున్నారు. ప్రభుత్వ దృష్టికి వచ్చిన వాటి మీద చర్యలు చేపడుతు న్నాము. ప్రభుత్వ దృష్టికి రాకుంటే చర్యలు చేపట్టడం లేదని దీని వల్ల అర్థం అవుతుంది. ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ కాశీపట్టణంలోని దేవపూర్‌లో ఉంది. అది ఒక నియంతగా వ్యవహరిస్తుంది. గిరిజనుల జీవితాలతో చెల గాటం ఆడుతుంది. ఈ కంపెనీ తే.24.1.1981లో భూనిర్వాసితులకు సంబంధించిన నష్టపరిహారం, ఉద్యో గాలు ఇచ్చే సమస్య అలాగే ఉంది. ఆప్రాంతంలో ఉన్న గ్రామాలకు, తండాలకు సంబంధించి ఉపాధి విద్యా వైద్యం, విద్యుత్, భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని ఒప్పందం కుదిరింది. 26 సంవత్సరాలు అవుతున్నా ఆ ఒప్పందాలన్నీ భూస్థాపితం అయ్యాయి. వాటికి తిలోదకాలు ఇచ్చారు. ఆ ప్రాంతంలోని వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. గ్రామసభలో తీర్మానాలు చేశారు. 104 రోజులు రిలేనిరాహార దీక్షలు చేశారు. దీనికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తుంది. కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. కోర్టు తీర్పు వచ్చిన తరువాత ప్రభుత్వం పరిశీలన చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం చొరవ తీసుకొని స్టే వెకెయిట్ చేయించ డానికి చర్య తీసుకుంటుందా? కలెక్టరు సమక్షంలో జరిగిన ఒప్పందం అమలు కాకపోతే ఆ ఫ్యాక్టరీ ఎలా నడు స్తుంది? గిరిజనులకు ప్రభుత్వం సపోర్టు చేయలేదు. 1/70 యాక్టును ప్రభుత్వం అమలుపరచాలని. దానిని అమలు చేసే బాధ్యత గిరిజనులది కాదు. దీని మీద ఏమి చర్య తీసుకుంటుందో ప్రభుత్వం చెప్పాలని కోరుతు న్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, ప్రభుత్వానికి ఎవరైనా పిర్యాదు చేసినా , గిరిజనులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. పిర్యాదు చేయకున్నా అక్కడున్న ఎస్‌టి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూమోటోగా వారి దృష్టికి వచ్చిన వాటిపై కేసులు పెట్టి విచారణ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఆదిలాబాదు జిల్లాలో కాశీపట్టణం మండలంలో దేవపూర్‌లో 1981 జనవరిలో ప్రభుత్వానికి ఫ్యాక్ట రీకి ఒక ఒప్పందం జరిగింది. దానిలో ప్రభుత్వం 240 ఎకరాల భూమిని కర్మాగారానికి కావలసిన భూమిని సేక రించి ఇవ్వాలని, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంతోబాటు, ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని

ఒప్పందం జరిగింది. ఈ ఉద్యోగాల కల్పనలో జిల్లా కలెక్టరుగారు ఏ ఉత్తర్వులు ఇస్తే ఆ మేరకు ఉద్యోగాలు ఇవ్వాలని ఒప్పందం చేయడం జరిగింది.

ఉ.10.30

ఆ విధంగా 1984లో 241 ఎకరాల భూమిని సేకరించి ఫ్యాక్టరీకి ఇవ్వడం జరిగింది. ఇచ్చిన తరువాత వారందరికీ నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. అయితే ఒక రెండు కుటుంబాల వారికి 8 ఎకరాల 39 కుంటల భూమిని సేకరించిన తరువాత నష్టపరిహారం ఇచ్చే విషయంలో ఆ కుటుంబాల వారి మధ్యన ఒక తగాదా వస్తే దానిని ఆ తరువాత పరిష్కారం చేసి వారికి నష్టపరిహారం కూడా ఇవ్వడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ తరువాత ఆదిలాబాద్ జిల్లా కలెక్టరు గారు 1992లో ఆ కేసును పరిష్కారం చేసి, ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని చెప్పి ఆదేశాలు ఇచ్చారు. జిల్లా కలెక్టరు ఉద్యోగాలు ఇవ్వాలని 1994లో ఇచ్చినటువంటి ఈ ఆదేశాన్ని సంబంధిత ఓరియంట్ సిమెంటు ఫ్యాక్టరీ వారు దానికి అంగీకరించకుండా వారు కోర్టుకు వెళ్లడం జరిగింది. ఆ తరువాత 1998లో కోర్టు తీర్పు ఇచ్చింది. ఆ కోర్టు తీర్పు ప్రకారం పది మందికి ఉద్యోగాలు ఇవ్వాలని చెప్పి ఆ జిల్లా కలెక్టరు గారు సిమెంటు ఫ్యాక్టరీకి ఆదేశాలు ఇచ్చారు. సింగిల్ జడ్జి ఇచ్చిన జడ్జిమెంట్ మీద మరలా వారు హైకోర్టుకు వెళ్లారు. ఆ విధంగా కోర్టుకు వెళ్లి వారు స్టే తేవడం జరిగింది. ఆ విధంగా వారు పదిమందికి ఉద్యోగాలు ఇవ్వవలసి వుంది. ఆ స్టే కోర్టులో వుండడం మూలంగా అది పెండింగ్‌లో వుంది. దానికి కావలసినటువంటి పారాపైజ్ రిమార్క్స్‌ను జిల్లా కలెక్టరు గారు పంపించి అక్కడ ప్రభుత్వ పరంగా గిరిజనుల తరపున ప్రభుత్వ అడ్వొకేట్ ఈ విషయంలో ప్రాసెస్ చేయడం జరుగుతుంది. కోర్టు ఉత్తర్వులు వచ్చిన వెంటనే దానిమీద తగిన చర్యలు తీసుకొని గిరిజనులకు ఉద్యోగాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం తగు చర్యలను తప్పక తీసుకుంటుందని చెప్పి నేను తెలియజేస్తున్నాను. ఇదే విషయం కాదు, ప్రభుత్వం కూడా ఒక ఆలోచన చేస్తుంది. మరలా జిల్లా కలెక్టరు గారు సిమెంటు ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని పిలిపించి సామరస్యంగా పరిష్కారం చేసి వారికి ఉద్యోగాలు ఇవ్వాలని, నిజానికి ఆ విధంగా చర్యలు తీసుకొనడానికి మేము ఆలోచిస్తున్నాము. ఆ విధంగా వారికి న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటాము. ఏ ఒక్క నిర్వాసితునికీ నష్టపరిహారం ఇవ్వకుండా పెండింగ్‌లో లేదు, అందరికీ ఇవ్వడం జరుగుతుంది. కోర్టు ఉత్తర్వుల మూలంగా, స్టే రావడం మూలంగా, కేసు పెండింగ్‌లో వుండడం మూలంగా ఆ పది మందికి ఉద్యోగాలు కల్పించడంలో జాప్యం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులకు సంబంధించినటువంటి ఈ భూవివాద విషయాలు ఎన్నో మీకు తెలుసు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ప్రాంతపు భూబదలాయింపు నిషేధ రెగ్యులేషన్ 1959 కానివ్వండి, 1/70 కానివ్వండి, 1969 రెగ్యులేషన్ యాక్ట్ కానివ్వండి, ఇవన్నీ కూడా దీనికి అనుగుణంగా రాష్ట్రంలో వున్న 8, ఉట్నూరు గాని, పాడేరు గాని, ఎల్విన్‌పేట గాని, ఏటూరు నాగారం గాని, కె.ఆర్. పురం గాని,పోలవరం గాని, భద్రాచలం గాని, రంపచోడవరంలో వున్నటువంటి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్స్ ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేస్తూ, ఫిర్యాదులు వచ్చిన మేరకు కేసులు నమోదు చేస్తూ గిరిజనుల యొక్క భూవివాదం పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పి మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చెప్పినటువంటి సమాధానంలో సమస్య ఏమిటంటే ఇప్పుడు వాస్తవికంగా ఈ గిరిజనులకు సంబంధించి కోర్టు తీర్పు వచ్చిన తరువాత మేము ఉద్యోగాల గురించి ఆలోచన చేస్తామని అంటున్నారు. తరువాత ఇంకొక విషయం ఏమిటంటే వాస్తవికంగా దేవపూర్ ఎక్కడైతే ఫ్యాక్టరీ వుందో ఆ గ్రామ పంచాయితీకి సంబంధించి, అదే విధంగా ఆ ఫ్యాక్టరీ చుట్టూరా వున్న గ్రామాలకు

సంబంధించి గాని, దేవపూర్ చుట్టూ వున్నటువంటి పెద్దాపూరు,సోనాపూర్ అంటే వాటి చుట్టూ చిన్న,చిన్న తండాలు వున్నాయి. ఈ తండాలకు సంబంధించి సాలెగూడెం, దొడ్డిగూడెం, గోండు గూడెం, నాయకకాపు గూడెం, బాది గూడెం ఇట్లాంటి తండాలు వున్నాయి. నేను పేర్లన్నీ చదివి సమయం వృథా చేయదలచుకోలేదు. ఈ లంబాడీ తండాలకు సంబంధించి, ఇక్కడి అభివృద్ధికి సంబంధించి డస్ట్ వచ్చి వాళ్ల గ్రామాల పైన పడే అవకాశం వుంది. అందువల్ల వాటిని దత్తత తీసుకొని అభివృద్ధి పరచవలసిన బాధ్యత ఆ ఫ్యాక్టరీ పైన వుంది. దానికి సంబందించి ఏ రకమైన చర్యలు తీసుకుంటారని అడుగుతున్నాను. అదే విధంగా 1/70 కి సంబంధించి ఈ జీవో స్పష్టంగా వుంది. ఏజెన్సీ ప్రాంతములో జీవో నెం.3 ప్రకారంగా ఏజెన్సీ ఉద్యోగాలు స్థానిక గిరిజన యువకులకు దేవపూర్ సిమెంటు ఫ్యాక్టరీలో కల్పించాలి. అయితే ఇవాళ కూడా ప్రభుత్వానికి హక్కు వుంది. చట్టపరంగా చర్యలు తీసుకొనడానికి ప్రభుత్వానికి రైట్ వుంది. నిజానికి ఇవాళ దేవపూర్ సిమెంటు ఫ్యాక్టరీలో వేరే రాష్ట్రాల వారు వచ్చి ఉద్యోగాలు చేస్తున్నారు. అక్కడ ఆదిలాబాద్ వారికి ఉద్యోగాలు లేకుండా పోయాయి. అందువల్ల ఇప్పటికైనా మీరు ప్రభుత్వం ద్వారా వెరిఫికేషన్ చేయిస్తారా? ఈ జీవో నెం.3 ప్రకారంగా మన వారికి ఉద్యోగాలు ఇవ్వవలసి వుండగా వేరే వారికి ఉద్యోగాలు ఎలా ఇస్తారు? అనేది తమ ద్వారా ఒక ప్రశ్న అడుగుతున్నాను. దానికి సరైనటువంటి సమాధానం రావాలి.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్ ః అధ్యక్షా, గౌరవసభ్యులు కోరిన విధంగా .....

మిస్టర్ స్పీకర్ ః ఒక్క నిమిషం, వారిని పూర్తి చెయ్యనివ్వండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి ః ఇప్పుడు కలెక్టరు గారి ముందు జరిగినటువంటి ఒప్పందాలు ఏవైతే, కలెక్టరు గారి ఉత్తర్వులో పిఆర్‌సి నెం.6/661, 6619/99 అంటే 99లో జరిగినటువంటి ఒప్పందము ఏదైతే వుందో, హైకోర్టు సింగిల్ బెంచ్ తరువాత ఫుల్ బెంచ్‌కి వాళ్లు వెళ్లారు. దీని మీద ప్రభుత్వం ఎందుకు కేంద్రీకరించడం లేదని తమ ద్వారా అడుగుతున్నాను. ఇప్పటికైనా మంత్రిగారు దీని పైన ఆ ప్రాంతానికి సంబంధించిన వారు ఎంత ఆవేదన పడుతున్నారో, గిరిజనులు నిరాశా,నిస్పృహలో వున్నారో గమనించాలి. కలెక్టరు గారి ఆధ్వర్యంలో మంత్రిగారి సమక్షంల మాతో బాటు ఒక సమావేశం పెట్టి ఎందుకంటే ఇరవై ఆరు సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర వున్న సమస్య పెండింగ్‌లో వున్న సమస్య, కోర్టులో వున్న సమస్య. దీనికి ఒక మీటింగ్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం చేయడానికి మంత్రిగారు ముందుకి వస్తారని చెప్పి తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్ ః అధ్యక్షా, ఒక్క ఈ పది మంది కోర్టుకు పోయి స్టే తెచ్చుకున్నారు గనుక ఈ నిర్వాసితులకు పరిష్కారం కాలేదు తప్ప మిగతా 230 ఎకరాలు ఇచ్చిన వారందరికీ కూడా ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. నష్టపరిహారం వారికి ఇవ్వడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పిన విధంగా హైకోర్టులో స్టే వుండడం వలన ఆ పదిమందికి ఉద్యోగాలు కల్పించడంలో ఇప్పటికీ పెండింగ్‌లో వుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఇకపోతే ఆ ఫ్యాక్టరీ చుట్టూ వున్నటువంటి తండాలు గాని, గూడేలు గాని వాటిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఆ యొక్క సిమెంటు ఫ్యాక్టరీ మీద వుంది. అవన్నీ ఏమీ చేయడం లేదని గౌరవసభ్యులు చెబుతున్నారు. నేను జిల్లా కలెక్టరు గారితో మాట్లాడి ఆ యాజమాన్యంతో ఒక మీటింగు పెట్టి అక్కడ ఏయే గ్రామాలు ఈ సిమెంటు ఫ్యాక్టరీ ద్వారా ఎఫెక్ట్ అవుతున్నాయో, వారికి ఏమైనా డెవలప్‌మెంట్ జరిగిందా, లేదా? లేకపోతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పించారా, లేదా? వారితో మాట్లాడి తప్పకుండా అభివృద్ధి విషయంలో చర్యలు తీసుకోమని చెప్పి ప్రభుత్వం ఆదేశిస్తుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : Will you have a meeting with them?

శ్రీ చాడా వెంకట రెడ్డి : మీటింగ్ పెట్టండి.

శ్రీ డి.యస్. రెడ్యా నాయక్ : O.K. సార్. కొద్ది రోజుల లోపలే నేను కలెక్టరు, యాజమాన్యమును పిలిపించి, వెంకట రెడ్డి గారిని పిలిపించి తప్పక మీటింగ్‌ను ఏర్పాటు చేస్తాము.

## భూమి రికార్డుల సర్వే నంబర్ల టిప్పన్లు కనిపించక పోవుట

ప్రశ్న నెం.194(7691)

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు) – గౌరవనీయులైన రెవిన్యూ,సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని భూమి రికార్డులకు సంబందించిన సర్వే నెంబర్ల టిప్పాన్లు కనిపించని విషయం వాస్తవమేనా?

ఆ) సెటిల్మెంటు రిజిస్టర్లు (సేత్వార్లు) గ్రామ నక్షాలు కూడా కనిపించకుండా పోయిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు ):**

అ) అవునండి.
సర్వే నెంబర్లకు సంబందించిన 42 లక్షల టిప్పాన్లకు గాను తెలంగాణా ప్రాంతములోని 9.5 లక్షల సర్వే నెంబర్లు మాత్రమే కనిపించకుండా పోయాయి.

ఆ) అవునండీ.
తెలంగాణాలోని 11,203 గ్రామాలకుగానూ 1,097 నక్షాలు లేదా గ్రామాల మ్యాపులు కనిపించకుండా పోయాయి. 2,869 స్వేత్వార్లు కూడా కనిపించకుండా పోయాయి. ఆంధ్రా ప్రాంతములోని 17,137 గ్రామాలకుగానూ 2040 సెటిల్మెంటు రిజిస్టర్లు, 2015 గ్రామ మ్యాపులు మాత్రమే కనిపించకుండా పోయాయి.

(ఇ) ఎఫ్ఎంబిఎస్ / టిప్పాన్లు, మ్యాపులు, సెటిల్మెంటు రిజిస్టర్లను (ఆర్ఎస్ఆర్‌లు, సేత్వార్లు) వెతికి, భద్రపరచి, స్కాన్ చేసేందుకు చర్యలు తీసుకోవడమయింది. సుమారు 3,77,000 ఎఫ్ఎంబిలు, 1,33,000 టిప్పాన్లు, 55 ఆర్ఎస్ఆర్‌లు, 509 సేత్వార్లు 55 గ్రామ మ్యాపులను కూడా కనుగొని, స్కాన్ చేయడమయింది. అనుషంగిక రికార్డులలో అంటే, పక్కా పుస్తకాలలో లభ్యమైన డేటా ఆధారంగా సర్వే నెంబర్లకు సంబంధించిన సుమారు 43,000 టిప్పాన్లను తిరిగి రూపొందించడమయింది. చర్యలు తీసుకొనడం సాగుతుంది.

ఉ.10.40 .

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, 12 లక్షల టిప్పన్‌లు మాయం అయినాయని మీద్వారా మంత్రి గారిని అడిగితే, మంత్రి గారి సమాధానంలో 45 వేల టిప్పన్‌లు రూపొందించడం జరిగిందని అన్నారు. దీనిలోని మెయిన్ క్లాజ్‌లో తెలంగాణాలో గాని, ఆంధ్ర ప్రాంతములో గాని ఈ అసైన్డ్ ల్యాండ్ గుర్తించడానికి కాని, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం కాని ఈ టిప్పన్‌లు లేకపోవడం మూలంగా ఇవన్నీ కూడా దరిదాపుల గ్రామాలలో ఎరైజ్ అయిన మాట వాస్తవమేనా? అదే కాకుండా భవిష్యత్తులో అయినా సరే శాటిలైట్ ద్వారా సర్వే చేసి, సాంకేతిక సిద్ధాంత సర్వే చేసి, రికార్డులు తయారుచేసి, వాటిని భద్రపరచే ఆలోచన ఏమైనా ఈ ప్రభుత్వానికి వుందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడ్డాక కోస్టల్ ఆంధ్రా మరియు రాయలసీమ ప్రాంతానికి సంబంధించి రికార్డులు అన్నీ మద్రాసులో వుండేవి. రాష్ట్రం ఏర్పడిన తరువాత రాజధాని కర్నూలుకు తరువాత హైదరాబాదుకు మార్చినందువలన కొంత రికార్డు ఈ మార్పిడుల వలన పాడైపోవడం, తప్పి పోవడం జరిగింది. ఒకసారి మన రాష్ట్రంలో జరిగిన సర్వే వివరాలు చూస్తే 1861 నుండి 1918 వరకు మొట్టమొదటిసారిగా ఆంధ్ర రీజియన్‌లో సర్వే జరిగింది. అంటే సుమారు వంద సంవత్సరాలు అయిపోతుంది. అలాగే సర్వే నిర్వహించినటువంటి మరియు 1892 నుండి 1929 వరకు రీసర్వే కూడా ఈ ప్రాంతములో, ఆంధ్ర ప్రాంతములో జరిగింది. తెలంగాణా రీజియన్ తీసుకుంటే 1897 నుండి 1928 వరకు సర్వే నిర్వహించింది. 1916 నుండి 1949 వరకూ రీసర్వే చేయడం జరిగింది. అంటే ఈ రాష్ట్రములో ఇన్ని సంవత్సరముల వెనుక జరిగినటువంటి రికార్డ్స్ ఇప్పటివరకూ మన దగ్గర అందుబాటులో వున్నందు వల్ల రికార్డ్ అంతా పాడైపోయినటువంటి ఫిగర్స్ ఇప్పుడు చెప్పడం జరిగింది. దీని కోసం ఇప్పుడు ప్రభుత్వం ఒక పెద్ద కార్యక్రమాన్ని, బృహత్తర కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. గడచిన కాలంలో ఏ ప్రభుత్వం ల్యాండ్ రికార్డ్స్ మీద ఇంత పెద్దయెత్తున శ్రద్ధ కనబరచలేదు. నేడు '' భూ భారత్ '' అనేటటువంటి కార్యక్రమాన్ని రాష్ట్రంలో తీసుకోవడం జరిగింది. ఇది మీకు తెలుసు. నిజామాబాద్ జిల్లాలోనూ పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గడచిన సంవత్సన్నర కాలంగా ఈ ప్రయత్నం పెద్దయెత్తున సాగుతుంది. దేశంలో అందుబాటులో వుంచినటువంటి సర్వేకు అవసరమైనటువంటి టెక్నాలజీని ఉపయోగించి ఈ సర్వేను నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు సక్సెస్ అయితే రాష్ట్రం అంతా చేసి ఈ రికార్డును అప్‌డేట్ చేయాలని ప్రయత్నం జరుగుతుంది. ఈ లోపుగా అందుబాటులో వున్న రికార్డ్సు అన్నిటినీ స్కాన్ చేసి ఫర్‌దర్‌గా ఫ్యూచర్‌లో ఏవీ పాడవ్వకుండా వుండే ప్రయత్నం చేయడం శ్రద్ధగానే చేస్తుంది. ఇక కనిపించకుండా వున్న రికార్డ్సుకు దాని ఆధారిత ఇతర పుస్తకాలు, ఇతర రిజిస్టర్స్‌లో వున్న దీనిని పొందుపరచి తగిన విధంగా రూపొందించే కార్యక్రమం కొనసాగుతుంది. ఏదైనా '' భూ భారత్ '' శాశ్విత పరిష్కారమని మేము పాటిస్తున్నాము. దీని ద్వారా రాష్ట్రంలో మనకు సమగ్రమైన సర్వే నిర్వహించడం జరుగుతుంది. అనేకమైన ప్రయోజనాలు దీని ద్వారా వనగూరబోతున్నాయని నేను సభ్యులకు మనవి చేస్తున్నాను.

## కూకట్‌పల్లి పురపాలక సంఘంలో రోడ్లకు అడ్డంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించుట

ప్రశ్న నెం.195(7525)

**Sri Gummadi Narasaiah** (Yellandu) - Will the Minister for Information and Public Relations, Energy and Coal be pleased to state:

a) Whether it is a fact that transformers for apartments are being set up indiscriminately on the roads and streets in Kukatpally Municipality without any municipal permission ;
b) Whether the officials of the Electricity Department are supplying power to such transformers causing serious traffic congestion ; and
c) If so, the action taken by the Government in the matter?

**MINISTER FOR INFORMATION (SRI MOHD. ALI SHABBER):**

a) No Sir.
b) No Sir.
c) Does not arise.

శ్రీ గుమ్మడి నర్సయ్య : అధ్యక్షా, ఈ క్వొశ్చన్‌కు సంబందించినటువంటి ఆన్సర్ మినిష్టరు గారి నుండి సమగ్రంగా రాలేదనే విషయం మంత్రిగారికి గుర్తు చేస్తున్నాను. చాలా అసంబద్ధముగా వుంది. విషయం రిపోర్టు ద్వారా గాని, వారు తెప్పించుకోవడంలో గాని తప్పు జరిగిందని అనిపిస్తుంది. ఇక్కడ నేను వేసిన క్వొశ్చన్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్స్ మ్యానుఫ్యాక్చర్‌ల నుండి, హుడా అధికారులకు, ఈ కాంప్లెక్స్ కాంట్రాక్టర్స్‌కు దగ్గర సంబంధాలు వుండి జరుగుతున్నాయనేటటువంటిది. అసలు లేదు,లేదు అనే మాట వాస్తవమా? ఫతే నగర్, ఫిరోజ్‌గూడ, శోభన్ కాలనీ, ప్రశాంత నగర్, వినాయక్ నగర్, సాయి నగర్, రాజు కాలనీ, బోయినపల్లి ఈ కాలనీల ఏరియాలలో మనుషులు తిరిగే ప్రాంతాలలో ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టి ప్రమాదాలకు తావిస్తున్నటువంటి పరిస్థితి, వాటిని ఇప్పటికైనా మార్చే అవకాశాలు వున్నాయా? వాటిని మార్చడానికి ప్రయత్నం చేయకపోగా ఇట్లా అసంబద్ధమైన సమాధానాలు చెప్పడం చాలా విచారకరం. ఇప్పటికైనా వాటిని మార్చే .....

మిస్టర్ స్పీకర్ : మినిష్టరు గారు, మెంబర్ మీకు స్పెసిఫిక్ ఇన్‌ఫర్‌మేషన్ అందజేశారు. దాని పైన ఆ ఏరియాలలో ఇబ్బందులు వున్నాయని వారు చెబుతున్నారు. మరలా రీఎగ్జామిన్ చేయించండి.

శ్రీ మొహమ్మద్ షబ్బీర్ ఆలీ : అధ్యక్షా, మీరు ఇచ్చిన ఆదేశాన్ని పూర్తిగా పాటిస్తాము. కాని క్వొశ్చన్ అధ్యక్షా, కుక్కట్‌పల్లి మునిసిపాలిటీలో, గౌరవసభ్యులు చెప్పిన మునిసిపాలిటీలలో ప్లాన్ శాంక్షన్ చేసేది మునిసిపాలిటీ వారు. ప్లాన్ శాంక్షన్ అయినప్పుడు ఆ కాంప్లెక్స్‌లలో ఎక్కడ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టాలని ఒక ల్యాండ్ మార్క్, ఇండికేషన్ కూడా ఆ ప్రాంతములో పెడతామని, అక్కడ ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ రోడ్డులో వచ్చిందని చెప్పినప్పుడు రోడ్డు వైడెనింగ్ చేసినప్పుడు, అండర్‌గ్రౌండ్ చేసినప్పుడు అక్కడ తీసేస్తున్నాము. అలాంటివి రోడ్డు మీద వున్నాయని తెలిస్తే తప్పనిసరిగా దానిని తీసేటందుకు మేము ఏర్పాటు చేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## ప్రాథమిక పాఠశాలలకు కనీస సదుపాయాలు

ప్రశ్న నెం.196(7007)

సర్వశ్రీ / శ్రీమతి ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు), కె. విష్ణువర్ధన్ రెడ్డి (ఆలూరు), ఆదాల ప్రభాకర రెడ్డి (సర్వేపల్లి), మాగుంట పార్వతమ్మ (కావలి), ఎమ్. చంద్రశేఖర్ రెడ్డి (ఉదయగిరి), ఎన్. సుబ్రమణ్యం (సూళ్లూరుపేట), ఆనం రామనారాయణ రెడ్డి (రాపూరు)– గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) రాష్ట్రంలోని మునిసిపల్ కార్పోరేషన్లు, మునిసిపాలిటీలలో గల ప్రాథమిక పాఠశాలలకు కనీస సదుపాయాలు లేని విషయం ప్రభుత్వానికి తెలుసా?

(ఆ) అయితే, అట్టి పాఠశాలలను ఎన్నింటిని గుర్తించడమయింది?

(ఇ) సాధారణంగా అట్టి పాఠశాలలకు, ముఖ్యంగా నెల్లూరు మునిసిపల్ కార్పోరేషనులోని పాఠశాలలకు సదుపాయాలు కల్పించేందుకోసం ప్రత్యేక గ్రాంటును విడుదల చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు ):**

(అ) రాష్ట్రంలోని మునిసిపల్ కార్పోరేషన్లు, మునిసిపాలిటీలలోని కొన్ని ప్రాథమిక పాఠశాలల్లో సరిపడునన్ని సదుపాయాలు అవసరమున్న విషయం ప్రభుత్వానికి తెలుసును.

(ఆ) 1333 ప్రాథమిక పాఠశాలలకుగాను, వివిధ సదుపాయాలను సమకూర్చవలసినట్టి 523 ప్రాథమిక పాఠశాలలను గుర్తించడమయింది.

(ఇ) పట్టణ స్థానిక సంస్థలకు ప్రభుత్వం సాధారణ ప్రణాళికేతర గ్రాంట్లను విడుదల చేసింది. ఈ మొత్తాలను పాఠశాలల్లో సదుపాయాలను ఏర్పాటు చేసుకోవడానికి వినియోగించుకోవచ్చును. మునిసిపల్ పాఠశాలలకు సదుపాయాలను ఏర్పాటు చేయడం కోసం కొన్ని ఎంపికైన పట్టణ స్థానిక సంస్థలు తాత్కాలిక గ్రాంట్లుగా రూ.3.72 కోట్ల మొత్తాన్ని సర్వశిక్ష అభియాన్, డిపిఇపి, ఎ.పి.యు.ఎస్.పి.కి చెందిన సి3 కాంపొనెంట్ నుండి పొందాయి. నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌కి సంబంధించి, సర్వశిక్షా అభియాన్ నుండి తాత్కాలిక గ్రాంటుగా రూ.18.80 లక్షల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదలకు సర్వీసులు అని పలువబడే డిఎఫ్ఐడి నిధుల ప్రాజెక్టు క్రింద రూ.16.58 కోట్ల అంచనా వ్యయంతో 42 మునిసిపాలిటీలలోని పట్టణ ప్రాంత పాఠశాలల్లో త్రాగునీరు, టాయ్‌లెట్ల సదుపాయాలను ఏర్పాటు చేయడం కోసం చర్య కూడా తీసుకోవడమయింది. ఇందిరమ్మ కార్యక్రమం క్రింద ట్యాప్ కనెక్షన్లు, టాయ్‌లెట్లను ఏర్పాటు చేయడానికి పట్టణ స్థానిక సంస్థలు రూ.6.50 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేశాయి. 2007-08 సంవత్సరములో మిగిలిన టాయ్‌లెట్లు, నీటి సదుపాయాల అవసరాలకు వర్తింపజేయడానికి చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః అధ్యక్షా, గతంలో పోయిన సంవత్సరం వరకు కూడా ఈ పాఠశాలలలో ముఖ్యంగా గర్ల్స్ వుండే పాఠశాలలలో కనీస సదుపాయాలు కూడా లేనటువంటి దుర్భర పరిస్థితులు వున్నాయి. అదే విధంగా క్లాస్ రూమ్స్ కూడా ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో అయితే అసలు సదుపాయాలు అనేవి లేని పరిస్థితులు వున్నాయి. దాని తరువాత మంత్రిగారు చెప్పినట్లుగా కొన్ని గ్రాంట్స్ వచ్చాయి. సర్వశిక్షా అభియాన్ కానివ్వండి, డిపిఇపి., కానివ్వండి, ఎపియుఎస్పి., నుండి గాని, డియఫ్ఐడి., నుండి గాని కొన్ని నిధులు వచ్చిన మాట వాస్తవం. కాని మా నెల్లూరు విషయానికి వచ్చినప్పుడు దాదాపు 149 హైస్కూల్స్ వుంటే, దానికి డిపిఇపి., క్రింద ఈ హైస్కూల్స్ రావు. తరువాత 49 క్లాసు రూములు వుంటే 40 క్లాసు రూములలో మేజర్ ప్రాబ్లమ్స్ వున్నాయి. వాటిని బాగు చేయవలసిన అవసరముంది. అదే విధంగా ఫర్నిచర్‌కు సంబంధించి, 14 హైస్కూల్స్‌లో 7 హైస్కూల్స్‌లో కనీసమైనటువంటి ఫర్నిచర్ లేనటుంటి పరిస్థితి వుంది.

ఉ.10.50

అదే విధంగా నెల్లూరు జిల్లాలోని పాఠశాలల్లో 225 టీచర్ పోస్టులలో 170 మంది టీచర్లు మాత్రమే ఉన్నారు. మిగతా 55 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని ఫిలప్ చేసే కార్యక్రమం ఉందా? లేదా? అదే విధంగా ప్రాథమిక పాఠశాలల్లో 207 పోస్టులు ఉంటే కేవలం 107 మంది టీచర్లు మాత్రమే ఉన్నారు. వాటిని కూడా ఫిలప్ చేయవలసిన పరిస్థితి ఉంది. దాదాపు 28 హైస్కూల్స్ ఉంటే 13 పాఠశాలకు విద్యుత్ సౌకర్యం లేదు. చాలా పాఠశాలల్లో టాయిలెట్స్ సౌకర్యం కూడా లేదు. ముఖ్యంగా ఆడపిల్లలు చదివే పాఠశాలల్లో టాయిలెట్స్ లేనందువల్ల వారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో మేజర్ రిపేర్లు ఉన్నందువలన ఆ భవనాలు చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. మీద్వారా నేను మంత్రిగారిని కోరేదేమంటే ఈ స్థితిలో ఉన్న పాఠశాల భవనాలకు రిపేర్లు చేయించే పరిస్థితి ఉందా? ఇందిరమ్మ కార్యక్రమం కింద పాఠశాలలకు నీటి సదుపాయం, టాయిలెట్స్ సౌకర్యం కల్పిస్తామంటున్నారు. ముఖ్యంగా డా.రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా అయిన తరువాత పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణం జరుగుతున్నాయి కానీ ఇంకా చేయవలసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి. ఆ పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పించకపోయినట్లయితే పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య పడిపోతుంది. అలాగే ఉపాధ్యాయులు కూడా సరిపడినంత మంది లేకపోవడంతో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి కావున ఇవన్నీ ఎప్పటిలోగా చేస్తారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన చాలా విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. కానీ చాలా కాలంగా విద్యాలయాల్లో కనీస వసతుల విషయంలో నిర్లక్ష్యం జరిగినమాట కూడా వాస్తవం. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎంతో బాధ్యతతో ఈ వసతులను కల్పించాలనే దృక్పథంతో ఉంది. ఇటువంటి కార్యక్రమాలకు సహాయం అందించే సంస్థల ద్వారా నెల్లూరులో మేం కార్యక్రమాలు మొదలుపెట్టడం జరిగింది. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను తొందరలోనే పూర్తి చేయాలనే ప్రభుత్వం కూడా ప్రయత్నాలు చేస్తున్నది. గౌరవసభ్యులు చేసిన ప్రతి విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని 2007-08 సంవత్సరంలో ఈ సదుపాయాలన్నింటిని కల్పించడానికి, ఆ విధంగా సహాయం అందించే సంస్థలద్వారా కల్పించడం జరుగుతుందని నేను ఇంతకు ముందే మనవి చేశాను. ఆ విషయాన్ని గౌరవసభ్యులు కూడా చెప్పారు. కొన్ని సంస్థలు కూడా ఈ విధంగా సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాయి కావున ఆ సదుపాయాలకు అవసరమైన అంచనాలు, ప్రణాళికలు రూపొందించిన తరువాత పాఠశాలలకు అవసరమైన కనీస సదుపాయాలు గానీ, టాయిలెట్స్ గానీ, అదనపు గదుల నిర్మాణం గానీ, వీటన్నింటినీ తొందరలోనే చేపట్టి పూర్తి చేస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఐ.ఐ.టి. స్థాపనకు కమిటీ ఏర్పాటు

ప్రశ్న నెం.197 (7520-వై)

సర్వశ్రీ/శ్రీమతి నాగం జనార్ధనరెడ్డి (నాగర్ కర్నూలు), టి.దేవేందర్‌గౌడ్ (మేడ్చల్), యనమల రామకృష్ణుడు (తుని), పి.కేశవ్ (ఉరవకొండ), ఎ.శ్రీదేవి (ఆసిఫాబాద్), ఇ.దయాకరరావు (వర్ధన్నపేట), సిహెచ్.రాజేశ్వరరావు (సిరిసిల్ల) - గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) మన రాష్ట్రానికి మంజూరైన ఐఐటిని నెలకొల్పడానికి తగిన స్థలాన్ని నిర్ణయించడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందా?

ఆ) సదరు కమిటి నివేదికను సమర్పించిందా?

ఇ) సదరు కమిటీని నియమించక ముందే, హైదరాబాదుకి సమీపమైన మెదక్ జిల్లాలో ఐఐటిని నెలకొల్పడాన్ని సుగమం చేస్తూ తగిన మార్గదర్శకాలను ఇదివరకే రూపొందించిన విషయం వాస్తవమేనా?

ఈ) సభ ఏకగ్రీవ తీర్మానం ద్వారా నిర్ణయించిన స్థలాన్ని మార్చేందుకు తీసుకున్న నిర్ణయానికి న్యాయపరమైన మద్ధతు ఉందా, అయితే ఆ వివరాలేమిటి?

**ఉన్నత విద్యా శాఖామాత్యులు (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు)ః**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ.

ఈ) ప్రతిపాదిత ఐఐటిని నెలకొల్పే స్థల విషయం గురించి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోనందున ఈ విషయాన్ని ప్రస్తావించడం భావ్యం కాదు.

డా. ఎన్. జనార్ధనరెడ్డిః అధ్యక్షా, ఈ అంశం చర్చకు వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు సభలో ఉండి ఉంటే బాగుండేది. ఐఐటి విషయమై ఒకవైపు ఆందోళనలు, నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. కావున ఈ అంశం చాలా ముఖ్యమైనది. దాదాపు అన్ని రాజకీయ పక్షాలు ఈ విషయమై ఆందోళనలు చేస్తున్నాయి కావున ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే బాగుండేది.

ఈ సందర్భంగా ఈ అంశంపై రెండు విషయాలు నేను సభలో స్పష్టం చేయదలచుకున్నాను. 20.2.2002నాడు ఇదే సభలో ఆనాడు ముఖ్యమంత్రిగారు ఒక మోషన్ మూవ్ చేయడం, తీర్మానం చేయడం జరిగింది. " That this House unanimously resolves to request the Government of India to sanction Indian Institute of Technology at Basara immediately as the State Government agrees to provide necessary infrastructure, viz., Land, Roads and Power. " ఆనాడు సభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఆనాడు ప్రతిపక్ష నాయకులుగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రిగారు ఆ సందర్భంగా ఒక సవరణ కూడా ప్రతిపాదించారు. దానిలో కొంత భాగం నేను ఇక్కడ చదివి వినిపిస్తాను. If

need be, ఆరు నెలల్లో గానీ, సంవత్సరంలోగానీ పూర్తి చేయగలిగే వీలుంటే ఈ అకడమిక్ ఇయర్‌లోనే అనగా 2002 జూలై లోగా బాసరలో వచ్చేట్లు చేయాలని చిన్న సవరణ కూడా ప్రతిపాదిస్తున్నామని చెప్పి బాసరలోనే ఐఐటి పెట్టాలని ప్రతిపాదించారు.

తరువాత ఇదే ఐఐటి విషయంలో 5.10.2005 నాడు జరిగిన చర్చ సందర్భంలో ఆర్థిక, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి రోశయ్యగారు కూడా క్లియర్‌గా సభకు తెలియజేయడం జరిగింది. రోశయ్యగారు చెప్పిన విషయాలు వారి మాటల్లోనే ఇక్కడ చదివి వినిపిస్తాను. " అధ్యక్షా, బాసరలో ఐఐటి తీసుకరావాలనే ఆలోచనలో భిన్నమైన అభిప్రాయాలు ఇటు సభలోనూ, అటు బయట కూడా లేదు . అందరి కోరిక కూడా రావాలనే. చాలా సమస్యలపైన భిన్నమైన అభిప్రాయాలుంటాయి కానీ అదృష్టవశాత్తు బాసరలాంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో ఐఐటి రావాలనే మాటలో 7 కోట్ల 68 లక్షల మంది ప్రజానీకం ఒక్క అభిప్రాయంతో ఉన్నారు " అని రోశయ్యగారు ఇదే సభలో చెప్పడం జరిగింది. అదే విధంగా ఉన్నత విద్యాశాఖ మంత్రి శ్రీ పి.వెంకటేశ్వరరావుగారు ఈ సందర్భంగా సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ సంవత్సరం 18.11.2004 నాడు ముఖ్యమంత్రి డా.రాజశేఖరరెడ్డిగారు ప్రధాన మంత్రిగారికి ఒక లేఖ కూడా రాస్తూ బాసరలో ఐఐటీ స్థాపనకు గాను తక్షణ చర్యలు సత్వరం తీసుకోవాలని అభ్యర్థించడం కూడా జరిగిందని చాలా స్పష్టంగా చెప్పారు. అ అభిప్రాయంలో ఎవరికీ బేధంలేదు. ఆ విషయంలో ప్రభుత్వం కూడా స్పష్టంగా ఒక నిర్ణయం తీసుకున్నది. ఈ సభలో జరిగిన చర్చలే దీనికి నిదర్శనం . కానీ సడెన్‌గా 19.12.2006 నాడు ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేస్తూ ఐఐటి రాష్ట్రానికి మంజూరైనదని చెప్పిన సందర్భంలో వారు చెప్పిన ఒక లైన్ చదివి వినిపిస్తాను. "However, the letter of the HRD Minister is constraining us to locate it in Medak District. Having close proximity to metropolitan twin cities, the location of Indian Institute of Technology in Medak District, I am sure, will help to develop backward parts of Telangana, providing opportunities to a large number of our youngsters to pursue high quality technical education." అధ్యక్షా, ముఖ్యమంత్రిగారేమో కేంద్ర మానవ వనరుల శాఖమంత్రిగారి ఆదేశాల మేరకు మెదక్‌లో ఐఐటి పెట్టాలని చెప్పారు. తెలంగాణా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మెదక్ జిల్లా హైదరాబాదుకు చాలా దగ్గరగా ఉన్నందున మెదక్‌లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇంకొక విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. మెదక్ జిల్లాలోని కొల్లూరు చూస్తుంటే మెదక్ జిల్లా వెనుకబడ్డ జిల్లా ఏ మాత్రం కాదు. వేల కోట్ల రూపాయలతో ఆ ప్రాంతంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ అవుతున్నది.

(శ్రీ పి.శశిధర్‌రెడ్డి నుంచి అంతరాయం)

మొట్టమొదట బాసరలో ఐఐటీ స్థాపించాలని ప్రతిపాదించినప్పుడు మెదక్ జిల్లాకు చెందిన శాసనసభ్యుల నుంచి ఎవరూ కూడా అభ్యంతరం తెలియజేయలేదు. ఈ విషయాన్ని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రైలు, రోడ్డు మార్గం, విమానాశ్రయం దగ్గరగా ఉండాలని కేంద్ర మానవ వనరుల శాఖమంత్రిగారు చెప్పారని చెప్పారు. దేశంలో మొత్తం 7 ఒఒటీలు ఉంటే, రూర్కీలో ఐఐటీగానీ, బిట్స్ పిలానీ గానీ, గౌహతి ఐఐటీగానీ అన్ని కూడా వెనుకబడిన ప్రాంతంలోనే ఉన్నాయి . ఖరగ్‌పూర్‌లో ఐఐటి స్థాపించినపుడు అక్కడ సరిపడినంత భవనం కానీ, మౌలిక వసతులగానీ లేవు. నేను ఈ విషయాన్ని రాజకీయం చేయదలచుకోలేదు. ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు.

(శ్రీ పి.శశిధర్‌రెడ్డి నుంచి అంతరాయం)

`ఉ 11.00

కేంద్రంలో అర్జున్ సింగ్ గారు మంత్రిగా ఉన్నారు.

మిస్టర్ స్పీకర్:– మీరు ప్రశ్న అడగండి.

డా ఎన్. జనార్థన్ రెడ్డి:– కేంద్రంలో ఉండే మంత్రిగారు క్లియర్‌గా ప్రెస్ వారు అడిగిన ఒక ప్రశ్నకు చదువుల తల్లి అయిన సరస్వతి కొలువై ఉన్న బాసరలో ఐఐటి ఏర్పాటు చేయవద్దని ఆంధ్రప్రదేశ్‌కు చెప్పలేదని కేంద్ర మానవ వనరుల శాఖమంత్రి అర్జున్ సింగ్ గారు స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదుకు సమీపంలో ఉండాలని కూడా సూచించలేదని బుధవారం విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారని క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఇది డిసెంబరు 20వ తేదీ నాడు జరిగింది. ఎక్కడా కూడా కేంద్ర ప్రభుత్వం క్లియర్‌గా చెప్పినప్పుడు ఇంత మంది గౌరవ సభ్యులము అందరమూ యునానిమస్‌గా బాసరలో ఐఐటి పెట్టాలని చెప్పారు. గోదావరీ నదీ తీరాన ఉంది. బాసర లోపల బాసర డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేసుకున్నాము. అక్కడ దాదాపు రు.20 కోట్లు ఖర్చు పెట్టి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసుకున్నాము. ఇక్కడ హైదరాబాదు హుడా వారు కూడా అక్కడకు వెళ్లి రు.5.00 కోట్లు ఖర్చు పెట్టి బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ కోసం ఖర్చు పెట్టి ఇదంతా చేపట్టడం జరిగింది. దానికి ఎయిర్‌పోర్ట్ లేదన్నది కూడా వాస్తవం కాదు. నాందేడ్‌కు కూడా ఎయిర్ పోర్ట్ 2008 నాటికి ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకురావడానికి అక్కడ పనులు చేపట్టడం జరిగింది అని కూడా మంత్రి గారి దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. అక్కడ రైలు ఉంది. మంచినీటి సౌకర్యం ఉంది. అది నిజామాబాద్‌కు అతి సమీపంలో ఉంది. వేణుగోపాలా చారి గారి అందోళన చూస్తున్నాము. ఒక్క తెలుగుదేశం అని కాదు. గౌరవనీయురాలైన సభ్యురాలు శ్రీదేవి గారు కూడా గత 5 రోజుల నుంచీ అక్కడ హంగర్ స్ట్రైక్ చేస్తున్నారు. టి.ఆర్.ఎస్ నుంచీ రఘుపతి గారు, సి.పి.ఐ నుంచీ ప్రభాకర్ రెడ్డి గారు, అదే విధంగా ఎక్స్ జడ్.పి చైర్ పర్సన్ సుహాసినీ గారు బిజెపి నుంచీ నివేదిత గారు, సిపిఎమ్ నుంచీ బండి దత్తాత్రేయ గారు వీరందరూ కూడా నిరాహార దీక్షలో ఉన్నారు. రాస్తా రోకో చేస్తున్నారు. ఆ ప్రాంత ప్రజలందరూ ఆందోళనలో ఉన్నారు. ఇది మన ఉత్తర తెలంగాణా అని కాకుండా అటువైపు ఛత్తీస్‌ఘడ్ కానీ, మహారాష్ట్ర కానీ ఇది అందరికీ కూడా అనుకూలంగా ఉండే పరిస్థితి ఉంది.

మిస్టర్ స్పీకర్:– మినిస్టర్ గారు చెబుతారు లెండి.

డా ఎన్. జనార్థన్ రెడ్డి:– మేము మంత్రి గారిని ఈరోజు ఒక్కటే కోరుతున్నాము. ఈ రోజు ఇంత మంది ఆందోళన చెందుతున్నారు. మన హౌసే యునానిమస్‌గా రిజల్యూషన్ తెచ్చింది. రోశయ్య గారు కూడా 7కోట్ల 68 లక్షల మంది యునానిమస్‌గా ఒక్కటే అభిప్రాయంతో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం కమిటీ వేశామని చెప్పారు. కమిటీ పోయి విజిట్ చేయకముందే ముఖ్యమంత్రి గారు 26 జనవరి న గవర్నరు గారు లేకుంటే వీరి ప్రసంగంలోపల మేము మెదక్‌లో ఐఐటి పెడతామని చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారు చెబుతారు లెండి. మీరు కూర్చోండి.

డా ఎన్. జనార్ధన్ రెడ్డి:- ఒక్క నిముషం అధ్యక్షా, ఇది మన అందరికీ సంబంధించినది. మీ నిజామా బాద్‌కు 40 కి. మీ దూరంలో ఉంది. మేము మీ అందరి కోసం పోరాడుతున్నాం కదా సర్. ఎన్.ఎస్.యు.ఐ కార్యకర్తల స్టేట్‌మెంట్ కు కూడా IIT at Basara అని ముఖ్యమంత్రి గారు మళ్లీ చెప్పినట్లు పేపర్లో చూశాము. ఈ రోజు ఒక్కటే మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

MR. SPEAKER: You are demanding that it should be set up at Basara.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- వారం రోజుల లోపల కమిటీ రిపోర్టు ఇస్తాము అన్నారు. ఒకవేళ ప్రభుత్వమే అది బాసరలో కాకుండా మెదక్‌లోనే దానికి సూట్ అయ్యేట్లుగా నిర్ణయం తీసుకుని ఉంటే వెనుకబడిన ప్రాంతా లకు చాలా అన్యాయం జరుగుతుంది. ఆదిలాబాద్‌కే కాదు. ఎంటైర్ ఆ మూడు, నాలుగు జిల్లాలకు కూడా అన్యాయం జరుగుతుంది. కాబట్టి దయచేసి బాసరలో ఐఐటి ఏర్పాటు చేస్తారా, లేదా అని మంత్రి గారిని అడు గుతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్):- మీరు ఉన్నప్పుడు తీసుకురాలేకపోయారు కదా?

(అంతరాయం)

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు:- మొట్టమొదట జనార్ధన్ రెడ్డి గారు చెప్పిన అప్పటి ముఖ్యమంత్రి గారు ఈ అసెంబ్లీలో విషయం రెయిజ్ చేయడం తరువాత ఇక్కడ చర్చకు వచ్చిన తరువాత రోశయ్య గారు సమాధానం చెప్పడం, ఇక్కడ ముఖ్యమంత్రి గారు ఇక్కడ లెటరు రాసి ఐఐటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇవ్వాలని చెప్పి ఎమ్‌హెచ్‌ఆర్‌డి మినిస్టర్ గారికి లెటరు రాయడం ఇంతవరకు ఇది పూర్తిగా కరక్ట్ సార్. దాని తరువాత గవర్నమెంట్ దగ్గర నుంచీ ముఖ్యమంత్రి గారు అంత తొందర చేసినా ఓరల్ రిప్రజెంటేషన్స్ దానికి అనుగు ణంగా అర్జున్ సింగ్ గారు 16.12.2006 న ఒక లేఖ రాయడం దరిగింది. ఆ లేఖ ఒకసారి ఇక్కడ చదువు తాను. వేరే అర్థాలు రాకుండా. "Dear Dr. Reddyji, as you are aware that the Ministry of Human Resources Development is taking major initiatives in the field of technical education, which will have great implications for the future of the country. In continuation of these initiatives, the Ministry proposes to establish three new Indian Institutes of Technology during the XI FiveYear Plan Period. I am glad to inform you that one of them would be set up in your state. While we are engaged in the process of seeking necessary approvals at our end, I am writing you to kindly allot, free of cost approximately 500-600 acres of land for this purpose at a suitable location in your state. The location identified should have necessary physical and social infrastructure, which includes good road, rail and air connectivity." అని చెప్పి ఈ లేఖలో రాయడం జరిగింది. దానికి అనుగుణంగానే ఈ లేఖ ఇక్కడకు వచ్చిన తరువాత రైల్ కనక్టివిటీ, రోడ్ కనక్టివిటీ అలాగే ఎయిర్ కనక్టివిటీ ఉండాలంటే హైదరాబాదు సమీపంలో ఏర్పాటు చేయడం బాగుంటుందని చెప్పి అలాగే ఏదైతే తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధి చెందని ప్రాంతంగా ఉన్న మెదక్ జిల్లాలో తీసుకున్నట్లయితే హైదరాబాదుకు సమీపంలో నూ అలాగే వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి చేయడానికి ఉంటుంది అనే ఉద్దేశ్యంతో మెదక్ జిల్లాలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి గారు ఆ రోజున అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం జరిగింది అని కూడా

మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దీని మీద వచ్చిన తరువాత వివిధ భేదాభిప్రాయాలు వచ్చాయి. నేను కృష్ణాజిల్లాకు సంబంధించిన వాసిగా కృష్ణా జిల్లాకు కావాలని చెప్పి నేను ముఖ్యమంత్రి గారిని అడిగాను. అలా కాదు. మనం ఇక్కడ హైదరాబాదు సమీపంలో ఏర్పాటు చేసినట్లయితే ఐఐటి కాలేజీ డెవలప్ అవుతుందని అని చెప్పడం జరిగింది.

శ్రీ పి. కేశవ్:- కమిటీ వేయడం కళ్లనీళ్లు తుడవడానికా?

(అంతరాయం)

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు:-స్పీకర్ సర్, వివిధ రకాల అభిప్రాయాలు, భేదాలు వచ్చిన తరువాత దీని మీద ప్రభుత్వం వారు ఒక కమిటీ వేయడం జరిగింది. ఈ రెండు ప్రదేశాలు కూడా సందర్శించి వీటిలో ఏ ప్రదేశం అనువుగా ఉంటుందని చెప్పి ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ లో సభ్యులు Prof. R. Nataraj, Former Director, IIT Chennai, and former Chairman A.I.C.T.E. అలాగే రెండో ఆయన Prof. N. Balakrishnan, Associate Director, Institute of Science, Bangalore. మూడో వ్యక్తి Prof. Rajeev Singhal, Director, International Institute of Information Technologies, Hyderabad. ఈ ముగ్గురినీ కూడా కమిటీలో వేశాము. ఈ ముగ్గురూ కూడా రెండు మీటింగ్‌లు అయ్యాయి. ఆ ప్రాంతాలు వెళ్లారు. సందర్శించారు. అక్కడ అందరూ విజ్ఞాపనలు ఇచ్చారు. వాటిని అన్నిటినీ తీసుకుని పరిశీ లించి నిర్ణయం తొందరలో రిపోర్టు ద్వారా ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. ఆ రిపోర్టు పెండింగ్‌లో ఉంది. రిపోర్టు ఏ రోజు వస్తే, వారు ఏ ప్రదేశం సూచిస్తే దానికి అనుగుణంగానే ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇందులో గవర్నమెంట్ భేషజానికి పోవడం కానీ లేకపోతే మేము ప్రపోజ్ చేసిన చోటే ఇవ్వాలని కానీ, చంద్రబాబు నాయుడు గారు మొట్టమొదట బాసరలో ప్రపోజ్ చేశారు కాబట్టి ఆ ప్రదేశంలో ఇవ్వవద్దని చెప్పేసి ఆలోచన కానీ ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వం ఏదైతే ప్రెస్టీజియస్ ఐఐటి 2001 లో ఆ రోజున ప్రయత్నం చేసినా ఆ రోజున ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తీసుకురాలేకపోయినా, ఆ రోజున కేంద్ర ప్రభుత్వంలో కూడా కింగ్‌మేకర్‌గా ఉండి ఆ ముఖ్యమంత్రి తీసుకురాలే కపోయినా ఈ రోజున కేంద్ర ప్రభుత్వంలో ఉన్న యు.పిఏ గవర్నమెంట్‌ను ఒప్పించి మా ముఖ్యమంత్రి గారు తీసుకు వచ్చిన ప్రిస్టీజియస్ ఐఐటి మంచి ఇన్‌స్టిట్యూట్‌గా అభివృద్ధి చెందాలని మా ప్రభుత్వం యొక్క ఆలోచన.
ఉ. 11.10

ఆ ఇన్‌స్టిట్యూట్‌ని బాగా డెవలప్ చేయించాలని ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన. దానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఈ ముగ్గురి ప్రొఫెసర్స్‌ని కూడా ఈ కమిటిలో నియమించాము. ఈ కమిటీ రిపోర్ట్ రాగానే దానికి అనుగుణంగా ప్రభుత్వం స్పందిస్తుంది. రిపోర్ట్ త్వరలో వస్తుందని మేము ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. రిపోర్ట్ ఏ రోజు వస్తే ఆ రోజున పత్రికల ద్వారా అందరికీ తెలియజేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: He says that he is awaiting the Committee Report. On that anything-else you can say.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: ఎయిర్‌పోర్ట్ ఎక్కడ పెట్టినా ఈ ట్రాఫిక్‌లో వెళ్లాలంటే చాలా కష్టం. నాందేడ్‌కి 70 కి.మీల దూరంలో ఎయిర్‌పోర్ట్ ఉంది. అది కూడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ స్థాయికి చేరుకుంటుంది. ఈ

కాలేజ్ ప్రారంభం కాకముందే అది అయిపోతుంది. రెండవది, అక్కడ ఆల్‌రెడీ వెయ్యి యాభై ఎకరాలు ఐడెంటిఫై చేసి ఇయర్‌మార్క్ చేశారు. ఎవరూ కొనకుండా నిబంధనలతో ఒక జి.ఓ కూడా ఇష్యూ చేశారు. ఎవ రూ వచ్చినా అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిగతా అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుంది. చిన్న ఊరైనా అక్కడ మూడు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మంచినీటి వసతి కల్పించడం జరిగింది. చెక్‌డ్యామ్ కూడా పెట్టించడం జరిగింది. ఒకవేళ అక్కడ ఐ.ఐ.టి వచ్చినా, ఎండాకాలంలో నీటికి ఇబ్బంది లేకుండా ఒక చెక్ డ్యామ్‌కి పదకొండు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది.

MR. SPEAKER: He is saying that he is awaiting Committee Report.

డా.ఎన్. జనార్ధనరెడ్డి: ఈ సభ కంటే కమిటీ ఎక్కువా? సభలో ఇంత మంది ముందర యునానిమస్‌గా రిసల్యూషన్ పాస్ చేసిన తరువాత, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అక్కడ ఉన్న తరువాత కూడా ఏమిటి? నేను ప్రభుత్వానికి ఒక రిక్వస్ట్ చేస్తున్నాను. బాసరలో ఐ.ఐ.టి పెట్టాలని మరొకసారి తీర్మానం పెడదాము. తీర్మానం పెట్టి కమిటీకి ఇద్దాము.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: సార్, academic గా ఎక్కడైతే బాగుంటుందో ఇన్‌స్టిట్యూట్‌కి అని కమిటీ వేస్తే , మళ్లీ రిసల్యూషన్ చేసి ఆ కమిటీకి ఇద్దామని గౌరవసభ్యులు అంటున్నారు. గవర్నమెంట్ కమిటీని అపాయింట్ చేసింది. ఈ ఐ.ఐ.టిని ఎక్కడ పెడితే బాగుంటుంది, ఎక్కడైతే డెవలప్ అవుతుంది అని ఆలోచన చేసి కమిటీ వేసాము. అంతేగాని, చంద్రబాబు నాయుడు గారు ప్రపోజ్ చేసారు కాబట్టి అక్కడ ఆ కాలేజి ఉండకూడదని కమిటీ వేయలేదు. ఐ.ఐ.టి బాసరలో బాగుంటుందా, మెదక్‌లో బాగుంటుందా ఇన్‌స్టిట్యూట్ డెవలప్ అవడానికి ఎక్కడైతే సబబుగా ఉంటుంది అనే విషయం మీద కమిటీ వేసాము. వాటర్ గురించి, ల్యాండ్ గురించి వీటన్నిటి గురించి కమిటీ సభ్యులకు తెలియజేశారు కాబట్టి, కమిటీ ఏ రకమైన నిర్ణయం తీసుకుంటుందో దానికి అనుగుణంగా ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మనవిచేస్తున్నాను. కమిటీ రిపోర్ట్ తొందరగా వస్తుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. ఏ రోజు రిపోర్ట్ వస్తే ఆరోజే మేము తెలియజేస్తామని మళ్లీ ఒకసారి మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER: I understand the importance and everything. అది వాళ్ల వ్యూ. If you want to register anything ...

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: స్పీకర్ సార్, ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. సమస్య లేని దానిని ఏ విధంగా సమస్య క్రింద ప్రభుత్వం మారుస్తుంది అనడానికి ఇది ఒక ఎగ్జాంపుల్. సమస్య లే ని దానిని సమస్య క్రింద మారుస్తున్నారు. యునానిమస్‌గా రెండు సార్లు తీర్మానం చేసాము. ఒ.బిసిల రిజర్వేషన్ సమస్య వచ్చి, సీట్లు పెంచడంలో అంతర్భాగంగానే మూడు ఐ.ఐ.టిలు దేశ వ్యాప్తంగా ఇస్తున్నారు. ఆ విధంగా మనకు కూడా ఇచ్చారు. బాసరలో ఎస్టాబ్లిష్ చెయ్యడానికి అన్ని మౌలిక సదుపాయాలు అక్కడ ఉన్నాయి. రైల్వే లైన్, వాటర్ సప్లై, పవర్ కనెక్షన్, రోడ్ కనెక్షన్, కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. నాందేడ్‌లో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అండర్ కన్స్‌ట్రక్షన్‌లో ఉంది. ఇవన్నీ ఉన్నా కూడా అక్కడ ఎస్టాబ్లిష్ చేస్తామని చెప్పడం లేదు. హైదరాబాద్ పక్కన పెడతాము అన్న తరువాత సమస్య స్టార్ట్ అయ్యింది. మెదక్‌లో పెడతాము అని చెప్పి ప్రకటన చేసిన తరువాత, ఎప్పుడైతే రెండు జిల్లాలలో పెద్ద ఉద్యమం వచ్చిందో అప్పుడు కమిటీ గురించి మాట్లాడి, కమిటీ వేసారు.

నిర్ణయం తీసుకున్న తరువాత ఏర్పాటుచెయ్యబడింది ఆ కమిటీ. ఆ కమిటీ వేసిన తరువాతైనా ఊరుకున్నారా? మళ్లీ గణతంత్ర దినోత్సవం నాడు ముఖ్యమంత్రి గారు, మెదక్‌లో ఐ.ఐ.టి వస్తుందని చెప్పారు. కమిటీ ఎస్టాబ్లిష్ అయిన తరువాత, కమిటీ ఇన్‌స్పెక్షన్ చెయ్యకముందే, ముఖ్యమంత్రి గారు గణతంత్రదినోత్సవం నాడు ఆ విధంగా ప్రకటన చేసిన తరువాత కమిటీ ఏం రిపోర్ట్ ఇస్తుంది? ఆల్‌రెడీ ప్రభుత్వం మేడప్ చేసుకుంది. డిసైడ్ చేసుకున్న తరువాత కమిటీ దీనికి ఎగనిస్ట్‌గా రిపోర్ట్ ఇస్తుందని చెప్పుకోవడం అసాధ్యమైన పని అని నేను అనుకుంటున్నాను. ఈ హౌసకు పవిత్రత ఉంది. స్పీకర్ గారు, తమరు చెప్పండి. మీరు ఆ జిల్లా వాసులే! మీకు ఆ సమస్య గురించి తెలియదా? ఈ హౌస్‌లో రెండుసార్లు తీర్మానం చేసిన తరువాత ఈ తీర్మానానికి, వాళ్లు భాగస్వాములు అయిన తరువాత, కొత్త సమస్య తీసుకొచ్చి, తెలంగాణా జిల్లాల మధ్య తగాదా పెట్టే కార్యక్రమం కాకపోతే ఏమిటిది? ఇది ఏర్పాటు చెయ్యమని మెదక్ వాళ్లు అడిగారా? కొత్త సమస్యను తీసుకొచ్చి పెడుతున్నారు. ఖచ్చితంగా, ఐ.ఐ.టిని బాసరలోనే ఏర్పాటు చెయ్యాలి. వెనకబడ్డ ప్రాంతంలో ఈ ఇన్‌స్టిట్యూట్ రావడం చాలా అవసరం. దయచేసి, ఇంకా సమస్యలలో పెట్టకుండా, మంత్రి గారు అక్కడ ఏర్పాటు చేస్తామని సభలో హామి ఇవ్వాలని, ముఖ్యమంత్రి గారు వచ్చి ....

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: సార్, గౌరవసభ్యులు దేవేందర్ గౌడ్ గారికి మూడు సార్లు చెప్పాను. సభలో రెండు సార్లు చెప్పాను. కమిటీ వేసాము, కమిటీ రిపోర్ట్ పెండింగ్ ఉంది. ప్రభుత్వం కమిటీ రిపోర్ట్ కోసం వెయిట్ చేస్తుంది. ఇది బాసరలోనే పెట్టాలని ప్రెస్ చెయ్యడం కరెక్ట్ కాదు. కమిటీ బాసరలో పెట్టమంటే బాసరలోనే పెడతాము, మెదక్‌లో పెట్టమంటే మెదక్‌లోనే పెడతాము. కమిటీ రిపోర్ట్ ఆధారంగానే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. టెక్నికల్ ఫీజిబిలిటీ ఎక్కడ ఉంటే అక్కడ ఆ విధంగా రిపోర్ట్ ఇవ్వమని, ఇన్‌స్టిట్యూట్ డెవలప్‌మెంట్‌కి ఎక్కడ బాగుంటుందో అడిగాము. దానికి అనుగుణంగా రిపోర్ట్ ఇస్తారని ప్రభుత్వం ఎక్స్‌పెక్ట్ చేస్తుంది. ఆ రిపోర్ట్ ఏరకంగా వస్తుందో ఆ రకంగా తప్పకుండా నిర్ణయం తీసుకుంటాము. ప్రభుత్వం ఇందులో ఎక్కడా వెనకడుగు వేసే ప్రసక్తి లేదు. ఈ కమిటీ 17వ తేదీన అనౌన్స్ చేసాము. వీళ్లు, మొట్టమొదట ఫిబ్రవరిలో ఒక సిటింగ్ వేసారు. మార్చిలో ఆ ప్లేసెస్‌కి వెళ్లి విజిట్ చేసారు. అక్కడున్న ప్రజాప్రతినిధులందరూ వచ్చారు. ఇందాక జనార్ధన రెడ్డి గారు చెప్పినట్లుగా వాటర్ , రైల్వే లైన్, ఎయిర్ పోర్ట్ ఈ రకంగా ఉందని ఆ రోజు చెప్పి ఉండవచ్చు. తప్పకుండా దానిని స్వీకరిస్తారని అనుకుందాము. అక్కడున్న ప్రజాప్రతినిధులు అన్నీ చెప్పారు. కమిటీ ముందు అన్ని విషయాలు చెప్పారు. ఆ కమిటీ నిర్ణయం తీసుకున్న తరువాత ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుంది. దీని మీద ప్రభుత్వం పునరాలోచన చేసేది ఏమి ఉండదు. We are waiting for the Committee Report.

MR. SPEAKER; The matter is closed now. ప్రభుత్వం రిప్లై ఏమిటంటే, we are awaiting the Committee Report అనేది that is the final answer from the Government. Now, please .....

(INTERRUPTIONS)

He is very very clear. Devendar Goud garu, on the Floor of the House the Government has very clearly said that it will await the Committee Report and as per the Committee Report, it will go by. That is the view.

(INTERRUPTIONS)

The matter before me is that you have put forward a demand and the Government has replied and they said they will await the Committee Report. We leave it there. That is enough.

కమిటీ రిపోర్ట్ వచ్చిన తరువాత నిర్ణయం తీసుకుంటాము, కమిటీ ఏ రిపోర్ట్ ఇస్తే, ఆ రిపోర్ట్ allow చేస్తామని చెప్పారు. That is the matter here ...

(INTERRUPTIONS)

ఉ.11.20

MR. SPEAKER: Now we will take up the next question. ఒక్కొక్క నిమిషం మాత్రమే మాట్లాడి, ప్రొటెస్టు చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) : అధ్యక్షా, ......

(ఈ దశలో టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన శ్రీ నారాయణరావు పటేల్ మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతూ పోడియం దగ్గరకు వచ్చి కూర్చొన్నారు)

మిస్టర్ స్పీకర్ : (శ్రీ నారాయణరావు పటేల్‌నుద్దేశించి) మీరు అక్కడకు వెళ్లండి. మీకు అవకాశం ఇస్తాను. First let the Floor Leader be finished.

(సభ్యులు పోడియం దగ్గరే కూర్చొన్నారు)

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : సార్, మీరు ఫ్లోర్ లీడర్స్‌ను ప్రొటెస్టు చెప్పమంటున్నారు. ఫ్లోర్ లీడర్స్ మాట్లాడిన తర్వాత, మెంబర్స్‌కు ఎక్కడ అవకాశం ఉంటుంది?

MR. SPEAKER: You all know - after 09.30 only single supplementary. అయినా సబ్జెక్టు ఉన్న ఇంపార్టెన్స్ బట్టి we have gone upto 11.20. You have to appreciate this.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, మేము చేయగల్గింది మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని, ఫైనాన్స్ మినిస్టర్‌గారిని....

(శ్రీ నారాయణరావు పటేల్ పోడియం దగ్గరే కూర్చొన్నారు)

డా.జి. విజయరామారావు : సార్, హౌజ్ ఆర్డర్‌లో లేదు.

(శ్రీ నారాయణరావు పటేల్ తిరిగి తన స్థానం వద్దకు వెళ్లిపోయారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వంలో ఉన్న పెద్దలందరికీ, ముఖ్యమంత్రిగారికి, రోశయ్యగారికి, concerned Minister కు, గౌరవ శాసనసభ్యులందరికీ రిక్వెస్టు చేస్తున్నాను. ఈ సబ్జెక్టుకు రెండు నిమిషాలు టైమ్ ఇస్తే, క్రోనలాజికల్ ఆర్డర్‌గా ఈవెంట్స్ గురించి చెప్పితే ఒక ఐడియా వస్తుంది. ఆ తరువాత గవర్నమెంట్ ఏ యాక్షన్ తీసుకున్నా మాకు బాధ లేదు.

అధ్యక్షా, 20-2-2002వ తేదీన ఇదే హౌజ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రవేశపెడితే, ఆ సందర్భంగా ఈనాటి ముఖ్యమంత్రి అప్పుడు ప్రధాన ప్రతిపక్షనాయకుడిగా ఉండి, మాట్లాడిన మాటలను నేను చదివి వినిపిస్తాను.

*" ఇప్పుడు అడుగుతున్నది బాసరలో ఐఐటిని, ఐటిఐ ని కాదు, మా రిక్వెస్ట్ ఒకటే. కేంద్ర ప్రభుత్వానికి దీనికి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా మనం ఏర్పాటు చేస్తామని అన్నాము. ఏ మేరకు ఎంత ఫాస్ట్‌గా కావాలంటే, అంత ఫాస్ట్‌గా ఆ మేరకు ఏర్పాటు చేయించగలము.* ***If need be, 6*** *నెలల్లో గాని, సంవత్సరంలో గానీ, పూర్తి చేయగలిగే వీలుంటే, ఈ అకడమిక్ ఇయర్‌లో, అంటే* ***2002*** *జూలై లోగా బాసరలో వచ్చేట్లు చేయాలని చిన్న సవరణ కూడా ప్రతిపాదిస్తున్నాము "*

రోశయ్యగారు మీరు వినాలి.

*" ఈ జూలై అంటే,* ***2002*** *జూలైలోగా, ఈ అకడమిక్ ఇయర్‌లోగా ఏర్పాటు చేయమని ఒక చిన్న అమెండ్‌మెంట్ ప్రపోజ్ చేశాము. దానిని మీరు ఒప్పుకున్నారా? లేకపోతే, మన పని అయిపోయింది, మనం రిజల్యూషన్ పాస్ చేసేశామని కాకుండా, ఈ సవరణ చేయడమే కాకుండా, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి కేంద్రంలో ఉన్న క్లౌట్ పూర్తిగా ఉపయోగించి, అవసరమైన మేరకు ప్రెషరైజ్ చేసి, తప్పనిసరిగా జూలై లోగా స్టార్ట్ అయ్యేట్లు చూస్తారా? రిజల్యూషన్ చేశాం, అయిపోయింది అనుకోకుండా, జూలైలోగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. "*

అని ఆనాడు ఇదే ముఖ్యమంత్రిగారు మాట్లాడారు.

ఇప్పుడు మీరు ఒకసారి ఆలోచిస్తే, 2002, 2004 మరియు 2005 సంవత్సరాల్లో పెట్టాము. రోశయ్యగారూ, మీ మాటలే చెపుతున్నాను. వినాలి.

*" చాలా సమస్యలపైన భిన్నమైన అభిప్రాయాలుంటాయి. కాని అదృష్టవశాత్తు, బాసర వంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో ఐఐటి రావాలనే దానికి* ***7*** *కోట్ల* ***68*** *లక్షల మంది ప్రజానీకం ఒకే అభిప్రాయంతో ఉన్నారు. "*
ఇదే హౌజ్‌లో మీరు చెప్పిన మాటలు ఇవి.

*" ప్రైమ్ మినిస్టర్‌గా పనిచేసిన వారు ఒక మాట అన్నారు, ఆ మాటను గౌరవించడం మీకు న్యాయం, దాన్ని అమలు చేయమని గట్టిగా అడుగుదాం, ఈ తీర్మానాన్ని మార్చవలసిన అవసరం ఉంటే, ఇంకొక తీర్మానం చేయాలి. అయితే, ఇప్పటికే చేసిన తీర్మానానికి కట్టుబడి ఉన్నాము, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో తీర్మానం పాస్ చేసినా, ఈ ప్రభుత్వం దాన్ని గౌరవిస్తుంది తప్ప, దాన్ని మార్చవలసిన అవసరం లేదు, ఆరోజున ప్రధాన ప్రతిపక్షంగా ఉండి సపోర్టు చేశాము, ఈవేళ ప్రభుత్వ పక్షంగా ఉండి కూడా ఆ తీర్మానాన్ని గౌరవిస్తున్నాం."*

అని రోశయ్యగారు చెప్పారు. అదే మాదిరిగా, సంబంధిత మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావుగారు చెప్పారు. *"బాసరలో ఐఐటిని వెంటనే మంజూరు చేయవలసిందిగా మరియు దానికి కావలసిన మౌలిక సదుపాయాలు*

*అంటే, భూమి, రహదార్లు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది "*
*.......*

(కాంగ్రెస్ పక్షం నుండి అంతరాయం)

అదే మాదిరిగా ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు అని మంత్రిగారు చెప్పారు. మేము ఏమంటున్నామంటే, మీరు ఒక మాట చెప్పారు. మీరు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి మాట్లాడుతున్నారు. వెనుకబడిన ప్రాంతంలో ఐఐటి తెస్తామంటున్నారు. వెనుకబడిన ప్రాంతం అంటే ఆదిలాబాద్, బాసర కంటే వెనుకబడిన ప్రాంతం ఇంకొకటి ఉందా అని మిమ్మల్ని అడుగుతున్నాను. మీరు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి చెప్పారు. అక్కడ రోడ్డు ఉంది. రైల్వే లైన్ ఉంది, రైల్వే స్టేషన్ ఉంది. స్వచ్ఛమైన నీళ్లు ఉన్నాయి. అయితే మీరు చెపుతున్న ప్రాంతంలో అయితే కలుషితమైన నీళ్లు ఉన్నాయి. ఆ నీటిని కనుక తాగితే విద్యార్థులు ఐఐటి పాస్ కారు కాని, హాస్పిటల్‌లో చేరే పరిస్థితి వస్తుంది. నాదెండ్‌లో విమానాశ్రయ పనులు చాలా చురుకుగా జరుగుతున్నాయి. రన్ వే మరమ్మతులు జరుగుతున్నాయి. అందుకు గాను రూ.800 కోట్లు శాంక్షన్ చేశారు, బడ్జెట్‌లో పెట్టారు. రాబోయే ఒక సంవత్సరంలో పనులు పూర్తి అవుతాయి. రన్ వే రేడీ అవుతున్నది. కావాలంటే మీ ద్వారా గవర్నమెంట్‌కు ఈ పేపర్లు పంపిస్తాను.

ఈనాడు ఈ వివాదాన్ని ప్రభుత్వం సృష్టించింది. మీరు ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత రోశయ్యగారు చెప్పారు, concerned Minister చెప్పారు. నేను అడిగేది ఒకటే --ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ తీర్మానాన్ని పాస్ చేయడంలో మీరు సహకరించారు. మీరు కూడా పార్టీ. అదే మాదిరిగా ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత మీరు ఒప్పుకున్నారు. మీరే తీర్మానం పాస్ చేశారు. తీర్మానం పాస్ చేసే రోజున మీరు చెప్పారు-- కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని. కాని కేంద్రంలోని Human Resources Development Minister, Arjun Singh స్పష్టంగా చెప్పారు, ఇది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తప్ప, మా నిర్ణయం కాదు, ఎక్కడ పెట్టాలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి అని. ఇప్పుడు మిమ్మల్ని ఒకటే అడుగుతున్నాము--రోశయ్యగారు, మీ మాట మీద మీరు నిలబడండి. ముఖ్యమంత్రిగారూ, మీరు ఏ వాగ్దానాలో చేశారో, ఏ తీర్మానాలు అయితే పాస్ చేశారో, వాటికి కట్టుబడి ఉండండి. ఈ హౌజ్‌లో మూడుసార్లు తీర్మానం పాస్ చేసిన తర్వాత కూడా, ఆ తీర్మానానికే దిక్కు లేకపోతే, ఇక ఈ హౌజ్ యొక్క sanctity ఏమిటో, పవిత్రత ఏమిటో మనమందరం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. కమిటీ వేయాలని కేంద్రం చెప్పలేదు. ముఖ్యమంత్రిగారే మెదక్‌లో పెట్టాలని నిర్ణయించుకున్నారు. కాని ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల వాళ్లు బాసరలోనే పెట్టాలని ఏకగ్రీవంగా కోరుతున్నారు. అదొక పవిత్రమైన స్థలం. సర్వస్వతీ దేవాలయం ఉంది. ఈరోజున ఆ జిల్లాల్లో ఆందోళనలు జరుగుతున్నాయి. ఒక్క జిల్లాలో కాదు, మూడు జిల్లాల్లో జరుగుతున్నాయి. ఇప్పుడు కూడా మీరు చూస్తే, మొన్న వేణుగోపాలచారి నిరవదిక నిరాహార దీక్ష చేస్తుంటే, ఆయన బాగున్నా, తీసుకుని హాస్పిటల్‌లో పడేశారు. అదే మాదిరిగా మా శాసనసభ్యురాలు శ్రీదేవి కూడా నిరాహార దీక్ష చేస్తున్నారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు పంతాలకు, పట్టింపులకు వెళ్లవద్దు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రతిపక్షాలు చెపుతున్నాయి. మీ పార్టీలోని వారు కూడా బాసరలోనే ఐఐటి కావాలంటున్నారు. కాబట్టి మీరు పట్టుదలకు పోవద్దు. అనవసరంగా ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేయవద్దు. అదొక వెనుకబడిన ప్రాంతం .......

(కాంగ్రెస్ పక్షం నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబునాయుడుగారూ, పూర్తి చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : మీరు ఒకసారి చూస్తే, బాసర పవిత్రమైన స్థలం. ఆ ఊరిలోనే ఐఐటి పెడదాం. పంతాలు వద్దు. జిల్లాకు జిల్లాకు మధ్య తగవులు పెట్టకండి. అనవసరంగా మెదక్ జిల్లా వారిని రెచ్చగొట్టవద్దు. వారు ఎప్పుడూ ఐఐటి కావాలని కోరలేదు. దయచేసి కమిటీని విత్‌డ్రా చేసుకోండి. హౌజ్‌లో యునానిమస్‌గా ఒక తీర్మానం పాస్ చేద్దాము. బాసరలో ఐఐటి తప్పకుండా వస్తుంది. ఈ సమస్యను ఇంతటితో పరిష్కారం చేద్దాం. రోశయ్యగారు పెద్ద మనుష్యులు. చిన్నప్పుడు వారిని చూస్తే మాకు చాలా గౌరవంగా ఉండేది, వారు ఇచ్చిన మాట మీద నిలబడతారనే గౌరవం ఉండేది. ఈ హౌజ్‌లో వారు కమిట్ అయ్యారు. కాబట్టి వారు ఏదయితే ఈ హజ్‌లో చెప్పారో, ఆ మాట మీద నిలబడమని అడుగుతున్నాము. ఉ.11.30

మీ ముఖ్యమంత్రి గారు ఏం చెప్పారో, ఆయనకు కూడా చెప్పండి. అనవసరంగా జిల్లాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టకుండా, ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కారం చేద్దామని అందుకోసం అందరం ముందుకు రమ్మని ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ పి. శశిధర రెడ్డి : అధ్యక్షా ..

శ్రీ కె. రోశయ్య : శశిధర రెడ్డి గారూ, మీకు అడ్డం రావడానికి కాదు, స్పీకరు గారి ఆదేశం ప్రకారం రెండు నిమిషాలు చెబుతాను, ఎక్కువ సమయం తీసుకోను.

( తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

ఆ మాట్లాడేది ఎవరో గాని, వారికి ఒక జబ్బున్నట్టుంది. ఒక పెద్ద రోగం ఉన్నట్టుంది. ఎవరు మాట్లాడుతున్నా రన్నింగ్ కామెంటరీ చేస్తారు. దీనికి ఏదైనా వైద్యం చేయిస్తే మంచిది.

అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు చెప్పిన ప్రతి మాటతో నేను ఏకీభవిస్తున్నాను. నేను శాసన సభా వేదిక మీద ఏమి చెప్పానో వారు చదివి వినిపించారు. ఎక్కడా తప్పు చెప్ప లేదు. నాకున్న అభిప్రాయాన్ని స్పష్టంగా చదివి చెప్పారు. దీనిలో ఉన్న ఇష్యూ ఒకటే. ఐఐటి కావాలి, అది కూడా బాసరలోనే కావాలి అని అందరమూ కోరుతూ వచ్చాము. కేంద్ర ప్రభుత్వాన్ని నాకు గుర్తున్నంత వరకూ గత పదేళ్లుగా ఆంధ్రప్రజానీకం కోరుతూ వుంది. ప్రభుత్వాలూ కోరాయి. ఎట్టకేలకు ఒక ఐఐటి ఇస్తామన్నారు. చెప్పిన దానిలో, ఎలా ఉండాలి, కనెక్టివిటీ కూడా చెప్పారు. చెప్పేక ఒక మాట అడుగుతున్నాను. ప్రతిపక్ష నాయకులుగా, అనుభవం కలిగిన నాయకులుగా ఒక మాట చంద్రబాబు నాయుడు గారిని అడుగుతున్నాను. ఆలోచించండి. నేషనల్ హైవే వేస్తున్నపుడు కృష్ణా మీద బ్రిడ్జి పెనుమూడు వద్ద ఉండాలా, లేక పులిగడ్డ వద్ద ఉండాలా అనే వివాదం వచ్చినపుడు ఎక్స్‌పర్ట్సు కమిటీ వేశామా లేదా? ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టుకు ఒక నిర్ణయం అయినాక ఎక్కడ ఉండాలి అని ....

( తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

వారు మాట్లాడినపుడు ఓపిగ్గా విన్నాను. తిరిగి నేను మాట్లాడేటప్పుడు వినే ఓపిక లేదా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : దానికీ దీనికీ ఏమిటి సంబంధం?

శ్రీ కె. రోశయ్య : దేవేందర్ గౌడ్ గారూ, దయచేసి, మీరందరూ మాట్లాడేక , నేను రెండు మాటలు చెప్పేదానికి అవకాశం లేకపోతే ఎట్లా? అది కూడా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేకించి చెప్పారు, రోశయ్య గారూ చెప్పండి అని. లేకపోతే నేను లేవనవసరం లేదు. జనార్ధన రెడ్డి గారూ, దయచేసి మీ ఆర్గ్యుమెంట్సు ఇక్కడ ఏం చెప్పారో అవి కమిటీ ముందు పెట్టండి. ఆ కమిటీని కన్విన్సు చేయండి. నేనిప్పటికీ ఆశిస్తున్నాను. బాసర అంటే మీతో బాటు నేను కూడా వెనకనే ఉండి అమ్మవారికి నమస్కారం పెడతాను. కాని ఐఐటిని మాత్రం పోగొట్టుకోవద్దని మనవి చేస్తున్నాను. తగాదాలు పడి ఐఐటిని పోగొట్టుకోవద్దు. తొలుదొల్త బాసరలోనే అని ... .

(' తగాదాలు పెట్టింది మీరే ' అని తెలుగుదేశం పక్షం నుంచి గౌ. సభ్యులొకరు అన్నారు.)

ఎందుకు తొందర పడతారు? సభలోకి వస్తూనే దేని మీద తగాదా పెట్టుకుందామా అని ఆలోచనతో వస్తే, మీతో మేము పోటీ పడగలమా? మేము కోరేది ఒక్కటే. ఐఐటి కావాలి. ప్రిఫరబ్లీ బాసరలో కావాలి. నేను చంద్రబాబు నాయుడు గారిని వ్యక్తిగతంగా కూడా ఒకటి కోరుతున్నాను. టెక్నికల్‌గా ఒక అభిప్రాయం ఇవ్వడానికి ఎక్స్‌పర్ట్సు స్టడీ అని వేస్తాము. వారి ముందు చెప్పడం తప్పు కాదు. దయచేసి చెప్పండి. కన్విన్సు చేస్తే అక్కడే పెట్టుకుందాము. ఆంధ్ర ప్రజానీకం కోరుతోంది, ఐఐటి కావాలని. వీలైనంతవరకూ బాసరలో వస్తే మంచిది. కాని మరల మరల తీర్మానం చేయడం అంటే అర్థం లేకుండా పోతుంది. సౌకర్యాల గురించి, ఆర్గ్యుమెంట్సు ఇక్కడ ఏవైతే చెప్పారో వాటనన్నింటినీ దయచేసి కమిటీ ముందు ఉంచండి. Let us all try our level best to get it established at Basar. అందుకని మనం వివాదపడి అల్టిమేట్‌గా, అక్కడ కొట్టుకుంటున్నారు కాబట్టి తేలేది కాదని, ఇంకొకరికి ఇద్దామనే పరిస్థితి రావద్దని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీ ద్వారా రోశయ్య గారికి ఒక సజెషను. మీ ద్వారా వారికి ఒక అపీలు. మీరు చెప్పిన పులిగడ్డ రోడ్డుకు ఇది కంపేర్ చేయడానికి లేదు. అక్కడ కాంట్రవర్సీ ఉంది. దీనికి, దానికి కంపేరిజన్ లేదు. ఎందుకంటే ఇక్కడ హౌస్ యునానిమస్‌గా తీర్మానం పాస్ చేశాము. మూడు సార్లు చేశాము. మేము చేశాము, మీరు వచ్చేక చేశారు. రోశయ్య గారు మాట్లాడేరు, 7 కోట్ల 68 లక్షల మంది యునానిమస్‌గా ఏకగ్రీవంగా ఒప్పుకున్నారని, భేదాభిప్రాయం లేదన్నారు. భేదాభిప్రాయం ఎవరు సృష్టించారు? మీరు వేశారు కమిటీ . కమిటీ ఎందుకు వేశారో మీకు తెలియాలి. మెదక్‌లో రావాలని వారు అడగలేదు. అనవసరంగా మీరే వాళ్లను రెచ్చగొట్టారు. దయచేసి అన్ని రాజకీయ పార్టీలూ ఒకటై మాట్లాడుతున్నాము. మీరొక్కరే కమిటీ వేసి, మెదక్‌లో పెట్టాలని చెప్పే పరిస్థితి వస్తోంది. బాసరలో కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఉంది. రోడ్డు లైను ఉంది. దయచేసి, రోశయ్య గారిని కోరేది, ఇంకా తగాదాలు పెట్టి డిలే అయితే అది మీ ద్వారానే గాని మా ద్వారా కాదు. మేము పూర్తిగా సహకరిస్తాము. చాలా క్లియర్‌గా రిక్వెస్టు చేస్తున్నాము. పట్టింపులు వద్దు. ముఖ్యమంత్రి గారు మొండిగా ఉన్నారు. అది మంచిది కాదు. దయచేసి అర్థం చేసుకోండి. మీరే తెచ్చారని చెబుతాము. మాకు కూడా పేరు అక్కర్లేదు. ఆప్పుడు రోశయ్య గారిని స్టేట్‌మెంటు ఇవ్వమంటే ముఖ్యమంత్రి గారు, రోశయ్య గారు, వెంకటేశ్వర రావు గారు ఈ ముగ్గురూ తీర్మానం తీసుకువచ్చారు. వారికే ఆ క్రెడిట్ పోవాలి. కాంగ్రెసు పార్టీ అనే చెబుతాము. బాసరలో పెట్టండి. సమస్య పరిష్కారం కోసం దోహదం చేయాలని మరొకసారి కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు సభలో లేరు. రోశయ్య గారు చెప్పారు ఈ రాష్ట్రంలో ఒక వ్యక్తి అన్నారు. అదృష్టం అన్నారు. మరి కమిటీ ఎందుకు? క్యాబినెట్‌లో ముఖ్యమంత్రి గారికి చెప్పాల్సింది, అనవసరంగా కమిటీ వేస్తున్నారని. రెచ్చిపోతారని, జిల్లాల మధ్య విభేదాలు వస్తాయని, కమిటీ

వేయవద్దని మీరు సూచన చేసి వుంటే నేను మెచ్చుకునేవాడిని. ఆయన అక్కడ సూచన ఇవ్వకుండా ఆర్గ్యుమెంటు చేయడం మంచిది కాదు. ప్రజలు వాచ్ చేస్తున్నారు. ఇప్పటికీ ముఖ్యమంత్రి గారికి సలహా ఇచ్చి, బాసరలో కాలేజి పెట్టడానికి రోశయ్య గారిని, ఎమ్మెల్యేలను, ఎంపీలను, మంత్రి గారిని కోరేది, పట్టింపులకు పోవద్దని. 3 జిల్లాలలో ప్రజల మధ్య ఆందోళనలు లేకుండా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER: Now all those arguments have been put forth by both the Minister for Higher Education as also Minister for Legislative Affairs as to what the Government's stand is. మంత్రి గారు స్పష్టంగా చెప్పడం జరిగింది. If you want to represent anything further in the matter, you can do so by approaching the Committee. That is the view of the Government. If you are not satisfied with the reply given by the Government, I am giving you an opportunity to register your protest. The matter is very clear.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, బాసరకు సంబంధించి, ఐఐటి కోసం గత ప్రభుత్వంలో చుక్కా రామయ్య గారి ప్రేరణతో ఒక ప్రశ్న వేశాను. అప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారు ఇది వస్తే అక్కడే ఉండాలని ప్రభుత్వం మీద వత్తిడి తీసుకువద్దామని అప్పుడున్న ముఖ్యమంత్రి తీర్మానం చేయడం, ప్రతిపక్షనాయకులు, ఇప్పుడున్న ముఖ్యమంత్రి దానిని అంగీకరించడం జరిగింది.

ఉ . 11 . 40

మెదక్‌లో ఉన్న శాసనసభ్యులందరూ కూడా ఆ రోజు ఏకగ్రీవంగా బాసరలోనే పెట్టాలని తీర్మానించడం జరిగింది . తరువాత ఈ రోజు చూక్కా రామయ్యగారి గెలుపు అంటేనే బాసరలో ఐ ఐటికి ఉపాధ్యాయ రంగం ఇచ్చారు . ఈ మూడు నాలుగు అంశాలలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుంది . ఇక్కడ రెండుసార్లు శాసనసభలో తీర్మానం జరిగిన తరువాత దానిని విశ్వాసంలోకి తీసుకోకుండా ఆల్‌పార్టీ, ఆల్ ఫ్లోర్ లీడర్స్‌ను విశ్వాసంలోకి తీసుకోకుండా మెదక్‌లో పెడతామని అంటే, రెండుసార్లు శాసనసభలో తీర్మానించిన దానిని ఏకపక్షంగా చేయడం అనేది ప్రజాస్వామ్యయుతామా ? ఏకపక్షమా ? దీని విషయంలో ప్రభుత్వం చాలా మొండిగా వ్యవహరిస్తుంది . 1000 ఎకరాలపైన బాసరలో ఆల్‌రడీ దానికి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారుచేశారు . 1000 ఎకరాలు మెదక్‌లో ఫలానా దగ్గర ఉందని ఇప్పటికీ గుర్తించలేదు . దానికి కూడా అనేక రకాలుగా గొడవలు జరగడానికి వీలుంది . మెదక్‌కు ఎవరు వ్యతిరేకం . మెదక్ విషయమై మీకు బాగా తెలుసు హైదరాబాద్ తరువాత పొల్యూషన్ ఎక్కువ ఉన్న జిల్లా . వాళ్లు అల్లాడుతున్నారు ప్రాణాంతకమైన నీళ్లు త్రాగుతున్నారు మెదక్ జిల్లావారు . అంత పొల్యూషన్ ఉన్న జిల్లా, ఆంధ్రదేశంలో హైదరాబాద్ తరువాత అక్కడే ఉంది . మేము ఏమిచెబుతున్నామంటే, ఆ పొల్యూషన్ ఆ రకంగా ఉంటే, మళ్లీ పొల్యూషన్ లేకుండా ఉన్న ఆదిలాబాద్, నిజామాబాద్ అన్నింటికీ చివరగా ఉన్నది . దానిని పక్కకు పెట్టారు . ఏ ఆలోచనతో పెట్టారు . కలుషితం లేని వాతావరణం అనుకుని పెట్టారు ? వెయ్యి ఎకరాలపైన తయారయింది, దానిని గురించి ఆలోచన చేయడంలో విఫలం అవుతున్నారు . రిపోర్టు ఎపాయింటింగ్ అంటున్నారు . రెండుసార్లు శాసనసభలో తీర్మానం చేసిన తరువాత కమిటీ ఎవరు వేయమన్నారు ? ఆ కమిటీ రిపోర్టు ఏమిటి ? అసెంబ్లీ కంటే చాలా సుపీరియరా ? ఇంకా ఎవరన్నా, ఎక్కడ నుండియినా ఆకాశం నుండి వూడిపడిందా ? అందుకోసం కమిటీ గురించి ఆలోచించడం అన్యాయం . తమరిని ఒకటే అడుగుతున్నాను . మొట్టమొదటి ఐ ఐ టి ఖరగపూర్, బెంగాలులో ఉంది

. దానికి రైల్వే రూట్ తప్ప ఏమీ లేదు . తరువాత అన్నీ వచ్చాయి . నాందేడ్ దగ్గరకు వచ్చింది అని మీరు చెబుతున్నారు . ఈ రకమైన పద్ధతి జిల్లాల మధ్య తగాదాలు సృష్టించారు . మా సునీతా లక్ష్మారెడ్డిగారు లేస్తున్నారు . పోయినసారి ఆయమ్మ ఇక్కడ శాసనసభ్యురాలు, ఆమె కూడా బల్ల చరిచింది బాసరలో ఐ ఐ టికోసం . మరి ఆ రకమైన బాధ వచ్చింది . ఆమె జిల్లాకు వచ్చింది పోతుంది అనే భయం ఆమెకు వచ్చింది . కాంగ్రెస్‌పార్టీ ఈ తీర్మానానికి పూర్తిగా కట్టుబడి ఉందా లేదా ? శాసనసభ్యులు చెప్పారు, అందరూ చెప్పారు . ముక్త కంఠంతో చెప్పారు . మీరు చెబితే కమిటీని పిలుద్దాము . కమిటీ అసెంబ్లీకంటే ఎక్కువది కాదు . మనమే అసెంబ్లీ నుండి కమిటీ తీసుకుని పోదాము . కమిటీ ముందున్నపుడు ముఖ్యమంత్రిగారు 26 జనవరి నాడు ఎందుకు చెబుతారు? దాని తరువాత ఎందుకు చెబుతారు ? అది ఎట్లా పద్ధతి ? కమిటీ మీద వారికి విశ్వాసం ఉన్నట్లా ? మాకు లేనట్లా ? మీ అభిప్రాయం చెప్పారు .

మీరు కమిటీ వేసిన తరువాత చెబుతున్నారు . అది తప్పు . ఆ రకమైన పద్ధతులలో మెదక్‌కు సంబంధించి మేము వ్యతిరేకం కాదు . ముందు నుండి చెప్పిన అనేక రకాలుగా ఫ్యాబ్‌సిటీతో రావడం జరిగింది . హైదరాబాద్‌కు మెదక్ దగ్గరే, నల్గొండ కూడా దగ్గరే . మెదక్‌కు సంబంధించి సగానికి పైగా ఇదయింది . బాసర మెదక్‌కు దూరం కాదు . ఏ పరిస్థితులలో ఇక్కడ అనవసరంగా జిల్లాల మధ్య చిచ్చు రేపవద్దు . జిల్లాల్లో కావాలని అగ్నికి ఆజ్యం పోసినట్లుగా ఐ ఐ టి విషయంలో ఆ రకమైన కిరాతక చర్యలకు పాల్పడడం సరైన నిర్ణయం కాదు . ఏకపక్షంగా ఆ నిర్ణయం వెనక్కు తీసుకోండి . ఖచ్చితంగా బాసరలోనే ఐ ఐ టి పెట్టడం మన మీరు చెప్పినదానికి కట్టుబడ్డవాళ్లు అవుతారు . దానికి ఎంత చెప్పినా ఈ ప్రభుత్వం వినడంలేదు . మొండిగా వ్యవహరిస్తుంది కాబట్టి ప్రభుతం ఇంకా ఏమన్నా ఆలోచన ఉంటే చెప్పమనండి . మేమేమీ ప్రొటెస్ట్ చేయము .

మిస్టర్ స్పీకర్ ః ఇంకేమీ చెప్పరు . మీ ప్రొటెస్ట్ చెప్పి క్లోజ్ చేయండి .

శ్రీ నోవమల నర్సింహయ్య ః సార్, రోశయ్యగారు కొంత కరుణగా చూస్తున్నారు . మీతో ఏకీభవిస్తున్నాము అటున్నారు, కమిటీ దగ్గరకు పోదామని ఒక మాట అంటారేమో .

మిస్టర్ స్పీకర్ ః ఇస్యూ క్లోజ్ అయిందని చెప్పాను, నర్సింహయ్యగారూ మీ యాక్షన్ ఏముందో ఎనౌన్స్ చేయండి . నెక్స్ట్ సబ్జక్టుకు వెళదాము .

శ్రీ నోముల నర్సింహయ్య ః సార్, ఒక్కటి సార్ . అవతల నిరాహార దీక్షకు కూర్చున్న వేణు గోపాలాచారి గారు కూడా మాకు వద్దండీ, మేము క్రెడిబులిటీ తీసుకోము . కాంగ్రెస్‌కే ఇస్తాను అంటున్నారు.. రాజకీయాల నుండి శాశ్వతంగా పక్కకు ఉంటాను అంటున్నారు . ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు . సిపి ఐ, సిపిఎం, టిడిపి , టిఆర్ఎస్ అందరూ కలిసి చేస్తున్నారు . అయినా కూడా కాంగ్రెస్‌పార్టీ కరుణించరా ? ఈ అంశాలన్నింట్నీ ఆలోచించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అవుతుంది . మొండి వైఖరి, ఖడ్గమృగం ఖడ్గమృగం అంటుంది, ఈ ప్రభుత్వమే ఖడ్గమృగం మాదిరిగా తయారయింది . అసెంబ్లీ తీర్మానం వ్యతిరేకిస్తూ, ఏకపక్షంగా నిర్ణయిస్తున్నారు . ప్రజాస్వామ్య

చరిత్రలోనే అన్ని అంశాలను ఈ రకంగా ఆలోచించకపోవడం అత్యంత హేయమైన, దారుణమైన చర్య. అందుకే బాసరలో ఐ ఐ టి పెట్టనందుకు, పెట్టడానికి కనీసం సుముఖత వ్యక్తం చేయనందుకు నిసరసగా సిపిఎం పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఎం పార్టీ గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

MR.SPEAKER: Mr. Vijayarama Rao garu, it is not that I am compelling you to register your protest. If you are agreed with the reply given by the Government, then it will be all right.

డా. జి. విజయ రామారావు : అదేమిటి సార్, రెండూ మీరే చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : సాధారణంగా అలవాటు ఏమిటంటే, ఒక ఫ్లోర్ లీడర్ లేవగానే తరువాత ఫ్లోర్‌లీడరు నిలబడతారు. ఈ క్వశ్చన్ క్లోజ్ చేశాను. వారు నిరసన తెలిపి బయటకు వెళ్లారు. మీరు సంతృప్తి పొందితే కూర్చోండి. నిరసన తెలపాలంటే you can register your protest.

డా. జి. విజయ రామారావు : సార్, ఈ చర్చలో ప్రభుత్వం తరఫున వచ్చిన సమాధానం చూచి, విన్న తరువాత మాకు అనుమానం వస్తుంది. రెండు జిల్లాల మధ్య విభేదాలు సృష్టించి బాసరలో ఐ ఐ టి, అసలు తెలంగాణాకు రాకుండా పోయే అవకాశం ఉన్నట్లు తగాదాల మధ్య ఆ సంస్థనే తెలంగాణాకు రానట్లు మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. తెలంగాణాకు రావలసిన ఐ ఐ టిని ఇక్కడనుండి తప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు, ప్రభుత్వ ఆ ఆలోచనలో ఉన్నట్లు మాకు కనిపిస్తుంది. ఇదేమిటి సార్ ? ఒక పక్క సమస్యను అధ్యయనం చేయాలని కమిటీ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఆ కమిటీ అధ్యయనం చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రిగారు 26, జనవరి రోజు ఐ ఐ టి పటాన్‌చెరువులో వస్తుంది అని స్టేట్‌మెంట్ చేశారు. ప్రభుత్వ ఆలోచన, నిర్ణయం పటాన్‌చెరువులో, మెదక్ జిల్లాలో ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం నిర్ణయం చెప్పినదానికి కమిటీ కన్‌క్లూజన్‌కు రావాలని ఆరోజు ముఖ్యమంత్రిగారు నిర్ణయించి, పటాన్‌చెరువులో చేస్తామని స్టేట్‌మెంట్ ఇచ్చారా ? రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా ఆనాడు ప్రతిపక్షంగా నాడు కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు 2002 లో, 2005 లో శాసనసభలో తీర్మానం చేసిన సందర్భంగా మెదక్ జిల్లా కు కావాలని, మెదక్ జిల్లాలో స్థాపించాల్సిన అవసరం ఉందని ఏ ఒక్క శాసనసభ్యుడయినా, ఏ పార్టీ నుండి డిమాండ్ చేయలేదు. యునానిమస్‌గా, ఏకగ్రీవంగా తీర్మానంచేసి ఈ రోజు రెండు జిల్లాలో మధ్య విభేదాలు సృష్టించి సమస్యను రోడ్‌పైకి తేవడానికి ప్రయత్నించడం పట్ల ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది. రెండుసార్లు తీర్మానం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రిగారు దీనికి సంబంధించి మంత్రిగారు బాసరలో కావలసిన మౌలిక సదుపాయాలు అన్నీ వున్నాయని సెలవిచ్చారు. దానిపై విభేధించడానికి కారణం ఏమిటో మాకు తెలియడంలేదు. దీని వెనుక కుట్ర ఉంది. ఇది తెలంగాణా ప్రాంతం నుండి తప్పించే ఆలోచన ప్రభుత్వానికి ఉన్న ట్లుగా పెద్దలు రోశయ్యగారు ఇంతకుముందే మాట్లాడిన సందర్భంగా స్పష్టంగా బహిర్గతం అవుతుంది. రెండుసార్లు శాసనసభలొ మౌళిక సదుపాయాలు అన్ని వున్నాయి కాబట్టి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుండి అన్నిపార్టీలవారు బాసరలో ఐ ఐ టి రావాలి అని ఒకవైపు నిరాహారదీక్ష చేస్తున్నారు. ప్రభుత్వం, రోశయ్యగారు చెబుతున్నారు మాకు కూడా పూర్తిస్థాయి సింపతీ ఉందని చెబుతున్నారు కాబట్టి ఇప్పుడయినా తక్షణమే ప్రభుత్వం మనసుమార్చుకోవాలి.

మెదక్‌లో ఐ ఐటి తెచ్చే ఆలోచన ఉంటే దానిని మార్చుకోవలసిన అవసరం ఉంది . ప్రభుత్వం ఆ రకంగా ముందుకు రావడంలేదు కాబట్టి టిఆర్ఎస్ పక్షం, బాసరలో ఐ ఐ టి ఏర్పాటుచేయడానికి ప్రభుతం తన ఆలోచనా సరళిని మార్చుకోనందుకు మేము వాకౌట్ చేస్తున్నాము .

( టిఆర్ఎస్ పార్టీ గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

ఉ.11.50

శ్రీ చాడా వెంకటరెడ్డిః ఐఐటికి సంబంధించిన సమస్య, ప్రశ్న పోయి డిబేట్‌లా ఒక విధంగా జరుగుతోంది. దీనికి సంబంధించి 2002లో మన 12వ శాసనసభ కూడా ఈబాసలోనే ఐఐటి ఏర్పాటు చేయాలని ఏకగ్రీవం గా తీర్మానం చేయడం జరిగింది. ఆ సందర్భంగా మేమందరం పాల్గొన్నాము. మా అభిప్రాయాలు వ్యక్తపరచాము. సరస్వతీకి నిలయమైన బాసరలో ఐఐటి ఏర్పాటు చేయాలని ఏకగ్రీవం గా తీర్మానం చేయడం జరిగింది. ఈనాడు ప్రభుత్వంవారు, మెదక్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి సంబంధించి అన్ని సదుపాయాలు దగ్గర ఉంటాయనే భావనతో ప్రకటన రూపంలో అభిప్రాయానికి రావడం జరిగింది. ప్రక టించడం జరిగింది. దీనితో మెదక్‌లో ఉన్న ప్రజానీకానికి, శాసనసభ్యులకు, తమకు కావాలనే కోర్కె ఉండడం సహజం. గతంలో చేసిన తీర్మానాల ప్రాముఖ్యత ఏమిటని తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఆదిలాబాద్‌కి సంబంధించి చెప్పలేదు. మన అందరికి తెలుసు. పూర్తిగా అది వెనకబడిన జిల్లా. ఇటువంటి ఐఐటి వస్తే, అభివృద్ధి జరుగుతుందని మనందరికి తెలుసు. సమస్య ఏమిటంటే, ఐఐటి ఏర్పాటు చేసిన తరువాత అభివృద్ధి జరిగే అవకాశం ఉందని, పశ్చిమ బెంగాల్‌లో ఏర్పాటు చేసిన ఐఐటికి సంబంధించి, ఇతర ప్రదేశాలలో ఏర్పాటు చేసిన విషయంలో కూడా అభివృద్ధి తరువాత జరుగుతుంది. నాందెడ్‌లో విమానాశ్రయం వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్య ఆంధ్రప్రదేశ్ ప్రజలలో, తెలంగాణా ప్రజలలో ఒక సెంటిమెంట్ ఉంది. బాసర సరస్వతీ నిలయంగా ఉంది. ప్రభుత్వం నిర్ణయించింది. శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రదలందరిలో ఉన్న పరిస్థితి. ప్రభుత్వం కమిటి ఏర్పాటు చేశామన్నారు. దాని రిపోర్ట్ కోసం వేచి ఉందని అన్నారు. ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని ప్రకటించింది. ఇక కమిటి ఏమి చెబుతుంది? ప్రభుత్వ ఆలోచన ఏముంటే, అదే ఆలోచన కమిటికి ఉండే అవకాశం ఉంది. ప్రభుత్వ వైఖరి స్పష్టంగా చెబితే తప్పు తెలియదు. కమిటి రిపోర్ట్ మీద ప్రభుత్వ వైఖరి ఆధారపడి ఉందంటే, వాస్తవంగానే తెలుస్తుంది. అన్ని పార్టీల వారు ఆందోళన చేస్తున్నారు. వేణుగోపాలాచారిగారి నుండి మొదలుకొని సీనియర్ నుండి మొదలుకొని సిపిఐ, సిపియం., టిఆర్ఎస్., అన్ని పార్టీల వారు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పరిస్థితి ఉంది. అక్కడి నుండి వారిని ఎత్తివేసినా కూడా గాంధీ ఆసుపత్రిలో చేస్తున్నారు. ఇటువంటి ఆందోళన సమయంలో, శాసనసభలో ఈ ప్రశ్న వచ్చింది కాబట్టి దీనికి సంబంధించిన చర్చలో ప్రధానంగా, సిపిఐ పార్టీగా మేము కోరేదేమంటే, ప్రభుత్వం నుండి స్పష్టమైన ఒక హామీ రావడం లేదు. కనీసం మేము ఆలోచిస్తామని కూడా వారి నుండి రావడం లేదు. రోశయ్యగారుమాట్లాడుతూ, 7.68 కోట్ల ప్రజలకు సంబంధించిన అంశం, ఏకాభిప్రాయం వచ్చిందని మాట్లాడారు. ఎటువంటి స్పష్టమైన అభిప్రాయం రావడం లేదు. ప్రజల మనోభావాలను గుర్తించి, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా తప్పనిసరి పరిస్థితిలో అక్కడ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ప్రభుత్వ వైఖరి స్పష్టంగా లేదు కాబట్టి, నిరసనగా, సిపిఐ., పార్టీ నుండి వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఐ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభ నుండి వాకౌట్ చేయడం జరిగింది )

جناب سید احمد پاشاہ قادری۔ اسپیکر صاحب باسر میں آئی۔آئی۔ٹی۔ کو قائم کرنے کے تعلق سے مجلس اتحاد المسلمین کا موقف واضح ہے کہ ہاوس میں اس سے پہلے جو طئے کیا گیا تھا اور اس تعلق سے قرارداد بھی منظور ہو چکی تھی تو مناسب یہی رہے گا کہ باسر ہی میں آئی۔ٹی۔ قائم کیا جائے اور ہم میدک میں اس کے قیام کے تعلق سے مخالفت نہیں کرتے وہاں پر بھی ہونا چاہیئے لیکن حکومت کی ذمہ داری ہیکہ وہ علحدہ منظوری لے کر میدک میں بھی آئی۔ٹی۔ قائم کرے۔ لیکن جو چیز ہاوز میں طئے ہو چکی اُس پر حکومت کو قائم رہنا چاہیئے۔ حکومت کے اس فیصلہ کی تبدیلی پر ہم شدید احتجاج کرتے ہیں۔

---

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్)ః మన రాష్ట్రంలో, దేశంలో ఒక సాంప్రదాయం ఉంది. ఎక్కడయితే వెనకబడిన ప్రాంతాలు ఉన్నాయో, వాటి అభివృద్ధి జరగాలంటే, అక్కడ, ప్రాజెక్టులుకానీ, పరిశ్రమలుకానీ మొదలైనవి వస్తే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరుగుతుందనే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఉన్నప్పటి నుండి ఆలోచన చేసిన సాంప్రదాయాలు ఉన్నాయి. దానికి విరుద్ధంగా ఈ రోజు ఆలోచన చేస్తున్నాము. ఆల్‌రెడీ మెదక్ జిల్లా అభివృద్ధి అయింది. అక్కడ పొల్యూషన్‌లో తీసుకువెళ్లి పెట్టవలసిన అవసరం ఉందంటున్నారు. పోతిరెడ్డిపాడు దానిలాగా పట్టుదలకు పోకుండా, దీని విషయంలోపునరాలోచన చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రోశయ్యగారు చెప్పారు. కమిటి ముందు చెప్పుకోండని అన్నారు. ఇంత పెద్ద సభలోరెండు సార్లు తీర్మానం చేశాము.

శ్రీ కె. రోశయ్యః నేను సభలో చెప్పిన మాట దయచేసి చెప్పండి అన్నాను తప్ప చెప్పుకోండని అనలేదు. వారిలాంటి మేధావులు ఇలా పెడర్థాలు తీసేటట్లు చెబితే ఎలా? దయచేసి చంద్రబాబునాయుడుగారు మీ ఆలోచన కూడా చెప్పండిఅని కోరాను, చెప్పుకోండిఅని రోశయ్యగారు అంటున్నారని వారన్నారు. న్యాయంగా మాట్లాడడం నేర్చుకోమనండి, ఇది పద్ధతి కాదు.

శ్రీ జి. కిషన్‌రెడ్డిః అధ్యక్షా, మాది తెలంగాణా, హైదరాబాద్. వారి అంత భాష నాకు లేదు. కొంత ఆ భాషలో మాట్లాడేటప్పుడు కొంత అలా అన్నా తప్పు వేరే కాదు.

శ్రీ కె. రోశయ్యః కిషన్‌రెడ్డిగారితో, వారు మాట్లాడే భాష సరిచేసుకోండని అంటే, తెలంగాణా మొత్తానికి రుద్ది మాట్లాడితే ఎలా? తెలంగాణావారంతా అలా మాట్లాడరు. తెలంగాణావారు చాలా గౌరవంగా మాట్లాడతారు. వారికి ఏమిటి అంటే, వారికి ఒక ప్రత్యేకత.సభ్యులందరూ ఉన్నారు. రికార్డ్ ఉంది. ఇందాక మాట్లాడినది చంద్రబాబునాయుడుగారిని చెప్పమనండి. ఎంతో గౌరవప్రదంగా, మీ ఆలోచనలు చెప్పండిఅని చెప్పాను. నిర్లక్ష్యంగా చెప్పలేదు. దానిని వారు విడ్డూరంగా మాట్లాడి, పైపెచ్చు మీరు మాట్లాడారుఅని వారిని అంటే, మాది మా తెలంగాణాఅని అనడం ఏమిటి? దయచేసి తెలంగాణావారిని అలా అవమానపరచవద్దని చెప్పండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డిః నేను తెలంగాణా భాష గురించి అన్నాను. వేరే ఉద్దేశ్యం లేదు.వారి లాంటి భాష మాట్లాడలేనుఅని తప్ప వేరే ఉద్దేశ్యం లేదు. ఈ సభలో ప్రతిపక్ష నాయకుడినికానీ, ఎం.ఎల్.ఏలనుకానీ కమిటి ముందు పొమ్మనమని ఎలా చెబుతారు? తమకు చెబుతాము, తమ ద్వారా ప్రభుత్వానికి చెబుతాము. ప్రభుత్వం రెండు సార్లు తీర్మానం చేయడం జరిగింది. ఆ విషయం వదిలేసి, చెప్పుకోండిఅని అనడాన్ని తప్పు పట్టడం ఏమిటి? 294 మంది యునానిమస్‌గా రెండు సార్లు తీర్మానం చేస్తే, అది వదిలేసి, కమిటి ముందుకు వెళ్లమని అన్నదానికి చెప్పుకోండి, చెప్పండిఅనే దాని గురించి మాట్లాడడం ఏమిటి? ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, రాజశేఖరరెడ్డిగారు మెదక్‌లో ఐఐటిని ఏర్పాటు చేయడానికి పూర్తి మద్ధతునిస్తున్నాము. వారిని రెండు ఐఐటిలు తీసుకురమ్మనమనండి. ఒకటి బాసరలో, మరొకటి ముఖ్యమంత్రిగారు అన్నట్లు మెదక్‌లో పెట్టమనండి. నేను సపోర్ట్ చేస్తాను. ప్రజల కోర్కె మేరకు బాసరలో ఒకటి, ముఖ్యమంత్రిగారి కోర్కె మేరకు మెదక్‌లో ఒకటి పెట్టమనండి, మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. శాసనసభ తీర్మానం చేసిన విధంగా, ప్రజల కోర్కె మేరకు బాసరలో ఒకటి, ముఖ్యమంత్రిగారి కోర్కె మేరకు పెట్టమనండి, పూర్తిగా ముఖ్యమంత్రిగారి ఆలోచనకు సపోర్ట్ చేస్తాము. ముఖ్యమంత్రిగారి ఆఫీస్ మానిటరింగ్ చేసి మెదక్‌వారిని రెచ్చగొడుతున్నారు. మీకు ఐఐటి ఇస్యూ ఉంటే, ఉద్యమాలు, రాస్తారోకో చేయండని , ముఖ్యమంత్రి కార్యాలయం మానిటరింగ్ చేయడం న్యాయమా? ఆలోచన చేయమంటున్నాను. ప్రభుత్వం చేస్తున్న, తీర్మానాలకు, దుర్మార్గపు ఆలోచనలకు వ్యతిరేకంగా బాసరలో ఐఐటిని పెట్టాలనే డిమాండ్ మీద ఈ రోజు నేను వాకౌట్ చేస్తున్నాను.
మ.12.00

( సభ నుండి బి.జె.పి., తరఫున గౌరవ సభ్యులు శ్రీ జి. కిషన్‌రెడ్డి వాకౌట్ చేశారు )

శ్రీ పి. శశిధర్ రెడ్డిః అధ్యక్షా, అధ్యక్షా....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా,

(శ్రీ పి. శశిధర్ రెడ్డి మాట్లాడడానికి అవకాశం ఇవ్వనందుకు 'వెల్' వద్దకు చేరుకుని నేను మెదక్ జిల్లా వాసిని, నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండిఅని అనసాగారు )

MR. SPEAKER : I will come to you. He wants to register his protest. After that, I will come to you.

(INTERRUPTIONS FROM SRI P.SHASHIDHAR REDDY CONTINUED)

After the Leader of the Opposition registers his protest, I will come to you. Please sit down.

(INTERRUPTIONS)

You please sit down. After he registers his protest, definitely I will come to you. After his protest, you will be called. Now, you please sit down. He is registering his protest now. Kindly go back to your seat. I will give you an opportunity.

(SRI P.SHASHIDHAR REDDY, MEMBER, TRS PARTY THEN RESUMED HIS SEAT)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఈ పరిస్థితి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదు. ఈ సభకు ఒక పవిత్రత ఉంది. ఒకసారి తీర్మానం ఏకగ్రీవంగా పాస్ చేస్తే, దానిని గౌరవించవలసిన బాధ్యత అందరి మీద ఉంది. మీరు ప్రతిపక్షంలో ఉండి ఆ తీర్మానాన్ని బలపరచారు. అధికార పక్షంలోకి వచ్చిన తరువాత మీరంతా ఆ తీర్మానాన్ని ప్రతిపాదిస్తే, మేము బలపరచాము. ఈ రోజు ప్రభుత్వ పరిస్థితి చూస్తూ ఉంటే, అసెంబ్లీ పవిత్రతను భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారు. హుందాతనంగా లేదు. రెండుసార్లు మనం తీర్మానాన్ని పాస్ చేశాము. అయినా కూడా దానికి విరుద్ధంగా కమిటీ వేశారంటే, అసెంబ్లీకి ఒక పవిత్రత ఉందా? దానిని కాపాడుతున్నారా? సభ అంటే లెక్కలేనితనాన్ని మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. కాశ్మీర్‌లో సరస్వతీ దేవాలయం ఉంది. దాని తరువాత బాసరలో ఉంది. అన్ని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ఉన్నాయి. బి.టి.రోడ్‌కి రు.20 కోట్లు, ఇంకో ప్రక్క రోడ్ల నిర్మాణానికి రు.40 కోట్లు, గెస్ట్ హౌస్‌కి రు.15 కోట్లు, హుడా నిధులు రు.5 కోట్లతో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం, గోదావరిలో చెక్‌డ్యామ్‌లు కట్టి నీరు లభ్యమయ్యేలా చేయడం అన్నీ ఉన్న తరువాత అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదనే నెపంతో మాట్లాడడం సరయినది కాదు. అక్కడ రోడ్డు ఉంది, రైల్వే లైన్ ఉంది. నాందెడ్‌లో ఒక్క సంవత్సరంలో ఎయిర్‌పోర్ట్ పూర్తవుతుంది. ఒక గంట మాత్రమే ప్రయాణము. ఎయిర్‌పోర్ట్ నుండి. 60 నుండి 70 కి.మీ దూరం ఉంటుంది. ఒక గంటలో రావచ్చు. ఈ రోజు హైదరాబాద్ నుండి మెదక్‌కి ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ ద్వారా వెళ్లాలంటే, ఎక్కువ సమయం అవుతుంది. ట్రాఫిక్‌లో ఏ విధంగా పోవాలో ఆలోచించాలి. మెదక్‌లో పెట్టడానికి మేము వ్యతిరేకం కాదు. ఆ విషయం గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను. ఈ సభలో ఐఐటి బాసరలో పెట్టాలని అన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సహకరించారు ఆ రోజున. అప్పుడు మెదక్ శాసనసభ్యులు ఉన్నారు. ఆ రోజు ఏమీ అనకుండా ఉన్నారు. ఇందాక మిత్రులు చెప్పినట్లుగా, ముఖ్యమంత్రిగారు రెచ్చగొట్టే విధంగా, మెదక్‌ను బలపశువుగా చేస్తున్నారుతప్ప మరొకటి కాదు. ఇది వారి సొంత ఉద్దేశ్యం కాదు. ఇంకొక విషయం ఏమంటే, ఇదే సభలో ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. కేంద్రప్రభుత్వం ఒప్పుకోలేదన్నారు.కానీ అర్జున్‌సింగ్‌గారు మాట్లాడుతూ, చాలా స్పష్టంగా బాసరలో, ఎక్కడ పెట్టాలన్నా అది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంఅని చాలా స్పష్టంగా చెప్పారు. ఆ విషయం వీరి నిర్ణయమే. కావాలనే మెదక్‌లో పెట్టాలనే దురుద్ధేశ్యంతో కమిటి వేశారుతప్ప ఎక్స్‌పర్ట్ కమిటి వేసి ఏదో తేల్చడం అనేది కాదు. ఇప్పుడు రోశయ్యగారు అన్నారు. చెప్పండి, లేదా చెప్పుకోండి పెద్ద తేడా లేదు. ఈ సభలో వారు శాసనసభ్యులుగా, మంత్రిగా ఉన్నారు. మనందరం అనుభవం ఉన్న వారమే. కమిటికి వెళ్లి చెప్పవలసిన అవసరం లేదు. అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం పాస్ చేసిన తరువాత వారి మాటలలో రాష్ట్రంలో 7.65 కోట్లలో ఏ ఒక్కరిని వదిలిపెట్టలేదు. అందరూ ఏకగ్రీవంగా బాసరలో ఐఐటిని కావాలన్నారు. అలా చెప్పిన తరువాత ఎందుకు ఎక్స్‌పర్ట్ కమిటీయేఅని అన్నది వారుఆలోచించాలి. ఏ దురుద్దేశ్యంతో ఆ కమిటి వేశారు. దానికి నిరసన తెలుపుతున్నాము. వారు అందరితో వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. అందరిని విమర్శిస్తున్నారు. ఐఐటి రామయ్యగారిని కూడా. ఈనాడు చిత్తశుద్ధితో ఈ రాష్ట్రంలో ఐఐటికి ఎక్కువ మంది గ్రాడ్యుయేట్స్‌ని పంపించిన ప్రోత్సహించిన ఘనత ఆయనకే దక్కింది. ఆయన ఎప్పుడూ ఒక కోచింగ్ సెంటర్‌ని పెట్టుకొని పేద పిల్లలకు, మెరిట్ ప్రకారంగా చదువు చెప్పి ఎక్కువ మందిని ఐఐటికి పంపించారు. ఆయన ఎప్పుడు పంపించినా కూడా ముందుగా బాసరకు విద్యార్థులను తీసుకువెళ్లి పూజలు చేయించేవారు. వారు ఆ విధంగా పవిత్రంగా, యజ్ఞంగా చేస్తూ ఉంటే, బాసరలో ఐఐటి పెట్టాలంటే, అవసరమయితే వారి సెంటర్‌ను అక్కడ పెట్టుకోమని ఆయనకు కించపరచే విధంగా మాట్లాడారు. టీచర్స్ ఎం.ఎల్.సి.,కి వారు నిలబడితే బ్రహ్మాండ మెజారిటీతో గెలిచారు. ప్రజలకు ఆయన మీద నమ్మకం ఉంది. ప్రజా సమస్యల మీద వారు పోరాడుతున్నారు. ఎవరయినా ప్రభుత్వానికి సూచనలు ఇస్తే, వారిపై ప్రభుత్వంవారు ఎదురుదాడి చేస్తున్నారు. ఎంతవారయినా

కించపరచే విధంగా మాట్లాడుతున్నారు. దానికి నిరసనగా, ముఖ్యమంత్రిగారు, రోశయ్యగారు, వెంకటేశ్వరరావుగారికి తమ ద్వారా తెలియచేసేదేమంటే, సభలో చెప్పిన మాటకు కట్టుబడి ప్రభుత్వం లేదు అందుకు నిరసన తెలుపుతున్నాము. వివిధ రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో, రాష్ట్రంలో ఉండే ప్రజానీకం అందరూ కూడా ఐఐటి బాసరలో కావాలంటున్నారు. దానికి వ్యతిరేకంగా మెదక్‌లో ఇవ్వాల, నిజామాబాద్‌లో, కరీంనగర్‌లో , ఇతర జిల్లాలక విభేదాలు సృష్టించే పరిస్థితికి వచ్చారు. ఈ మూడు జిల్లాలకు మెదక్‌కి విద్వేషాలు వచ్చే పరిస్థితి ఉంది. ఎంఎల్‌ఏలను రెచ్చగొట్టే విధంగా కావాలని చేస్తున్నారు. ఈ రోజు పాపం, స్పీకర్‌గారు ఏమీ మాట్లాడలేకపోతున్నారు. ముందు చూస్తే నుయ్యి, వెనక చూస్తే గొయ్యి ఆ పరిస్థితి ఉంది. బాసర మీ నియోజకవర్గానికి ప్రక్కనే ఉంది. మీ నియోజకవర్గం నుండి అందరూ బాసరలో కావాలని అంటున్నారు. కానీ మీరు నిస్సహాయులుగా ఉన్నారు. మీరు ప్రభుత్వాన్ని ఇన్‌ఫ్లుయన్స్ చేయలేకపోతున్నారు. ఇది మాకు ఎంతో బాధగా ఉందని తెలియచేస్తూ, చివరగా, ఒక ముఖ్యమంత్రి మొండిగా పోయి, మొండి పట్టుదలకిపోయి తన సొంత ప్రయోజనాలను కాపాడుకోవడం కోసం ఈ రోజు ఐఐటి మెదక్‌లో పెడుతున్నారు. అక్కడంతా కలుషితమైన నీరు ఉంది.చాలా దారుణమైన పరిస్థితులున్నాయి. అది లెక్కపెట్టడం లేదు. దీనికి నిరసనగా మా పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

( గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు )

శ్రీ పి. శశిధర్ రెడ్డిః ఐఐటి అంటే ఏదో ఇంజనీరింగో లేక ఐటిఐ కాలేజ్‌అనో అనుకుంటున్నారు. ప్రపంచంలో భారతదేశం ఐఐటికి రెండవస్థానం కలిగి ఉంది. ముఖ్యంగా, చంద్రబాబునాయుడుగారికి మా జిల్లా ఏమి పాపం చేసిందో, బహుశా, మెదక్ జిల్లా నుండి ఒక్క సభ్యుడు రానందుకు అక్కసుతో మా జిల్లాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి అతి సమీపంలో మా మెదక్ జిల్లా ఉంది. అది వాస్తవమే. కానీ అభివృద్ధికి చాలా దూరంలో ఉన్నాము. ముఖ్యంగా 1959లో అప్పటి ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక ఐఐటిని ప్రసాదిస్తే, ఇదే విధంగా స్థల వివాదం చేసి, చివరకు ఐఐటి చెన్నైకి మారింది. తమ ద్వారా ప్రతిపక్షనాయకులను కోరేదేమంటే, దాదాపు 9 సంవత్సరాలు వారు ఇక్కడ ఉండి, కేంద్రంలో అన్నింటా వారే ఉండి, సూత్రధారిగా, చక్రదారిఅయ్యారని అనుకుంటున్న వారే చేయలేని పరిస్థితి , ఈనాడు రాజశేఖరరెడ్డిగారు చేస్తే, ఇలా ఏమిటి? ఐఐటి మామూలు విషయం కాదు. 47 సంవత్సరాల తరువాత మన రాష్ట్రానికి వచ్చిన విషయంలో ఇలా వివాదం చేయడం ఏమిటి? మళ్లీ చెన్నై, కర్ణాటకకి కాకుండా చూడాలని తెలియచేస్తూ, మా జిల్లాకు వచ్చిన ఐఐటి విషయం గురించి ఒక విషయం చెప్పాలి. మెదక్ జిల్లా నుండి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధి గారు ప్రాతినిధ్యం వహించారు. ఢిల్లీ, కాన్పూర్, బొంబాయి ఈ ప్రాంతాలతో ఖచ్చితంగా, ఎయిర్ కనెక్టివిటి, రోడ్ కనెక్టివిటితోమా జిల్లా బ్రహ్మాండంగా డెవలప్ అయి ఉంది. మెదక్ జిల్లాకి సంబంధించి ఐఐటి స్థాపన విషయంలో వ్యతిరేకంగా మాట్లాడిన వారి మాటలకు మనఃస్థాపన చెంది తీవ్రంగా ప్రొటెస్ట్ చేస్తూ వెళుతున్నాను.

( గౌరవ సభ్యులు శ్రీ పి. శశిధర్ రెడ్డి సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్ )ః ఐఐటి కాలేజ్‌కి సంబంధించి బాసరలో పెట్టాలా, మెదక్‌లో పెట్టాలాఅని ప్రతిపక్షనాయకులు, ఇతరులు విమర్శిస్తున్నారు. ప్రతిపక్షనాయకులు, ఇతరులు అసెంబ్లీలో రెండుసార్లు తీర్మానాలు చేశారు. బాసరలో పెట్టాలనీ, మెదక్ ఎయిర్ పోర్ట్‌కి దగ్గర ఉంది కాబట్టి, మెదక్‌లో పెట్టాలని అంటున్నారు. తెలంగాణా జిల్లాల అన్నింటిలో మహబూబ్‌నగర్ జిల్లా చాలా వెకనబడిన జిల్లా. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మా జిల్లా సరిహద్దులో ఉంది.

మ. 12.10

మహబూబ్‌నగర్ జిల్లా శంషాబాద్ ఎయిర్ పోర్టుకి పది, పన్నెండు కి.మీ. దూరంలో ఉంది. ఈ జిల్లాకి సమీపంలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఉంది. నేషనల్ హై వే ఉంది. ల్యాండ్ అవేలబిలిటి ఉంది. ఈ రెండు జిల్లాల పోరు కంటే, మా మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడి ఉంది. ఈ జిల్లాని అభివృద్ధి చేయాలంటే ఐ.ఐ.టి. మా జిల్లాలోనే ఏర్పాటు చేయాల్సిందిగా ప్రతిపక్ష నాయకులు ఎందుకు మాట్లాడడం లేదని అడుగుతున్నాను. గత ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లాను దత్తత తీసుకొంది. ఈ జిల్లాను ఎంతవరకు అభివృద్ధి చేశారో వారికి బాగా తెలుసు. ఈ జిల్లాలో ఐ.ఐ.టి.ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష నాయకులు ఎందుకు మాట్లాడడం లేదని అడుగుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకి దగ్గరగా ఉంది. మరి అక్కడ ఎర్పాటు చేయమని ఎందుకు చెప్పడం లేదు. కమిటి వారు మహబూబ్‌నగర్ జిల్లాని కూడా పరిశీలించే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) :-అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారు నా పేరు ఇంతకు ముందు ప్రస్తావించారు. గతంలో రిజొల్యూషన్ చేసినప్పుడు తాము బల్లలు చరిచామని, అధికారంలోకి వచ్చిన తరువాత కూడా బల్లలు చరిచామని చెప్పారు. Being the Medak district MLA I have every right to stand and oppose ఎందుకంటే, ఆ రోజు అధికారంలో లేనప్పుడు బాసరలో ఐ.ఐ.టి. ఏర్పాటు చేస్తామంటే మేము సపోర్టు చేయడం జరిగింది. అధికారంలోకి వచ్చిన తరువాత కూడా బాసరలో నే ఏర్పాటు చేస్తామంటే సపోర్టు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం, ఐ.ఐ.టి. ఏర్పాటుకు ఎయిర్‌పోర్టు, నేషనల్ హై వే, రైల్వే లైన్స్ తదితర సౌకర్యాలు ఉండాలని గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేయడం జరిగింది. గైడ్‌లైన్స్‌లో మరీ ముఖ్యంగా హైదరాబాద్‌కి దగ్గరగా ఉన్న మెదక్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కనీసం ఒక చిన్న ప్రాజక్టుని కూడా జిల్లాలో నిర్మించలేదు. మా జిల్లాలో ఉన్న సింగూరు ప్రాజెక్టు నుండి జలాలను జిల్లాకి ఇవ్వాలని రైతులు 108 రోజుల పాటు నిరాహార దీక్షలు చేసినా ఆ ప్రభుత్వ స్పందించలేదు. మంజీరా నీరు మా ప్రాంతం దగ్గర నుండే పాస్ అవుతోంది. కనీసం లిఫ్ట్ ద్వారానైనా ఇవ్వమంటే, జీ.ఓ.లకు అనుగుణంగా ఒక టి.ఎమ్.సి. నీరు ఏదైతే ఇవ్వాలో దానినైనా ఇవ్వండి అని అడిగినా, ఫైట్ చేసినా ఒక్క చుక్క నీరు ఇవ్వలేదు. అటువంటప్పుడు మా జిల్లాకి మంచి ఐ.ఐ.టి. రావడం జరుగుతోంది. కాబట్టి మెదక్ జిల్లా కాంగ్రెస్ శాసనసభ్యుందరం ముఖ్యమంత్రి గార్ని కలిసి ఈ ఐ.ఐ.టి.ని మెదక్‌లోనే ఎర్పాటు చేయాలని కోరడం జరిగింది. ముఖ్యమంత్రిగారు దానికి స్పందించినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాను. జిల్లాల వారిగా విభేదాలు తెస్తున్నారని అంటున్నారు. విభేదాలు తెస్తొంది ఎవరని అడుగుతున్నాను. ఆనాడు అదిలాబాద్ జిల్లాకి సంబంధించినఅన్ని పార్టీల శాసనసభ్యులు ముఖ్యమంత్రి గార్ని కలిసి చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు 21 గురుకులంని అక్కడ పెడుతున్నట్లు చెప్పారు. అందరు శాసనసభ్యులు అక్కడ నుండి సైలెంట్‌గా వెళ్లిపోవడం జరిగింది. వెళ్లిన తరువాత తెలుగుదేశం పార్టీ వారు శాసనసభ్యులను రెచ్చకొట్టి, ధర్నాలు చేయించడం జరిగింది. మెదక్ జిల్లా శాసనసభ్యులుగా మాకూ రైట్ ఉంది. కాబట్టి ఐ.ఐ.టి. మెదక్‌లోనే ఇవ్వాలని మేము కోరడం జరిగింది. ఐ.ఐ.టి. మెదక్ జిల్లాలో ఏర్పాటు చేయాలని మా జిల్లా కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల స్టాండ్ క్లియర్‌గా ఉంది. కానీ టి.ఆర్.ఎస్.కి సంబంధించిన శాసనసభ్యులు వారు మెదక్ జిల్లాలో ఒక రకంగా, అసెంబ్లీలో ఒక రకంగా మాట్లాడుతున్నారు. మెదక్ జిల్లాలో ఏర్పాటు చేస్తే మేము వ్యతిరేకం కాదని అక్కడ చెపుతూనే ఇక్కడ వాకౌట్ చేస్తున్నారు. ఇది బాధాకరమైన విషయం. కమిటెని ఏర్పాటు చేశారు.

మేము బాసరకు వ్యతిరేకం కాదు. ఆ కమిటి రిపోర్టు వచ్చిన తరువాత ఏర్పాటు చేసే విధంగా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు :-అధ్యక్షా, అసెంబ్లీ గౌరవానికి భంగం కలుగుతోందని, ఎవరినో కించపరిచే విధంగా ప్రవర్తించే విధంగా ప్రవర్తిస్తున్నట్లు ఇంతకు ముందు చంద్రబాబునాయుడు గారు చెప్పారు. ఎవరి గౌరవానికి భంగం కలిగే విధంగా ప్రభుత్వం ప్రవర్తించడం లేదు. ప్రిస్టేజియస్ ఐ.ఐ.టి. వచ్చేప్పుడు, ప్రతి సంవత్సరానికి రూ.6వందల కోట్ల చొప్పున మూడు సంవత్సరాలకు దాదాపు 1800కోట్ల రూపాయలు వచ్చే అవకాశం ఉంది. ఏదైనా ఒక పెద్ద ప్రాజెక్టు వచ్చేటప్పుడు, వాటి పరిస్థితులు అధ్యయనం చేయడానికి టెక్నికల్ కమిటిని వేయడం సర్వ సాధారణం. దీనిపైన విభిన్న అభిప్రాయాలు వచ్చిన మీదట ఒక హై పవర్ కమిటి వేశాము. వారు అన్ని ప్రదేశాలు తిరిగారు. తొందరలో రిపోర్టు వస్తుందని మేము అనుకొంటున్నాము. రిపోర్టు వచ్చినప్పుడు, టెక్నికల్ ఫీజిబిలిటీ, లోకల్‌గా ఉన్న పరిస్థితులు పూర్తిగా వారు విచారించాక, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీల వంటివి పూర్తిగా పరిశీలించిన తరువాత వారు నిర్ణయం తీసుకొంటారు. ప్రభుత్వం మళ్లీ స్పష్టం చేస్తోందేమంటే, బాసరలో ఐ.ఐ.టి. ఏర్పాటుకి ప్రభుత్వం వ్యతిరేకం కాదు. అలా అని చెప్పి మెదక్ జిల్లాపై అతి ప్రేమ కాదు. రెండు జిల్లాల మధ్య చిచ్చు పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదు. కమిటి నిర్ణయం ప్రకారం, ఎక్కడైతే ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుచేస్తే బాగుంటుందని సూచిస్తుందో, దానికి అనుగుణంగానే ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటుంది. ఈ రోజు నిరాహారదీక్షలు చేస్తున్న మాజీ ఎం.పి. వేణుగోపాలచారి గారు, అలాగే గౌరవ సభ్యురాలు శ్రీమతి శ్రీదేవి గార్కి నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఎవరికీ ఏ అన్యాయాం చేసే స్థితిలో ప్రభుత్వం యొక్క ఆలోచన లేదు. ఐ.ఐ.టి. డెవలప్‌మెంట్ గురించిన ఆలోచనలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటోంది. అది బాసరకు వస్తుందా,, లేక మెదక్ జిల్లాకి వస్తుందా అనేది ఇప్పుడు తెల్చుకొనే విషయం కాదు. కాబట్టి, దయచేసి దానిని పూర్తిగా కమిటి నిర్ణయానికి వదిలి వేసి, వారు నిరాహారదీక్షలను విరమించాల్సిందిగా మీ ద్వారా వారిని కోరుతున్నాను.

MR.SPEAKER: The rest of the questions are deemed to have been answered (అనుబంధము-1). Both the SNQs are postponed. All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Notification issued in G.O.Ms.No.20, Panchayat Raj and Rural Development (Elections and Rules) Department, dated 17th January, 2007 and G.O.Ms.No.96, Panchayat Raj and Rural Development (Elections and Rules) Department, dated 17th March, 2007 as required under Section 14(2) of the Andhra Pradesh District Planning Committees Act, 2005.

2. A copy of the Twenty Fourth Annual Report of the Andhra Pradesh Handicrafts Development Corporation Limited for the year 2004-2005, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

## కమిటీ నివేదిక సమర్పణ

### విశేషాధికారముల సమితి నివేదిక సమర్పణ

(ఆమోదించబడినది)

The report of the Committee of Privileges is deemed to have been adopted

SRI GADE VENKAT REDDY (Baptla) : ( CHAIRMAN OF THE COMMITTEE ON PRIVILEGES): Sir, I beg to move:

" The Second Report of the Committee on Privileges in the case relating to the Violation of Protocol against the Officials of Panchayat Raj Department and Mandal Development Officer, Nellore District presented on 24th March, 2007, be adopted".

MR.SPEAKER : Motion moved. The question is :

" That the Second Report of the Committee on Privileges on the case relating to the Violation of Protocol against the Officials of Panchayat Raj Department and Mandal Development Officer, Nellore District presented on 24th March, 2007, be adopted".

(PAUSE)

The motion was carried and the report was adopted

## ప్రభుత్వ బిల్లు

### 2007, ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ, హిందూ మత సంస్థలు, దేవాదాయాల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

**The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2007.**

SRI J.C. DIVAKAR REDDY: Sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2007."

MR.SPEAKER : Motion moved. The question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2007."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

## 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **II** (2) - గవర్నరు, మంత్రి మండలి

అభ్యర్థన నెం. **IV**(4) -సాధారణ పరిపాలన, ఎన్నికలు

అభ్యర్థన నెం. **XIX**(19)-ఇన్ఫర్మేషను, పౌర సంబంధాలు

అభ్యర్థన నెం. **III** (3) - న్యాయ పరపాలన

అభ్యర్థన నెం. **I** (1 ) -రాష్ట్ర శాసన మండలి

అభ్యర్థన నెం. **IX** (9)-విత్తపాలన, ప్రణాళికలు, సర్వేలు, గణాంకాలు (ప్రతిపాదించబడినవి )

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2007-2008:

SRI K.ROSAIAH : (Deputizing the Hon'ble Chief Minister) : Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.18,28,40,000/- under Demand No. II (2) - Governor and Council of Ministers."

SRI K.ROSAIAH : (Deputizing the Hon'ble Chief Minister) : Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.234,75,35,000/- under Demand No. IV (4) - General Administration and Elections."

SRI ALI SHABBIR MOHD. : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.67,05,19,000/- under Demand No. XIX (19) - Information and Public Relations."

SRI K.ROSAIAH : (Deputizing the Hon'ble Minister for Commercial Taxes, Excise, Law and Courts) : Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.329,50,17,000/- under Demand No. III (3) - Administration of Justice."

SRI K.ROSAIAH : Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.54,56,69,000/- under Demand No. I (1) - State Legislature."

SRI K.ROSAIAH : Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.6826,29,08,000/- under Demand No. IX (9) - Fiscal Administration, Planning Surveys and Statistics."

MR.SPEAKER :Demands moved. Cut motions from 698 - 709 are deemed to have been moved.

## ప్రకటన ( బిల్స్‌కు ఎమెండ్‌మెంట్స్ తీసుకొనుట గురించి )

MR.SPEAKER : I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the Evening Session today and the Amendments to the Bills will be received up to 2 pm today.

The Bills are:

1. The A.P. Official Languages Amendment Bill, 2007, which is LA.1/2007.
2. The A.P.Co-operative Societies Amendment Bill, 2007 which is L.A.2/2007
3. The A.P. Rural Electric Cooperative Societies Temporary Provisions Amendment Bill, 2007 which is Bill No.3/2007.
4. The A.P. Universities Amendment Bill, 2007.
5. The A.P. Sugarcane Regulation of Supply and Purchase Amendment Bill, 2007.
6. The A.P. Value Added Tax Second Amendment Bill, 2007.

మ.12.20

## జీరో అవర్

శ్రీ నోముల నర్సింహయ్య :-అధ్యక్షా, ఇది రెవెన్యూ శాఖ మంత్రి గార్కి సంబంధించిన అంశం. 50 వేల మంది గ్రామ సేవకులకు సంబంధించింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో శ్రద్ధ పెట్టాలి. ముఖ్యమంత్రి గారు సానుకూలంగా చెప్పారు. చనిపోయిన గ్రామ సేవకుల పిల్లలకు కంపేషనేట్ అప్పాయింట్‌మెంట్ ఇచ్చే విషయం, వాటా బందీకి సంబంధించిన మరో అంశం, అలాగే గ్రామ సేవకుల్లో ఎమ్.ఏ., బి.ఎ. చదివిన వారికి రెవెన్యూలోఇవ్వడం, అన్న మూడు అంశాలను గతంలో ఒప్పుకొన్నారు. టి.ఎ. డి.ఎ.లను పెంచే దాంట్లో ఒకటి ఇవ్వండి వేతనం, తరువాత ఇది చేస్తామంటే ముఖ్యమంత్రి గారు కూడా సానుకూలంగా ఉన్నారు. ఈ 50 వేల మంది గ్రామసేవకుల్లో ఈ ఎస్.సి.లు ఎస్.టి.లు బి.సి.లు పేద వారు ఎక్కువగా ఉన్నారు. ఈ ప్రభుత్వం మా ఎడల కక్షగా ఉంటే ఎట్లా. మేము గ్రామ స్థాయి నుండి కలక్టర్ ఆఫీస్ వరకు నిత్యం అన్ని రకాలుగా రక్షకులుగా ఉండి పనిచేస్తున్నాము, నిరంతరం పనిచేస్తున్నాం. ప్రభుత్వం అన్ని రకాలుగా మా యెడల సానుకూలంగా ఉంటుందని అనుకొన్నాము. ప్రభుత్వం ఒప్పుకొన్నట్లే ఒప్పుకొన్నట్లే ఒప్పుకొని, దీని విషయంలో ఒక స్పష్టమైన వైఖరి తెలియజేయడం లేదని వారు రెండు మూడు రోజుల నుండి ఆందోళనలో సమ్మెలో ఉన్నారు. ఈ రోజు ఉన్న పరిస్థితుల్లో, గ్రామసేవకుల వ్యవస్థ బ్రిటీష్ వారి కాలం నుండి పనిచేస్తున్న వ్యవస్థ. దయచేసి ముఖ్యమంత్రి గార్ని కోరేదేమంటే, మీరు ఒప్పుకొన్న కనీసం నాలుగు అంశాలు క్యాటగారికల్‌గా చెప్పించి వారి సమ్మెను విరమింప జేయాలి. గ్రామ సేవకుల విషయంలో కఠినంగా వ్యవహరించడం వల్ల మీకు అన్ని రకాలుగా నష్టమే తప్ప లాభం లేదు. మీరు స్పష్టంగా ఒప్పుకొన్నారు. ప్రభుత్వం

గతంలో చాలా సార్లు వాగ్దానాలు చేసింది. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. కాబట్టి వారు అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకొన్నాను. గతంలో ముఖ్యమంత్రి గారు ఈ సమస్యలపై ప్రభుత్వానికి వారికి మధ్య చర్చలు జరపమని కోరారు. గౌరవ సభ్యులు నర్శింహయ్య గారు కూడా ఈ సమావేశ సందర్భంగా కూడా ఉన్నారు. వారితో చర్చలు జరిపాము. కొన్ని అంశాలపై అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇతర అంశాలను పరిశీలిస్తున్నాం. ఇతర అంశాలపై కూడా సందర్భం వచ్చినప్పుడు వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందని తెలియజేస్తున్నాను. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నతాధికారులకు సంబంధించి ఈ డిమాండ్స్‌పై వారికి పూర్తిగా చర్చించి తదుపరి నా దగ్గరకు రమ్మని చెప్పాను. సందర్భం వచ్చినప్పుడు, అసోసియేషన్ సభ్యులను గానీ, నర్శింహయ్య గార్ని గానీ పిలవడానికి నాకు ఎట్టి అభ్యంతరం లేదు. సందర్భం వచ్చినప్పుడు పిలిచి మాట్లాడతాను.

డా. కె. నగేష్ :-అధ్యక్షా,ఇది చేనేత కార్మికులకు సంబంధించిన అంశం. చేనేత కార్మికులకు పవర్‌లూమ్స్ వారికి ఇంతకు ముందు 50% సబ్సిడీ ఇచ్చేవారు. ఇప్పుడు సడన్‌గా ప్రభుత్వం దాన్ని తీసివేసే నిర్ణయం తీసుకొంది. దాని వల్ల పవర్‌లూమ్ కార్మికులు ఆత్మహత్యలుచేసుకొనే అవకాశం ఉంది. కాబట్టి 50% పవర్ సబ్సిడీ ఇచ్చి, మార్కెటింగ్ ఫెసిలిటీలు కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వెళతాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి) :- అధ్యక్షా, ఇది హోం శాఖ మంత్రి గార్కి సంబంధించిన అంశం. నా నియోజకవర్గం చింతపల్లి, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రా మధ్యలో ఉంది. దాని ప్రక్కనే ఆనుకొని ఎల్లవరం నియోజకవర్గం ఉంది. బొయిరాం మండలం, అడ్డతీగల మండలాలు ఆ బార్డర్‌లో కలిసి ఉన్నాయి. నిత్యం తుపాకుల మోత, అలాగే ల్యాండ్ మైనింగ్‌ల పేలుళ్లు ఉంటాయి. అందులో పోలీసులు, నక్సలైట్స్ చనిపోతూ ఉంటారు. గత కొంత కాలంగా ఈ ఏరియా ప్రశాంతంగా ఉండేది. ఇప్పుడు ఈస్ట్ గోదావరి, విశాఖపట్టణం జిల్లాలోని కొయ్యూరు, జి.కే. వీధి, రాజమంగి, వైరా మధ్య బార్డర్‌లో ఉన్న గ్రామాలు, చుట్టుప్రక్కల ఉన్న పంచాయితీ గ్రామాలు ఈసునీడుపాలెం, మఠందీవులు, ఆ సరౌండింగ్ ప్రాంతాల్లో విశాఖ పట్టణం జిల్లా పోలీసులు వచ్చి ఈస్ట్ గోదావరి జిల్లా ప్రజలను వేదిస్తున్నారని, ఈస్ట్ గోదావరి పోలీసులు వచ్చి విశాఖపట్టణం జిల్లా ప్రజలను వేదిస్తున్నారని ప్రజలు మొరపెట్టుకొంటున్నారు. గ్రామాలపై పడి పోలీసులు కొడుతున్నారు. మేము వెళ్లి అధికారులను అడిగితే హైదరాబాద్ నుండి పోలీసులు వచ్చి చేస్తున్నారేమో అని వారు అంటున్నారు. మొన్న ఒక బోగస్ ఎన్‌కౌంటర్ జరిగింది. తరువాత ల్యాండ్ మైనింగ్ పేలింది. నక్సలైట్స్, పోలీసుల మధ్య గిరిజనులందరూ కంటిమీద కునుకు లేకుండా ఉన్నారు. 20,30 కి.మీ. రోడ్డుకు దూరంగా ఉన్న గ్రామాలు ఇవి. చేలలోకి వెళ్లి రైతులు అన్నం వండుకొంటుంటే, మీరు నక్సలైట్స్‌కే అన్నం వండుతున్నారని చెప్పి పోలీసులు రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఈ సమస్యలు రాకుండా చూడాలని జిల్లా మంత్రి గార్కి మనవి చేశాను. ఎవరైనా తప్పు చేస్తే, చట్ట ప్రకారం కేసులు పెడితే అభ్యంతరం లేదు. కానీ ఊరికే వెళ్లి గ్రామాలపై పడి, పొలాల్లో పనిచేసుకొంటున్న గిరిజనులను వేదిస్తున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి :- అధ్యక్షా, సామాన్య పౌరులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేస్తాను.

మ.12.30

جناب محمد مقتداء خان۔ اسپیکر صاحب میں آپ کے ذریعہ وزیر بلدیہ مسٹر کونیر ورنگاراؤ صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ اسمبلی میں اس سے پہلے بھی کئی مرتبہ اس تعلق سے توجہ دلائی گئی تھیاوجوداسکے سڑکوں کی توسیع کا کام آج تک بھی مکمل نہیں ہوا۔ ٹولی چوکی سے مہدی پٹنم کی سڑک کا کام بھی ٹھپ ہو کر رہ گیا ہے جسکی وجہہ سے عوام کو کافی مشکلات کا سامنا کرنا پڑرہا ہے۔ وہاں پر کئی حادثات ہو رہے ہیں اور لوگ مر رہے ہیں۔ اسپیکر صاحب کمشنر بلدیہ مسٹر جاجو صاحب بھی معائنہ کئے تھے اور وہ سب حالات سے واقف ہو چکے تھے اور جلد سے جلد کام کروانے کا وعدہ کئے تھے لیکن آج تک بھی کام مکمل نہیں ہوا۔ ریتی باولی چوراستہ پر ٹرافک کا سگنل (Signal)ڈالنے کا بھی وعدہ کئے تھے کیونکہ یہاں پر سگنل کی شدید ضرورت ہے لیکن یہ کام بھی نہیں ہوا۔ میں اسپیکر صاحب آپ کے ذریعہ وزیر بلدیہ سے خواہش کرتا ہوں کہ یہ کام جلد سے جلد مکمل کروائیں۔ ٹرافک کی وجہہ سے بھی لوگ کافی پریشان ہیں۔ سڑکوں کی توسیع کا کام چارمینار سے شاہ علی بنڈہ' چارمینار سے بی بی بازار' نوبل ٹاکیز چوراستہ سے ٹولی چوکی چوراستہ' مغل پورہ سے پنچ محلہ تک سڑکوں میں توسیع کا کام مکمل نہیں ہوا ہے۔ ہم اس تعلق سے حکومت سے بار بار نمائندگی کئے تھے۔ ندیم کالونی وراشت نگر میں پانی موسم برسات میں گھنٹوں برابر ٹہر جاتا ہے۔ نالوں کا کام بھی مکمل نہیں ہو رہا ہے۔ نالوں کا کام بھی نامکمل چھوڑ دیا گیا ہے۔ بارش کا موسم عنقریب آنے والا ہے۔ میں وزیر بلدیہ سے خواہش کرتا ہوں یہ کام جلد سے جلد کروائیں تاکہ عوام کو راحت مل سکے۔

శ్రీ కె. రంగారావు: అధ్యక్షా, వారు చెప్పినవన్నీ నోట్ చేసుకున్నాను. సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి వెంటనే చర్యలు తీసుకునేట్లు చూస్తాను.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: అధ్యక్షా, మెదక్ జిల్లా, మెదక్ మండలంలోని అనేక గ్రామాల్లో బెల్లం నిల్వలు ఎక్కువగా ఉన్నాయి. సకాలంలో చెరకు రైతులకు పర్మిషన్స్ ఇవ్వక క్రషింగ్‌కు నోచుకోలేదు. చెరకు రైతులందరు బెల్లం తయారుచేశారు. ఈ బెల్లం తయారుచేసిన రైతులందరినీ ఆదుకోవాలి. కేవలం ఒక్క మెదక్ జిల్లాలోనే కాదు, నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో కూడా ఈ బెల్లం నిల్వలు ఉన్నాయి. గతంలో వీటిని మార్క్‌ఫెడ్‌ద్వారా కొనుగోలు చేశారు. ఇప్పుడు కూడా మార్క్‌ఫెడ్‌ద్వారా కొనుగోలు చేయించి బెల్లం తయారుచెసే రైతులకు సరైన గిట్టుబాటు ధర లభించేట్లు చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పక సంబంధిత మంత్రిగారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో గత కొన్ని రోజులుగా అనేక దురదృష్టకరమైన సంఘటనలు జరుగుతున్నాయి. ఈ నెల 11వ తేదీనాడు కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన ఈశ్వరరెడ్డి అనే రైతు కూతురు, ఎమ్.కామ్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న అమ్మాయి ఆత్మహత్య చేసుకున్నది. డిసెంబర్‌లో ఆ అమ్మాయిని మతం మార్పిడి చేయటంవలన మానసికంగా అనేకరకాల ప్రెజర్స్‌కు

గుర్రై సూసైడ్ చేసుకున్నట్లు తెలిసింది. తన చావుకు అక్కడ ఉన్న వి.సి.గారే కారణమని ఉత్తరం వ్రాసి చనిపోవటం జరిగింది. ఈరోజు పద్మావతి విశ్వవిద్యాలయంలో అనేకమంది మహిళా విద్యార్థినులను ఈ రకంగా బలవంతంగా హిప్నటైజ్‌చేసి, మత్తుమందుపెట్టి మతమార్పిడులు చేస్తున్నారు. వి.సి. ఛార్జ్ తీసుకున్న తరువాత అన్ని రూమ్స్‌నుండి వెంకటేశ్వరస్వామి చిత్రపటాలను తొలగించి వేరే మతానికి చెందినవారి చిత్రపటాలను పెడుతున్నారు. ఈ విషయాలను యూనివర్సిటినుండి వచ్చిన అనేకమంది విద్యార్థినులు కంప్లైంట్ చేస్తున్నారు. ఆ అమ్మాయి చనిపోగానే బలవంతాన హాస్టల్ మూయించారు. టి.టి.డి. నిధులద్వారా ఆ విశ్వవిద్యాలయం రన్ అవుతోంది. టి.టి.డి. భూములలో ఆ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయటం జరిగింది. స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు ఎంతో పవిత్రమైన భావనతో ఆ యూనివర్సిటీని నెలకొల్పారు. ఈరోజు వీరా నోబుల్‌దాస్ వచ్చిన తరువాత ఈ రకమైన దురదృష్టకరమైన సంఘటనలు జరుగుతున్నాయి. ఉమామహేశ్వరి అనే విద్యార్థిని ఎవరైతే చనిపోయారో ఆ ఉదంతంపై న్యాయవిచారణ జరపండి. అక్కడ ఉన్న వి.సి.ని వెంటనే బర్తరఫ్ చేయాలి. ఆ విద్యార్థిని వ్రాసిన ఉత్తరాన్ని కూడా ప్రజలముందు, పత్రికలముందు పెట్టాలి. అదేవిధంగా ఆ వైస్ ఛాన్స్‌లర్‌పైన క్రిమినల్ కేసు కూడా పెట్టి అరెస్ట్ చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తాను.

డాక్టర్ ఎస్. శైలజానాథ్ (శింగనమల): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం కార్మిక సంక్షేమశాఖకు సంబంధించినది అయినప్పటికీ ఆర్థికశాఖామాత్యులు ఆలోచించాలని కోరుతున్నాను. రెండు రోజుల క్రితం నేను, మా మార్కెటింగ్ యార్డ్ ఛైర్మన్ సత్యన్నారాయణరెడ్డిగారు ఒక గ్రామంలోకి వెళ్లాము. 78 సంవత్సరాలు ఉండే లాలెప్ప అనే మాదిగ ఒకరు ఉన్నారు. వారు ఒక ప్రశ్న వేశారు. ఆ ప్రశ్న జిస్ట్ ఏమంటే రెండు రోజుల క్రితం పేపర్లో ఒక వార్త వచ్చింది. అర్చకత్వం వంశపారంపర్యంగా ఉండాలనే విధంగా భూమిలో ఒక వార్త వచ్చింది. దానిని చూసిన లాలెప్ప ఏమి అడిగారంటే చర్మాన్ని శుద్ధిచేసి చెప్పులు కుట్టటం ఈ సమాజానికి నేర్పింది మేము, చెప్పులు అలవాటుచేసింది మేము, అనేక కారణాల రీత్యా ఈ వృత్తి వారివద్దనుండి లాగివేయబడింది అన్నారు. నాకు తెలిసినంతవరకు ఈ రాష్ట్రంలో దాదాపు రూ.2,800 పైన చెప్పుల వ్యాపారం, ఒట్టి చెప్పుల వ్యాపారం సాగుతోంది. ఈ కళ మొత్తం మాదిగ మరియు అనుబంధ కులాలకు సంబంధించినదని స్పష్టంగా చెప్పబడింది. అటువంటప్పుడు ఈ చెప్పులు, చర్మం శుద్ధిచేసే వ్యాపారంవంటి వివిధ కార్యకలాపాలనుండి వచ్చే ఆదాయంపై ప్రత్యేక ఛార్జెస్ ఏవైనా వసూలుచేసి వాటిద్వారా సంబంధిత కులాల అభివృద్ధికి, వారియొక్క సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఉపయోగించటానికి ప్రభుత్వం ఏదైనా ఆలోచిస్తుందా అని మీద్వారా ప్రభుత్వంతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులను సవినయంగా మాదిగ మరియు అనుబంధ కులాలా తరపున అడుగుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పక వారు చెప్పిన విషయాన్ని పరిశీలిస్తాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌గారికి సంబంధించినది. 1994లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 30 బెడెడ్ హాస్పటల్ ఒకటి శాంక్షన్ చేసింది. శాంక్షన్ చేసిన తరువాత దురదృష్టవశాత్తు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది.

అధికారంలోకి వచ్చిన తరువాత వారు ఆ 30 బెడెడ్ హాస్పటల్‌గురించే ఆలోచన చేయలేదు. కనీసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుచేయలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దానికి కావలసిన మౌలిక సదుపాయాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ఏర్పాటుచేయటం జరిగింది. లాస్ట్‌లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశంపార్టీ మంత్రులు దానికి ప్రారంభోత్సవం చేశారు. అవసరమైన మిగిలిన సదుపాయాలు కలుగచేయకుండా బోర్డ్ మాత్రం వేసుకున్నారు. తరువాత కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే ఈ 30 బెడెడ్ హాస్పటల్‌కు స్టాఫింగ్ పాట్రన్ శాంక్షన్ చేశారు. జి.ఓ. ఇష్యూ చేశారు. అయితే ఇప్పటివరకు ఒక డాక్టర్‌నుగాని, నర్స్‌నుగాని పోస్ట్ చేయలేదు. కారణమేమిటని అడిగితే కౌన్సిలింగ్‌లో వేకెన్సీస్‌ను చూపించలేదని అన్నారు. దానిని 100 బెడెడ్ హాస్పటల్‌గా మారుస్తూ ఫౌండేషన్ స్టోన్ వేశారు. అది కూడా ప్రాసెస్‌లో ఉన్నది. 30 బెడెడ్ హాస్పటలే గతిలేనప్పుడు 100 బెడెడ్ హాస్పటల్‌కు కావలసిన సదుపాయాలు ఏర్పాటుచేయటానికి ఎంత టైమ్ పడుతుందో నాకు అర్థంకావటంలేదు. మంత్రిగారు చాలా అనుభవజ్ఞులు. మేమందరం 1989లో కేబినెట్‌లో మంత్రులుగా కలిసి పనిచేశాము. మేము సమకాలీకులము. వారికి అన్నీ తెలుసు. త్వరలోనే అవసరమైన స్టాఫ్ పోస్టింగ్స్ వేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, చెంగారెడ్డిగారు చెప్పింది చాలా జెన్యూన్ ప్రాబ్లమ్. ఇదివరలో అప్‌గ్రేడ్‌చేసి వదిలిపెట్టిన చోట మెల్లమెల్లగా వేకెన్సీస్‌ను ఫిలప్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నాము. వారు చెప్పిన సమాచారాన్ని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత త్వరలో we will try to solve it.
మ.12.40

శ్రీ తోట నరసింహం (జగ్గంపేట): అధ్యక్షా, సీనియర్ నాయకులు శ్రీ చెంగారెడ్డి గారు చెప్పిన అంశం లాంటిదే నేను చెప్పబోయే అంశం కూడా. నా నియోజకవర్గం జగ్గంపేటలో కూడా 1991లో 30 పడకల ఆసుపత్రిని నిర్మించటం జరిగింది. 1995లో దానిని అప్‌గ్రేడ్ చేస్తూ జిఓ ఇవ్వటం జరిగింది. కాని ఆ జిఓ ఇంతవరకు ఇంప్లిమెంటేషన్ కాలేదు. అక్కడ అసలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గాని, డాక్టర్స్ కాని, స్టాఫ్ కాని ఎవరూ లేని పరిస్థితి ఉంది. ఆ బిల్డింగ్ కూడా ప్రస్తుతం కొలాప్స్ అయ్యే పరిస్థితికి వచ్చింది. ముఖ్యంగా నా నియోజకవర్గం మెట్ట ప్రాంతం. అంతా అప్‌ల్యాండ్ ఏరియా. దాదాపు 40, 50 గ్రామాల ప్రజలకు వైద్యం అందించటానికి చాలా ప్రాముఖ్యత గల ప్రాంతం మా జగ్గంపేట పట్టణం. అక్కడ సరియైన వైద్య సదుపాయాలు లేకపోవటం వల్ల ప్రజలు అనారోగ్యం వస్తే 80, 90 కిలోమీటర్ల దూరంలోని అటు కాకినాడ కాని ఇటు రాజమండ్రి కాని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. 30 పడకల ఆసుపత్రిగా మారుస్తూ జిఒ ఇష్యూ చేసినా అది ఇంప్లిమెంట్ కాని పరిస్థితులను దృ ష్టిలో పెట్టుకొని దానికి అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కలుగజేస్తూ డెవలప్ చేసినట్లయితే ముఖ్యంగా అప్‌ల్యాండ్ ఏరియా అయిన మా జగ్గంపేట నియోజకవర్గంలోని చుట్టుపక్కల దాదాపు 40,50 గ్రామాల ప్రజల వైద్య అవసరాలు తీరతాయి కాబట్టి దానికి గాను అవసరమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నోట్ చేసుకొని చర్యలు త్వరలోనే తీసుకునే ప్రయత్నం చేస్తాము.

## సభా కార్యక్రమము

శ్రీ పి.కేశవ్: సార్, 24వతేదీన ఈ సభలో అంతర్రాష్ట్ర సమస్య అయిన, ప్రధానంగా తెలంగాణా ప్రాంతానికి నష్టదాయకమైన బాబ్లి ప్రాజెక్టు ఏదైతే మహారాష్ట్ర వాళ్లు నిర్మిస్తున్నారో దానిని ఏ రకంగానైనా అడ్డుకోవాలనే దాని మీద శ్రీ దేవేందర్ గౌడ్ గారు ప్రస్తావన తీసుకొచ్చారో దాని మీద సుదీర్ఘంగా చర్చ జరిగింది. చర్చ జరిగినప్పుడు మంత్రి గారి సమాధానంకూడా రాలేదు. మంత్రి గారి సమాధానం పూర్తి కాకుండానే ముఖ్యమంత్రి గారు మధ్యలోనే ఇంటర్వీన్ అయ్యారు. ఇంటర్వీన్ అయి వారి అభిప్రాయాలను కూడా సభ దృష్టికి తీసుకొచ్చారు. ఆ సందర్భంగా ఇక్కడ కూర్చున్న దయాకర్ రావు గారు ప్రధానంగా ఆయన వరంగల్ జిల్లా ప్రాంతం అఫెక్ట్ అవుతుందన్న ఆవేదనతో అప్పటికే అధ్యక్ష స్థానంలో వున్న వారి దగ్గరకు వెళ్లి మాట్లాడేందుకు అవకాశమివ్వమని రిక్వెస్ట్ చేసుకుంటే వారు తప్పకుండా ఇస్తామని చెప్పినప్పుడు ముఖ్యమంత్రి గారి ఇంటర్వెన్షన్ పూర్తి అయిపోగానే మంత్రి గారి సమాధానం రాకుండానే అధ్యక్ష స్థానంలో వున్న ప్యానల్ స్పీకర్ గారు సభను వాయిదా వేస్తున్నామని ప్రకటించడం జరిగింది. అంత ప్రధానమైన సమస్య మీద చర్చ జరుగుతున్నప్పుడు అర్థాంతరంగా వాయిదా వేసినప్పుడు తనకు నష్టం జరుగుతుందనే ఆవేదనతో బాధగా తన చేతుల్లో వున్న పేపర్లను టేబుల్ మీద కొట్టేసి వెళ్లిపోయిన విషయం వాస్తవమే. అధ్యక్షా, అదంతా కూడా ప్రజల పట్ల, ప్రజలకు జరుగుతున్న సమస్యల పట్ల స్పందించి వాళ్లకు నష్టం కలుగుతున్నదనే ఆవేదనతో జరిగిన ఆ సభ్యుని ప్రవర్తన అది. సహజంగా అలాంటి సందర్భాలలో స్పందన అనేది ఎవరికైనా ఆ రకంగా ఉంటుంది. అక్కడ స్పందన అన్నది ముఖ్యమైన సమస్యలకు సభ్యుడిచ్చే ప్రాముఖ్యత ఏ రకంగా ఉంటుందనేది చూడాలి. పోడియం దగ్గరకు కూడా వెళ్లలేదు, వెల్‌లోకి వెళ్లారు. దయాకర్‌రావుగారు మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాని త ర్వాత ప్రభుత్వం వాళ్లు ముందుకు వచ్చి మోషన్ మూవ్ చేసి దయాకర్‌రావుగారిని సస్పెండ్ చేయడం జరిగింది. మొదట ఒకరోజుకు సస్పెండ్ చేశామన్నారు, తర్వాత కరెక్షన్ చేసుకుని సభ నుంచి ఈ సభాకాలం అంటే బడ్జెట్ సెషన్ మొత్తం కూడా సస్పెండ్ చేశామన్నారు. అలా అన్న తర్వాత సభ వాయిదా పడిన అనంతరం వారు తీర్మానం ప్రవేశపెట్టినపుడు తీర్మానాన్ని ఆమోదించడం, మళ్లీ తీర్మానాన్ని సరిజేసుకోవడం, ఆ తర్వాత మళ్లీ తీర్మానాన్ని ఆమోదించడం , ఇవన్నీ కూడా సభను వాయిదా వేసిన తర్వాతే జరిగాయి. ఏదైతే మోషన్ మూవ్ చేసేటపుడు కూడా సభాపతి అనుమతి తీసుకోలేదు. ఈ సభలో కొత్త సంప్రదాయాలు నెలకొంటున్నాయి. ఇది మనకు న్యాయం కాదు. రోశయ్యగారు గతంలోనూ ఇలానే చేశారు. మొన్న కిరణ్‌కుమార్ రెడ్డిగారు కూడా మాట్లాడేటపుడు స్పీకర్‌గారు ఎందుకోసమో మాట్లాడడానికి అనుమతి ఇస్తే, లేచి ప్రతిపక్ష నాయకుల మీద అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. తమరు మైకుపై కంట్రోల్ అనేది చూపాల్సింది ప్రతిపక్షాలపైన కాదు సార్.... అధికార పక్షానికి మీరు కళ్లేలు వేయవలసిన అవసరం వుంది. ఈ సభ సాంప్రదాయాలకు విలువనిచ్చే పరిస్థితుల్లో పొద్దున లేస్తే మేము నీతులు వింటున్నాం . కాని మా దగ్గరకు వచ్చేసరికి వాటికి పూర్తిగా తిలోదకాలు ఇస్తున్నారు. మేము మిమ్ములను కోరేదొక్కటే. సభ్యులకు రక్షణ కల్పించండి. మా హక్కులను కాపాడండి. ప్రతిపక్ష నాయకులు, లేకపోతే ప్రతిపక్ష శాసనసభ్యులు ప్రజా సమస్యలను వినిపించేటపుడు అవి ప్రభుత్వానికి రుచించకపోవచ్చు. వాళ్లకు బాధ కలిగించవచ్చు. ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుందనే బాధ ఉండవచ్చు. అయినంత మాత్రాన మేం చెప్పకూడదనే భావన సరియైనది కాదు. ప్రజలు పడుతున్న ఆవేదనను సభ దృష్టికి తెచ్చినపుడు వారిని ఉదారంగా అర్థం చేసుకోవలసిందిపోయి ఆ సభ్యుడి గొంతు నొక్కే పద్ధతిలో గాకుండా వారు సమస్యలను సభ ముందుకు తెచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను. బాబ్లీ లా ంటి ప్రధానమైన సమస్యను ప్రస్తావించినపుడు సభ్యుడిని ఎత్తి బయటకు వేసే సంప్రదాయం మంచిది కాదు. దయచేసి మీరు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. బాబ్లీ మీద మంత్రిగారి రిప్లై రాలేదు. ఆ రోజు ఈ విషయం తమరి దగ్గరికి కూడా వచ్చి చెప్పాం. తమరు కూడా పరిశీలిస్తామన్నారు. మేము అడిగిందొక్కటే. మంత్రిగారి సమాధానం పూర్తి కాలేదు కాబట్టి దయచేసి మంత్రిగారితో రిప్లై కంప్లీట్

చేయించండి. ఆ తర్వాత వాయిదా వేసిన అనంతరం సభ్యున్ని సస్పెండ్ చేయడమనేది ప్రజాస్వామ్య స్ఫూర్తికి, ఈ సభా సంప్రదాయాలకు విరుద్ధం కాబట్టి తమరు సరైన నిర్ణయం తీసుకుని దయాకర్‌రావుగారిని పిలవమంటున్నాం . సార్, ఇది సీరియస్ ఇష్యూ అంటూ మేము బ్రతిమాలడం లేదు. సభ్యుడు ఆ రోజు ఎంత ఆవేదనతో ఉన్నారంటే రాజీనామా లేఖను కూడా మీ చేతికిచ్చి వెళ్లిపోయారు. ఏ సభ్యులైనా తమ వాయిస్ వినిపించే అవకాశం లేనపుడు, బాబ్లీ లాంటి ప్రధానమైన అంశం పై మాట్లాడడానికి అవకాశం కోసం ముందుగా కోరినప్పటికీ అనుమతి రానందుకు ఈ సభలో ఉండడంకన్నా ప్రజల మధ్యకు వెళ్లి పోరాటాలు చేయడం మంచిదనే ఉద్దేశ్యంతో ఆరోజు సభ బయటకు పోయారు. ఈరోజు అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోండి. మా పార్టీ సభ్యుడనే ఉద్దేశ్యంతో నేను చెప్పడం లేదు. ఒక సభ్యుడిగా ఆయన పడుతున్న బాధను, ఆవేదనను అర్థం చేసుకుని ఆ ప్రజలకు న్యాయం చేయడం కోసం, ఆయన పడుతున్న ఆరాటం అర్థం చేసుకుని తగు న్యాయం చేయడం కోసం ఒక రూలింగ్ ఇవ్వమని కోరుతున్నాను.

MR. SPEAKER: The matter is before me. In the Zero Hour a lot of multiple issues have come up. In this, there is no one specific request. All these aspects will be looked into by me. The decision taken - whoever sits in the Chair - is final and binding and there is no second opinion on that. The matter is very clear. As far as suspension aspect is concerned that can be examined and looked into. We will leave it at this stage. That is enough.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, తుది తీర్పు మీరు ఏదిస్తే అది మాకు బైండింగ్ . నేను ఎప్పుడు కూడా స్పీకర్‌గారి రూలింగ్‌ను వాయిలేట్ చేసే వాణ్ణి కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు డా. ఎన్. జనార్థన్ రెడ్డి నుంచి అంతరాయం)

మీరు అలాగే ఉండాలని నేను కోరుకుంటున్నాను. మీరు అలాగే వుండి అడ్డు తగులుతూ వుండాలని కోరుకుంటున్నాను. మీకు ఇది బాగా అలవాటైపోయింది జనార్థన్‌రెడ్డిగారూ, ఏం చేద్దాం ! మీరు మాట్లాడుతుంటే మేము కూర్చుని వినాలి. కేశవ్‌గారు మాట్లాడిన తర్వాత నేను స్పీకర్‌గారి అనుమతి తీసుకుని మాట్లాడుతుంటే మీరు అడ్డు తగలడం ఇది మర్యాద కాదు. నేను ఒక యాస్పెక్ట్ మాత్రం తమ అనుమతితోనే మనవి చేయాలని అనుకుంటున్నాను. హౌస్ అడ్జోర్న్ అయిన తర్వాత నేను అప్రజాస్వామికంగా తీర్మానం మూవ్ చేసి సస్పెండ్ చేశాననే మాటన్నారు. ఇదొకటి. దయచేసి తమరు రికార్డులు చూడమని ప్రార్థిస్తున్నాను. మీరు(తెలుగుదేశం సభ్యులు) కూడా చూడమని కోరుతున్నాను. మీరు చూసివుంటే సంతోషం, లేకపోతే ఒకసారి చూడమని కోరుతున్నాను.

అధ్యక్షా, ప్యానెల్ స్పీకర్‌గారు అప్పుడు ఛైర్‌లో ఉన్నారు. వారు చెప్పినదంతా కరెక్టే . ముఖ్యమంత్రిగారు చెప్పిన జవాబు వల్ల వారికి తృప్తి కలుగలేదు. బహుశా మంత్రిగారు మాట్లాడితేనే కాని వారికి తృప్తి కలగదేమో !

ఏమైనా వారికి వున్న బాధ, ప్రజల మీద వారికి వున్న స్పందన ఇలాంటి వాటి వల్ల వారు వ్యవహారం చేశారు, సహజంగా అది అందరూ చేసేదేనన్నారు. అందరూ అలా చేస్తారని నేననుకోను. ఏమైనా అది వారి అభిప్రాయం . అధ్యక్షా, ప్యానెల్ స్పీకర్‌గారు చెప్పినదేమంటే, the House is adjourned to meet at

8.30 am...... స్క్రిప్ట్ త మరు ఒకసారి చూడండి. 8.30 a.m. of so and so date అని కూడా చెప్పలేదు అధ్యక్షా . ప్రొసీడింగ్స్ ఈవిధంగా వున్నాయి అధ్యక్షా .

(ఈ సందర్భంగా శ్రీ కె. రోశయ్యగారు ఆనాటి ప్రొసీడింగ్స్‌ను సభలో ఈ క్రింది విధంగా చదివి వినిపించారు.)
*శ్రీ ఇ . దయాకర్ రావు : ఏమిటి సార్ ఇది. మాకు జవాబు సరిగా రాలేదు.*

*(అంతరాయం)*

*( శ్రీ ఇ. దయాకర రావు గారు ఇంకా కొంతమంది తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు ఇలా అయితే మేము రిజైన్ చేసి పోవలసిందే అంటూ చేతిలో ఉన్న పేపర్లు విసిరి వేస్తూ స్పీకర్ పోడియం వద్దకు దూసుకుపోయారు)*

***(At this stage Sri E.Dayakar Rao, Hon'ble Member threw away the Head Phone, Specticles and some papers lying on his Table and rushed to the Podium, followed by some other Hon'ble Members belonging to Telugudesam Party)***

*శ్రీ ఇ. దయాకర రావు:- ఈ విధంగా అయితే మేము రిజైన్ చేసి పోవలసిందే.*

***MR.SPEAKER: You please go back to your seats.***

***(INTERRUPTIONS)***

***I request the Members to go back to their seats. Is it the way to behave in this House?***

***(INTERRUPTIONS)***

***What is this?*** *ఇది పద్ధతి కాదు.................*

ఇది జరిగిన తరువాత నేను అప్పుడు లేచి చెప్పింది.........

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మంచి మాటలు వినడానికి వారు సిద్ధంగా లేరు. కొద్దిమంది ఈ సభలో మర్యాద లేకుండా సభా గౌరవాన్ని భంగపరచడం, ఇలా పైకి రావడం, కాగితాలు విసిరివేయడం ఎవరూ కూడా భరించేది కాదు. దేవేందర్‌గౌడ్ గారు ప్రతిపక్షంలో ఉపనాయకుడుగా, అనుభవం గలవారుగా ఒక మాట చెప్పారు.

మ.12.50

ఆల్ పార్టీ డెలిగేషన్ వెళదామంటే, మంత్రిగారు కాకుండా ముఖ్యమంత్రిగారే స్వయంగా ఇంటర్‌వీన్సై, సభనుద్దేశించి చూచి తీసుకెళదామంటే – వారి ప్రవర్తన అదా? సార్, మీ పర్మిషన్‌తో, మీ పర్మిషన్ తీసుకోలేదు, సంప్రదాయం కాదన్నారు– మీ పర్మిషన్‌తో, సభలో ఇలాంటి వారి ప్రవర్తనను మనం గర్హించాల్సిందే, ఇది అంగీకరించి, దీన్ని వీధిలాగా తయారుచేయడానికి మేము తయారుగా లేము, "Chairman Sir, with your permission, I beg to move" అని రెజల్యూషన్ మూవ్ చేశాను. ఛైర్మన్‌గారి పర్మిషన్ లేకుండా చేయడం

గానీ, హౌస్ అడ్జోర్న్ అయిన తర్వాత గానీ ఏమీ జరగలేదు. వాస్తవాన్ని మీరు దయచేసి గమనించండి. రికార్డు చూడండి, హౌస్ అడ్జోర్న్ అయిపోయి ఛైర్‌లో వున్న స్పీకర్‌గారు గానీ, ప్యానెల్ స్పీకర్‌గారు గానీ లేచి వెళ్లేంత వరకు కూడా సభ వున్నట్లే . అది కూడా గాకుండా, అడ్జోర్న్‌మెంటు మోషన్ మధ్యలో ఉండగా, అదంతా కూడా జరిగిన తర్వాత ఎక్కడి నుంచి ఎక్కడి వరకు ఏమి జరిగిందో చూడండి. దాని తర్వాత సెషన్ వున్నట్లా, కంటిన్యూ కానట్లా, ఉన్నట్లా? హౌస్ అడ్జోర్న్ అయిపోయింటే దయాకర్‌రావుగారు మాట్లాడే ప్రశ్న ఎక్కడొస్తుంది?

(అంతరాయం)

శ్రీ పి . కేశవ్ : ( మైకు లేకుండా) దయాకర్‌రావుగారు ఆన్ రికార్డు మాట్లాడింది నేను చెబుతాను. మీరు చెబుతున్నది స్క్రిప్ట్ రైటర్స్ వ్రాసుకున్నది.

శ్రీ కె. రోశయ్య : కేశవ్‌గారూ, మీకొక రికార్డు, నాకొక రికార్డు ఉండదు. రికార్డు స్పీకర్‌గారి దగ్గర వుంటుంది. నేను సొంతంగా రాసుకొచ్చిన రికార్డుంటే అది చెల్లదు, అలాగే మీరు రాసుకొచ్చి ఇది రికార్డు అంటే చెల్లదు. నేను స్పీకర్‌గారి అనుమతితో మోషన్ మూవ్ చేశాను. చట్ట ప్రకారం, నిబంధనల ప్రకారం హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టుకోవలసిన బాధ్యత గల లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గా నేను మోషన్ మూవ్ చేశాను. అంతకంటె మించి నేను ఏ రకమైన తప్పిదమూ చేయలేదు.

(Interruptions from Sri P.Kesav)

MR.SPEAKER: The matter is very clear. Please sit down. You already made your suggestion. The matter is before the Chair now. You have made your appeal already. Now it is a question pertaining to the Chair.

శ్రీ పి. కేశవ్ (మైకు లేదు): మాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి, అసలు ఏమి జరిగిందో చెబుతాం .

MR.SPEAKER: Ultimately the decision of the Chair is final. ఈ స్థానంలో ఎవరు కూర్చున్నా it pertains to the exercise of the powers of the Chair. Whatever has been done from the Chair and whatever action has been initiated, that is final. You don't need any ruling.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, నేనొక అప్పీల్ చేస్తాను

MR.SPEAKER: This comes under well established norms and Parliamentary practices. Now we will take up 304.

(Interruptions from Sri Nomula Narsimahaih)

As far as suspension is concerned yes, you can make an appeal.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఇక్కడ దయాకర్‌రావుగారికి సంబంధించి, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారు చదివిన దానికి సంబంధించి – తమరు ఆ సమయంలో ఛైర్‌లో లేరు. మేము ఇక్కడే వున్నాం . ప్రభుత్వం తమ స్టేటుమెంటులో ఒప్పుకుంది, చాలా unconstitutional గా బాబ్లీ పనులు జరుగుతున్నాయని ప్రభుత్వం ఒప్పుకుంది . వాస్తవంగా మేము కూడా దాని మీదే ఫోకస్ చేశాం . ఆ ప్రాజెక్టు వల్ల వరంగల్ జిల్లాకు నష్టం జరుగుతుంది, దాని తర్వాత నల్గొండ జిల్లాకు నష్టం జరుగుతుంది. దాంతో ఆవేశం బాగా పెరిగి

పోయిన మాట వాస్తవం . తీవ్ర నష్టం జరుగుతోంది కాబట్టి మేమందరమూ కూడా అదే పరిస్థితుల్లో వున్నాం . ఆ క్రమంలో సభలో ఆ రకంగా పేపర్లు చింపేయడం సభా సంప్రదాయం, మంచిదని మేము సమర్థించడం లేదు. ఆ క్రమంలో అది జరిగింది. కాబట్టి దానికి వున్న తీవ్రతను బట్టి పెద్ద మనసుతో అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. సమస్య చాలా తీవ్రంగా వుంది కాబట్టి దయాకర్‌రావుగారు తన రాజీనామా సమర్పించినట్లు మేము పత్రికలలో చూశాం . కావున దానికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకుని ఛైర్ నుంచి తమరు ఆదేశాలిచ్చి ఏ రూపకంగానైనా చేస్తే బాగుంటుందని మా అప్పీల్ .

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ పి. కేశవ్ మైకు లేకుండా ఏదో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. )

MR.SPEAKER: Now we will take up 304. You cannot get too technical into the subject. The matter is very clear.

శ్రీ పి. కేశవ్ : (మైకు లేకుండా ) మేము ఏమీ చెప్పకుండానే టెక్నికల్‌గా పోవద్దనంటే ఎలా? అసలు ఏమి జరిగిందో మీ దృష్టికి తీసుకొస్తాం సార్.

MR.SPEAKER: As far as this is concerned, Kesav Garu you keep on questioning the Chair's direction. Please sit down. This is Zero Hour.

శ్రీ పి. కేశవ్ : (మైకు లేకుండా ) సార్, మాకు ఒకసారి మైకు ఇవ్వండి, మేము ఏమి చెబుతున్నామో వినకుంటే ఎలా? I want to bring certain things to your notice.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం అమలు గూర్చి ప్రస్తావించడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. .....

(INTERRUPTIONS)

MR. SPEAKER: This is Zero Hour. Kindly understand. Now an appeal has been made. You raised the matter in Zero Hour. You raised the matter pertaining to the Chair. You raised a matter pertaining to his discretion. Kindly understand. We will take up 304. The whole House cannot waste time discussing the technical issues. Now 304. మొదటి 304 వారితో పూర్తి చేయించి తర్వాత రెండో 304 టేకప్ చేద్దాం . Legislative Affairs Minister Garu, there is a request to postpone first 304 and take up second 304. Or we can complete first one and take up second 304? Or shall we take up second one?

శ్రీ కె. రోశయ్య : మామూలుగా తమరు ఏదైతే ఆర్డర్‌లో పేశారో, ఆ ఆర్డర్ ప్రకారం చేయండి.

(Interruptions from Sri P.Kesav)

మిస్టర్ స్పీకర్ : ఒక పదిహేను, ఇరభై నిముషాలలో మొదటి 304 పూర్తి చేసి, తర్వాత రెండో 304 తీసుకుందాం . You are a senior member. You have raised a mater in Zero Hour. You have raised many issues. One relates to Babhali matter. The second one is ruling from the Chair. Third one is that you are speaking about member's suspension. In Zero Hour

you raised multiple issues and on each issue you want to speak. You cannot go on like this. Kindly understand. These things cannot happen. Zero Hour is not to submit. You have to only raise an issue.

శ్రీ పి. కేశవ్: ఇది చాలా అన్యాయం సార్.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ : అధ్యక్షా, దయచేసి నన్ను డిస్టర్బ్ చేయవద్దని ప్రతిపక్ష నాయకులకు చెప్పండి. నేను సభలో మాట్లాడేదే తక్కువ, ఈరోజు నేను మాట్లాడుతున్నాను, దయచేసి వారిని కూర్చోమని చెప్పండి.

MR.SPEAKER: Now you want a discussion on Babhali. Hon'ble Member wants 304 to be completed. Kindly listen to me. The issue is we have two 304s listed already. Demands on irrigation are moved. It is a matter before the House. We have some listed agenda. Let us complete it. ఎవరిష్టం వచ్చినట్లు వాళ్లు లేచి, అది కావాలి ఇది కావాలంటే ఎలా?

శ్రీ పి. కేశవ్ : (మైకు లేకుండా) సార్, బాబ్లీ అంశానికి సంబంధించి ప్రభుత్వం నుంచి రిప్లై రాలేదు, చర్చకు అవకాశం ఇవ్వరా?

MR.SPEAKER: That matter is closed Kesav Garu. It is a statement, not a reply. The matter is closed. You have to understand it.

(At that juncture, Sri V. Narender Reddy of Telugu Desam Party rushed to the podium and started arguing with the Chair.)

Why so much of confusion? This is not the way the House should move. దయాకర్‌రావుగారి సస్పెన్షన్ రివోక్ చేయాలని, బాబ్లీ ప్రాజెక్టు మీద డిస్‌కషన్ కావాలని అడుగుతున్నారు. All these items are listed. Now I said as far as Babhali is concerned-- చర్చ కావాలంటే ఇప్పుడు డిమాండ్స్ వున్నాయి, డిమాండ్స్‌లో టేకప్ చేయండి. స్టేట్‌మెంట్‌పై ఎలా రిప్లై ఇస్తారు, స్టేట్‌మెంటే రిప్లై .
మ. 1.00

MR.SPEAKER: On Babhali issue, the matter is closed. Today irrigation demands are there. You can speak on that. First 304 is coming up. After that Narsimhaiah Garu's second 304.

(ఈ దశలో శ్రీ వి. నరేందర్ రెడ్డి పోడియం వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు.)

నేను చెబితే మీకు అర్థం కాదా? Who are you to decide? ఈ చర్చ కంప్లీట్ అయిందా కాదా అనేది మీరు కాదు కదా చెప్పేది. స్టేట్‌మెంట్ మీద చర్చ ఉండదు. రూల్సు తెలుసుకోండి. ఒక స్టేట్‌మెంట్‌పై రెండున్నర గంటలు చర్చ జరిగింది. అంటే దాని ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని అలా చేశారు. What is this? What do you want? Please go back to your seats. మీకు చర్చ కావాలి......

(ఈ దశలో టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు. )

మీరు ఎప్పుడు తలచుకుంటే అప్పుడు చర్చ కావాలి. అంతే కదా. Is this the way? Please go back to your seats.మిమ్ములను సంప్రదించి ఎజెండా ప్రిపేర్ చేశాము. ప్లీజ్ గో బ్యాక్. ఇలా అయితే ఏ చర్చ జరగదు. You cannot hold the House to ransom. I am advising the Hon'ble Members to kindly go back to their seats. ఒకవైపు మెంబర్ సస్పెన్షన్ రివోక్ చేయాలని అంటారు. If you do not want the House to run seriously, I don't want to waste the time. Please to back to your seats.

(ఈ దశలో టిడిపి సభ్యులు పోడియం వద్ద నిలబడి బాబ్లీ పనులను వెంటనే ఆపాలని, ఎస్ఆర్ఎస్పి ఆయకట్టును కాపాడాలి అనే నినాదాలు చేయసాగారు.)

సభ ముందు లేని అంశాన్ని తీసుకువచ్చి మాట్లాడాలని అనడం it is not proper. I am requesting the members to go back to their seats. I am once again appealing to the Hon'ble Members. ఈ రోజు 304 టేకప్ చేశాము. ఈ విధంగా కంటిన్యువస్ డిస్టబెన్స్ చేస్తుంటే it is not proper. If you are not serious I cannot help.

The House is adjourned to meet again at 4.30 p.m. today.

(The House adjourned at 1.02 p.m. to meet again at 4.30 p.m. on the same day)

*(The House assembled at 4.30 p.m. with the Hon'ble Speaker in the Chair)*

MR. SPEAKER : I have an announcement to make.

## ప్రకటన

## సి.పి.ఐ.(ఎం)పార్టీ శాసన సభ్యులు శ్రీ ఎం. నరసింహ అరెస్టు మరియు విడుదల గురించి

"I am to announce to the House that Sri M. Narasimha, M.L.A. was arrested at 1355 hours on 26-03-2007 under Section 151 Cr.P.C. by Ghatkesar Police and released on personal bond at 1515 hours on the same day."

(టిడిపి సభ్యులు తమ తమ సీట్లలో నిలబడి బాబ్లీ సబ్జక్ట్ టేకప్ చేయాలని అంతరాయం కలిగించసాగారు.)

MR. SPEAKER : That is all morning affairs. Not now. Evening you know, it is only Bills.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, ఇటువైపు వీళ్లు, అటువైపు బిల్స్ టేకప్ చేస్తే ఎలా? హౌస్ ఆర్డర్‌లో లేదు.

మిస్టర్ స్పీకర్: మనం తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈవినింగ్ సెషన్ బిల్సు టేకప్ చేస్తాము. We have conveyed to the Bills. If you have any issue, tomorrow is always there for you to take up the matter.

## ప్రభుత్వ బిల్లు

### 1. 2007, ఆంధ్రప్రదేశ్ అధికార భాషల (సవరణ) బిల్లు
### (2007/ఎల్.ఎ.బిల్లు నెం.1)(ఆమోదించబడినది)

SRI D. SRINIVAS: (Minister for Rural Development deputising the Chief Minister ) Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2007 be taken into consideration."

MR. SPEAKER : Motion moved. Now discussion on the Bill.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

That is enough. The Bill has been moved now. The Bill is before the House for consideration. Minister for Rural Development, on the Bill, would you like to state its objects and reasons. మినిస్టరుగారు ఈ బిల్లు గురించి ప్రత్యేకంగా ఏమైనా చెబుతారా?

(INTERRUPTIONS)

Kindly bear with me. I request you to kindly listen as to what I am saying. The issue is closed. If you still want to take it up, you can come to the House under a different notice.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు)ః అర్థగంట చర్చ పెట్టండి.

మిస్టర్ స్పీకర్ః ఇది శాసనసభ . రూల్సు అండ్ రెగ్యులేషన్సు ఉంటాయి. లిస్టెడ్ ఎజెండా ఉంటుంది. I will examine it. But not now.

శ్రీ పి. కేశవ్ః అధ్యక్షా........

మిస్టర్ స్పీకర్ః మీ అందరికీ తెలుసు. There is a listed agenda. You give me a notice. I will examine it. Kindly understand. Evening Session is meant for Bills. If you want the matter to be discussed, you come under a different notice tomorrow. We will examine it. But it is not possible now. Kindly understand. ఈవినింగ్, ఇప్పుడు ఓన్లీ బిల్లు టేకప్ చేస్తాము. కొత్త జిల్లాలో ఉర్దూ బాష ఏర్పాటు కొరకు వస్తుంది. I have already made it very clear that evening session is meant for Bills. On the Bills, if you want to participate, kindly participate. మీరు దయచేసి వినండి.

(INTERRUPTIONS)

మీరు లేవనెత్తే అంశం ఉంటే దానికి నోటీసు ఇచ్చి రేపు ప్రొద్దున ప్రయత్నం చేయండి. I have made it very clear. I request the Hon'ble Members once again to please resume their seats. Now, it is only Bills. నేను మీకు ఏమి చెప్పాను? If you want discussion, you give me a notice tomorrow. I will examine it. Now, please cooperate. Tomorrow morning is always there for you. We can take it up but not in the evening.

(INTERRUPTIONS CONTINUED)

ఆ ఇష్యూ క్లోజ్ అయిపోయింది. మొన్న అయిపోయిన విషయం గురించి ఇప్పుడంటే ఎలా? స్టేట్‌మెంట్ అయి పోయింది. క్లోజ్ అయింది. We cannot take it up now. Now I said, I take up only the Bills. You do not obstruct. Please leave it now. The matter is closed now. Let us take it seriously. I said, the matter is closed. If you still want to discuss the issue, you can come under a different form. Now, no more on this. Let us take up Bills.

శ్రీ డి. నరేంద్ర కుమార్ః అర్థగంట చర్చ పెట్టండి. మీరు హామీ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ః అర్థగంట చర్చనా, గంట చర్చనా అంటే ఎలా? Whether it is for half an hour or for one hour, it will be done. But not now. Kindly understand. దయచేసి, మార్నింగ్ ఐ విల్ ఎగ్జామిన్ అని అన్నాను. Tomorrow morning, I will examine. Now, it is not possible. Evening Session is only for Bills. I am repeatedly telling. Either you participate in the discussion on the Bills or let the House proceed. But it is not possible to take up discussion now. It is up to you. Now, the matter is closed.

శ్రీ పి. కేశవ్ః మంత్రిగారు వచ్చారు . సమాధానం చెప్పడానికి రెడీగా ఉన్నారు.

శ్రీ డి. శ్రీనివాస్ఃఅధ్యక్షా, ఈ బిల్లు చాలా చిన్నది. మనందరికీ బాగా తెలుసు. ఈ రాష్ట్రంలో తెలుగుతోపాటు ఉర్దూ కూడా పలు ప్రాంతాలలో చాలా చోట్ల మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ః నేను స్పష్టంగా చెబుతున్నాను. సాయంకాలం బిల్సు మాత్రమే తీసుకుంటాము. వేరేవి టేకప్ చేయడానికి స్కోప్ లేదు. The House has to transact its business. Please understand. It will not be allowed.

శ్రీ డి. శ్రీనివాస్ః తెలుగు కాకుండా ఇతర భాషలు మాట్లాడేవారు పెద్ద సంఖ్యలో వివిధ జిల్లాలలో ఉన్నప్పుడు వారికి వెసులుబాటు కలిగించే విధంగా ఉర్దూ మాట్లాడే జిల్లాలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. 13 జిల్లాల్లో ఉర్దూను తెలుగుకు అదనంగా రెండవ అఫీషియల్ లాంగ్వేజ్‌గా నిర్ణయించడం జరిగింది.
సా. 4.40

దానిలో భాగంగా యింకా రెండు జిల్లాలలో అనగా కరీంనగర్ మరియు నల్గొండ జిల్లాలలో దీనిని విస్తరింపజేయడానికి ఈ బిల్‌ను ఎమెండ్ చేయవలసిన అవసరం వుంది.

( ప్రతిపక్ష పార్టీల నుండి యింటరప్షన్స్ )

శ్రీ కె. రోశయ్య: బడ్జెట్ సెషన్ ప్రారంభం అయింది ఫిబ్రవరి 12వ తేదీ నాడు. ఈనాటివరకు మనం గవర్నమెంట్ బిల్స్ టేకప్ చేయలేదు. ఫస్ట్ టైమ్ గవర్నమెంట్ బిల్స్ టేకప్ చేయడం కోసం ఈవెనింగ్ కూర్చున్నాము. అందరం కూడా రిపీటెడ్‌గా అంగీకరించింది ఏమంటే , వాద ప్రతివాదాలు, సమస్యలు, యితరత్రా ఏమి వున్నా ఈవెనింగ్ గవర్నమెంట్ టేకప్ చేయాలనేది. అనేకసార్లు మనం మాట్లాడుకొని, బిఎసిలో కూడా అంగీకరించడం జరిగింది. త్రూ అవుట్ ది సెషన్ లెక్క వేస్తే ఒక్క రోజు కూడా ఈవెనింగ్ కూర్చోలేదు. ఈ ఒక్క రోజు బిల్స్ చేయండి. రేపు ఉదయం స్పీకర్ గారు అనుమతించినట్లుగా మరొక ఫారంలో రాండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): 31 వ తేదీ కూడా సెషన్ పెట్టండి.

శ్రీ కె. రోశయ్య: అచ్చన్నాయుడు గారూ, స్పీకర్ గారు అనుమతించినట్లు రేపు మరొక ఫారంలో రండి. ఉన్న సమయం దయచేసి సద్వినియోగం చేసుకోండి. సాయంత్రం కూడా ఈరోజు ఉదయం జరిగిన విషయం లేవనెత్తవద్దు.

శ్రీ వి. నరేందర్ రెడ్డి (మహబూబాబాద్): ఉదయం అవకాశం లేకనే సాయంత్రం అడుగుతున్నాము.

శ్రీ కె. రోశయ్య: ఫిబ్రవరి 12 న మొదలైన శాసనసభ సమావేశాల్లో ఈరోజువరకు గవర్నమెంట్ బిజినెస్ ఈవెనింగ్ చేసుకోకుండా వున్నాము. ఈరోజు మొదలుపెట్టాము. దానికి సహకరించకపోతే ఎలా? దయచేసి సహకరించండి. మీ యిస్యూ ఏదయినా వుంటే స్పీకర్ గారి అనుమతితో ప్రాపర్ ఫార్మ్‌లో అప్రోచ్ కాండి. వారి నిర్ణయం మేము శిరసావహిస్తాము, అభ్యంతరపెట్టము. నా రిక్వెస్ట్ ఏమంటే గవర్నమెంట్ బిజినెస్ చేసుకోవడానికి చట్టసభలో ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాము. గవర్నమెంట్ బిజినెస్ చేసుకోకపోవడం సరియైన పద్ధతి కాదు. ప్లీజ్ కోఆపరేట్.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

MR. SPEAKER: One minute, I have made it very clear. Tomorrow morning if you want, you give me a notice. I will examine it.

శ్రీ డి. శ్రీనివాస్: అదనంగా కరీంనగర్, నల్గొండ జిల్లాలలో కూడా ఉర్దూను రెండవ అధికార భాషగా నిర్ణయం చేయడానికి ఈ బిల్లులో చిన్న ఎమెండ్‌మెంట్ తీసుకురావలసిన అవసరం వచ్చింది. దీనిపైన ఎటువంటి చర్చ అవసరం అని నేను భావించడం లేదు. ఏ చర్చ లేకుండా సభ్యులందరు యునానిమస్‌గా అనుమతిస్తే బాగుంటుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

Do we have to follow the orders of the Speaker or the Member?

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

MR. SPEAKER : You wanted him to react. He has reacted. The same issue again, రేపు ఉదయం మీరు నాకు నోటీసు యివ్వండి. ఈవెనింగ్ బిల్స్ కొరకు కూర్చున్నాము. Evening session is only meant for Bills. Tomorrow, you give me a notice.

(INTERRUPTIONS)

You can take it up. Evening session is meant only for the Bills. I made it very clear at the outset. Nevertheless, if you are keen on the discussion, you can give me a notice tomorrow morning. I will examine it.

Let me set the records straight. In the morning, the discussion took place for 2 1/2 hours. The matter is closed now. If you still insist for discussion, tomorrow morning, you give me a notice. I will examine it.

శ్రీ వి. నరేందర్ రెడ్డి: అధ్యక్షా, బాబ్లీ గురించి గంట చర్చించిన తరువాత బిల్స్ తీసుకోండి.

మిస్టర్ స్పీకర్: బాబ్లీ పైన స్టేట్‌మెంట్ కావాలంటే స్టేట్‌మెంట్ యిచ్చారు. దానిపైన రెండున్నర గంటలు చర్చ జరిగింది. ఆ మ్యాటర్ అప్పటికి క్లోజ్ అయింది. ఫర్‌దర్‌గా అదే అంశం మీద మాట్లాడాలంటే మీరు నోటీస్ యివ్వాలి. I will examine it. హౌస్‌లో స్టేట్‌మెంట్ యిచ్చారు, ఆ యిస్యూ అయిపోయింది. ఫర్‌దర్‌గా రిఓపెన్ చేయడానికి, టేకప్ చేయడానికి వుండదు. దయచేసి అర్థం చేసుకోండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

శ్రీ వి. నరేందర్ రెడ్డి: సర్ యిది చాలా యింపార్టెంట్ యిస్యూ.  అది కంప్లీట్ కానీయండి.

MR. SPEAKER: One Bill is before the House for consideration.  If you want to participate in the Debate, I will allow you. Otherwise, I am sorry.

శ్రీ వి. నరేందర్ రెడ్డి: మేము బిల్స్‌కు సహకరిస్తాము.  వన్ అవర్ మాకు యివ్వండి.

శ్రీ డి. నరేంద్రకుమార్: బిల్స్ కొరకు రాత్రి పది గంటల వరకు కూర్చున్న సందర్భాలు వున్నాయి. అవసరమైతే కూర్చుందాము.  ముందు ఈ యిస్యూ టేకప్ చేయండి.

MR. SPEAKER: I am still saying, you give me a notice. I will definitely examine it.

శ్రీ వి. నరేందర్ రెడ్డి: పొద్దున చర్చ అసంపూర్తిగా మిగిలిపోయింది.  దాన్ని కంప్లీట్ చేయండి.

శ్రీ డి. శ్రీనివాస్: నేను హౌస్‌కు అప్పీలు చేస్తున్నాను.  ఇది సింపుల్ బిల్, రెండు జిల్లాలలో ఉర్దు సెకండ్ ల్యాంగ్వేజ్‌గా పెట్టే బిల్‌కు అమెండ్‌మెంట్.   Kindly permit me

( తెలుగు దేశం పార్టీ సభ్యులు శ్రీ వి. నరేందర్ రెడ్డి పోడియం ముందుకు వచ్చి కూర్చున్నారు )

మిస్టర్ స్పీకర్: మీరు తీసుకున్న నిర్ణయం ఏమిటి?

శ్రీ నోముల నర్సింహయ్య:  ఇది ఏమిటి? సభను ఎందుకు పిలిచారు మీరు?

మిస్టర్ స్పీకర్ :  నా పక్కన కూర్చోపెట్టుకోవడానికి కాదు కదా.  నేను చెప్పింది ఏమిటి?  సాయంత్రం సభను పిల్చింది బిల్స్ కొరకు.  వారి అభ్యంతరాలు వారికి వున్నాయి.  రేపు ఉదయం మరొక ఫారంలో రాండి.

శ్రీ నోముల నర్సింహయ్య:  ముందు సభను ఆర్డర్‌లో పెట్టండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, మా వ్యూస్ చెప్పడానికి అవకాశం యివ్వండి.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు పోడియం ముందుకు వెళ్లి కూర్చున్నారు )

( ' అసంపూర్తిగా వున్న బాబ్లీ పై చర్చ కొనసాగించాలి'  ' పాలకవర్గం మొండి వైఖరి నశించాలి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

శ్రీ ఎం . ఎ. గఫూర్: ఇదేమి పద్ధతి? మీకు ఇష్టం లేకపోతే వాయిదా వేసుకోండి

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఏమి పద్ధతండీ యిది?

( ' అసంపూర్తిగా వున్న బాబ్లీ పై చర్చ కొనసాగించాలి' ' పాలకవర్గం మొండి వైఖరి నశించాలి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

MR. SPEAKER: I request the Members to go back to their seats. ప్రతి ఒక్కరు పట్టుపట్టి ఈ విధంగా చేస్తే బాగుండదు. మీరు మీ మీ సీట్స్‌లో కూర్చోండి. రేపు పొద్దున నోటీస్ యివ్వండి. I am appealing to the Members to go back to their seats.

(INTERRUPTIONS CONTINUED)

I am appealing to the Floor Leaders and other leaders. Kindly explain your own stand. Otherwise, I will adjourn the House.

(INTERRUPTIONS FURTHER CONTINUED)

The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 4.48 p.m. for ten minutes)

THE HOUSE REASSEMBLED AT 4.56 P.M.
(HON'BLE SPEAKER IN THE CHAIR)

(Soon after reassembling, some of the Hon'ble Members belonging to Telugudesam Party sat at the podium and demanded for discussion on Babhli Project)

MR. SPEAKER: I request the Members to kindly go back to their seats. ఈరోజు సాయంకాలం సెషన్ కేవలం బిల్స్ పాస్ చేయడంకోసమే సమావేశపరచడం జరిగింది. మీరు ఏదైనా చర్చించాలనుకుంటే రేపు ఉదయం నోటీసు ఇవ్వండి. But not now.

(INTERRUPTIONS)

Yes, you will be named, please go back to your seats.

(INTERRUPTIONS)

You have to go back to your seats. The Members, who are standing at the podium, are named.

## ప్రభుత్వ తీర్మానము

## తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల సస్పెన్షన్ గురించి

SRI K. ROSAIAH: Speaker sir, I beg to move:

" That under sub rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in A.P. Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today:

Sri K. Atchannaidu
Sri Karanam Balarama Krishna Murthy
Sri T. Devender Goud
Sri M. Govinda Reddy
Sri N. Janardhan Reddy
Sri K. Jogulu
Sri K. Kala Venkatarao
Sri P. Keshav
Smt. L. Lalitha Kumari

Sri K. Mohana Rao
Sri P. Narayanaswami Naidu
Sri V. Narender Reddy
Sri D. Narendra Kumar
Sri Ch. Rajeshwar Rao
Sri Yanamala Ramakrishnudu
Sri P. Ranganayakulu
Smt. P. Sujatha
Smt. P. Sunithamma
Smt. A. Uma Madhava Reddy
Sri D. Uma Maheshwara Rao
Sri Ch. Venkata Rao "

MR. SPEAKER: Motion moved. The question is:

" That under sub rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in A.P. Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today:

Sri K. Atchannaidu
Sri Karanam Balarama Krishna Murthy
Sri T. Devender Goud
Sri M. Govinda Reddy
Sri N. Janardhan Reddy
Sri K. Jogulu
Sri K. Kala Venkatarao
Sri P. Keshav
Smt. L. Lalitha Kumari
Sri K. Mohana Rao
Sri P. Narayanaswami Naidu
Sri V. Narender Reddy
Sri D. Narendra Kumar
Sri Ch. Rajeshwar Rao
Sri Yanamala Ramakrishnudu
Sri P. Ranganayakulu
Smt. P. Sujatha
Smt. P. Sunithamma
Smt. A. Uma Madhava Reddy
Sri D. Uma Maheshwara Rao
Sri Ch. Venkata Rao "

(PAUSE)

The motion was carried and the Members were suspended from the service of the House for one day.

("బాబ్లీ ప్రాజెక్టు పనులను ఆపలేని ప్రభుత్వం నశించాలి"," మన రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న ప్రభుత్వం నశించాలి", "ఆపాలి, ఆపాలి బాబ్లీ పనులు ఆపాలి" అంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేశారు)

MR. SPEAKER: The Members, who are suspended, are requested to leave the House.

("బాబ్లీ ఆపలేదు, వేగం పెంచారు", "ప్రాణాలైనా ఇస్తాం, గోదావరీ జలాలను సాధిస్తాం" అన్న పేపర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేశారు)

(అంతరాయం)

("బాబ్లీ సహా మహారాష్ట్ర నిర్మించే 11 ప్రాజెక్టులను తక్షణం నిలుపుదల చేయాలి" అని రాసి ఉన్న ప్లకార్డులు ప్రదర్శించారు)

(At this juncture, the Marshals cleared the suspended Hon'ble Members from the House)

...

సా 5.00

## ప్రభుత్వ బిల్లు

### 1. 2007, ఆంధ్రప్రదేశ్ అధికార భాషల (సవరణ) బిల్లు

**(2007/ఎల్.ఎ.బిల్లు నెం.1)(ఆమోదించబడినది)**

**(కొనసాగింపు)**

MR. SPEAKER: Now, discussion on the Andhra Pradesh Official Languagues (Amendment) Bill.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:- అధ్యక్షా, బిల్లులోకి వెళ్లే ముందు ప్రభుత్వ పక్షాన్ని మీ ద్వారా కోరుతున్నాను. రాష్ట్రంలో ఉన్న ప్రధానమైన సమస్య కాబట్టి చర్చకు పెడితేనే మంచిది. అది మీ గౌరవాన్ని కూడా పెంచుతుంది కాబట్టి బాబ్లీ పైన చర్చ ఎప్పుడు అనేది టైమ్ ఫిక్స్ చేసి అది చేస్తే మంచిది.

**( కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)**

కొంచెం ధైర్యం ఉంటే గట్టిగా మాట్లాడితే మంచిది. ఎందుకంటే రన్నింగ్ కామెంటరీ మీద కథలు కథలు చెబుతుంటారు. ఇప్పుడు రన్నింగ్ కామెంటరీ గురించి ఏమంటారు సార్ చెప్పండి. నేను నాకు మైకు ఇచ్చినందుకు దుర్వినియోగం చేయడం కాదు, అపీల్ చేస్తున్నాను నేను. ఎందుకంటే ఒక ప్రధాన ప్రతిపక్షం సస్పెండ్ కావడం ఒక మేజర్ ఇస్యూ మీద ఆలోచిస్తే మంచిదికాదని అపీల్ చేస్తున్నాను.

ఉర్దూకు సెకండ్ అఫిషియల్ లాగ్వేంజ్ ---

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, గఫూర్ గారికి తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఇందాకటి నుంచి మా శక్తి కొలది ప్రయత్నం చేశాము. అపీల్ చేశాము. స్పీకర్ గారు చెప్పవలసిన సలహా, సూచన చేశారు. ఏదో ఒక ఫారమ్‌లో రేపు రండి అని కూడా ఇచ్చారు. ఇస్తే కూడా మొరాయించి అట్లా కాదు ఇప్పుడు మేము అనుకున్నటువంటి బిల్స్‌ను తీసుకోవడానికి సిద్ధంగా లేము అని అడ్డుపడితే - మాకు ఏమీ సంతోషం కాదు వారిని పంపించడం. పంపకూడదు అనే నేనుప్రత్యేకమైన విజ్ఞప్తి ప్రభుత్వ పక్షాన కూడా చేశాను. దయచేసి సహకరించండి అని. దయచేసి అనే మాట కూడా వారికి వినపడేట్లుగా లేదు. అర్థం చేసుకునేట్లుగా లేరు. గత్యంతరం లేక సభను సవ్యంగా నడుపుకోవాలి కాబట్టి తప్పనిసరి పరిస్థితులలో చేయవలసి వచ్చిందే తప్ప లేకపోతే సస్పెన్షన్ మేము పెద్ద వాంఛించేది కాదు. అది వాంఛనీయం కూడా కాదు. కానీ సభను నడపవలసిన

బాధ్యత కూడా ఉంది. స్పీకర్‌గారిగా వారికి ఉన్న బాధ్యత వారికి ఉంది. ప్రభుత్వ పక్షంగా వారికి సహకరించవలసిన బాధ్యత సభను సవ్యంగా నడిపించడం కోసం మేము చేయవలసిన కృషి చేయవలసిన బాధ్యత కూడా ఉంది.

MR. SPEAKER: Yes, on the Bill now.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:- నేను మనవి చేసింది ఏమంటే సర్, చేసిన దాని మీద కాదు. ఇస్యూ మీద. ఇస్యూ మీద తప్ప - ఛీఫ్ విప్ గారు కూడా రియాక్ట్ అయితే మంచిది.

సర్. ఇప్పుడు ఈ ఉర్దూ 13 జిల్లాల్లో ఇంతకు ముందు ఉంది. ఇప్పుడు ఒక రెండు జిల్లాలు ఛీఫీ చేస్తూ 15 జిల్లాల్లో ఉర్దూ అధికార భాషగా మేము చేయబోతున్నాము కాబట్టి బిల్లును ఎమెండ్ చేయమని చెబుతున్నారు. బిల్లును ఎమెండ్‌మెంట్ చేసే దానికి మాకు ఏమీ అభ్యంతరం లేదు. మేము బలపరచడానికి సిద్ధంగా ఉన్నాము. మేము బలపరుస్తున్నాం కూడా. అయితే దురదృష్టం ఏమంటే ఉర్దూ ప్రభుత్వంలో ఏ డిపార్టుమెంట్‌లో కూడా చెల్లని భాష అయిపోయింది. ఉర్దూకు సంబంధించినంత వరకూ సెకండరీ విద్యాశాఖ వారు అంటున్నారు. మైనారిటీ వెల్ఫేర్ వారిది ఉర్దూ అకాడమీ. ఉర్దూ పాఠ్యాంశాలను హయ్యర్ ఎడ్యుకేషన్ అంటున్నారు. బిల్ మూవ్ చేసింది వెనుకబడిన తరగతుల శాఖా మంత్రి గారు. ఇంప్లిమెంటేషన్ దగ్గరకు వచ్చే సరికి ఉర్దూ అధికార హోదా ఇవ్వడంలో ప్రభుత్వం ఉత్సాహం చూపింది తప్ప ఉర్దూకు కావలసిన ప్రోత్సాహం అందించడంలో కానీ, ఉర్దూ భాషను సజీవంగా అభివృద్ధి కావడానికి తోడ్పడవలసిన బాధ్యత కానీ ప్రభుత్వం చేయడం లేదు. ఎందుకంటే సార్. గతంలో కొన్ని జిల్లాలు ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా రెండు చేరుస్తున్నారు. మొత్తం 15 జిల్లాలకు క్లాజ్ ఎమెండ్ చేస్తున్నారు. ఉర్దూకు ఏమి సౌకర్యాలు కల్పించారు? ఉర్దూ ట్రాన్స్‌లేటర్స్ లేరు. కర్నూలు జిల్లాలో సెకండ్ అఫిషియల్ లాంగ్వేజ్ ఉర్దూ. అక్కడ జిల్లా కలక్టరు గారికి ఎవరైనా ఉర్దూలో దరఖాస్తు ఇస్తే జిల్లా కలక్టరు గారు నెత్తి పట్టుకుని కూర్చుంటారు. ఎందుకంటే దానిని ట్రాన్స్‌లేట్ చేసి తెలుగులో చెప్పే వారు కానీ, ఇంగ్లీషులో చెప్పే వారు కానీ లేరు. బయటనుంచి ఎవరినైనా పిలిపిస్తున్నారు తప్ప ఉర్దూను ట్రాన్స్‌లేట్ చేసే మెకానిజం లేదు.

*(శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)*

ఉర్దూ ఆ భాష మాట్లాడేవారు చాలా జిల్లాల్లో 18%, 20% ఉన్నారు. హైదరాబాద్‌లో ఝూట్బుజ్జు 30 % ఉన్నారు. మిగతా జిల్లాల్లో 15, 20 శాతం ఉంటున్నారు. వీరికి సంబంధించిన భాష కాపాడడానికి - మాతృభాషలో విద్యాబోధన హక్కు సార్. మనం గుర్తిస్తున్నాము. ఇప్పుడు ఉర్దూ మాతృ భాషలో విద్యను అభ్యసించాలంటే తగిన సౌకర్యాలు చేయడం లేదు. ఉర్దూ టీచర్స్ లేరు. ఉర్దూ పాప్యులేషన్ ఉన్న చోట ఉర్దూ స్కూల్స్ లేవు. ఉర్దూ ఎకాడమీలో ఉర్దూ పుస్తకాలు ప్రించ్ చేసే మెకానిజం లేదు. ఉర్దూ పుస్తకాలు తెలుగు ఎకాడమీ ప్రింట్ చేయాలి. ఉర్దూకు మీరు ఇస్తున్న గౌరవం అది. ఒక ఎకాడమీ పెట్టిన తరువాత తెలుగు ఎకాడమీకి సమాంతరంగా ఉర్దూ ఎకాడమీని అభివృద్ధి చేయాలి కదా? తెలుగు ఎకాడమీ వారు ప్రింట్ చేస్తే ఉర్దూ పుస్తకాలు చదువుకోవడం తప్ప ఉర్దూ ఎకాడమీలో పుస్తకాలు ప్రింట్ చేసే కెపాసిటీ లేదు. ఉర్దూ ఎకాడమీకి ఫండ్స్ లేవు. ఉర్దూ టీచర్లు లేరు. ఉర్దూ స్కూల్స్ లేవు. ఉర్దూ సిలబస్ మార్చక ఎన్ని సంవత్సరాలయింది? దయచేసి మన సెకండరీ ఎడ్యుకేషన్ మంత్రి గారు చెప్పాలండి. అవే పుస్తకాలు. ఎందుకంటే వాటిని మార్చే మెకానిజమ్ మీ దగ్గర లేదు. తెలుగు సిలబస్ మారుస్తున్నారు. తెలుగు సిలబస్‌లో వర్క్‌షీట్స్ ఇస్తున్నారు. వారికి ట్రైనింగ్ ఇస్తున్నారు. ఉర్దూలో అటువంటి మెకానిజమ్ డెవలప్ చేయడం లేదు. కాబట్టి నేను మనవి చేసేది ఏమంటే సార్ - ఉర్దూను మైనారిటీస్‌ను సాటిస్‌ఫై చేయడానికి, ఉర్దూ మాట్లాడే వారిని సాటిస్‌ఫై చేయడానికి, ఇదిగో

మీకు ఇది మేము ఇచ్చినాము అని చెప్పుకోవడానికి పనికి వచ్చేదానికి మీరు ఈ బిల్లు పెడుతున్నారు తప్ప నిజంగా ఉర్దూ అభివృద్ధి కోసం మాత్రం చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం పని చేయడం లేదు అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

ఉర్దూకు ఒక డైరెక్టరేట్‌ను పెట్టండి. ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో ఒక డైరెక్టరేట్‌ను పెట్టండి. ఒక ప్పుడు ఉర్దూకు భారతదేశంలో కెల్లా హైదరాబాదు కేంద్రంగా ఉండేది. మనకు ఉస్మానియా యూనివర్శిటిలో ఉర్దూ పుస్తకాల నుంచీ ఇతర పుస్తకాలకు ట్రాన్స్‌లేట్ చేసేవారు. ఈ రోజు కాలేజెస్‌కు పోతే ఉర్దూ పాఠ్యాంశాలు చెప్పే నాధుడు లేడు. ఉర్దూ సిలబస్ లేదు. ఇదీ పరిస్థితి మన ఆంధ్ర రాష్ట్రంలో. సార్. మీ ప్రభుత్వం అని చెప్పడం లేదు. వరుసగా వస్తున్నటువంటి ప్రభుత్వాలు ఉర్దూను నిర్లక్ష్యం చేశాయి. ఈ రోజు మేము ప్రభుత్వాన్ని కోరుతున్నదేమంటే – మీరు 15 జిల్లాల్లో పెడుతున్నారు. 15 జిల్లాలు అంటే ఈ రాష్ట్రంలో అత్య ధిక జిల్లాలు పెట్టినట్లే. కేవలం ఉర్దూను భాషగా గుర్తించడం కాదు. నెంబర్ 1. దానికి తగిన వసతులు కల్పించండి. నెంబర్ 2 – మా మంత్రిణి గారు జాగ్రత్తగా వినాలి. ఉర్దూ పిల్లలు, ఉర్దూతోబాటుగా ప్రాంతీయ భాష కాబట్టి తెలుగు కంపల్సరీగా నేర్చుకోవాలని కంపల్షన్ పెడుతున్నారు. ఉర్దూ పిల్లలు హిందీని మేము సెకండ్ లాంగ్వేజ్‌గా తీసుకుంటామంటే అనుమతించడం లేదు. అధికార భాష అయిన తరువాత ఉర్దూ ఫస్ట్ లాంగ్వేజ్ అవుతుంది. ఉర్దూ ఫస్ట్ లాంగ్వేజ్ తీసుకున్న వారికి హిందీ సెకండ్ లాంగ్వేజ్ గా తీసుకుంటామంటే అనుమ తించడం లేదు. తెలుగు చదివి తీరాలి. తెలుగు రాకపోతే ఫెయిల్ చేస్తాము అని చిన్నపిల్లలను పరీక్షలు రాయనివ్వడం లేదు. దయచేసి మేము చెప్పినవి పరిశీలించండి. ఆర్డర్‌లో క్రింద ఉండే వారి బాధలు విని చెబు తున్నాను మీకు. ఉర్దూ స్కూల్స్, తెలుగు స్కూల్స్ ఉన్నాయి. వీరు సంవత్సరానికి క్యాలెండర్ ఫిక్స్ చేస్తున్నారు. క్యాలెండర్ ఇచ్చేది ఏ దృష్టిలో పెట్టుకుని చేస్తున్నారు? తెలుగు స్కూల్స్‌ను దృష్టిలో పెట్టుకుని క్యాలెండర్ ఇచ్చేస్తు న్నారు.

CHAIRMAN: I think that the discussion is getting diverted. The Bill relates to Official Languagues.

(INTERRUPTIONS)

దయచేసి వినండి ఒక్క నిముషం.

శ్రీ ఎమ్. ఎ. గఫూర్:– ఏమిటి మాకు ఇవ్వబోతున్నారు?

CHAIRMAN: You are getting into education. దయచేసి మీరు అఫిషియల్ లాంగ్వేజ్ గురించి స్పెసిఫిక్‌గా చెబితే బాగుంటుంది. చెప్పండి.

శ్రీఎమ్.ఎ. గఫూర్:– అఫిషియల్ లాంగ్వేజ్ అని దేనిని అంటార్ సార్? ఇప్పుడు మాకు రెండవ అధి కార భాషగా గుర్తింపు ఇచ్చిన తరువాత ఈ గుర్తింపును ఉపయోగించుకుని మా భాషను అభివృద్ధి చేసుకునే సౌకర్యాలు ఇవ్వకపోతే ఏమి ఉపయోగం? నేను చెబుతున్నదేమంటే ఉర్దూ పిల్లలు ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ ఈ మూడు భాషలలో పరీక్షలు రాయడానికి పిల్లలు కనుక ఆప్షన్ ఇస్తే అంగీకరించడం లేదు. క్లారిఫై చేయమనండి. కంపల్సరీగా తెలుగు నేర్చుకుని తీరాలి అంటున్నారు. సెకండ్ అఫిషియల్ లాంగ్వేజ్ ఇచ్చిన తరువాత మళ్లీ

తెలుగు కంపల్షన్ ఎందుకు పెట్టాలి? కాబట్టి ఇటువంటివి ప్రాక్టికల్ డిఫికల్టీస్ ఉన్నాయి. క్యాలండర్ దగ్గరకు వచ్చేసరికి స్కూల్ క్యాలెండర్ తెలుగు పిల్లలను దృష్టిలో పెట్టుకుని ఫిక్స్ చేస్తున్నారు.
సా. 5.10

ఉర్దూ భాష మాట్లాడే పిల్లలు, వారియొక్క కల్చర్, వారి పండుగలు, యివేవీ వారి దృష్టిలో వుండడం లేదు. సభలో యింతకుముందు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా వారు స్పందించలేదు. ఉర్దూ డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయండి. ఉర్దూ భాషాభివృద్ధికి కావలసిన ఫండ్స్ ఏర్పాటు చేయండి. ఆర్థిక పరిపుష్టిని కల్పించండి. ఉర్దూ ట్రాన్స్‌లేటర్స్‌ను పెట్టండి, ఉర్దూ భాషను గౌరవించండి. ఉర్దూ టీచర్స్, లెక్చరర్స్ పోస్టులను ఫిలప్ చేయండి. ఇవేవీ చేయకుండా ఉర్దూను సెకండ్ అఫిషియల్ ల్యాంగ్వేజ్‌గా చేసినంతమాత్రాన , ఉర్దూ మాట్లాడే ప్రజలకు ఉపయోగం వుండదు. ఇన్ని పరిమితులు వున్నప్పటికీ ఈ బిల్లును మేము బలపరుస్తున్నాము.

శ్రీ పి. వెంకటరెడ్డి: ఉర్దూ యిప్పటివరకు 13 జిల్లాలలో రెండవ అధికార భాషగా వుండగా మరొక రెండు జిల్లాలకు దీన్ని వర్తింపజేయాలనే ఎమెండ్‌మెంట్‌ను మా పార్టీ తరపున బలపరుస్తున్నాను. అధికార భాషగా ఉర్దూను అన్ని జిల్లాలలో పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నప్పుడు ఉర్దూ పాఠశాలలకు పరిపుష్టి కలిగించవలసిన అవసరం వుంది. వాస్తవంగా ఉర్దూ పాఠశాలల పరిస్థితి అధ్వాన్నంగా వుంది. తెలుగు, ఉర్దూ మీడియంలతో పాఠశాలలు షిఫ్ట్ సిస్టం మీద నడుస్తున్నాయి. గఫూర్ గారు చెప్పినట్లుగా ఉర్దూ టీచర్స్ కావలసిన సంఖ్యలో లేరు. వారికి హాస్టల్స్ లేవు. వారి భవిష్యత్తు ఏమిటి? ఉర్దూ మీడియంలో చదివిన విద్యార్థుల భవిష్యత్తు ఆశాజనకంగా లేదు. మిగిలిన జిల్లాలలో కూడా ఉర్దూను సెకండ్ ల్యాంగ్వేజ్‌గా పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నందుకు సంతోషం . అందుకు తగిన ఏర్పాట్లు చేసి, భాషకు పరిపుష్టి కలిగించాలి. ట్రాన్సిలేటర్స్‌కు, యిన్‌స్ట్రక్టర్స్‌కు అన్ని రకాలుగా కొరత లేకుండా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. కేవలం ఉర్దూను రెండవ అధికార భాషగా చేసి వొదిలిపెడితే ప్రయోజనం లేదు. అందువల్ల తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ బిల్లును బలపరుస్తున్నాను.

جناب سیّد احمد پاشاہ قادری۔ اسپیکر صاحب اگر کم سے کم یہ بل اُردو میں شائع کی جاتی تو بہت اچھی بات ہوتی لیکن اُردو میں شائع نہیں کی گئی۔ اگر یہ بل اُردو میں پیش کی جاتی تو بڑا مزا آتا۔ آندھرا پردیش میں آفیشل لینگویج ایکٹ 1966 کے تحت تلگو کو آفیشل لینگویج بنایا گیا ہے۔ اسی ایکٹ کے کلاز 7 کے تحت تلگو زبان کے بعد اُردو کو دوسری سرکاری زبان کا درجہ دیا گیا۔ آندھرا پردیش کے 13 اضلاع میں پہلے ہی اُردو کو دوسری زبان کا درجہ دیا گیا وہاں پر اُردو کی صحیح طریقہ سے عمل آوری نہیں ہو رہی ہے۔ اب اس ایکٹ میں ترمیم کرتے ہوئے اضلاع کریم نگر اور نلگنڈہ میں بھی اُردو کو دوسری سرکاری زبان کا درجہ دیا جارہا ہے جس کی ہماری پارٹی تائید کرتی ہے۔ جن 13 اضلاع میں اُردو کو دوسری سرکاری زبان کا درجہ دیا گیا وہاں پر سرکاری دفاتر کے سائن بورڈس اور عہدیداروں کے Name Plates تک بھی اُردو میں لکھے ہوئے نہیں ہیں۔ سرکاری دفاتر کے سائن بورڈ اور عہدیداروں کے Name Plates تلگو کے ساتھ ساتھ اردو میں لکھے ہونے چاہیئے۔ اُردو کا استعمال کہیں بھی نہیں ہو رہا ہے۔ یہاں تک کہ آر۔ٹی۔سی۔ بسوں کے روٹس نمبر بھی اُردو میں تحریر نہیں کئے گئے ہیں جو تلگو کے ساتھ ساتھ اُردو میں لکھے ہوئے ہونا چاہیئے۔ جن اضلاع میں اُردو کو دوسری سرکاری زبان کا درجہ دیا گیا وہاں پر اُردو داں آفیسرس ہونا چاہیئے اور وہاں کے دفاتر میں اُردو ٹرانسلیٹرس اور اُردو ٹائپسٹوں کا ہونا بے حد ضروری ہے۔ میں حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ کتنے اضلاع میں اُردو ٹرانسلیٹرس اور اُردو ٹائپسٹوں کے تقررات ہوئے اورUrdu Translators and Urdu Typists کے کتنے عہدے مخلوعہ ہیں۔ جن اضلاع میں اُردو کو دوسری سرکاری زبان کا درجہ دیا گیا وہاں پر اُردو میں درخواستیں قبول نہیں کی جارہی ہیں۔ ہونا تو یہ چاہیئے کہ اُردو میں درخواستیں لی جائیں اور اُن کا جواب بھی اُردو میں دینے کا انتظام ہونا چاہیئے لیکن کئی اضلاع بشمول حیدرآباد میں اس پر عمل آوری نہیں ہو رہی ہے۔ شہر حیدرآباد کہ کسی بھی سرکاری دفتر میں اُردو میں درخواستیں قبول نہیں کی جارہی ہیں۔ مجلس اتحادالمسلمین حکومت سے درخواست کرتی ہےکہ جن اضلاع میں اردو کو دوسری سرکاری زبان کی حیثیت دی گئی ہے وہاں پر اُردو کا استعمال ہو۔ اردو کی بحیثیت دوسری سرکاری زبان کے عمل آوری کے لئے اردو داں عملہ کے تقرر عمل میں لانا بے حد ضروری ہے۔ اردو داں عملہ کے تقرارت کے لئے حکومت نے ایک جی۔او۔ بھی جاری کیا تھا لیکن اس پر عمل آوری ندارد ہے۔ اس طریقہ سے اُردو لفظ جہاں بھی منسلک ہوجاتا ہے عہدیدار تعصب کا نشانہ بناتے ہیں۔ اردو کے تعلق سے حکومت کی لاپرواہی کی وجہہ سے وہ دن بدن تباہی کے دھانے پر پہنچتے جارہی ہے۔ میرا حکومت سے مطالبہ ہےکہ اُردو کی عمل آوری کے لئے ایک کمیشن قائم کیا جائے تاکہ وہ سرکاری محکمہ جات میں اُردو کی عمل آوری ہونے کے تعلق سے نگرانی کرنے اور اُس کو یقینی بنانے کے لئے کام کرے۔ اُردو پر کس حد تک عمل آوری ہو رہی ہے اُس کی نگرانی کے لئے کمیشن کا قیام بے حد ضروری ہے۔ اُردو کو صرف رسمی اور روایتی انداز میں دوسری سرکاری زبان کا درجہ دے دینا مناسب نہیں ہے بلکہ اس پر عمل آوری کو یقینی بنایا جانا بے حد ضروری ہے۔ میں یہ کہنا چاہتا ہوں کہ اگر حکومت اُردو کے ساتھ ہمدردی رکھتی ہے تو اِس پر عمل آوری کی جائے اور اُس کو روزگار سے مربوط کرنا چاہیئے۔ جو لوگ اُردو کے ذریعہ تعلیم حاصل کرتے ہیں اُن کو روزگار کی گیارنٹی ملنی چاہیئے۔ زبان کو روزگار سے مربوط کرنا اور اردو داں لوگوں کو روزگار فراہم کرنا حکومت کا کام ہے۔ میں آپ کو بتلانا چاہتا ہوں کہ آج اُردو داں عوام کی جو بے بسی ہے وہ حکومت کی لاپرواہی کی وجہہ سے ہے۔ حکومت کی جانب سے بڑے بڑے پروگراموں میں اُردو کی بڑی تعریفیں کی جاتی ہیں لیکن اِس پر عمل آوری کے میدان میں کچھ خاطر خواہ پیش رفت نہیں کی جارہی ہے۔ اسپیکر صاحب آخر میں میں اس مسئلہ کی جانب آپ کی توجہہ مبذول کروانا چاہتا ہوں کہ خود ایوان اسمبلی

—

میں Urdu Typist کا پوسٹ طویل عرصہ سے مخلوعہ ہے۔ اُس کو پُر کرنے کیلئے ہم نے ایک نام پیش کیا' فائل آپ کے ملاحظہ میں آئی اور اُس کو Pending میں رکھ دیا گیا۔ خود ہاؤز میں اُردو کا استعمال نہیں ہو رہا ہے ۔ اُردو زبان پر عمل آوری کے لئے ایک اُردو کمیشن قائم کیا جائے تاکہ وہ وقتاً فوقتاً دفاتر میں اُردو کی عمل آوری کا جائزہ لیتے رہے۔ حکومت نے اُردو کو جو دوسری سرکاری زبان کا درجہ دیا ہے اُسمیں اُس کو تب ہی کامیابی حاصل ہو سکتی ہے جب کہ اُردو کی عمل آوری کیلئے ایک علحدہ اُردو کمیشن کو قائم کرے۔ اگر حکومت اُردو زبان کے ساتھ ہمدردی رکھتی ہے اور اُس کی ترقی کے لئے کام کرنا چاہتی ہے تو وہ دفاتر میں اُردو داں عملہ کا تقرر کریں۔ پولیس اسٹیشنوں' کلکٹر آفس' میونسپل کارپوریشنس اور میونسپلاٹیز کے دفاتر میں عوام جب اُردو میں جب درخواستیں لے جاکر دیتی ہیں وہاں پر کوئی اُردو داں کلرک اور اُردو داں عملہ نہیں ہوتا۔ اِس لئے اردو داں عہداروں کا تقرر ہونا بے حد ضروری ہے۔ میں پھر ایک مرتبہ حکومت سے مطالبہ کرتا ہوں کہ Urdu Translators, Urdu Typists and Urdu Teachers کے posts جو خالی ہیں فوری اُن کو پُر کیا جائے اور اُردو کے ساتھ ہمدردی کا ثبوت پیش کیا جائے۔ میں ہماری پارٹی کی جانب سے اس بل کی تائید کرتا ہوں۔

---

శ్రీ పి. శశిధర్ రెడ్డి: స్పీకర్ సర్, Urdu language is the sweetest language amongst all the languages in the world. స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ హయాంలో డాక్టర్ గోపాల్ సింగ్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ 1983 జూన్‌లో ఒక నివేదికను సమర్పించింది. తాము వివక్షకు గురియగుచున్నామనే భావనతో , ఉర్దూ భాషను దేశ వ్యాప్తంగా ఎక్కడెక్కడైతే తమ పాపులేషన్ వుందో , ఆ పాపులేషన్‌కు తగినట్లుగా ఆయా ప్రాంతాలలో, మరీ ముఖ్యంగా ప్రైమరీ సెక్షన్స్ లెవెల్‌లో ఉర్దూ పాఠశాలలను స్థాపించాలని గోపాల్‌సింగ్ నివేదిక గుర్తు చేస్తున్నది. ఉర్దూను నల్గొండ, కరీంనగర్ జిల్లాలలో కూడా సెకండ్ అఫిషియల్ ల్యాంగ్వేజ్‌గా విస్తరింపజేసే బిల్లును పూర్తిగా బలపరుస్తున్నాను. ముఖ్యంగా ఉర్దూ మీడియంకు సంబంధించి చాలా స్కూల్స్‌లో , కళాశాలలలో బోధనా సిబ్బంది లేక విద్యాబోధన సరిగా లేకపోవడం వల్ల ఉర్దూ భాషలో చదువును సగంలోనే నిలిపివేసే పరిస్థితి ఏర్పడింది. మొన్నటికి మొన్న 9 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 26 లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయవలసిందిగా డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎడ్యుకేషన్ గారికి 12.10.2006 నాడు ఒక లేఖ వ్రాసినప్పటికీ అది యింకా పెండింగ్‌లో వుంది. గత ఐదు సంవత్సరాలుగా ఉర్దూ మీడియం ఆర్ట్స్ సెక్షన్స్ మంజూరైనా లెక్చరర్స్ లేరు. ఉర్దూను ఏ విధంగా ముందుకు తీసుకుపోగలమని తమ ద్వారా అడుగుతున్నాను. ఈపోస్టులను తక్షణమే మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. దాదాపు 1400 మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకుండా చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై వుంది. రెగ్యులర్ పోస్టులు మంజూరయ్యే వరకు కాంట్రాక్ట్ క్రింద అయినా తీసుకొని ఉర్దూ భాషను పెంపొందించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతూ , ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

సా.5.20

శ్రీ బి. వేదవ్యాస్ (మల్లేశ్వరం) : అధ్యక్షా, ఉర్దూ భాషను మాట్లాడే మరో రెండు జిల్లాల్లోని ప్రజల సౌకర్యార్థం ఉర్దూ భాషను Second Official Language గా గుర్తిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును నేను సమర్థిస్తున్నాను. రాష్ట్రంలో 12 శాతం ఉర్దూ భాష మాట్లాడే ప్రజల సౌకర్యార్థం, అల్ప సంఖ్యాక వర్గాల వారు తమ మాతృభాషలోనే చదువుకునేందుకు అవకాశాలు కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును

తీసుకుని రావడం ముదావహం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ఉర్దూ భాషకు చాలా ప్రాముఖ్యతనిస్తుంది. రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత, ఇంకా కాస్త ముందుకు వెళ్లి, ముస్లింలు ఎప్పటి నుండో వెనుకబడి ఉన్నారు అనే ఉద్దేశ్యంతో, ముస్లిం రిజర్వేషన్ కల్పించడం గాని, మైనార్టీలకు స్కాలర్‌షిప్పులు ఇవ్వడంలో కాని, బడ్జెట్‌లో ఇతోధికంగా నిధులు పెంచడం గాని చేయడమయింది. ఇప్పటికే 13 జిల్లాల్లో అమల్లో ఉన్న ఉర్దూ సెకండ్ అఫీషియల్ ల్యాంగ్వేజ్‌ను, మరో రెండు జిల్లాల్లో అమలు చేసేందుకు వీలుగా బిల్లును ప్రవేశపెట్టడం చాలా సమర్థనీయం, చాలా సంతోషించదగ్గ విషయం.

దక్షిణాది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ విధంగా ఉర్దూను సెకండ్ అఫీషియల్ లాంగ్వేజ్‌గా డిక్లేర్ చేసి అమలు చేస్తున్నాము. అది కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరుగుతున్నది. తమిళనాడు రాష్ట్రంలో 25 శాతం తెలుగు భాష మాట్లాడే ప్రజలు ఉన్నా, 25 శాతం తెలుగు భాష మాట్లాడే ప్రజలు అటు కర్ణాటక రాష్ట్రంలో ఉన్నా, తెలుగు భాషను సెకండ్ అఫీషియల్ లాంగ్వేజ్‌గా చేయడానికి ఆ ప్రభుత్వాలు ముందుకు రావడం లేదు. తెలుగు భాషలో పుస్తకాలు ఉండవు. తెలుగు టీచర్లు కూడా ఉండరు. కాని ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు ప్రజలు చాలా సహృదయులు. ఏ భాషను అయినాసరే తేలికగా జీర్ణించుకుంటారు. హైదరాబాద్ రాష్ట్ర రాజధాని అయినా, ఎక్కడా తెలుగు మాట్లాడకపోయినా మనం సంతోషపడతాము. దురదృ ష్టం ఏమిటంటే, మన రాష్ట్ర రాజధాని అయినా మన భాషలో మాట్లాడరు. మన భాషలో మాట్లాడితేనే మనకు న్యాయం జరుగుతుందనే భావన కూడా కల్గని పరిస్థితి ఈరోజున ఉంది. అయినా, ఏ భాష మీద కూడా వ్యతిరేకత లేదు. దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా, 15 జిల్లాల్లో ఉర్దూను సెకండ్ అఫీషియల్ లాంగ్వేజ్‌గా అమలుచేయడానికి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చాలా హర్షదాయకం. అదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషకు కూడా సరైన ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, దురదృష్టం ఏమిటంటే, ఈ శాసనసభ పేరు కూడా సరియైన తెలుగు భాషాక్షరాలతో వ్రాయబడలేదు. తమిళనాడు, కర్ణాటక శాసనసభ భవనాల మీద ముందుగా వారి వారి భాషల్లోనే పేర్లు వ్రాసుకున్న తర్వాతనే, మిగతా భాషల్లో వ్రాసుకున్నారు. కాని ఆంధ్రప్రదేశ్‌లో ఆ పరిస్థితి లేదు. ఏది ఏమైనా, మన రాష్ట్రంలోని అల్ప సంఖ్యాక వర్గాల మనోభావాల పరిరక్షణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చాల మంచిదని తెలియచేస్తూ, ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

جناب نا یکنی نرسمہاریڈی۔ آج اسمبلی میں اُردو کے بارے میں چرچا ہو رہی ہے بڑی خوشی کی بات ہے۔ مگر اُردو کی نئے پیسہ کی value نہیں ہے۔ آفسیس میں کوئی اُردو میں درخواستیں لینے والا نہیں ہے۔ نظام سرکار کے دورِ حکومت میں 22 فیصد مسلمان ملازمین تھے اور اب 2 فیصد بھی مسلمان ملازمین نہیں ہیں۔ آندھراپردیش بننے کے بعد مسلمانوں کو کافی نقصان ہوا ۔ تلنگانہ بننے سے مسلمانوں کو فائدہ ہوگا' نہیں تو کچھ بھی نہیں ہوگا۔ کانگریس پارٹی اُردو کو سکنڈ لینگویج بنانے کے تعلق سے کہہ رہی ہے اس طرح سکنڈ لینگویج' IIIrd لینگویج اور Xth لینگویج وغیرہ بنانے سے مسلمانوں کو کچھ بھی فائدہ نہیں۔ کانگریس پارٹی نوکریوں میں اور ایجوکیشن میں 5% ریزرویشن دینے کا اعلان کرتے ہوئے میونسپل الیکشن میں مسلمانوں کے خوب ووٹ حاصل کرلئے۔ اس کے بعد کانگریس پارٹی مسلمانوں کے لئے کچھ نہیں کررہی ہے۔ اگر ان لوگوں کو تھوڑی بھی غیرت ہے'خودداری ہے اور ایمان ہے تو الیکشن میں جو وعدہ کئے تھے اُس کو fulfil کیا جائے۔ تلگودیشم کو ہرانے کے لئے کانگریس پارٹی نے مسلمانوں سے ووٹ حاصل کیا۔ میری منسٹر صاحب سے درخواست ہیکہ آپ لوگ دل سے مسلمانوں کو نزدیک لانے کی کوشش کریں۔ مسلمانوں کو آگے بڑھانے کے لئے کوشش کریں۔ وہ مالی اعتبار سے بہت ہی کمزور ہیں۔ مسلمان لوگ موٹر لائن اور دیگر چھوٹے موٹے کاربار کرتے ہوئے اپنی زندگی بسر کررہے ہیں۔ حکومت کو چاہیئے کہ اُنہیں نوکری دیں' ایجوکیشن دیں اور اُنہیں سہولتیں فراہم کرتے ہوئے اُن کے معیارِ زندگی کو بہتر بنائیں۔

جناب چیرمین ۔ اُردو زبان ہر ایک کے لئے ہے ۔

سری ڈی۔ سرینواس۔ بڑی خوشی کی بات ہیکہ تمام پارٹیوں کے اراکین اسمبلی نے اس بل کی تائید کی ہے۔ یہ خوشی کی بات ہیکہ بعض پارٹیوں نے موقع کا فائدہ بھی اُٹھایا' ڈیمانڈ پر بھی بات کیا اور اب Manifesto پر بھی بات کیا اور جو چاہے بات کرلیئے۔ آخر میں تمام پارٹیوں نے اس بل کی تائید کی ہے۔ میں بھی اُن کا شکر گذار ہوں۔ مسلمان بھائیوں سے ایک بات صاف کہہ دینا چاہتا ہوں کہ اُردو زبان صرف مسلمانوں کی زبان نہیں ہے کانگریس پارٹی اس بات کو ماننے کیلئے تیار نہیں ہے۔ اُردو زبان ہندوستان کی امانت ہے۔ حیدرآباد اسٹیٹ میں میرے پتاجی تلگو نہیں جانتے تھے اُنہوں نے اُردو میں تعلیم حاصل کی تھی۔ اس لئے نرسمہاریڈی صاحب تھوڑی بہت اُردو بول سکے۔ وہ فائدہ اٹھانے کی بھی کوشش کئے ہیں۔ تمام پارٹیوں نے الگ الگ مسائل کو اٹھایا ہے۔ وزیرِاعلیٰ ایوان میں موجود ہیں میں اُن کی جانب سے یہ بل پیش کیا ہوں اس بل کی سب پارٹیوں نے تائید کی ہے۔ میں اُن سب کا شکر گذار ہوں اور ساتھ ہی ساتھ ایک بات بولنا چاہتا ہوں کہ الیکشن کے زمانے میں مسلمانوں کے لئے جو بھی اعلانات کئے گئے تھے اُس کو پورا کرنے کی کوشش کررہے ہیں۔ آپ سب بھی ہمارا ساتھ دیں ہم سب مل کر انکے مسائل کو حل کرنے کی کوشش کریں گے۔ ہم نے جو بھی وعدہ کئے تھے زیادہ سے زیادہ اُن وعدوں کو نبھا چکے ہیں جیسے اسکالرشپ' پانچ فیصد مسلمانوں کو ریزرویشن یہ مسئلہ کورٹ میں رک گیا ہے۔ گذشتہ تعلیمی سال مسلمان طلبہ کو اس ریزرویشن سے فائدہ ہوا اور مسلم طلبہ کو بی۔سی۔ کے برابر اسکالر شپ دے رہے ہیں۔ مسلمانوں کو ہر طریقہ سے مطمئن کرنے کی کانگریس پارٹی برابر کوشش کررہی ہے۔ وزیرِاعلیٰ ڈاکٹر وائی۔ایس۔راج شیکھر ریڈی صاحب نے مسلمانوں سے جو وعدہ کئے تھے اُس کو پورا کرنے کی برابر کوشش کریں گے۔ مسٹر اسپیکر صاحب سے میں گذارش کرتا ہوں کہ اِس بل پر تمام پارٹیوں نے تائید کی ہے لہٰذا اِس بل کو پاس کردیا جائے۔

جناب نوملا نرسمہیا۔ تقررات کے تعلق سے آپ بولیئے ۔ تقررات کے تعلق سے آپ نے کچھ نہیں کہا۔

---

جناب ڈی۔ سرینواس ۔ وزیراعلیٰ کی جانب سے میں سب چیزیں صاف طور پر کہہ چکا ہوں۔ باقی سب چیزوں کے لئے متعلقہ منسٹر صاحب موجود ہیں وہ سب ریکارڈ کر لئے ہیں آپ لوگ جو مسائل اُن کے علم میں لائے وہ ضرور اُس پر کاروائی کریں گے۔

جناب نوملا نرسمہیا ۔ دو اضلاع میں اُردو کو سرکاری زبان دینے کے لئے بل لایا گیا۔ تمام سیاسی پارٹیاں اِس بل کی تائید کررہی ہیں with out appointment of the teachers اُردو مدارس میں تعلیم کس طرح ہوگی اُردو پڑھانے کیلئے کے لئے ایک ٹیچر بھی نہیں ہے۔ ایک مثال دوں گا میرے حلقہ میں نکریکل گاؤں میں ایک اُردو میڈیم اسکول اُس کی بلڈنگ بن کر دو تین سال کا عرصہ ہو چکا لیکن آج تک اُس مدرسہ میں ایک ٹیچر بھی پڑھانے کے لئے نہیں ہے۔ وہاں پر کوئی اُردو لکھنے والا اور بولنے والا بھی نہیں ہے۔ دوسری سرکاری زبان کے تعلق سے صرف باتیں کرنے سے کچھ نہیں ہوگا۔ وزیر تعلیم اس تعلق سے جواب دیں تو بہتر ہوگا۔

Mr. Chairman: We certainly miss your quotations.

جناب جی۔ کشن ریڈی۔ ضلع نلگنڈہ اور کریم نگر میں اُردو کو دوسری سرکاری زبان کا درجہ دینے کیلئے یہ بل لایا گیا ہے۔ میں اس کی تائید کرتا ہوں مگر ایسا بل لانے سے یا ایکٹ بنانے سے کوئی فائدہ ہونے والا نہیں ہے۔ سرکار کو مسلمانوں سے اور اُردو زبان سے محبت ہونا چاہیئے۔ میں یہ بتلانا چاہتا ہوں کہ میرے حلقہ میں ریڈی ویمن کالج کے پاس ایک ہزار گز زمین ہے وہاں پر اُردو میڈیم اسکول ڈالنے کے لئے -/54,000 روپے گذشتہ سال منظور ہوئے اور اِس تعلق سے میں کلکٹر سے بھی بات کیا تھا لیکن کوئی فائدہ نہیں ہوا۔ اُردو میڈیم جونیر کالجوں اور اسکولوں میں ٹیچرس موجود نہیں ہیں۔ اُس کو ٹھیک طریقہ سے کوئی دیکھنے والا نہیں ہے اور مسلم طلبہ پریشان ہیں۔ میں وزیر صاحب سے درخواست کرتا ہوں کہ وہ ایک مرتبہ اُردو میڈیم مدارس کا دورہ کرتے ہوئے وہاں کی حالت کا جائزہ لیں کہ اُردو میڈیم سے تعلیم حاصل کرنے والے طلبہ کو کتنا فائدہ ہو رہا ہے اور کتنی تکلیف ہو رہی ہے۔

جناب محمد علی شبیر۔ یہ بڑی خوشی کی بات ہے کہ اِس ہاوز میں تمام لوگ اُردو کو بحیثیت دوسری سرکاری بنانے کے تعلق سے بات کررہے ہیں۔ نائینی نرسمہا ریڈی صاحب اور جی۔ کشن ریڈی صاحب بہترین اُردو بولنے والے ہیں۔ میری گذارش ہے کہ کشن ریڈی صاحب کو اُردو زبان سے محبت ہے اور اردو مسلمانوں کی زبان ہے ۔ لیکن مسلمانوں کے پانچ فیصد ریزرویشن کے تعلق سے بی۔جے۔پی۔ اپنا ارادہ بدل کر سپورٹ کرے تو آندھراپردیش کے مسلمان واقع میں آپ کے شکر گذار ہوں گے۔ میں آپ کے درخواست کرتا ہوں کہ وہ پٹیشن واپس لے لیں۔

سری چاڈا وینکٹ ریڈی۔ میں آپ کے سامنے یہ پیش کرنا چاہتا ہوں کہ اُردو کو ضلع نلگنڈہ اور کریم نگر میں دوسری سرکاری زبان کا درجہ دینے کے لئے حکومت یہ بل لائی ہے۔ میں اور ہماری پارٹی اس بل کی تائید کرتی ہے۔ اس سے پہلے جو 13 اضلاع میں اُردو کو جو دوسری سرکاری زبان کا درجہ دیا گیا ہے وہاں پر ابھی بھی اُردو کا استعمال نہیں ہو رہا ہے اس مسئلہ کو حل کرنے کی پہلے کوشش کریں۔ شہر حیدرآباد میں اُردو مدارس شفٹنگ سسٹم میں چلائے جارہے ہیں اس مسئلہ کو بھی فوری حل کریں۔ اُردو اساتذہ کی جو جائیدا خالی ہیں اُن کو پُر کرنے کی کوشش کریں۔ اُردو کو دوسری سرکاری زبان کا درجہ اضلاع کریم نگر اور نلگنڈہ میں دینے کے لئے یہ بل لایا گیا ہے اس تعلق سے تمام پارٹیوں کے خیالات بھی لے لئے گئے۔ اُردو کو جن اضلاع میں دوسری سرکاری زبان کا درجہ دیا گیا ہے وہاں پر اُردو کی عمل آوری کرنے کے لئے منسٹر صاحب سے میں خواہش کرتا ہوں۔

SRI D. SRINIVAS : I beg to move

"That the Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2007 be Passed.

جناب جی۔ کشن ریڈی۔ جس دن سرکار نے مسلمانوں کے لئے 5% ریزرویشن کے تعلق سے بل پیش کی تھی اُس وقت مجھے معطل کر کے مجھے باہر نکال دیا گیا تھا۔

جناب چیر مین۔ پہلے آپ بیٹھ جایئے آپ کو دوبارہ موقع دیا جائے گا ۔

جناب جی۔ کشن ریڈی۔ 5% ریزرویشن پر سرکار کی نگاہیں لگی ہوئی ہیں ۔ ۔

---

MR. CHAIRMAN: Motion moved: The question is:

"That The Andra Pradesh Official Languages (Amendment) Bill, 2007 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

సా.5.30

## 2. 2007, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు

**(2007/ ఎల్.ఎ.బిల్లు నెం.2 )**

## మరియు

## 3. 2007, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాల (సవరణ) బిల్లు

**(2007/ ఎల్.ఎ.బిల్లు నెం.3 ) (ఆమోదించబడినవి)**

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, 2 బిల్సు ఉన్నాయి. 3 వ బిల్లు చాలా చిన్నది. రెండూ క్లబ్ చేసి పెట్టడానికి రిక్వెస్టు చేస్తున్నాను. I beg to move:

"That the Andhra Prdesh Cooperative Societies (Amendment) Bill, 2007 Bill be taken into consideration", and

"That the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2007 be taken into consideration"

CHAIRMAN: Motion moved. Now I request the Minister to please explain the salient features of the Bills.

SRI KANNA LAXMINARAYANA: Chairman, Sir, దీనిలో ఫస్టు బిల్లులో రెండు పార్ట్సు ఉన్నాయి. పార్టు 'ఎ' లో 2005లో కొన్ని ఎమెండుమెంట్సు ఎలక్షన్సు సందర్భంగా చేసినపుడు కొన్ని లెఫ్ట్ ఓవర్ అయి ఉన్నాయి. వాటి గ్యాప్ పూర్తి చేయడానికి పార్టు 'ఎ'లో ఇప్పుడు తీసుకువచ్చాం. పార్టు 'బి' వచ్చేసరికి వైద్యనాథన్ కమిటీస్‌తో ఎంఓయు తీసుకున్నాం. మళ్లీ తీసుకువచ్చాం..

సా . 5 . 40

పార్ట్ 'ఎ ' వచ్చేప్పటికి 2005 లో మెంబర్‌షిప్ ఎడ్మిషన్‌కు వచ్చేప్పటికి ఇంతకుముందు జనరల్ బాడీకి ఉండేది . ఇప్పుడు మేనేజింగ్ కమిటీకి ఇచ్చారు . రెఫ్యూజల్ ఇందులో మెన్షన్ చేయకపోవడం వలన ఎడ్మిషన్ మేనేజింగ్ కమిటీకి, రెఫ్యూజల్ జనరల్ బాడీకి అవుతుందని దీనిపై ఇప్పుడు మళ్లీ చిన్న ఎమెండ్‌మెంట్ తెస్తే రెఫ్యూజల్ మేనేజింగ్ కమిటీకి వస్తుంది . రెండవది 2001 నుండి 2005 వరకు చూచినపుడు అసోసియేటెడ్ మెంబర్‌షిప్ సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు 2001 కంటే ముందు లేదు . 2005 నుండి సెల్ఫ్‌హెల్ప్ గ్రూపుల అసోసియేటెడ్ మెంబర్లుగా తీసుకుని రావడం జరిగింది . 2001 నుండి 2005 వరకు లోన్స్ ఇచ్చిన గ్యాప్‌ను రివైవ్ చేయడానికి 110 ఎమెండ్‌మెంట్‌గా దీనిని తీసుకుని రావడం జరిగింది . ఇవన్నీ చిన్న చిన్న బిల్స్ . ఇంతకుముందు ఎలక్షన్లు పెట్టకముందు సొసైటీ అధ్యక్షునికి డైరెక్ట్‌గా ఎలక్షన్స్ ఉండడం వలన అతను కమిటీలో అసోసియేటెడ్ మెంబరు అయ్యేవాడు . 2005 లో ఎన్నికలు జరిగిన తరువాత అది ఇన్‌డైరెక్ట్ కావడంవలన ఇది అవసరం లేకుండా పోయింది . మనం ప్రెసిడెంట్ అసోసియేటెడ్ మెంబరు అనేది తీసివేయడం అనేది ఒక ఎమెండ్‌మెంట్ . తరువాత ఆడిట్ కూడా డిపార్ట్‌మెంట్ నుండి ఆడిట్ చేయవచ్చు . పార్ట్ బి వచ్చి మీకు తెలుసు . గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కోపరేటివ్ సెక్టారును స్ట్రెంగ్త్‌న్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వైద్యనాథన్ కమిటీ అపాయింట్ చేసినపుడు, వారు స్టడిచేసి భారతదేశంలో ఉన్న సహకార సంఘాలను స్ట్రెంగ్తెన్ చేయాలనే ఉద్దేశ్యంతో ఆ కమిటీ రిపోర్టు ఇవ్వమని అడిగాము . ఆ కమిటీ స్టడీచేసి రిపోర్టు ఇచ్చారు . దానిని బేస్ చేసుకుని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అన్ని రాష్ట్రాలతో డిస్కషన్ చేసిన తరువాత ఏకాభిప్రాయానికి వచ్చిన తరువాత నాబార్డు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, గవర్నమెంట్ ఆఫ్ ఎపి ఈ మూడు కలిపి ఆగస్టు, 2006 లో ఒక ఎంవోయు చేసుకున్నాము . దానికనుగుణంగా ఈ రోజు మనం ఈ బిల్ తేవడం జరిగింది . ఈ రోజు మనకు సొసైటీలో రీక్యాపిటలైజేషన్ కావాలంటే రు .2926 . 72 కోట్లు అవసరం ఉంది . ఇది మనం చేసుకోవడం వలన వైద్యనాథ్ కమిటీకి ఎంవోయు చేసుకోవడం వలన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి రు .2594 .70 కోట్లు వస్తుంది అని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము . ఇంతవరకు జరిగిన ఆడిట్ రిపోర్టు ప్రకారం ఇంకా సెంట్రల్ నామ్స్ ప్రకారం కూడా రావలసి ఉంది . ఈ బిల్ అయితే 2006-07 లో భారతప్రభుత్వం రు . 1400 కోట్లకు ప్రొవిజన్ పెడితే, ఈ బిల్ ఇప్పుడు కంప్లీట్ అయితే ఈ మార్చి, 31 లోపల రు . 700 కోట్లు భారతప్రభుత్వం నుండి వస్తుంది . సహకార వ్యవస్థకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్నాము . ఇంతకుముందు గవర్నమెంట్ ఇంటర్‌ఫియరెన్స్, గవర్నమెంట్ ఎడ్మినిస్ట్రేషన్ ఉండేది ఇప్పుడు నాబార్డు ప్రుడెన్షియల్ నామ్స్ ప్రకారం, బ్యాంకింగ్ నామ్స్ ప్రకారం నాబార్డు కంట్రోల్‌లోకి వెళుతుంది . ఇంత పెద్దవ్యవస్థను స్ట్రెంగ్తెన్‌చేసి సన్నకారు, చిన్నకారు రైతులకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో , మొట్టమొదట మన రాష్ట్రం ఎంవోయు మీద సైన్ చేశాము . మనం చేసిన తరువాత భారతదేశంలో మరొక 11 రాష్ట్రాలు దీనిమీద సైన్ చేయడం జరిగింది . ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తరాంచల్, ఉత్తరప్రదేశ్,

బీహార్ ఈ సహకార రంగానికి కొంత స్వయం ప్రతిపత్తి కల్పించి ఇవ్వడం వలన సహకారం రంగం పరిపుష్టి పొంది భారతప్రభుత్వం నుండి ఎక్కువ గ్రాంట్లు వచ్చి రైతుకు సేవ చేయడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. గౌరవసభ్యులను దయచేసి ఈ బిల్ పాస్ చేయవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను .

రెండవది మీకు తెలుసు అధ్యక్షా, 1998 నుండి రూరల్ ఎలక్ట్రిసిటీలో రిఫాంస్ తేవడానికి రెస్కోను తీసుకుని వెళ్లి ఈ ఎలక్ట్రిసిటీ బోర్డులో కలిపిన పరిస్థితి ఉంది. దాంట్లో భాగంగా మన రాష్ట్రంలో ఒక మూడు మిగిలిన్నాయి. దానికి రెస్కో, కుప్పం, రెస్కో అనకాపల్లి వీటికి మార్చి 31, 2007 నాటికి పర్సన్ ఇన్‌చార్జిని పెట్టుకునే టైం ఐపోవడం వలన రీ స్ట్రక్చర్‌లో భాగంగా ఎలక్ట్రిసిటి బోర్డులో కలపాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. దీనికి తగ్గట్లు మనం ఇంకొక సంవత్సరం ఎక్స్‌టెండ్ చేసుకోకపోతే ప్రొవిజన్ లేదు కాబట్టి చాలా చిన్న ఎమెండ్‌మెంట్. మీద్వారా గౌరవసభ్యులను కోరేది, పెద్ద చర్చ జరగాల్సిన అవసరం ఉన్న బిల్స్ కాదు. దీనిని పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. వెంకట నరసయ్య : అధ్యక్షా, వైద్యనాథన్ కమీషన్ ఇచ్చినదానిని బేస్ చేసుకుని మొట్టమొదట కాంగ్రెస్‌పార్టీ, టిడిపి ఉన్నపుడు వైద్యనాథన్ తెచ్చిన మ్యాక్స్ చట్టాన్ని నిరాకరించారు. ఇప్పుడు వైద్యనాథన్ సూచనలు కోపరేటివ్ సెక్టారులోకి వచ్చినపుడు ఆనాడు రైతాంగానికి నష్టదాయకమైన కోపరేటివ్ సెక్టారును, తీసుకుని వస్తున్న ప్రతిపాదనలను వ్యతిరేకించాము. ఈ రోజు తేవడం ఏమి న్యాయం ? కోపరేటివ్ చట్టం 1964 నుండి చాలాసార్లు మార్చిన పరిస్థితి ఉంది. 1964 సహకారంం చట్టం పటిష్టతను నిర్వీర్యం చేస్తున్నారు, ఈ సహకార చట్టం తెచ్చి, కోపరేటివ్ సెక్టారును, వ్యవసాయ రంగం కోసం పెట్టిన ఈ రకమైన పరిస్థితి దిగజారుస్తున్నట్లు కనిపిస్తుంది. వారు చెప్పినదాని ప్రకారం సన్నకారు రైతుకు, పేదరైతుకు ఉపయోగకరమైన అంశం ఈ చట్టంలో ఏమి తెచ్చారు? ఇప్పుడు వారు మార్చినదానికి సెక్షన్ 115 ప్రకారం 1964 చట్టానికి ఆనాడు షేర్ క్యాపిటల్ రు. 10 అయితే, వారు తెచ్చినదాని ప్రకారం రు. 2500 షెడ్యూలు ఏరియాలోను, రు. 5000 మైదాన ప్రాంతంలోను అంటున్నారు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ : సార్, ఇది షేర్ క్యాపిటల్ కాదు. షేర్ క్యాపిటల్ 2002 చట్టప్రకారం రు. 10 నుండి రు. 300 అయింది. షేర్ క్యాపిటల్ జోలికి పోలేదు. రు. 2500 లు షెడ్యూలు ఏరియా, రు. 5000 నాన షెడ్యూలు ఏరియా ఏమిటంటే, ఒక డిపాజిటర్‌కు సంబంధించి ఇంతకుముందు మనం అసెంబ్లీలో రైతుకు సహకారం రంగంలో వోటు హక్కు ఉండాలని చట్టం చేసుకున్నాము. కానీ వైద్యనాథన్ కమిటీ ప్రకారం రైతుకు కాకుండా ఎవరైనా డిపాజిటరుకు కూడా వోటు హక్కు కల్పించాలని వాళ్లు అన్నారు. ఆ డిపాజిట్ ఎంత ఉండాలనేదానిపై నాన్ షెడ్యూలు ఏరియాలో రు. 5000 లు, షెడ్యూలు ఏరియాలో రు 25000 లు పెట్టి ఎలక్షన్ నోటిఫై అయ్యే నాటికి రెండు సంవత్సరాల ముందు నుండి అతని డిపాజిట్ ఉండాలని అన్నారు తప్ప షేర్ క్యాపిటల్‌లో మాత్రం అది కాదు. ఎవరైనా డబ్బు ఉండి డిపాజిట్‌దారు దాంట్లో సభ్యుడుగా చేరదలచుకుని, వోటరు కాదలచుకుంటే వాద్యనాథన్ కమిటీలో పెట్టినదాని ప్రకారం తప్ప, షేర్ క్యాపిటల్ మాత్రం కాదు. దయచేసి వెంకట నరసయ్యగారు తప్పుగా అర్థం చేసుకున్నారు.

శ్రీ కె. వెంకట నరసయ్య (మధిర) : సార్, మీరు చెప్పినదాని ప్రకారం సహకార రంగాన్ని వ్యాపార రంగంలోకి చొప్పించే పద్ధతులలో రు . 2500, రు . 5000లు కట్టినవాళ్లు అందరూ, డబ్బు దాచుకునేవాళ్లు బ్యాంకింగ్‌లోకి వచ్చి వోటర్లు అయివుంటే, సాధారణ వ్యవసాయదారులు ఇందులో నిర్వహించాల్సిన కమిటీ, శాఖాపరమైన, శక్తివంతమైన వాళ్ల చేతుల్లోకి పోవడానికి తప్ప, ఈ డబ్బు కటేవాళ్లు, వాళ్లు లోన్ తీసుకోకుండా డిపాజిట్ చేసి వాళ్లు మెంబర్లుగా ఉండి, వాళ్లు కమిటీ మెంబర్లుగా వచ్చి, వాళ్లే పరిపాలనా భాగంలోకి వస్తే సహకార రంగంలో ఈ పద్ధతి ఏ రకమైన ప్రయోజనం అనే విషయం ఆలోచించాలి .

సా.5.50

దానితోపాటు, 1964 చట్టం ప్రకారం ఆనాడు రు.10/- డిపాజిట్ కడితేనే మెంబర్‌గా అవకాశం వుండేది. ఇప్పుడు మీరు దానిని తీసుకొచ్చి, రు.250/- చేసారు. దానితోపాటుగా లోన్ తీసుకోవడం కోసం డిపాజిట్ కట్టడానికి కావలసిన అమౌంట్ సామాన్య రైతులకు, పేదవారికీ అందుబాటులో వుండే పరిస్థితులలో లేదు. షేర్ క్యాపిటల్ విషయంలో కూడా దీనిని ఈ రకమైన పద్ధతులలో తీసుకువస్తే సన్నకారు రైతుకు, పేదలకూ అవకాశం వచ్చేది. ఆనాడు మీరు ' మాక్స్ ' చట్టాన్ని వ్యతిరేకించారు. కాని ఈ రోజు అదే ' మాక్స్ ' చట్టం ప్రకారం వైద్యనాథన్ కమీషన్ చేసిన ప్రతిపాదనలనే మీరు పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఇది నష్టదాయకమైనది.

సెక్షన్ 115 క్లాజు 3 ప్రకారం " రు.1000 పైబడి రుణం పొందిన వ్యక్తి తప్పనిసరిగా ఒక శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి " అన్నారు. ఎందుకు చెల్లించాలి ? పేదవారికి ఇటువంటి చాలా భారమైన మార్పులను మీరు ఈ చట్టం ద్వారా తీసుకువస్తున్నారు కాని ఇవి పేదవారికి, పేద రైతులకూ ఉపయోగకరమైనది కాదు, పైగా చాలా నష్టదాయకమైనది. అట్లాగే రు.250, రు.300 కడితే ఇందులో మెంబర్‌గా వుంటారు అనే విషయం కూడా మంచిది కాదు. లోన్లు ఇచ్చే విషయంలో ఖచ్చితంగా ఒక స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలనే నిబంధనను మీరు ఎందుకు పెట్టరని అడుగుతున్నాను.

ఇక రెండో విషయం కోపరేటివ్ సెక్టార్‌లో అవినీతి జరుగుతోందని, కోపరేటివ్ సొసైటీలు నష్టపోతున్నాయని కొన్ని సొసైటిలను మూసివేసారు. రు.10 నుంచి రు.250 లకు మెంబర్‌షిప్ డిపాజిట్ అమౌంట్‌ను పెంచినపుడు 1.50 కోట్ల మంది అప్పటికే వున్న సభ్యులు ఎగిరిపోయిన పరిస్థితి వుంది. మరి నష్టపోయిన కోపరేటివ్ సొసైటీలను మెర్జ్ చేసారు కాని ఎవరి ప్రయోజనం కోసం ఆ విధంగా చేసారు ? గతంలో ప్రభుత్వ ఆద్వర్యంలో జరిగిన ఆడిట్‌లో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయి, రు.700 కోట్ల మేరకు నష్టం జరిగిన పరిస్థితి వుంది. ప్రభుత్వమే ఆడిట్ చేస్తే ఈ చట్టాన్ని కాపాడడానికి అవకాశం వుంటే, ఇప్పుడు తీసుకొచ్చి ప్రైవేటు ఆడిటర్ల ద్వారా ఆడిట్ చేసే పరిస్థితి వుంటే అవినీతి ఏ స్థాయిలో వుంటుందో మనం ఆలోచించవచ్చును.

ఈ సవరణల వల్ల నాబార్డు నుంచి కాని ఆప్కాబ్ నుంచి కాని కోపరేటివ్ సొసైటీలను పరిరక్షించేందుకు కావలసిన సానుకూలమైన పరిస్థితి రావడం లేదని అధ్యక్షుల వారే చెబుతున్నారు. నాబార్డు ఎంత డబ్బులు ఇవ్వాలనే విషయానికి వస్తే, 60 శాతం డబ్బులు ఇవ్వాలని వుంటే 30 శాతం కూడా ఇవ్వడం లేదు. నాబార్డు అనేది పూర్తిగా కోపరేటివ్ సెక్టార్‌కు సంపూర్ణమైన నిధులను ఇచ్చే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ లేక రుణ సమస్య ఒక

తీవ్రమైన సమస్యగా మారి ఆత్మహత్యల సమస్యగా రూపాంతరం చెంది, ఇక్కడ మనం చర్చించిన సందర్భాలను చూసాము.

వ్యవసాయ రంగానికి ఇచ్చే ప్రతి రూపాయినీ నాబార్డు ద్వారానే ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము. అందుకని టోటల్‌గా నాబార్డు ద్వారా నిధులు రావాలని మనం అనుకుంటూ వుంటే ఆ నిధులు మరొకవైపున తగ్గిపోతున్న పరిస్థితి వుంది. ఇప్పుడు 60 శాతానికి వస్తే వచ్చే సంవత్సరం ఎంతకు వస్తుందో. రానురాను ఇది ప్రైవేటు సెక్టారులోకి పోయే ప్రమాదం కనపడుతోంది. ప్రైవేటు వారు ఆడిట్ చేస్తే, ఈ రకమైన పరిస్థితులు వచ్చే అవకాశం వుంటుంది. ప్రభుత్వ అజమాయిషీ లేకుండా ఆడిట్ చేసే విషయం కాని, ప్రైవేటు వారిని కోపరేటివ్ సొసైటీలలో మెంబర్లుగా లేక డిపాజిటర్లుగా చేర్పించినట్లయితే వారి ఆధిపత్యాన్ని, పెత్తనాన్ని కొనసాగించే అవకాశం వుండి రైతులకు కాని, పేద వారికి కాని నష్టదాయకంగా మారుతుంది. సామాన్య పేద రైతులకు వుండే కనీస అర్హతకు సంబంధించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం లోన్ ఇవ్వాలి. అర ఎకరం, ఒక ఎకరం భూమి వున్న వారికి లోన్ ఇవ్వాలి, వ్యవసాయానికి అవసరమైన రుణాలను ఇవ్వాలి, భూమికి, వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడులకు, ఇతర అవసరాలకు రుణాలను ఇవ్వాలి. ఆ రకమైన పద్ధతులలో తప్ప ప్రైవేటు వారిని తీసుకొచ్చి, వారికి డబ్బులు వున్నాయి కాబట్టి రు.10000, రు.20000 కాని ఆ సొసైటీలో వేసి వారు పెత్తనం చేసే అవకాశం ఇస్తే సొసైటీలను పాడు చేసే అవకాశం ఇచ్చిన వారం అవుతాము.

గతంలో సొసైటీలు నష్టపోయాయని వాటిని మెర్జ్ చేసే పరిస్థితి తీసుకువస్తూ వుంటే మరి వున్న సొసైటీలను సక్రమమైన మార్గంలో నడపవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. నాబార్డు నిధులను పూర్తిగా సక్రమంగా వ్యవసాయ రంగానికి ఉపయోగపడే పద్ధతులలో అప్కాబ్‌ను నష్టపరచిన గ్రామీణ సొసైటీలు అన్నిటినీ కూడా ఒక నిర్దుష్టమైన పద్ధతుల ప్రకారం వాటిని పటిష్టపరచి, వాటికి కావలసిన నిధులను నాబార్డు ద్వారా అందించి, ఆ సొసైటీలను కాపాడాలని, గ్రామీణ వ్యవసాయ రంగాన్ని పరిరక్షించే విషయంలో ఈనాడు తీసుకువస్తున్న సవరణలు నిరుపయోగకరంగా వున్నాయి కాబట్టి, అవి నష్టదాయకమైనవనే విషయాన్ని నేను మనవి చేస్తూ, దీనిని వ్యతిరేకిస్తూ, ఈ బిల్లు సరియైనది కాదనే నా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, సహకార సంఘాల చట్టం, 1974కు సవరణలు తీసుకువస్తూ ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. దీనికి సంబంధించి, 2, 3 విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. సభ్యులను చేర్చుకోవడానికి సంఘం కమిటీకి అధికారం వుంది. నిరాకరించడానికి మాత్రం జనరల్ బాడీ ఆమోదం పొందాలి. వారు అనేది మేనేజింగ్ కమిటీకి వుండాలని. మేనేజింగ్ కమిటీకి వుంటే అప్పుడప్పుడు అధికార దుర్వినియోగం జరుగుతుంది. మేనేజింగ్ కమిటీ నిరాకరించిన దానిని జనరల్ బాడీలో ఆమోదం పొందే విధంగా ఒక నిబంధన వుంటే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. తప్పనిసరిగా సర్వసభ్య సమావేశంలో ఆమోదం పొందడానికి అవకాశం వుండాలి. జనరల్ బాడీ ఈజ్ సుప్రీం.

ఆ ఆలోచన చేయాలి. అట్లాగే డైరక్ట్ ఎలక్షన్లు పోయి ఇన్ డైరక్ట్ ఎలక్షన్లు వచ్చాయి. ఆ మార్పును మనం చేసుకున్నాము. నిజంగా చెప్పాలంటే వైద్యనాథన్ కమిటీ సిఫార్సులను మన రాష్ట్రంలో అమలు చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని మేము హర్షిస్తున్నాము. మంచి పద్ధతులలోనే ఈ ప్రభుత్వం ప్రవేశపెడుతోంది. దాని ద్వారా సహకార రంగాన్ని బలోపేతం చేసే ఒక ప్రయత్నం కొనసాగుతోందని అభిప్రాయపడుతున్నాను. దీనికి

సంబంధించి మా బాధ ఏమిటంటే, వైద్యనాథన్ కమిటీ సిఫార్సులను ఆమోదించిన రాష్ట్రం మన ఆంధ్ర రాష్ట్రమే. సంస్కరణలను అమలు పరిచే ప్రయత్నం చేస్తున్నాము.

మనం గతంలో చాలా సొసైటీలను కుదించాము. ఇప్పుడు అవి ఎట్లా వున్నాయంటే, స్కెలిటన్ బాడీస్‌లాగ వున్నాయి. అవేమీ ఫంక్షన్‌లో లేవు. ఇప్పటికీ రైతులకు అప్పులను ఇచ్చే పరిస్థితులలో లేవు. మంత్రిగారు చట్టంలో పొందుపరచిన విషయాలను చూస్తే, నాబార్డు ద్వారా ఆర్థికంగా కొంత సహాయం పొందే చర్యలు తీసుకోవడం ద్వారా సహకార రంగాన్ని పరిపుష్టం చేద్దాము, వాటికి జీవం పోద్దామనే కాన్‌సెప్ట్ ఇందులో కనపడుతున్నది. నేను అడిగేది ఈ రోజు బుక్ అడ్జస్ట్‌మెంట్స్ జరుగుతున్నాయి.

రైతులకు మాత్రమే సహకార సంఘాల ద్వారా పంట రుణాలు దొరుకుతాయి. వారికి కావలసిన అప్పులు దొరుకుతాయనే నమ్మకం, విశ్వాసం, వారికి లేదు. వైద్యనాథన్ కమిటీ సిఫార్సులను అనుసరించి రు.2500, రు.5000 డిపాజిట్ చేస్తే, సభ్యులు అవుతారని కూడా వుంది. దాని వల్ల ప్రమాదం కూడా వుంది. డబ్బులు వున్న వారు సహకార సంఘాలలో డిపాజిట్‌దారుగా చేరే అపాయం కూడా వుంది, డబ్బులు వున్న వారు సభ్యులుగా చేరవచ్చు. ఇప్పటికే ఎన్నికల వాతావరణం చెడిపోతోంది. అందువల్ల డబ్బులు వున్న వారిదే రాజ్యం అనే మాట కూడా వస్తోంది.

సా.6.00

ఇటువంటి దశలో దానిలో కూడా అచ్చంగా వ్యవసాయ భూములు ఉన్న వారు, ఎవరయితే వ్యవసాయం చేస్తారో, పంట భూములు ఉన్నాయో వారే సభ్యులుగా ఉండే కాన్సెప్ట్ ఉంటే, దాని ద్వారా సహకార రంగం బలోపేతంగా ఉండే పరిస్థితి ఉంది. రైతాంగానికి సహాయం చేసే పరిస్థితి ఉంది. సహకారం రంగం అంటే, దాని లక్ష్యం ఏమంటే, ఇచ్చిపుచ్చుకోవడం, ఒకరికి ఒకరు సహకరించుకోవడంఅనే ఉద్ధేశ్యం ఉంటుంది. తమరి ద్వారా కోరేదేమంటే, ఈ బిల్లుకి సంబంధించి, ఒకటి, రెండు సవరణలకు సంబంధించి ఆలోచన చేసి వైద్యనాథ్ న్ కమిటి సిఫారసులను అనుసరించి వడ్డీ, రాయితీకి సంబంధించి మనం ఇక్కడ శాసనసభలో చర్చించాము. ఈ వరుస కరువుల వల్ల రైతాంగం ఎంతో నష్టపోయింది. ఆల్‌రెడి సహకార రంగంలో బాగా నష్టపోయాము. దాదాపు రు.1,600 కోట్లు, 2008 వరకూ అది రు. 5,000 కోట్లు కావచ్చు. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం దగ్గరకు మంత్రిగారు వెళ్లి ప్రయత్నం చేశారు. బహుశా, కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తే రైతులకు మేలు చేసే అవకాశం ఉంటుంది. ఆ కాన్సెప్ట్‌తో ఈ సహకార సంఘాలు బలోపేతం కావాలంటే, గత అప్పుల మీద వడ్డీలు మాఫీ కావడం, రద్దు చేయడం, తరువాత వాటికి స్వయం ప్రతిపత్తి కలిగించే విధంగా ఈ సహకార రంగాన్ని తీర్చిదిద్దవలసిన అవసరం ఉంది, దానికి కృషి చేయాలి. అందుకు ఒకటి, రెండు సూచనలు ఏమంటే, ఈనాడు ఆప్కాబ్, జిల్లా సహకార బ్యాంకులు, సింగిల్‌విండో దొంతర్లకు సంబంధించి సమన్వయం చేసుకోవడానికి ఈ లింక్‌కి సంబంధించిన విషయాలలో చర్చ జరగవలసిన అవసరం ఉంది. అనేక సందర్భాలలో వడ్డీ తీసుకునేచోట ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సింగిల్‌విండోలో చాలా వడ్డీ భారం పడుతుంది. దానికి సంబంధించి కూడా ఆప్కాబ్ ఎంత తీసుకుంటుంది, డి.సి.సి.బి., ఎంత తీసుకుంటుందని చూడాలి. ఈ బిల్లు ద్వారా మొత్తం మీద సింగిల్ విండో, సహకార రంగాలు మొత్తం బాగుపడవలసిందిగా ఆలోచించాలి. అవసరమయితే, ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశం పెట్టి చర్చించాలని కోరుతున్నాను.

శ్రీ ఈ. రాజేందర్ (కమలాపూర్): ఒకప్పుడు ఈ రాష్ట్రంలో సహకార రంగం బాగా విలసిల్లింది. రాష్ట్రంలో గత 10,15 సంవత్సరాలు సహకార రంగాన్ని మొత్తం భ్రష్టుపట్టించడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సహకార రంగాన్ని బ్రహ్మాండంగా నడపాలనే ఆలోచనతో చేసినప్పటికీ ఆచరణలో అది పూర్తిగా అమలు కావడం లేదు. తమ ద్వారా మేము కోరేదేమంటే, కేవలం మాటలతోకాకుండా, సహకార రంగాన్ని గతంలో ఎలా ఏ ఉద్దేశాలతో ప్రజానీకం కోసం, గ్రామీణ ప్రాంత రైతాంగం కోసం మంచి ఆలోచనతో చేయడం జరిగిందో, వాటిని అమలుచేయకుండా అవి ఆచరించకపోతే ఎన్ని చట్టాలు చేసినా, నిరుపయోగంగా ఉంటాయి. ఇవి ఎలా అయ్యాయంటే, రాజకీయ నిలయాలుగా మారిపోయిన సందర్భాలు ఉన్నాయి. సభ్యత్వాలు, ఎన్నికల కోసం చేసే పద్ధతి, సభ్యత్వాలు తీసే పద్ధతి ఎలా ఉందంటే, ఓటే వేయరని నిరాకరించే పద్ధతి చూశాము. చట్ట సవరణ తప్పు అనడం లేదు. కానీ, పర్‌ఫెక్ట్‌గా రాజకీయ కోణంలో కాకుండా, రైతాంగానికి ఉపయోగపడే విధంగా ఆలోచించాలనీ, ఆ ప్రయత్నం చేయాలనే కోరుతున్నాను. రెండవది, ఈ వైద్యనాథన్ కమిటి రిపోర్ట్ అమలు కోసం వ్యతిరేకించడం లేదు. చాలా బ్యాంకులలో జీతాలు ఇవ్వడం కోసం డబ్బులు వసూలు చేసుకొని, జీతాలు తీసుకోవడం కాకుండా లక్షలాది రూపాయలు మిస్‌యూజ్ చేయడం జరిగింది. దాని కోసం ఏ చర్యలూ చేపట్టలేదు. రెండవది, సహకార రంగంలో రుణాలనే విషయం బుక్ అడ్జస్ట్‌మెంట్‌తప్ప రియలస్టిక్‌గా రైతాంగానికి లోన్స్ ఇచ్చిన సందర్భం లేదు. కొన్ని ప్రభుత్వపరంగా కొంత రైతాంగానికి సహకార రంగాన్ని కొనసాగించాలంటే పేమెంట్స్‌బాగా ఉన్నాయని చూపించాలి. కాబట్టి బుక్ అడ్జస్ట్‌మెంట్స్ చూపించాలి, కాబట్టి చాలా ప్రాంతాలలో వందలాది కోట్ల రూపాయలు నష్టపోయే పరిస్థితి వచ్చింది. రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం రాయితీ ప్రకటించిందో, అది మనకు అందుబాటులో లేకుండాపోయే ప్రమాదం వచ్చింది కాబట్టి ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి ప్రయత్నం చేశారు. తప్పకుండా తీసుకువస్తే, వందలాది కోట్లాది రూపాయలు రైతాంగానికి న్యాయం జరిగే ఆస్కారం ఉంది. ప్రభుత్వం అలా చేయాలని మనవిచేస్తున్నాను. చివరగా, సహకార వ్యవస్థ అంతా అస్తవ్యస్థంగా ఉంది. కమర్షియల్ బ్యాంక్‌వారు ఎక్స్‌పాండ్ అవ్వడం లేదు. వేల, కోట్లాది రూపాయలు రైతాంగానికి అందించడం ద్వారా రైతాంగానికి సేవ చేయాలనుకున్నాము. నంబర్ ఆఫ్ బ్యాంక్స్ లేకపోవడంవల్ల అందుకోలేకపోతున్నాము. ఉన్న వాటిని సహకార రంగాల ద్వారా స్ట్రెంగ్తెన్ చేస్తే, ఆ టార్గెట్స్ ఫుల్‌ఫిల్ చేసే ఆస్కారం ఉంది. రైతాంగం ఆత్మహత్యలు ఆపే ఆస్కారం ఉంది. చట్టాలు ఏవి వచ్చినా, సహకార వ్యవస్థను విలసిల్లేటట్లు చేయాలి. రుణాలు ఇచ్చే విషయంలో ఇంతకు ముందు బాగా ఉండింది. గతంలో చరిత్ర పునరావృత్తం కావాలని, కోరుతూ, బిల్లును నేను సపోర్ట్ చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: రెండు పరస్పర విరుద్ధమైన బిల్లును తీసుకురావడం జరిగింది. గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార రంగానికి సంబంధించిన యూనిట్స్ ఉన్నాయో, వాటిని మెడ, కాళ్లు నరుకుతూ ఒక చట్టం తెచ్చారు. అందులో వ్రాశారు. ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కోతో విలీనం చేయడానికి సంబంధించిన నిర్ణయానికి తుది రూపం ఇవ్వడానికి మరికొంత సమయం పడుతుంది కాబట్టే అన్నారు. కోఆపరేటివ్ సెక్టార్‌ని టోటల్‌గా ఎలక్ట్రిసిటికి సంబంధించి రూరల్ ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి మొత్తం మూసివేయడం కోసం ఈ చట్టం తెచ్చామని అంటున్నారు. వారు వ్రాసింది నేను చెబుతున్నాను. ప్రభుత్వ ఒకవైపు ఈ కోఆపరేటివ్ సెక్టార్ కాళ్లు, మెడ నరకడంకోసం ఒక వైపు ప్రయత్నం చేస్తూ ఉంటే, మరొకవైపు ఈ వైద్యనాథన్ కమిటి సూచనల మేరకు ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా సహకార భావనలను చంపేసి ఈ సంస్థలను వడ్డీ వ్యాపారస్థులకు, దళారీలకు కల్పతరువుగా మార్చే చట్టం మంత్రిగారు తేవడం జరిగింది. ప్రథమిక సహకార సంఘాలలో డిపాజిట్‌దార్లకు సభ్యత్వం ఇస్తారట. ఎవరు డిపాజిట్ చేస్తారు? రైతులు డిపాజిట్ చేస్తే మెంబర్‌షిప్ ఇస్తే తప్పులేదు. కానీ, ఈ రోజు డబ్బులున్న, లేకుంటే వడ్డీలు ఇచ్చుకునే వ్యాపారస్థులను

సభ్యులను చేసుకుంటారు. వారందరికి మెంబర్‌షిప్ ఇస్తారా?ఈ సంఘం ఏ సంస్థ నుండైనా అప్పు తెచ్చుకోవచ్చు. తమ నిధులలో ఏ సంస్థనయినా మదింపు చేసుకోవచు. ఈ మధ్య మల్టీనేషనల్ కంపెనీలు ఇందులో డబ్బులు పెట్టుకుంటే వారికి ఇందులో అజమాయిషీ వస్తుంది. దీని ద్వారా చిన్నకారు, సన్నకారు రైతులు, చేతివృత్తులవారు, వడ్డీ వ్యాపారస్థులు, దళారులు డిపాజిట్‌దార్లు వ్యవసాయ పరపతి సంఘాల్లో సభ్యత్వం పొందుతున్నారు. దీని ద్వారా గ్రామీణ వ్యవస్థలో మళ్లీ పెత్తందార్లవ్యవస్థకు అంకురార్పణ చేసే అవకాశం ఉంది. అనేక సవరణల ద్వారా సహకార రంగాల మీద నియంత్రణ కోల్పోయే అవకాశం ఏర్పడింది. మరొకప్రక్క రుణాల మీద విధించే వడ్డీ మీద నియంత్రణను ఇప్పటికి ఆర్.బి.ఐ., తొలగించింది. వడ్డీ వ్యాపారస్థులు, దళారీలు గ్రామీణ సహకార సంఘాలలో వెళుతున్నాయి. ఏ కారణం చెతనయినా రైతులు సకాలంలో రుణాలు చెల్లించనట్లయితే వాయిదా మీరితే భూములను వేలం వేయడం ఆనవాయితీగా మారుతోంది. ఇటీవల కాలంలో, రైతులు సమాజంలో గౌరవ అభిమానాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు చిన్న సన్నకారు రైతులు ఇప్పటికీ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

సా.6.10

ఈ సహకార సంఘాల వారు, ఈ దళారులు, డిపాజిట్‌దారుల ద్వారా పెత్తనం ఏర్పడితే, రైతులకు సంబంధించిన భూములు వేలం వేసే కార్యక్రమం పెద్దఎత్తున జరిగే అవకాశం ఉంది. రెండవ సవరణ ద్వారా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై పెద్ద పెద్ద ఆర్థిక సంస్థలు, బహుళజాతి సంస్థలు, పట్టు సాధించే అవకాశం ఉంది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, జిల్లా మార్కెట్ సంఘాలు, ఆప్కాబ్, మార్క్‌ఫెడ్ సంస్థల ను వాటి యాక్టివిటీల నుండి తప్పించే ప్రమాదం ఉంది. ప్రాథమిక సహకార సంఘాలకు, పెద్ద పెద్ద ఆర్థిక సంస్థలకు, బహుళజాతి సంస్థలకు ఈ రోజు అవుట్‌లెట్‌గా మారే ప్రమాదం ఉంది. వైద్యనాథన్ కమిటి సహకార వ్యవస్థను తమ ఆధీనంలోకి తెచ్చుకోడానికి, బహుళజాతి సంస్థలు, పెద్ద పెద్ద ఆర్థిక సంస్థలు తన ఆధీనంలో తెచ్చుకోడానికి కుట్రలో భాగంగానే రూ.2600 కోట్లు ఇస్తామని అంటున్నారు. మీరు దీనిద్వారా కో-ఆపరేటివ్ వ్యవస్థని మల్టీ నేషనల్ కంపెనీ చేతుల్లో పెట్టే ప్రమాదం ఉందని తెలియజేస్తున్నాను. సహకారోద్యమం గురించి శ్రీమతి ఇందిరాగాంధీ గారు చెప్పిన కొటేషన్ చెపుతాను. 'సహకారోద్యమం వంటి శక్తివంతము, అప్రతిహతము, సంఘటిత శక్తి, ప్రతిపాదితమైన సాధన వంటిది మరొకటి లేదు. ప్రజలు స్వయంగా సహకరించుకోడానికి ఇది తోడ్పడుతుంది. వారి వ్యక్తిత్వం గానీ, కార్యశీలతకు భంగం వాటిల్ల కుండా, కావాల్సిన ప్రోత్సాహం, ఉపాధిలో ప్రోత్సాహము కల్పించి, ఆర్థిక కేంద్రీకరణ దుష్ఫలితాలు తలెత్తనీయకుండా, హెచ్చు స్థాయిలో ఫలితాలను సాధించే సాధనము, ఈ సహకార సంఘాలు ఒక్కటని చెప్పారు. గాంధీ గారు ఏమి చెప్పారంటే, సహకారమనేది బలహీనులని రక్షించేదే కానీ, బలవంతుల ఆయుధం కాకూడదు. సహకారము భారతదేశానికి ఒక వరము. సహకార విధానంలో మాధుర్యం ఉంది. ఇందులో ఏ ఒక్కరు బలహీనులు, బలవంతులు కారు ఒకరికొకరు సమానంగా ఉండాలని చెప్పారు. కానీ నేడు మీరు తెచ్చే అమెండ్‌మెంట్ దీనికి విరుద్ధంగా ఉంది. డబ్బులు ఉన్న వారిని మెంబర్స్‌గా చేర్చుకోవడం పెద్ద పెద్ద కంపెనీలకు మెంబర్‌షిప్స్ ఇవ్వడం సహకార సంఘాల్లో కల్పించినట్లైతే పేద రైతులు ...

(అంతరాయం )

ఎమిటండి. మీరు తెచ్చింది ఏమటండి. పేద రైతులు, సహకార రంగంలో చిన్న, సన్నకారు రైతులు దెబ్బతినే ప్రమాదం ఉంది. వైద్యనాథన్ కమిటి సిఫార్సులు ఆమోదిస్తూ, మరోవైపు కో-ఆపరేటివ్ రంగంలో ఎలక్ట్రికల్ కంపెనీలను, విద్యుత్ కంపెనీలను, ట్రాన్స్‌కోలో విలీనం చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పడం, ఈ రెండు కూడా సహకార ఉద్యమాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయి. దీనిని ఉపసంహరించుకొని, మరింత చర్చ

జరపండి. మరిన్ని అభిప్రాయాలను తీసుకొని ఈ బిల్ ప్రవేశపెట్టండి. భారతీయ జనతాపార్టీ తరఫున ఈ రెండు బిల్లులను నేను వ్యతిరేకిస్తున్నాను.

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి) :- అధ్యక్షా, గౌరవ సహకార శాఖ మంత్రి గారు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉండే సహకార సంఘాలను బలోపేతం చేయడానికి, ఆంధ్ర ప్రదేశ్ సహకార చట్టం 1964ను సవరించడానికి యాక్ట్ తీసుకువచ్చిన బిల్లు, 2007వ సంవత్సరంలో రెండవ శాసనసభ బిల్లుగా ప్రవేశపెట్టిన ఈ రెండు బిల్లులను నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. అధ్యక్షా, సహకార చట్టం విచిత్రమైనది. సహకార చట్టానికి రెండు వైపుల పదును ఉంది. ఈ చట్టము అమలు చేయడానికి, ఏ వ్యక్తి చేతిలో ఈ చట్టం ఉంటుందో ఆ వ్యక్తి మంచి వాడైతే, ఆ సహకార వ్యవస్థ, సహకార చట్టం సక్రమంగా అమలౌతుంది. వ్యక్తి మంచి వాడు కాకపోతే, స్వార్థంతో పనిచేస్తే దుర్వినియోగం చేయడానికి చాలా ఎక్కువగా అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. ఈనాడు ముఖ్యంగా మన పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో సహకార వ్యవస్థ చాలా బాగా బలోపేతమై మంచిగా పని చేస్తోంది. నా కంటే ముందు మాట్లాడిన సభ్యులు చెప్పినట్లు, సహకార వ్యవస్థ గత 15 సంవత్సరాలుగా రాష్ట్రంలో పూర్తిగా భ్రష్టు పట్టిపోయిందని చెప్పారు. వారి అభిప్రాయంతో నేనూ ఏకీభవిస్తున్నాను. ఈ వ్యవస్థలో ఉన్న వ్యక్తులు, వారి చేతుల్లో ఈ చట్టం కీలు బొమ్మగా మారి దుర్వినియోగమయింది. అందుకని, ఈ చట్టాలన్ని కూడా నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు అధికారం చేపట్టిన తరువాత, దాదాపుగా రాష్ట్రంలో ఉండే కో ఆపరేటీవ్ బ్యాంకులు, 14 బ్యాంకులు బి.ఆర్. యాక్టు 11(1) అట్రాక్టై ఉంటే, అన్ని కూడా దివాలా తీసి ఉంటే, మళ్లీ రైతులు తిరిగి అప్పు పొందే అవకాశం లేక, ఆ బ్యాంకులకు రీ ఫైనాన్సింగ్ సౌకర్యం లేకపోతే, ఈ రోజు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, ప్రొఫెసర్ వైద్యనాథన్ కమిటి సిఫార్సుల మేరకు ఈ రోజున పెద్దఎత్తున సహాయం పొందుతూ, ఈ బ్యాంకులన్నింటిని నష్టాల ఊబిలో నుండి బయటకు తీసుకు వచ్చిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదేనని గౌరవ సభ్యులందరికి తెలియజేస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో ఉన్న అన్ని బ్యాంకులకు రీ ఫైనాన్సింగ్ వసతి ఉంది. రైతులు అడిగిన మేరకు అప్పులు ఇచ్చే స్థాయికి ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని బ్యాంకులు రావడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ సహకార వ్యవస్థ ద్వారా దాదాపుగా 7వేల కోట్ల రూపాయలు ఈ రోజు అప్పులుగా రైతులకు ఇవ్వడం జరుగుతోంది. అది కూడా కేవలం 5శాతం వడ్డీకే మనం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కంటే ముందే, దాదాపుగా 18శాతం ఉండే వడ్డీ ఈ మూడు సంవత్సరాలలో తగ్గిస్తూ, తగ్గిస్తూ చివరకు 5శాతం వరకు తీసుకు వచ్చాము. రైతులకు ఇది మేలు జరిగే వ్యవస్థ ఇది. ఇంకా మెరుగుపరచడానికి, సరిదిద్దడానికి గౌరవ మంత్రి గారు ఎంతో కృషితో ఈ బిల్ని తీసుకురావడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ చట్టంలో ప్రధానంగా పొందుపరచిన విషయాలు చూస్తే, ఎవరికి ఎటువంటి అభ్యంతరం లేని విషయాలు ఇందులో ఉన్నా కేవలం రాజకీదురుద్దేశ్యంతో ఇవి తప్పు ఉన్నాయి, చట్టాన్ని మేము వ్యతిరేకిస్తున్నామని మళ్లా ఒకసారి పునఃసమీక్షించమని, పునరాలోచించి తిరిగి మళ్లీ దీన్ని ప్రవేశపెట్టాలని చెప్పడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని తెలియజేస్తున్నాను. రైతులకు సహకార చట్టం ద్వారా ఎంతో మేలు చేసే అవకాశం ఉంది. ఇంకా ఎక్కువగా మేలు చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ చట్టాన్ని తీసుకు వచ్చారని తెలియజేస్తున్నాను. ఎవరైనా సభ్యులను చేర్చుకోవాలంటే, గతంలో మేనేజింగ్ కమిటికి చేర్చుకొనే అధికారం ఉండేది. కానీ ఎవర్నైనా వ్యక్తిని చేర్చుకోవద్దంటే, అది మేనేజ్‌మెంట్ కమిటి కాకుండా సర్వసభ్యసమావేశానికి పోవాలన్న క్లాజ్ ఏదైతే ఉండేదో... ఈ సర్వసభ్య సమావేశం సంవత్సరానికి ఒకసారి మాత్రమే జరుగుతుండేది. అందుకని, ఎవరినైనా తీసుకోవాలంటే, మేనేజింగ్ కమిటికి అధికారం ఉన్నప్పుడు, ఎవర్నైతే తీసుకోవద్దు అనుకొంటే, అటువంటిది సర్వసభ్య సమావేశం కాకుండా మేనేజింగ్ కమిటికి ఇస్తే అది కూడా రెండు మూడు నెలలకు ఒకసారి

మేనేజ్‌మెంట్ కమిటి కూర్చుంటుంది. కాబట్టి వారు నిర్ణయం తీసుకోడానికి అవకాశం ఉంటుందనే మంచి ఉద్దేశ్యంతో ఈనాడు చట్టానికి సవరణ తీసుకురావడం జరుగుతోంది. దీనిని అందరం ఆమోదించాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. 2001 కంటే మొదలు కానీ, 2005 తరువాత కానీ అని మనం కొన్ని నియంత్రణలు పెట్టుకొన్నాము. ఈ మధ్య కాలంలో 2001-05 లకు కొంత మందికి ఏలాంటి సంబంధం లేకపోయినా వారిని సభ్యులుగా చేర్చుకోవడం, వారికి అప్పులు ఇవ్వడం, అటువంటి వారిపైన చర్యలు తీసుకోడానికి సవరణ కోరుతున్నారు. ఈ సవరణకూడా ఎటువంటి అభ్యంతరం లేకుండా అందరం ఆమోదం తెలియజేయాల్సిన అవసరం ఉందని సవినయంగా మనవి చేస్తున్నాను.

సా. 6.20

అదే ప్రకారం ఈ రోజు మనం చూస్తే, గతంలో అధ్యక్షుని ఎన్నిక ప్రత్యక్షంగా ఉండేది. ఆ ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీల కింద ఉండి నమోదు అయిన రైతులు అందరూ, ఓటర్లు అందరూ ఓటు చేసి అధ్యక్షుని ఎన్నుకునే వారు. ఆ అధ్యక్షుడు కోపరేటివ్ సభ్యుడిగా ఉంటూ, అధ్యక్షుని బాధ్యత వహించేవాడు. ఇప్పుడు ఎలక్షన్ పద్ధతి మారడం వల్ల ఈ రోజు ఒక డైరెక్టర్ మూలంగా ఎన్నుకోబడిన తర్వాత కోపరేటివ్ డైరెక్టర్స్ ఆమోదం మేరకు అధ్యక్షుడు అవుతున్నాడు కాబట్టి ఈ రోజు కోపరేటెడ్ అనే పదం, పదవి రీత్యా అతను అసలు కమిటీ సభ్యునిగా ఉండడానికి గాను దాని అనవసరం లేదని తొలగించాలని చెప్పారు. ఇది కూడా చాలా చక్కటి విషయం అనే మాట నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా ఇంకా ప్రొఫెసర్ వైద్యనాధన్ కమిటీ సిఫారసుల మేరకు మన రాష్ట్రానికి ఈ రోజు దాదాపు ఒక రూ. 700 కోట్లు ఈ ఒక్క సంవత్సరమే రావడం జరుగుతున్నది. వాస్తవంగా వైద్యనాధన్ కమిటీ గారి రెకమెండేషన్స్ వల్ల దాదాపు రూ. 2 వేల 500 కోట్ల సహకారం చేయలాని ఏదైతే ప్రయత్నం జరుగుతున్నదో , అదే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఈ ఒక్క సంవత్సరానికి రూ. 1400 కోట్లు ఇస్తున్నది. అందులో రూ. 700 కోట్లు మన ఒక్క రాష్ట్రానికి రావడం జరుగుతున్నది. ఎందుకంటే ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కోపరేటివ్ సంస్థ పూర్తి స్థాయిలో సవరించ బడింది. ఈ రోజు వైద్య నాధన్ కమిటీ సవరించిన రిపోర్టులను మనం అమలు పరుస్తున్నామని కూడా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా వైద్య నాధన్ కమిటీ ఇచ్చిన రిపోర్టులో కొన్ని విషయాలు చూస్తే This Bill seeks to provide voting rights to depositors in Co-operative Societies other than Banks. At present, no depositors in PACS are not members and therefore, do not have voting rights. At present, there is no restriction on the quantum of the State share of equity in Co-operatives. This Bill seeks to restrict it to maximum 25%. It also seeks to restrict the Government not to have more than one nominee on the Board of a Co-operative Bank and not to have a nominee at all in PAC. As per the present law the Government can nominate two officials land two experts to the Managing Committee of DCCB and two officials and three experts to the Managing Committee of APCOB. At present, there is no provision for the Societies registered under the MACS Act for converting into PACS Act. This Bill seeks for conversion of Societies registered under PACS Act to MACS Act in the PACS Act, itself. Another provision is also incorporated enabling conversion of Societies under AP MACS Act to PACS Act. This Bill allows Societies registered under the AP MACS Act to get affiliated to Federal Societies functioning under the provisions of PACS Act, which is not existing hitherto. This Bill seeks to allow freedom to entry and exit for any Co-operative Credit Society at any level without any restrictions on geographical boundaries. This facility is not available under the existing law. Now, there is restriction on the areas of operation of DCCBs and PACS and they can transact any business outside the area of operation. This Bill seeks to permit the Co-operative Credit Societies to affiliate or dis-affiliate with a federal structure of its choice. As per the existing law a PAC should have affiliation to the DCCB of that district and the DCCB should have affiliation with the APCOB only. At

present, some restrictions are imposed on financial matters like investments and borrowings under Sections 46 and 47 of the APCS Act.

CHAIRMAN: They are already circulated in the House.

Dr. G. CHINNA REDDY: This Bill seeks to withdraw all such restrictions and allow the Co-operative Credit Societies to invest as per the guidelines.

అని ఈ విధంగా అనేక రకాలుగా ఉన్ననటువంటివి కోపరేటివ్ రంగ వ్యవస్థలకు ఇంకా పదునుపెట్టి సక్రమంగా దానిని అమలు చేసి , రైతాంగానికి మేలు జరిపేందుకు గాను ఏ ప్రయత్నం అయితే చేస్తున్నామో, దానిని తప్పకుండా మనం అందరం హర్షించాలన్న మాట మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ బిల్లుకు అనుబంధంగా ఈ ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాల చట్టం 1998 ని ఇంకా సవరించేందుకు గాను తీసుకు వచ్చిన బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఒక సంవత్సర కాలానికి 31-3-2008 వరకూ ఈ పర్సనల్ ఇన్‌ఛార్జీల యొక్క కాలపరిమితిని పెంచాలన్న మాట కూడా ఆమోదయోగ్యం అనే మాట తెలియజేస్తూ, నాకు అవకాశం ఇచ్చినందుకు హృదయ పూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, పెద్దలు వెంకట నర్సయ్య గారు మాట్లాడుతూ , ఇందులో రెండు కాంట్రడిక్ట్స్ ఉన్నాయి అన్నారు. ఒకటి రూ. 10 కట్టిన ప్రతి ఒక్కరూ సభ్యులుగా కోపరేటివ్ సంస్థలలో ఉండే వారు, కాని ఈ రోజు వారిని తీసి వేస్తున్నారు అన్నారు. ఇప్పుడు సహకార వ్యవస్త పూర్తిగా రైతు కోసం చేయబడింది. తర్వాత అన్ని రకాల సెక్టార్సుకు, అనేక సొసైటీలు సమాజంలో ఈనాడు నడుస్తున్నాయి. ఆ ఉద్దేశ్యంతో రైతు కోసం దానిలో రైతే దానిలో సభ్యుడిగా ఉండాలన్నది ఆరోజు న్ణియం తీసుకున్నాము, దానిని చేశాము. ఈ హౌస్‌లో చెప్పాము. దానిని తెచ్చేము. ఎన్నికలు నడిపాము.

ఇకపోతే, ఇందులో గౌరవ సభ్యులు తెలుసుకోవలసింది డిపాజిటరుకు ఓటు హక్కు అన్నది ఫ్యాక్స్ లెవెల్‌లో ఉంది తప్ప, సెంట్రల్ బ్యాంక్, ఆప్‌కాబ్‌కి కాదు. అక్కడ లేదు.

ఇప్పుడు కిషన్ రెడ్డి గారు అన్నట్లుగా, బహుళ జాతి కంపెనీల వారందరూ కూడా వచ్చి సొసైటీలలో చేరే పరిస్థితి లేదు. ఎందుకంటే ఆ ఏరియా కోపరేటివ్ సొసైటీలలో ఉండే వారే దానిలో డిపాజిట్ చేయవలసి ఉంది తప్ప, సొసైటీ పరిధి దాటిన వారు, ఇంకొకరు ఆ సొసైటీలో డబ్బు కట్టి చేరడానికి అవకాశం లేదు. మా ఉద్దేశ్యం సొసైటీ స్థాయి పెంచాలన్నది. దానిని కూడా సాధ్యమైనంత వరకూ డిస్కరేజ్ చేయాలన్న ఉద్దేశ్యంతో రూ.1000 , లేక 500 అన్న ప్రపోజల్ ఏదైతే ఉందో దానిని రూ. 5 వేలు , రూ 2,500 లకు పెంచడం జరిగింది. సాధ్యమైనంతగా దీనిని ఎంకరేజ్ చేసి మళ్లీ రైతు నెత్తిన ఇంకా ఎవరినో తీసుకు వచ్చి పెట్టడం అనేది కాదు. ఇన్ ప్రిన్సిపుల్ ఈ ప్రభుత్వం మొదటి ఆ విధంగా చేయడానికి పూర్తిగా వ్యతిరేకం. వైద్య నాధన్ కమిటీలో ఉన్న ఈ రిపోర్టుకు మేము వ్యతిరేకం . A lot of correspondence is made with Government of India. ప్రైమినిస్టర్, ఫైనాన్సు మినిస్టర్ మీటింగు పెట్టినప్పుడు నేను మీటింగులో అటెండ్ కావడం జరిగింది. అప్పుడు నేను ఈ విషయంలో మాట్లాడుతూ, ఇది సహకార స్ఫూర్తికి వ్యతిరేకంగా ఉందని చెప్పి వ్యతిరేకించడం జరిగింది. అందుకే ఇందులో రూ. 1000 లేక 500 గా ఉన్న దానిని రూ. 5 వేలు లేక 2,500 గా పెంచడం అన్నది జరిగింది. ఆ విధంగా పెంచడం ద్వారా డిస్కరేజ్ చేయడానికే తప్ప , కిషన్ రెడ్డి గారు అన్నట్లుగా బహుళ జాతి సంస్థల వారు వచ్చి సొసైటీ సభ్యుడిగా చేరి రైతులకు సేవ చేయడం

కొరకు కాదు. అసలు అటువంటి పరిస్థితి లేనేలేదు. అలా ఎవరూ రావడం లేదు. ఆ సొసైటీల పరిధిలోని వారు మాత్రమే అందులో ఉంటారు తప్ప వేరే ఎవరూ రావడానికి లేదు.

వెంకట నర్సయ్య గారు ఇంకోటి చెప్పారు. మాక్స్ యాక్ట్ ను వ్యతిరేకిస్తున్నామని. రైట్. దానికి సంబంధించిన ఉద్దేశ్యం మంచిదే. దానిని నేను కాదనడం లేదు. కానీ తీసుకు వచ్చిన తర్వాత మన రాష్ట్రంలో ఆ చట్టాన్ని ఆపమని చెప్పాము. ఇందులో చాలా మిస్ యూజ్ జరిగింది. దానిని గుర్తించాము. అందువల్ల దానికి కూడా సవరణ తీసుకు రావడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. దానికి ఈ ప్రభుత్వం సిద్ధం చేసింది. రాబోయే క్యాబినెట్‌లో సాధ్యమైనంత వరకూ యాక్టు తప్పకుండా సవరణ చేయడం అనే ప్రపోజల్‌ని ఈ ప్రభుత్వం చేస్తున్నది. ఈ యాక్టు యాక్సెప్టెన్స్ కూడా నేను సహకార మంత్రి గా ఉన్నప్పుడు చేసిందే. ఈ మధ్య దానిలో ఇష్యూలు జరిగిన మాట వాస్తవం . అదే విషయం చాలాసార్లు హౌస్‌లో నేను చెప్పాను. దీనిలో సవరణలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

ఇక రిజిస్ట్రేషన్ ఫీజ్‌కు సంబంధించి. ఇది సహకార రంగానికి సంబంధించింది కాదు. రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటుకు వస్తుంది తప్ప రిజిస్ట్రేషన్‌కి సంబంధించింది కాదు. ఇంకోటి షేర్ క్యాపిటల్‌కు సంబంధించింది. చాడ వెంకట రెడ్డి గారు మాట్లాడుతూ జనరల్ బాడీకి రెఫ్యూజల్ కూడా ఉండాలి అన్నారు. దీనిని మళ్లీ జనరల్‌బాడీయే కాకుండా మేనేజింగ్ కమిటీకి రావలసిన అవసరం ఎందుకు ఏర్పడిందంటే , అసలు జనరల్ బాడీలు కావడం లేదు. కారణం కోరం కూడా కావడం లేకపోవడమే. కారణం కోరం కొన్ని సంవత్సరాల తరబడిగా లేదు. సొసైటీలు జనరల్ బాడీలు కాని పరిస్థితులు ఇప్పుడు ఉన్నాయి. దీనిని జనరల్ బాడీని మేనేజ్‌మెంట్ కమిటీకి అప్పుడు ఇచ్చాము. కాబట్టి రెఫ్యూజల్ అన్నది స్మాల్ వర్డ్. It is a small word. దానికి పెద్ద అభ్యంతరం పెట్టవలసిన అవసరం లేదు. ఇకపోతే, మేజర్‌గా కిషన్ రెడ్డి గారు చాలా మాట్లాడారు. బిజెపి వారు రాజస్థా న్‌లో రూల్ చేస్తున్నారు. అది సంతకం చేసింది. దానిని యాక్సెప్ట్ చేసే బిల్లు చెబుతున్నారు. కిషన్ రెడ్డి గారు ఆర్ఇ బిల్లు రీస్ట్రక్చరింగ్ కూడా , మీరూ, తెలుగు దేశం పార్టీ వారూ కలసి ఉన్నప్పుడు స్టార్ట్ చేసిందే. ఇంకా మిగిలినవి మూడే ఉన్నాయి. వాటిని ఏమి చేయాలో అర్థం కాక, వాటిని తీసుకు వచ్చి ఇందులో కలపాలి అనుకున్నాం తప్ప మరొకటి కాదు. ఇక అన్నీ అయిపోయాయి, ఈ మూడే మిగిలిపోయాయి, కాబట్టి వీటిని కలపాలనే డెసిషన్ తీసుకున్నాము. ఇది ఇప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు. లింగు లింగు మంటూ 3 మిగిలాయి. ఎందుకు మిగిలి పోవాలన్న ఉద్దేశ్యమే తప్ప ఇంకొకటి కాదు. మీరేమో మొత్తం కలిపేశారు అంటున్నారు.

సా.6.30

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, వారేమి చేసినా సి.పి.ఐ. వారు కూడా అదే చేసినట్లు అవుతుందా? వారేమి పాపం చేసినా సి.పి.ఐ. వారికి కూడా అందులో భాగం ఉంటుందా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: మీరు ఇప్పుడు భారతీయ జనతా పార్టీయే కదా? మీరు, వారు కలిసే ఉన్నారు కదా? అంటే అప్పుడు భారతీయ జనతా పార్టీ, ఇప్పుడు భారతీయ జనతా పార్టీ వేరా? అప్పుడు ఉన్న భారతీయ జనతా పార్టీ, ఇప్పుడు కిషన్‌రెడ్డిగారి నాయకత్వంలో ఉన్న భారతీయ జనతా పార్టీ వేరా? అట్లా అయితే నాకేమి అభ్యంతరం లేదు. దాంట్లో ఏముంది. అప్పుడు, వారు మీరు కలిసే చేశారు. మిగిలినవి మూడు ఉన్నాయి. అవి కూడా తీసుకెళ్లి కలిపేద్దామనే ఆలోచన. దానిపైన ఎక్సర్‌సైజ్ జరుగుతోంది. సహకార వ్యవస్థను పటిష్టం చేయాలనే ఉద్దేశ్యం తప్ప వేరేది కాదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సహకార రంగానికి

అనేక రకాలుగా డబ్బు ఇచ్చి పరిపుష్టం చేసింది. సహకార రంగం కోసం తీసుకువచ్చిన ఈ బిల్లును పాస్ చేయవలసినదిగా గౌరవసభ్యులను మీద్వారా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: వారు మొత్తంగా దీనిని మిస్ఇంటర్‌ప్రెట్ చేశారు. నా బాధంత అదే. వారు కొన్ని వాస్తవాలు చెప్పారు. అందుకు మంత్రిగారికి నా ధన్యవాదాలు. వైద్యనాథన్ కమిటి సిఫారసులను వ్యతిరేకించాను, మ్యాక్స్‌లకు సంబంధించి రకరకాల తప్పులు జరిగాయని అన్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: వైద్యనాథన్ కమిటి డిపాజిట్‌దార్లకు ఓటు హక్కు ఉండాలని చెప్పిందని వెంకట నరసయ్యగారు చెప్పారు. ఆ పాయింట్‌ను ఈ రాష్ట్రప్రభుత్వం తరపున మేము వ్యతిరేకించామని చెప్పాను. భారతదేశం మొత్తం ఒక నిర్ణయం తీసుకుని ఒక కాన్సెన్‌కు వచ్చిన తరువాత ఎమ్.ఓ.యు. చేశారు. మొత్తం వైద్యనాథన్ కమిటీనే వ్యతిరేకించామని అనలేదు. వైద్యనాథన్ కమిటీకి సహకరించి ఫస్ట్ సంతకం పెట్టినవారము మేము. మీరు వక్రీకరించవద్దు. మ్యాక్స్ యాక్ట్‌గురించి చెప్పాము. మీరు పూర్తిగా వినండి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను అడిగిందేమంటే, వారు ఇచ్చిన బిల్లులోనే ఉంది, బిల్లుకు సంబంధించిన సారాంశంలోనే ఉంది. చాలా కేటగారికల్‌గా, క్లియర్‌గా పెట్టారు, "భారత ప్రభుత్వంచే నియమించబడిన ప్రొఫెసర్ ఎ. వైద్యనాథన్‌గారి అధ్యక్షతనగల బృందం పరపతి సంస్థలు ప్రజాస్వామికంగా పనిచేయుటకు మరియు స్వావలంబన సాధించుటకు మరియు వ్యవస్థను ఆర్థికంగా బలోపేతం చేయుటకై అంగీకార యోగ్యమైన స్థాయిలో ఆర్థిక సహాయము అందించాలని, న్యాయ మరియు సంస్థాగత సంస్కరణలు చేపట్టాలని సూచిస్తూ యాజమాన్య సమర్థతను పెంచుట కొరకు చర్యలను సిఫారసు చేసింది" అని ఉన్నది. మంత్రి కన్నా లక్ష్మీనారాయణగారు ఇటునుండి అటు వచ్చిన తరువాత, మంత్రి అయిన తరువాత మొత్తం మండలానికి ఒకటి పెట్టారు. అంతోఇంతో లాభాలలో ఉన్నవాటిని ఒకటిగా చేసి నష్టాలలో ఉన్నవాటిని తీసివేశారు. ఎందుకని సమర్థత రాలేదు? ఎందుకు స్ట్రెంగ్దెన్ కాలేదు? ఇది మొదటి వైద్యం. ఆ వైద్యంతో అవి స్ట్రెంగ్దెన్ కాలేదు. ఇక రెండవ వైద్యం మొదలుపెట్టారు. నేను అనేది ఏమంటే, ఈ సంస్కరణలవల్ల ఏమి వస్తుంది? విశాఖ డైరీగురించి తమకు కూడా బాగా తెలుసు. విశాఖ డైరీ లాభాలలో ఉంది. అంత లాభాల్లో ఉన్నది మరింతగా లభాల బాటలో పయనిస్తుంది అనుకుంటే మ్యాక్స్ తీసుకువచ్చి మేనేజ్‌మెంట్ ఏమి చేసిందో అందరికీ తెలుసు. హిరణ్యాక్షుడు ఉన్నాడో, లేడోగాని హిరణ్యాక్షుడుకంటే గొప్పవారు తయారయ్యారు. ఇది మొత్తంగా నాశనం అయినది. వారి ప్రైవేటు ఆస్తులు పెరిగిపోయాయి.

ఇప్పుడు రూ.2,500 కోట్లు వస్తాయని అంటున్నారు. మా చిన్నారెడ్డిగారి నోట ఆ మాట వినటం నా దురదృష్టం. ఎందుకంటే ఆయన అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్, అన్నీ తెలిసిన వారు. నేను ఎందుకు అంత పెద్ద మాట అంటున్నాను? స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సహకారం అనే పదం ఎందుకు వచ్చింది? మొదట్లో ప్రైవేటు రంగం, ప్రభుత్వ రంగాలు మాత్రమే ఉండేవి. ఈ రెండూ చేయలేని వాటిని, నష్టాలలో ఉన్నవాటిని సహకార రంగంలో పెట్టారు. గవర్నమెంట్‌కు సంబంధించిన సహకారంతో అది ఉన్నది. అటువంటి గవర్నమెంట్ సహకారం ప్రక్కకుపోతోంది. సహకార రంగం చచ్చిపోయిన తరవాత మీ రూ.2,500 కోట్లు ఎవరికి కావాలి? ఈ వ్యవస్థ మొత్తం సమూలంగా తీసివేయబడుతోంది. అసలు ఈ సిస్టమ్ రూపురేఖలు మారిపోతున్నాయి. మీరు ముస్తాబు చేస్తున్నారు. పెళ్లికోసం ముస్తాబుచేస్తే పెళ్లి అవుతుందా, అవ్వదా లేక వచ్చినవాడు ఉంటాడా, లేడా అనేది కూడా తెలియాలి కదా? అందువలననే ఇది రైతు వ్యతిరేకమని చెబుతున్నాము.

మరొక విషయం ఏమంటే రైతు ఆత్మహత్యలు తగ్గించాలని అంటున్నారు. రైతు ఆత్మహత్యలు తగ్గించాలంటే సహకార పరపతి సంఘాలద్వారా మీరు ఎక్కువ అప్పులు ఇప్పించవలసిన అవసరం ఉన్నది. ఇస్తారా? ఇవ్వలేరు కదా! ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో నాబార్డ్ అఫ్లియేషన్ ఉంటుందని అంటున్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకు ఇచ్చే డబ్బులకు కూడా నాబార్డ్ అఫ్లియేషన్ ఇస్తున్నారు. అంటే సహకారసంఘాలన్నీ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌లాగానే, మ్యాక్స్ సొసైటీస్‌లాగానే తయారు కావాలా? ఇదెక్కడి అన్యాయం! ఇది స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నదనే విషయాన్ని గమనించాలి.

వీరు (ప్రధాన ప్రతిపక్షం) మాట్లాడితే వీరికి అర్హత లేదు, వీరు ఏ రకంగానూ అర్హులు కారని అంటారు. నిజంగా వీరు అర్హులు కారు. వీరంతా రిటైల్‌గా మొదలుపెడితే మీరు హోల్‌సేల్‌గా మొదలెట్టారా ఏమిటి? ఇది అన్యాయం కాదా? ఇప్పటికే సహకార రంగంలో మరణమృదంగ డోలికలు వినిపిస్తున్నాయి. వైద్యనాథన్ కమిటి సిఫారసులను మీరు అంగీకరించి ఆ డబ్బు కోసం ఈ బిల్లును పాస్ చేసిన తరువాత ఇంకేమి మిగులుతుంది? మీరు చిత్తశుద్ధితో ఆలోచించండి. రైతులకు సంబంధించిన రైతురాజ్యంగా ఆలోచించండి. అందుకనే ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము.

రెండవ బిల్లుగురించి ఒక్క మాట చెప్పాలి. మంత్రిగారు ఇటు ఉన్నప్పుడు ప్రతిసారి ఒకమాట అనేవారు. ప్రతిసారి పర్సన్ ఇన్‌ఛార్జ్ పదవీకాలం పెంచే కార్యక్రమం ఏమిటయ్యా అనేవారు. పర్సన్ ఇన్‌ఛార్జ్ పదవీకాలం పెంచటం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేయటం తప్ప మరొకటి కాదు. ఏదో ఒకటి చేయాలి. మీరు చంపనైనా చంపేయండి లేదా బ్రతికించనైనా బ్రతికించాలి తప్ప చావకుండా బ్రతకకుండా త్రిశంకు స్వర్గంలో ఎన్ని రోజులు ఉంచుతారు? సహకారవ్యవస్థను ఆ రకంగా చేసి ఈ రెస్కోలను ఈ రకంగా చేస్తే ఎట్లా? ఇంతకుముందు మా సోదరుడు కిరణ్‌కుమార్‌రెడ్డిగారు చెప్పారు. ఇది ఎంతో కాలంనుండి వస్తోంది, వారి నాన్నగారి కాలంనుండి వస్తోంది, దీన్ని తీసివేయాలంటే చేతులు రావటంలేదని చెబుతున్నారు. తీసివేయకపోతే స్ట్రెంగ్దెన్ చేయండి, ఎన్నికలు పెట్టండి. ఎన్నికలుపెట్టి తద్వారా దీనిని బలోపేతం చేయండి. బలోపేతంచేస్తే ఉపయోగం జరుగుతుంది కదా! మాటమాటకు పెంచుకుంటూపోయే పద్ధతి ఏమి పద్ధతి? ఆరకంగా మీరు పదవీ కాలాన్ని ప్రతి సంవత్సరం పెంచుకుంటూపోయే పద్ధతి బాగోలేదు. వీటికి ఎన్నికలు పెట్టండి. ఎన్నికలుపెట్టి తద్వారా వాటిని పటిష్టం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకట నర్సయ్య: సర్, మంత్రిగారికి ఒక చిన్న రిక్వెస్ట్. ప్రభుత్వం సేవారంగంనుండి తప్పుకోవటం కోసం అనే అనుమానం వచ్చేట్లుగా ఇది ఉన్నది. డబ్బులు దాచుకునేవారికి అందులో మెంబర్‌షిప్ ఇస్తున్నారు. మెంబర్‌షిప్ ఉన్నవారు పోటీలో పాల్గొనవచ్చు. వాడు ఆ సొసైటీకి అధ్యక్షుడు కూడా కావచ్చు. వాడు రూ.50 లక్షల డబ్బులు ఆ సొసైటీలో పెట్టి ఆ సొసైటీకి అధ్యక్షుడు అయితే ఆ సొసైటీని నిర్వహించే విధానం ఎట్లా ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి. డబ్బులు ఉన్నవారు చెప్పేది వినే సంఘంగా ఉండే అవకాశం ఉన్నది. నాబార్డ్‌నుండిగాని, ఆప్కాబ్‌నుండిగాని వ్యవసాయానికి అవసరమైన నిధులన్నీ సమకూర్చి ఈ సంఘాలద్వారా ఇస్తూ ప్రభుత్వ అజమాయిషీచేస్తే జరిగే విధానానికి, ఇక్కడ డబ్బులుపెట్టి పెట్టుబడిదారులు అందులో జొరబడి వారే మెంబర్స్ అయి, వారే అధ్యక్షులై, డబ్బు ఉన్నవారే పెద్దలందరూ అయ్యే పరిస్థితి వస్తే అక్కడ మన పరిస్థితి ఏమిటి? ఆ రకమైన వాటిని ఎట్లా పటిష్టపరుస్తాము? ఇంతకుముందు మీరు ఆడిట్ నిర్వహించినప్పుడు రూ.700 కోట్లు మోసం జరిగిందనే విషయం నిర్ణయం జరిగింది. దానికోసం హౌస్ కమిటి వేశాము. గవర్నమెంట్ ఆడిట్ చేసినప్పుడు రూ.700 కోట్లు నష్టం వచ్చిందని తేలినప్పుడు, రూ.700 కోట్లు

కాజేశారని తెలిసినప్పుడు దానిపై హౌస్ కమిటి వేశాము. ఆ రూ.700 కోట్ల సంగతి ఇప్పటివరకు తేలలేదు. ఇప్పుడు ఆడిట్‌ను గవర్నమెంట్ చేతిలోనుండి వదిలిపెట్టి ప్రైవేటువారికి అప్పచెబితే ఈ ప్రైవేట్ ఆడిట్‌ద్వారా ఏ రకమైన ఎకౌంటబిలిటి ఉంటుంది? దీనిని ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఇంతకుముందు రెండు, మూడు పాయింట్స్ అడిగాను. మంత్రిగారినుండి వాటిపై సరైన సమాధానం రాలేదు. సహకార రంగం మొత్తంమీద స్థంభించిపోయిన, నిర్వీర్యమైపోయిన పరిస్థితి ఉంది. గత ప్రభుత్వ కాలంలో ఇది జరిగిందనేది మనందరకు తెలుసు. దానిగురించి పదేపదే మరల మాట్లాడవలసిన అవసరం లేదు. ఇప్పుడు వైద్యనాథన్ కమిటి సిఫారసుల ప్రకారంగా కొన్ని చర్యలు చేపట్టబడ్డాయి. ఇప్పుడు వాటికి సంబంధించిన బుక్ అడ్జస్ట్‌మెంట్స్ జరుగుతున్నాయి. వీటిని నేను స్కెలిటన్ బాడీస్‌గా వర్ణించాను. వీటికి జీవం పోయటానికి మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? దీంట్లో మీరు కొన్ని సిఫారసులు తీసుకువచ్చామని చెబుతున్నారు. ఇప్పుడు నాబార్డ్‌ద్వారా కొంత ఆర్థిక సహాయం అందించి, లోన్స్ ఇప్పించి కొంత వెసులుబాటు చేసేదానికి, వ్యవస్థను కొంత ముందుకుతీసుకుపోవటానికి, పరిపుష్టం చేయటానికి ప్రయత్నం చేస్తున్నామని అంటున్నారు.
సా.6.40

ఏరకమైన పద్ధతులను అవలంబించబోతున్నారు, ఏ రకంగా చర్యలు తీసుకోబోతున్నారనే దానికి సమాధానం రాలేదు. అలాగే ప్రధానమంత్రి ప్యాకేజీకి సంబంధించి వడ్డీ మాఫీ విషయంలో మన రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గతంలో వడ్డీ రీషెడ్యూల్ క్రింద పోయిన దానిని పునరుద్ధరిస్తున్నారా లేదా అన్న దానికి సమాధానం రాలేదు. అలాగే గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాలకు పర్సన్ ఇన్‌ఛార్జ్‌ల పదవీకాలం పొడిగింపుకు సంబంధించి అన్నీ అయిపోయాయి, కేవలం మూడు మాత్రం మిగిలాయని చెప్పారు. ఇప్పుడు సమస్య ఏమిటంటే గత ప్రభుత్వ కాలంలో జరిగిపోయింది కాబట్టి మనం కూడా చేస్తే తప్పేమిటి అన్న రీతిలో కాకుండా సహకార రంగాన్ని ఈ ప్రభుత్వం పరిపుష్టం చేయాలనుకుంటున్నది కాబట్టి మీరు ఎప్పుడు పునరుద్ధరణ చేయాలో ఆలోచించి చేయండి. పరిపుష్టం పేరుతో కాలయాపన చేయకుండా ఎప్పటిలోగా దీనిపై చర్యలు తీసుకుంటారు?

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, భారత రాజ్యాంగం పీఠిక లక్ష్యాలను, ఆర్టికల్ 39, 42 లను ఈ సవరణ ఆమోదిస్తుందా లేదా? కోఆపరేటివ్ సెక్టార్ అనేది స్టేట్ సబ్జెక్ట్. సెంట్రల్ గవర్నమెంట్ ఆదేశాల ప్రకారం చేస్తామనేది చెల్లుబాటవుతుందా? ఆర్టికల్ 246(3) ఏడవ షెడ్యూల్ రెండవ లిస్ట్‌లోని 32వ క్రమం ప్రకారం......(మైకు కట్ అయింది)

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ: అధ్యక్షా, ఇప్పుడు కొత్తగా చెప్పేదేమీ లేదు. నోముల నర్సింహయ్య గారు చెప్పినట్లు గత పది సంవత్సరాలుగా ఇంబ్యాలెన్సెస్ పెరిగిపోయాయి. ఇవ్వాళ వైద్యనాథన్ కమిటీ ఒప్పుకున్నందువల్ల ఈ ఇంబ్యాలెన్సెస్ అన్నీ ఒక్కసారిగా బ్యాలన్స్ అయిపోతాయి. తద్వారా పరిపుష్టి అవుతాయే తప్పవేరే భయపడాల్సిన పరిస్థితి లేదు. గౌరవ సభ్యులు వెంకట నరసయ్య గారు చెప్పినట్లు ఇంతకుముందు ప్రతి దారినపోయే ప్రతి వాడు కూడా పది రూపాయలు కట్టేస్తే సభ్యుడై ఓటర్‌గా నమోదయ్యి ఓటింగ్‌లో పాల్గొనే వాడు. కాని ఇవ్వాళ ఆ ఏరియాలోని వారే ఐదువేల రూపాయలు డిపాజిట్‌గా కట్టి ఓటర్‌గా పాల్గొంటే పెద్ద తప్పేం వుందని తెలియజేస్తున్నాను. గతంలో ఎవరో దారినపోయేవాడు కూడా ఓటర్ అయినప్పుడు ప్రస్తుతం

ఐదు వేల రూపాయల డిపాజిట్ కట్టిన ఆ ఏరియాలోని వారే ఓటర్ అవుతాడు తప్ప బయటి వారు కావటం లేదు. area of operation అనేది ఆ సొసైటీ పరిధి దాటిపోవటం లేదు. ఐదు వేల రూపాయలు డిపాజిట్ కట్టిన వారికి ఓటు హక్కు కల్పించటాన్ని అభ్యంతరపెట్టటమనేది ఎంత వరకు కరెక్ట్ సార్? ఇక వెంకటరెడ్డి గారు చెప్పినట్లు వడ్డీ రాయితీ అనేది ప్రధాన మంత్రి ప్యాకేజీకి సంబంధించింది. దాని గురించి మేమంతా కలెక్టివ్‌గా ప్రయత్నం చేస్తున్నాము. మన గవర్నమెంటు కూడా సానుకూలంగా ఉంది.రాష్ట్ర ప్రభుత్వానికి రు. 1200 కోట్ల అధికంగా భారం అయినప్పటికీ మన రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుని దగ్గర దగ్గర రు. 2000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వాటా 50 శాతం మేరకు భరించటానికి మొన్ననే ఫ్రెష్ ప్రపోజల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సబ్మిట్ చేసి వచ్చాము. దాని కొరకు ప్రయత్నం చేస్తున్నాము. అది సానుకూలంగా వస్తుందనే భావనతో ఉన్నాము. ఈ ప్రయత్నమంతా కష్టమైనా, నష్టమైనా ఇంత పెద్ద వ్యవస్థ అయినటువంటి సహకార రంగాన్నుంచి, దాని అజమాయిషీ నుంచి తప్పుకుంటున్నామనే బాధ ఉన్నప్పటికీ ఇది రైతుల కోసం, రైతులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ రోజున ఈ ప్రయత్నం తప్ప ఇంతకన్నా మరొకటి కాదని మనవి చేస్తున్నాను. ఇది సహకార రంగాన్ని పటిష్టం చేయటం తప్ప ఇంకొకటి లేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, రూరల్ ఎలక్ట్రికల్ కో ఆపరేటివ్ సొసైటీలకు మరొక సంవత్సర కాలపరిమితిని పెంచుతూ ఇవ్వాళ ఈ బిల్లును ప్రతిపాదించటం జరిగింది. ఈ సందర్భంగా ఒకటి, రెండు విషయాలను మీ ద్వారా సభ ముందు చెప్పాల్సిన అవసరమున్నది. గతంలో దాదాపు 8, 9 రూరల్ ఎలక్ట్రికల్ కో ఆపరేటివ్ సొసైటీలున్నప్పుడు ఈసభలోనే పెద్ద చర్చ జరిగింది. ఆ సొసైటీలు కొన్నింటిలో ఆస్తుల దుర్వినియోగం అయ్యాయి. అలాగే వాటికి వున్న మెటీరియల్ అంతా కూడా వేరే విధంగా దుర్వినియోగం అయ్యాయి. ఉదాహరణకు మా నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు రూరల్ ఎలక్ట్రికల్ కో ఆపరేటివ్‌సొసైటీలో దాదాపు ఐదు కోట్ల రూపాయల విలువైన ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయని ఆనాడు మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తావించటంతో ఆనాడున్న సహకార శాఖామాత్యులు దాని మీద విజిలెన్స్ కమిటీని వేయగా ఆ కమిటీ కూడా అది వాస్తవమేనని రిపోర్టు ఇవ్వటం జరిగింది. దీని వెనుక ఆనాడున్న శాసనసభ్యులు ప్రధానంగా వుండి ఆ ఐదు కోట్ల రూపాయల విలువైన ఆస్తుల దుర్వినియోగానికి పాల్పడటం జరిగిందని క్రిమినల్ కేసు కూడా రిజిస్టర్ కావటం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి గారిని అడిగేదేమంటే ప్రస్తుతం ఈ సొసైటీలు బహుశా ఏ ఒకటో, రెండో మూడో వున్నాయన్నారు. గతంలో అంటే రెండు మూడు సంవత్సరాల క్రితం ఈ ఆత్మకూరు రూరల్‌ఎలక్ట్రికల్ కో ఆపరేటివ్ సొసైటీని డిజాల్వ్ చేసి ట్రాన్స్‌కోలో మెర్జ్ చేశారు. అట్లా మెర్జ్ చేశాక ఆ కేసుల పరిస్థితి ఏమిటి? ట్రాన్స్‌కోకు ఉన్న ఆస్తుల పరిస్థితి ఏమిటి? ఆ ఐదు కోట్ల రూపాయల విలువైన ఆస్తులు కాని, మెటీరియల్ కాని రికవరీ అయ్యాయా? అట్లాగే ఆ క్రిమినల్ కేసు మీద తీసుకున్న చర్యలేమిటి? ఆ విషయాలు స్పష్టంగా చెప్పాల్సిన అవసరముంది. అంతే కాకుండా ఈ రూరల్ ఎలక్ట్రికల్ కో ఆపరేటివ్ సొసైటీలను ఆనాడు మంచి ఉద్దేశంతోపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిధులు కొరవడుతున్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకోవటానికి అవకాశమున్న విధంగా ఈ సొసైటీలను ఆ వేళ తీసుకొస్తే ఇవ్వాళ వాటన్నింటినీ రద్దు చేసుకునే పరిస్థితి వచ్చింది. అంతేకాకుండా గతంలో ఆ సొసైటీలలో మిసప్రాప్రియేషన్స్ కూడా జరిగాయి. కాబట్టి వాటిపై స్పష్టమైన వైఖరిని ఈనాడున్న ప్రభుత్వం చూపించకపోయినట్లయితే ఈనాడున్న రెండుమూడు సొసైటీలు కూడా ఆ విధంగానే దుర్వినియోగానికి గురి అయి వాటి ఆస్తులు కూడా అన్యాక్రాంతమయ్యే పరిస్థితి తలెత్తుతుంది. ఆనాడు దుర్వినియోగానికి పాల్పడిన శాసనసభ్యులు ఇదే సభలో ఉన్నారు. ఆనాటి క్రిమినల్ కేసుల పరిస్థితి ఏమిటి? వాటి ఆస్తుల పరిస్థితి ఏమిటనేది మంత్రి గారు వివరించాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, జనరల్‌గా మెర్జ్ అయినసొసైటీలకు సంబంధించిన అసెట్స్ అండ్ లయబిలిటీస్ అన్నీ కూడా ట్రాన్స్‌కోలో మెర్జ్ అయ్యాయి. ఈ స్పెసిఫిక్ కేసుకు సంబంధించిన వివరాలు తెప్పించుకొని గౌరవ సభ్యులకు తెలియజేయటం జరుగుతుంది.

CHAIRMAN: The question is:

> "That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2007 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

<u>clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title</u>

CHAIRMAN: There are no amendments to clauses 2 to 7, clause 1, Enacting Formula and Long Title, which are before the House. The question is:

> "That Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. LAKSHMINARAYANA: Sir, I beg to move:

> "That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2007 be passed."

SRI NOMULA NARASIMHAIAH: Sir, I am on protest.

CHAIRMAN: Narasimhaiah garu, what is your protest?

శ్రీ నోముల నర్సింహయ్యః సార్,నేను చాలా వివరంగా చెప్పాను. మా సోదరులు రామనారాయణ రెడ్డి గారు ఈ రెస్కోలకు సంబంధించి జరిగిన దుర్వినియోగం గురించి, దాని వెనకాల వున్న వారి గురించి స్పష్టంగా చెప్పారు. సీటు మారగానే మాట మారుతుందా సార్? మా రామనారాయణ రెడ్డి గారు కరెక్ట్‌గా చెప్పారు. ఆయన సీటు మారినా మాట మారలేదు. కాని మీకు సీటు మారి మాట మారింది. దాని వివరాలేమిటో చెప్పమంటే చెప్ప లేదు. నేననేదేమంటే వైద్యనాథన్ కమిటీ సిఫార్సుల వల్ల అనేక రకాలైన అనర్థాలు జరుగుతున్నాయి. రైతులకు ఈ సొసైటీ దూరమవుతుంది. రైతు కాని వారికి, నామ మాత్రపు రైతులకు, పెద్దలకు, ప్రైవేటుగా నడుపుకునే వారికిదగ్గరవుతుంది. పాపం మహాత్మా గాంధీ గారు పైనున్నారు. ఈ అంశాన్ని చూసి ఆయన ఆత్మఘోషిస్తుంది. ఆయన తీసుకొచ్చిన సహకార రంగం ఇది. అందుకోసం మంత్రి గారు ఎంత చెప్పినా బిల్లు పాస్ చేయమంటున్నారు. నేనేమంటున్నానుంటే రేపు మండలి వస్తున్నది. ఈ బిల్లును మండలికి పంపుదాము. ఎందుకంటే పెద్దల సభ అది. ఆ పెద్దల సభలో తలపండిన మేధావులు వస్తున్నారు. ఆ మేధావులు కూడా ఆలోచిస్తారు. వారు చెప్పింది కూడా వినడానికి సిద్ధంగా లేకుండా ఈపరిస్థితుల్లో ఈ

బిల్లును నెట్టుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. గౌరవనీయులు, పెద్దలు రోశయ్య గారికి బాగా తెలుసు. పెద్దల సభకి పంపితే మంచిది. దాని గురించి అక్కడి గౌరవ సభ్యులు కూడా మాట్లాడతారు.
సా.6.50

సార్, ఇప్పుడు ఆ సభ ఉద్దేశ్యం కూడా ఒక నిముషం చెప్పాలి. మనమేమో వయసుతో నిమిత్తం లేకుండా ఎన్నికవుతున్నాం . వారేమో తల పండిన మేధావులు , కౌన్సిల్‌కు ఎన్నికవుతున్నారు. అందుకని ఈ బిల్లును వారి సభకు పంపుదాం . అప్పటి వరకు దీన్ని వాయిదా వేసుకోమని చెప్పండి. దానికి కూడా ఒప్పుకోకపోవడం అత్యంత బాధాకరం . నేను సిపిఎం పార్టీ తరపున ప్రొటెస్ట్ చేస్తున్నాను.

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 2007 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

**<u>The Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2007</u>**

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2007 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

<u>clause 2 clause 1, Enactiong Formla and Long Title</u>

CHAIRMAN: I shall now put the clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KANNA LAKSHMINARAYANA, MINISTER FOR COOPERATION: Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions)
(Amendment) Bill, 2007 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2007 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 4. 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను ( రెండవ సవరణ) బిల్లు (2007/ ఎల్.ఎ.బిల్లు నెం.6 ) (ఆమోదించబడినది)

SRI KONATHALA RAMAKRISHNA, MINISTER FOR COMMERCIAL TAXES: Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2007 be taken into consideration."

CHAIRMAN: Motion moved.

శ్రీ కొణతల రామకృష్ణ : సార్, ఇది చాలా చిన్న అమెండ్‌మెంట్ . వ్యాల్యూ యాడెడ్ ట్యాక్స్ వచ్చిన తర్వాత సెక్షన్-38 ఐదవ సబ్‌సెక్షన్‌లో ఒక మార్పు తీసుకొస్తున్నాం . గతంలో వ్యాట్ వచ్చినపుడు కొన్ని సంస్థలకు ప్రత్యేక పరిస్థితుల్లో వారికి ట్యాక్స్ రీఫండ్ ఇచ్చే ప్రొవిజను సెక్షన్-38 లో సబ్ సెక్షన్ -5 లో పెట్టడం జరిగింది. యునైటెడ్ స్టేట్స్ కు సంబంధించి, ఫారెన్ ఎంబసీకి సంబంధించి, కాన్సులేట్‌కు సంబంధించి వారు అక్కడ చేసిన పర్చేజెస్ మీద వ్యాట్/లగ్జరీ ట్యాక్స్‌కు రీఫండ్‌కు క్లాజు వుండేది. అయితే subsequent గా కేంద్ర ప్రభుత్వానికి చెందిన External Affairs Ministry 6.10.2006 నాడు - యుఎస్ఏ గవర్నమెంటు భారతదేశానికి వారిచ్చే ట్యాక్స్ కన్‌సెషన్స్ విత్‌డ్రా చేసుకున్నారు కాబట్టి మనం కూడా ఇక్కడ విత్‌డ్రా చేసుకోవలసిన అవసర వుందని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కోరడం జరిగింది. దాని వల్ల ఈ అమెండ్‌మెంటు తీసుకరావడం జరిగింది. ఒక్క యుఎస్ఏ నే గాకుండా భవిష్యత్తులో ఒక enabling clause పెట్టుకుని denotify చేయడానికి, bilateral agreement వున్న దేశాలు ఏవైనా మార్పులు తీసుకొస్తే, వాటి ప్రకారం మనం కూడా మార్పులు తీసుకరావడానికి ఉద్దేశించిన అమెండ్‌మెంటు ఇది.

రెండోది - బెల్లానికి సంబంధించి Empowered Committee లో exempted category గా పెడితే, స్టేట్‌గవర్నమెంటు ఒక ఆప్షన్ ఇచ్చింది నాలుగు శాతం వ్యాట్ పెట్టుకోవచ్చుని. అయితే అన్ని రాష్ట్రాలలో బెల్లాన్ని exempted category గా క్రింద పెట్టడం వల్ల మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ట్యాక్స్‌ను తీసేస్తూ తీసుకొచ్చిన అమెండ్‌మెంటు ఇది.

అదే విధంగా చింతపండుకు సంబంధించి ఒక అమెండ్‌మెంటు వుంది. దాని మీద 4శాతం ట్యాక్స్ వుండేది, అది కూడా తొలగిస్తూ సభ్యుల ఆమోదం కోసం ఈ అమెండ్‌మెంట్ పెట్టడం జరిగింది. ట్యాక్స్‌ను తీసేస్తున్నామే తప్ప వేయడం లేదు. Original Empowered Committee లో ఈ రెండింటి మీద 4 శాతం ట్యాక్స్ వెయ్యాలని ఉండేది. మిగతా అన్ని రాష్ట్రాలలో బెల్లం మీద మొదటి సంవత్సరం తీసేయడం జరిగింది. Option for one year అని Empowered Committee లో చెప్పారు. కాని అక్కడ చూస్తే వన్ ఇయర్

కాకుండా సెకండ్ ఇయర్‌కు కూడా ఎక్స్‌టెండ్ చేస్తూ బెల్లం మీద అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు exemption ఇచ్చాయి. మిగతా రాష్ట్రాల వారి కాంపిటీషన్‌తో తట్టుకోలేకపోతున్నామని వర్తకుల తరపున కొంతమంది ప్రజాప్రతినిధులు రెప్రజెంట్ చేస్తే గౌరవ ముఖ్యమంత్రిగారు స్పందించి ఈ నిర్ణయం తీసుకున్నారు. చింతపండుకు సంబంధించి గిరిజన కోఆపరేటివ్ సంస్థ zero rated గా తీసుకోవడం జరిగింది. ఎక్కువ చింతపండును జిసిసి యే కొనుగోలు చేస్తోంది. నాలుగు శాతం వ్యాట్ ను చింతపండుకు కూడా తగ్గించడం జరిగింది. ఇవి చిన్న సవరణలు, గౌరవ సభ్యులు దయచేసి ఆమోదించాలని కోరుతున్నాను. ఈ విధంగా చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి లాభం లేదు, పైగా ప్రభుత్వానికి రూ. 8కోట్ల ట్యాక్స్ రాబడి తగ్గుతోంది. ఎప్పుడైతే నాలుగు శాతం ట్యాక్స్ తీసేయడం జరిగిందో ఆ మేరకు ఉత్పత్తిదారులకు కూడా రేటు పెరుగుతుంది. రైతులకు లాభదాయకంగా ఉంటుందనే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీని వల్ల రైతులకు గిట్టుబాటు ధర పెరుగుతుంది. ట్యాక్స్ బర్డెన్ తగ్గుతుంది కాబట్టి ఉత్పత్తులకు రేటు పెరుగుతుంది.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, మంత్రిగారు రెండు బిల్లులు ప్రవేశ పెట్టారు . ఒకటి – చింతపండు, బెల్లం మీద ట్యాక్స్ తొలగింపు, రెండు– ఫారెన్ ఎంబసీస్, ఇతర ఆర్గనైజేషన్స్‌కు కేంద్ర ప్రభుత్వం ఏదైతే విత్‌డ్రా చేసుకుందో ఇక్కడ మనం కూడా విత్‌డ్రా చేసుకోవాలని పెట్టిన బిల్లును టిఆర్‌ఎస్ పార్టీ తప్పకుండా సపోర్ట్ చేస్తుంది. బెల్లం, చింతపండు లాంటి నిత్యావసర వస్తువుల మీద నాలుగు శాతం వ్యాట్ ను తొలగిస్తామంటున్నారు. అదే విధంగా మిగతా ఇతర నిత్యావసర వస్తువుల మీద కూడా ట్యాక్స్ తొలగిస్తే వినియోగదారులకు, సామాన్య ప్రజానీకానికి ప్రయోజనం చేకూరే ఆస్కారం వుంటుంది. ఈ వ్యాట్ విత్‌డ్రా చేసుకోవడం వల్ల రైతాంగానికి ఎనలేని మేలు జరుగుతుందని మంత్రిగారు చెబుతున్నారు. మధ్య దళారీలు లబ్ధి పొందుతారే తప్ప రైతాంగానికి ఎటువంటి ప్రయోజనం కలిగే ఆస్కారమే లేదు. ఈ వ్యాట్ తగ్గించడం వల్ల గిట్టుబాటు ధరలు రైతాంగానికి లభ్యమయ్యేటట్లు చూడవలసిన బాధ్యత మంత్రిగారిపై వుందని విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే మిగతా నిత్యావసర వస్తువుల మీద కూడా మంత్రిగారు నాలుగు శాతం వ్యాట్‌ను విత్‌డ్రా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారి బిల్లు మాత్రం చిన్నదే. అయితే దీన్ని చూస్తుంటే ... "The Government of India, Ministry of External Affairs has requested the State Government to stop exemptions for refund of VAT or Luxury Tax to US Embassy and to issue notification to this effect. Accordingly, it has been decided to.." అని వుంది ఇక్కడ . దాని క్రిందేమో చింతపండు, బెల్లం అని ఉంది. యుఎస్ఏ ఎంబసీ ఈ నల్లబెల్లం, చింతపండు గురించి అడిగిందా? వీటిని ఎగుమతి చేస్తామని వచ్చారా? యుఎస్ఏ కు చింతపండు, నల్ల బెల్లానికి సంబంధమే లేదు. పప్పు, పచ్చి చేపలు కలిపి వండుకుంటారా? ఆవిధంగా వండుకుంటున్నట్లుగా వుంది ఈ బిల్లు . దేనికది వివరంగా వుంటే బాగుండేది. చింతపండు, బెల్లం మీద వ్యాట్ తీసేయడంవల్ల ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధర వస్తుందనే మాట చెప్పారు వారి వివరణలో . మంత్రి రఘువీరారెడ్డిగారు లేరు సభలో, అదే విధంగా ఆరోజు చెప్పిన మంత్రిగారు రెడ్యానాయక్‌గారు కూడా లేరు. రెడ్యానాయక్‌గారు ఏమన్నారంటే – చింతపండు చాలా ఎక్కువగా వుంది, అందుకే మా వాళ్లు కొనలేకపోతున్నారు, ధర తగ్గిపోయిందన్నారు. లేదండీ, చింతపండు చాలా తక్కువగా వచ్చింది ఈ రాష్ట్రంలో, పక్క రాష్ట్రంలో . అందుకనే ధర పెరిగిందని ర ఘువీరారెడ్డిగారన్నారు.

రా. 7.00

వారిద్దరికీ పొంతన లేదు. దీని వల్ల వినియోగదారుడికి లాభం చేకూరుతుందని వీరు అంటున్నారు. మా రాజయ్య గారు పక్కనే ఉన్నారు. పన్నెండు రూపాయలున్న చింతపండు ఆరు రూపాయలకు వెళ్లింది. ఎంత వెంటపడ్డా కాని ఉత్పత్తిదారునికి ధర రావడం లేదు. లాభం ఎవరికి వెళ్తుంది? 8 కోట్ల రూపాయల లభాం అని చెబుతున్నారు. ఈ 8 కోట్ల రూపాయలు ఎవరికి వెళ్తుంది? అసలు అమెరికన్ ఎంబసీ చెప్పింది ఏమిటి? వారికి వచ్చిన ప్రాక్టికల్ డిఫికల్టీస్ ఏమిటి, చింతపండు, నల్లబెల్లం ఆయన ఎక్కడకి తీసుకొనివెళ్లాడు? ఎవరికి తోచినట్లు వాళ్లు బిల్లు పెడితే ఎట్లా? ఒక్క మాటలో చెప్పాలంటే, అస్తవ్యస్తంగా బిల్లును తయారుచేస్తున్నారు. అక్కరలేని చట్టాలు. ఏదో అధికారికి బుర్రలో వస్తుంది, బుర్రలోకి రాగానే దానిని తీసి అక్కడ పడేస్తాడు. దానిని మనం ఇక్కడ ఆమోదించాలి. చిన్న బిల్లే, దీని వల్ల నీకు ఏమి లాభం, నీకు ఏ విధమైన డిఫికల్టీ వచ్చింది అనేవి లేకుండా ఈ రకమైన బిల్స్ పాస్ చేస్తే, మన చట్టసభలకున్న ఔన్నత్యం పెరగడం కాదు, తగ్గుతుందని నా అభిప్రాయం. అందుకని, మీరిచ్చే వెసులుబాటు 8 కోట్ల రూపాయలు ఉత్పత్తిదారుడికి వెళ్తే నేను సంతోషించేవాడిని. అది మధ్యదళారి దోచుకుతింటున్నాడు. అందుకని, ఈ రకమైన బిల్లును మేము అపోజ్ చేస్తున్నాము.

శ్రీ జి. దేముడు: అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి మాట్లాడతాను. ఇక్రిశాట్ సంస్థ తెలిసినదే. ఇది ఐక్యరాజ్యసమితి పరిధిలో ఉంటుంది. ఈ సంస్థ అప్పుడు, ప్రపంచవ్యాప్తంగా, ఉష్ణ మండలాలలో వర్షాలు తక్కువగా పడిన చోట, నీరు లేని దగ్గర, పరిశోధన చేసి, ఎటువంటి పంటలు వేస్తే అధిక దిగుబడి వస్తుందని, ఉష్ణ ప్రాంతంలో, అలాగే మెట్ట ప్రాంతంలో ఉన్న వర్షపాతం తక్కువగా ప్రాంతాలలో ఉన్న రైతాంగానికి, ఏ విధమైన విత్తనాలు చల్లుకుంటే అక్కడ ఎక్కువ పంట పండుతుందని వీరు పరిశోధన చేస్తున్నారు. దీని ఫలితంగా అనేక ప్రాంతాలలో పరిశీలన చేసి, అక్కడ ఏ విధమైన పంట వేస్తే ఎక్కువ పంట పండుతుందని చేస్తున్నారు. దీని వల్ల,ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాలలో అలాగే చెందబోతున్న దేశాలలో చాలా మంది రైతాంగానికి కొంత లాభం చేకూరుతుంది. ఈ యాక్ట్ వల్ల ఆ సంస్థ వాళ్లు ఏదైతే చెలిస్తున్నారో అది మళ్లీ వాపసు చేస్తున్నాము కనుక మరింత నాణ్యమైన విత్తనాలను అందించి రైతు బాగా పంట పండించుకోడానికి అన్ని ఏర్పాట్లు చెయ్యడానికి అవకాశం ఉంది. బెల్లానికి, చింతపండుకు మినహాయించామని చెప్పారు. గిరిజనులకు సంబంధించిన అటవీ ఉత్పత్తులు ఏవైతే ఉన్నాయో, అన్నింటి మీద వ్యాట్ తీసేస్తామని మంత్రి గారు అన్నారు. ఒక్క చింతపండుకి, బెల్లానికి ఇక్కడ చెప్పబడి ఉంది. దీనికి, దానికి సంబంధం లేదు. చింతపండు అటవీ ఉత్పత్తికి సంబంధించినది. దానికి తీసివేస్తున్నారు, మంచిదే. మిగతావి చాలా ఉన్నాయి. కుంకుడుకాయ, ఉసిరికాయ, అడవి తేనే ఉన్నాయి. అటవీ ఫలసాయం వచ్చేవి ఇంకా చాలా ఉన్నాయి. మంత్రి గారు వాటి మీద తీసివేస్తామని అన్నారు. వాటిపై కూడా వ్యాట్ ఎత్తివెయ్యాలని తమరి ద్వారా కోరుకుంటూ ఈ బిల్లును సపోర్ట్ చేస్తున్నాను.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు ఏదైతే, చింతపండు పై, బెల్లం పై ట్యాక్స్ తొలగించే బిల్లును తీసుకొస్తున్నారో, దానిని పూర్తిగా సమర్థిస్తున్నాను. ఇందులో, మంత్రి గారిని ఇంకేమి కోరుతున్నామంటే, ఫార్మర్స్, ప్రొడ్యూసెస్ అంటే రైతులు ఉత్పత్తి చేసే ఉత్పాదకాలన్నిటి మీద మరీ ముఖ్యంగా పేద ప్రజలు, నిత్యం వాడుకునే పప్పు, ఉప్పు, కారం, అల్లం వెల్లులి, సబ్బు, అగ్గిపెట్టెలు, వీటన్నిటి మీద వ్యాట్‌ను తొలగించడం వల్ల సన్నకారు రైతులకు సంబంధించిన వ్యవసాయ ఉత్పత్తుల పై తొలగించేందుకు కూడా ఈ బిల్లులోఇంక్లూడ్

చెయ్యాలి. బెల్లం గురించి మంత్రి గారు మాట్లాడారు. బెల్లం ఎవరూ కొనడం లేదు. మార్క్‌ఫెడ్ ద్వారా ఈ బెల్లాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడితే బాగుంటుందని మంత్రి గారిని కోరుతున్నాను. ఏదైతే నాలుగు శాతం తగ్గించారో, దాని వల్ల రైతులకు లాభం చేకూరుతుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు (రాజమండ్రి): అధ్యక్షా, 2005 సంవత్సరంలో ఈ బిల్లు ప్రవేశపెట్టబడింది. పన్నుల ఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్స్ ట్యాక్స్ యాక్ట్ మార్పుకు ఈ 12వ శాసనసభ శ్రీకారం చుట్టడం జరిగింది. 750 కోట్ల రూపాయలు నష్టం కలిగినా కూడా ఈ వ్యాట్‌ను ప్రవేశపెట్టారు. దీంట్లో చిన్న వ్యాపారులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా ఈ చట్టం ప్రవేశపెట్టడం, అందులో భాగంగా ప్రధానంగా చిన్న వ్యాపారులకు మేలు కలిగే విధంగా బెల్లం పైన వ్యాట్‌ను నాలుగు శాతం తగ్గించడం వల్ల ఇంచుమించుగా రాష్ట్ర ఆదాయానికి నష్టం కలిగే పరిస్థితి వస్తుంది. అయినా కూడా ఇవ్వాళ చాలా మంది వర్తకులు ఈ బెల్లం పైన అమ్మకం పన్ను ఉండడం వల్ల, సాధారణ కమిటీ ఇంచుమించుగా సంవత్సరం క్రితమే ఈ బెల్లం పై పన్ను తీసివెయ్యమని చెప్పినా, ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకొని, ఈ పన్ను రద్దు చెయ్యడం అనేది హర్షించదగ్గ విషయం. చింతపండు పై ప్రభుత్వం వ్యాట్ మినహాయించడం వల్ల ధర సగానికి సగం తగ్గుతుంది. గ్రెయిన్ అండ్ సీడ్స్ మర్చెంట్స్ అసోసియేషన్ వారు, వారిచ్చిన పేపర్ ప్రకటనలే దీనికి ఆధారం. రాష్ట్రప్రభుత్వం చేస్తున్నటువంటి మంచి పనులను హర్షించాలి. వారిచ్చిన పేపర్ ప్రకటనలు, మర్చెంట్స్ అందరూ కూడా దీని మీద సంవత్సరం నుండి చేస్తున్న ప్రయత్నానికి, మంత్రి గారు ఈ బిల్లు ద్వారా తీసుకురావడం నిజంగా చాలా హర్షించదగ్గ విషయం. వ్యాట్‌ను ప్రవేశపెట్టాలని గత తెలుగుదేశ ప్రభుత్వం ఎన్నోసార్లు ప్రయత్నం చేసి విఫలం అయ్యింది. ఇవ్వాళ ఈ ప్రభుత్వం ప్రయత్నించి, అమెండ్‌మెంట్స్ తీసుకొచ్చింది. బెల్లం పైన, చింతపండు పైన కాని రాష్ట్రప్రభుత్వ ఆదాయానికి నష్టం జరుగుతుంటాయి. దాని వల్ల అధికారుల వేధింపులు కూడా తగ్గుతాయి. ప్రత్యేకంగా దాని మీద ట్యాక్స్ లేకపోతే అధికారులు అక్కడికి వెళ్లే పరిస్థితి ఉండదు. కాబట్టి ఈ బిల్లును పూర్తిగా స్వాగతిస్తూ ఆమోదించమని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ.గఫూర్: అధ్యక్షా, స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ చదివినప్పుడు కొంచెం కన్‌ఫ్యూజన్‌గా ఉంది. మొదటి పార్ట్‌లో ఎంబిసీస్ అని చెప్పారు. సెకెండ్ పార్ట్‌లో వ్యాట్ నుండి మినహాయింపు అని అన్నారు. ఈ పన్ను మినహాయింపు ఏదైతే ఉందో అది ఉపయోగకరమే. ఏ వస్తువు మీద అయినా పన్ను తగ్గించడం వల్ల ఆ మేరకు ఉత్పత్తిదారునికి, సేకరించినవారికి ఉపయోగం జరుగుతుంది. దానికి అభ్యంతరం లేదు. చింతపండు మీద వ్యాట్ మినహాయిస్తున్నారు. అటవీ ఉత్పత్తులు చాలా ఉన్నాయి. గిరిజనులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యమంత్రి గారి దగ్గరకి కొంత మంది వెళ్లారు, ముఖ్యమంత్రి గారు సూచించారని ఆయన చెప్పారు. నేను అనేది ఏమిటంటే, మంత్రి గారు సూమోటోగా తీసుకొని, అటవీ ఉత్పత్తులు ఏవైతే ఉన్నాయో, గిరిజనులకు కాస్త రిలీఫ్ ఇచ్చేవి, వాటిని కలిపేటువంటి పద్ధతిలో, భవిష్యత్‌లో అయినా వ్యాట్‌ను మినహాయిస్తే మంచిది. ఆ మేరకు తప్ప, ఈ పన్ను మినహాయింపుకు వ్యతిరేకం కాదు. అస్తవ్యస్తంగా తయారుచేసిన దానికి మేము వ్యతిరేకం.

CHAIRMAN: Jaggery and Tamarind are big relief to us.

రా. 7.10

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, గౌరవసభ్యులు నోముల నర్సింహయ్య గారు పొరపాటుగా అర్థం చేసుకున్నారు. ఇందులో వేరు వేరు సవరణలున్నాయి. సెక్షన్ 38లో, అది వేరే సవరణ. జాగరీ గాని టామరిండ్ గాని గతంలో షెడ్యూల్ 4 లో ఉండేవి, షెడ్యూల్. 1 లోకి చేరుస్తూ ఇలా ఇదొక సవరణ. ఇవి రెండూ కలిపి చదవడం వల్ల కన్‌ఫ్యూజ్ అయ్యారు. అమెరికన్ ఎంబసీ జాగరీ మీద తీసి వెయ్యమని అడగలేదు. టామరిండ్ మీద ట్యాక్స్ వెయ్యమని అడగలేదు. దానికి, దీనికి సంబంధం లేదు. పిలకకి గడ్డానికి ముడి పెడుతున్నట్లు మాట్లాడారు నర్సింహయ్య గారు. ఆయన సామెతలు బాగా చెబుతారు కాబట్టి వారికే వర్తిస్తుంది. ఏదైనా వ్యాట్ చట్టం వచ్చాకా చాలా మందికి రిలీఫ్ వచ్చింది. వ్యాట్ ప్రవేశపెట్టినప్పుడు, సుమారు 750 కోట్ల రూపాయల విలువ చేసే ట్యాక్స్ రేట్స్ తగ్గించడం వల్ల సామాన్యులకి రిలీఫ్ వచ్చింది. గవర్నమెంట్ దృష్టిలోకి వచ్చిన అన్నింటిపై చాలా మట్టుకు సాధ్యమైనంతవరకూ వెసులు బాటు కల్పించే ఏర్పాట్లు చేస్తున్నాము. ఈ ఏడాది కూడా ఎల్.పి.జి, కిరోసిన్ లలో ట్యాక్స్ తగ్గించాము, గతంలో ట్యాక్స్ ఎక్కువగా ఉండేది. గిరిజన ప్రొడాక్ట్స్ విషయంలో దేముడు గారు, గఫూర్ గారు ఏదైతే ప్రస్తావించారో, వాటికి సంబంధించి గతంలో ఎగ్జెంప్షన్ ఇచ్చాము. గిరిజన కార్పొరేషన్ ద్వారా అటవీ ఉత్పత్తులన్నీ అమ్మకం జరుగుతున్నాయి. జీరో ట్యాక్స్ రేటెడ్‌గా పెట్టుకొని షెడ్యూల్.2లో ఇంక్లూడ్ చేయ్యడం జరిగింది. గిరిజన కార్పొరేషన్ తీసుకున్న అటవీ ఉత్పత్తులు వేటిపైన కూడా ట్యాక్స్ లేదు. దాని వల్ల అందరికీ బెనిఫిట్ అవుతుంది. వారు మెన్షన్ చేసిన అన్ని ఉత్పత్తులు కూడా ఆ క్యాటగిరీలోకి వస్తాయి. శశిధర్ రెడ్డి గారు సాల్ట్ మొదలగున వాటిపై ఈసారికే మినహాయింపు ఇచ్చారని అన్నారు. ఎల్.పి.జి గ్యాస్ కూడా 16 శాతం ఉండేది ఇప్పుడు నాలుగు శాతం ఉంది, కిరోసిన్ పైన 8 శాతం ఉంటే, నాలుగు శాతానికి తగ్గించడం జరుగుతుంది. ఇంకా ముఖ్యమైన నిత్యావసర వస్తువుల పై రాజేందర్ గారు ఇతర గౌరవసభ్యులు ప్రస్తావించారు. నిత్యావసర వస్తువుల విషయంలో అవకాశం ఉన్న చోట తగ్గిస్తూనే వస్తున్నాము. వీటి విషయంలో గౌరవసభ్యులు ఇచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకొని సాధ్యాసాధ్యాలను పరిశీలించే పరిస్థితి ఉంటుంది. సూర్యప్రకాశ రావు గారు ఈ బిల్లును సమర్థించారు. షుగర్‌కేన్ ప్రొడక్షన్ ఈ ఏడాది ఎక్కువ ఉంది కాబట్టి దానికి సంబంధించిన పర్చేస్ గురించి అడిగారు. ఇది యాక్చువల్‌గా నాకు సంబంధించినది కాదు. నా పక్కన ఉన్నటువంటి కొలీగ్‌ది. ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేసి, చెరుకు ఉత్పత్తి చేసే రైతులకు ఏ రకంగా మేలు చెయ్యాలనేది ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తుంది. ఈ విషయంలో నెక్ట్స్ బిల్లు కూడా ఒకటి ఉంది. రేపు డిస్కషన్ ఎట్లాగో ఉంది కాబట్టి షుగర్ ఫ్యాక్టరీ వారిచ్చిన ఆదేశాలన్నీ కూడా సభకు తెలియజేస్తాము. మీ ద్వారా ఈ బిల్లును ఆమోదించమని మరొక్కసారి తెలియజేస్తున్నాను.

శ్రీ జి. దేముడు: మంత్రి గారు ఒక మాట అన్నారు. మంత్రి గారికి సంబంధించినది కాకపోయినా, ఈ అటవీ ఉత్పత్తులన్నీ జి.సి.సి ద్వారా కొనుగోలు చేస్తున్నామని చెబుతున్నారు. అలా కొనడంలేదు. వాళ్లకు అవసరం వచ్చినవి, లాభం వచ్చేవి మాత్రమే కొంటున్నారు.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, మంత్రి గారికి గతంలో ఒక రిప్రజెంటేషన్ ఇచ్చాము. ఇతర రాష్ట్రాలలో పౌల్ట్రీ సప్లిమెంట్స్‌కి ట్యాక్స్ లేదు. మన రాష్ట్రంలో కూడా దానిని అమలు చెయ్యాలని మంత్రి గారికి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చాము. ఈ రాష్ట్రంలో కూడా దానిని కన్సిడర్ చెయ్యాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ప్రధానంగా ఈ బిల్లులో ఉద్దేశించిన అంశాలను గురించి నోముల నర్సింహయ్య గారు, గఫూర్ గారు మాట్లాడారు. ఒకే ఒక అంశం మీ దృష్టికి తీసుకొస్తున్నాను. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఈస్ట్ గోదావరి జిల్లాలలో చింతపండు ప్రధానమైన పంట. అటవీ ఉత్పత్తులు సేకరించేది గిరిజనులు. ప్రభుత్వం, వారికి తక్కువ రాయితీ ఇస్తుంది. గత సంవత్సరం వారి దగ్గర నుండి పన్నెండు రూపాయలకు కొంటే, ఈ సంవత్సరం ఆరు రూపాయలకు కొంటున్నారు. మా గిరిజనులందరూ, జి.సి.సి ద్వారా ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలని చెప్పారు. దానిని ప్రభుత్వం పట్టించుకోలేదు. హైదరాబాదులో కిలో చింతపండు ధర అరవై రూపాయలు పలుకుతుంది.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, సీడ్ సప్లిమెంట్స్‌కి ఎగ్జెంప్షన్ ఇవ్వడం జరిగింది. వేరే రకంగా దీని పై ఎనిమిది శాతం నుండి నాలుగు శాతానికి తగ్గించడం జరిగింది. వెటర్నరీ మెడిసిన్స్ విషయంలో కూడా పది శాతం నుండి నాలుగు శాతానికి తగ్గించడం జరిగింది. ఇలా చాలా మట్టుకు వెసులుబాటు కల్పించడం జరిగింది. సీడ్ సప్లిమెంట్స్ ఎగ్జెంప్టెడ్ క్యాటగిరీలో ఉన్నాయి.

CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2007, be taken into Consideration."

(Pause)

The motion was adopted and the Bill was considerd.

CHAIRMAN : Now, I shall put the clauses to vote. There are no amendments to clauses 2,3 and 1, Enacting Formula and Long Titile which are before the House.

Now, the question is :

" ThatClauses-2 and 3, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-2 and 3, Clause-1, Enacting Formula and Long Titlewere added to the Bill.

CHAIRMAN : Now, I shall request the Minister to move the motion for Passing the Bill.

SRI KONATHALA RAMA KRISHNA : Sir, I beg to move :

" That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2007 be passed."

CHAIRMAN : Motion moved.

Now, the question is :

" That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2007 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed

## 5. 2007, ఆంధ్రప్రదేశ్ చెరుకు (సరఫరా, కొనుగోలు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు (2007/ ఎల్.ఎ.బిల్లు నెం.5) (ఆమోదించబడినది)

DR. J. GEETA REDDY : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) (Amendment) Bill, 2007 be taken into Consideration."

CHAIRMAN : Motion moved. Now, I will request the Minister to explain the salient features of the Bill.

DR.J. GEETHA REDDY: This is a very small bill. ఇక్కడ ఏమయ్యిందంటే, అమెండ్‌మెంట్ అఫ్ సెక్షన్.3 అఫ్ ఏ.పి. షుగర్‌కేన్ రెగ్యులేషన్ అఫ్ సప్లై అండ్ పర్చేస్ యాక్ట్ 61 లో Minister for Sugar should become the Chairperson of this Advisory Committee అని ఉంది. ఇంతవరకూ అగ్రికల్చర్ మినిస్టర్ దీనికి ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. పరిశ్రమల శాఖామంత్రి, చెక్కర శాఖామంత్రి మెంబర్స్‌గా ఉన్నారు. ఇంకా ఇతర మెంబర్స్ కూడా, వేరే కాంపొజిషన్ ఉంది who are the Members అని, తరువాత చెబుతాను నేను. ఈ శాఖను విడదీసి, ఈ శాఖకు స్వాతంత్ర్యం ఇచ్చిన తరువాత చెక్కర శాఖా మంత్రి స్వతంత్ర్యంగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. అందుకని, దానికి అడ్మినిస్ట్రేషన్ పర్పసస్‌కి చాలా అనుకూలంగా ఉంటుంది. చెక్కర శాఖా మంత్రిని అడ్వైజరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌ని చెయ్యమని ఈ బిల్లు చెప్పడం జరుగుతుంది. ముందు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో విలీనమై ఉంది. ఇప్పుడు it has been separated out. దీని ద్వారా ఎన్నో రెగ్యులేషన్స్‌లో supply of the sugar to the sugar factories by sugarcane growers agreement మనం చూసుకోవచ్చు. Payment of cane price to the suppliers చూసుకోవచ్చు. తరువాత declaration of sugar prices... ఇవన్నీ ఛైర్‌పర్సన్ చూసుకుంటారు. Constitution of the sugarcane Advisory Committee ప్రతి మూడేళ్లకి జరుగుతుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకోవాలి. ఇది చాలా సింపిల్ అమెండ్‌మెంట్, దీంట్లో పెద్దగా డిస్కస్ చెయ్యవలసింది ఏమి లేవు. Nothing is there. This is a very simple amendment. I hope the Members will cooperate.

శ్రీ జి. దేముడు: అధ్యక్షా, బిల్లును మేము వ్యతిరేకించడం లేదు. ఏ మంత్రి ఉంటారు అనే దాంట్లోకి వెళ్లడం లేదు. రైతులకు సంబంధించి మాట్లాడుతూ మేము అన్ని రంగాలలో రైతులను ఆదుకుంటాము, మూతపడ్డ ఫ్యాక్టరీలను తెరుస్తామని చెప్పారు. షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించి కొన్ని మూతపడ్డాయి వాటని తెరిపించారు. తెరిచిన తరువాత, అదే షుగర్ ఫ్యాక్టరీలలో కొన్ని రకాల ఆందోళనలు జరుగుతున్నాయి. రైతు ఒక రకమైన ఆందోళన చేస్తుంటే, అక్కడ పనిచేస్తున్న ఎంప్లాయిస్ ఇంకొక రకమైన ఆందోళన చేస్తున్నారు. కార్మికులకు 1995 నాటి జీతాలే ఇస్తున్నారు. ఆ జీతాలు పెంచడం లేదని వారు ఆందోళన చేస్తున్నారు. నిజాం షుగర్స్‌కి వచ్చేసరికి దాని పై ఒక హౌస్ కమిటీ వేశారు. ఈ హౌస్ కమిటీలో నేను కూడా ఒక మెంబర్‌ని. 2002 సీజన్ నుండి 2007 వరకు ప్రభుత్వం, నిజాం డక్కన్ షుగర్స్ యాజమాన్యం వారు బకాయి ఉన్న డబ్బులు అంటే చెరుకుకు బిల్లులు చెల్లించవలసిన బిల్లు ఎంత ఉందంటే 15 కోట్ల రూపాయలు ఉంది. ఈ సంవత్సరం ఇప్పుడు చెల్లించవలసిన బిల్లు 18 కోట్లరూపాయలు ఉంది. అందులో నుండి తీసి వేసిన కార్మికులు 65 మంది చనిపోయారని రిపోర్ట్‌లో వచ్చింది. వాళ్ల పిల్లలు రోడ్డున పడ్డారు. తిండి లేక ఆకలిచావులతో అలమటిస్తున్నారు. హౌస్‌కమిటీ నిర్థిష్టమైన విషయాలతో ప్రభుత్వానికి పంపించింది.

ఆ విషయంలో ప్రభుత్వం తూ.చ తప్పకుండా పరిశీలించి అమలుపరచవలసియున్నది. కానీ ఇంతవరకు అమలుపరచకపోవడంవల్ల నేను నా ఆవేదన వ్యక్తంచేస్తున్నాను. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే సభాసంఘం ఇచ్చిన సూచనలను కూడా పరిశీలించి, ఇంప్లిమెంట్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, నేను ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి నాకున్న అనుభవం మేరకు చెబుతున్నాను. పెద్దలు శ్రీ రోశయ్యగారు బయటకు వెళ్లారు. కోనేరు రంగారావు, జానారెడ్డిగారు సభలో ఉన్నారు. ఈ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నేను ఈ సబ్జెక్టు సంబంధించిన అంశాలను ప్రభుత్వ దృష్టికి అధికారులు ఇటువంటి విషయాలను తేవద్దు. ఇదంతా ప్రభుత్వ బిజినెస్ అయినా కనీసం ఈ అంశాల్ని గురించి మాట్లాడితే మా మనసులో ఉన్న బాధ కొంచెమైనా తగ్గిపోతుంది. మంత్రి శ్రీమతి గీతారెడ్డిగారిని నేను అభినందిస్తున్నాను. వారిని ఛైర్‌పర్సన్‌గా పెట్టాల్సిందే. ఇంతకు ముందు వ్యవసాయమంత్రిగా ఉన్నవారు ఈ కమిటీకి ఛైర్మన్‌గా ఉండేవారు. వారు చాలా పవర్‌ఫుల్ అనుకున్నాను. కానీ ఈ బిల్లు తెస్తున్నందుకు ఆయన మనస్తాపం చెంది సభకు వచ్చినట్లు లేరు. వారు సభలో ఉన్నా, లేకున్నా మాకు వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. ఇప్పుడు ఛైర్‌పర్సన్‌గా వస్తున్న చక్కెర శాఖమంత్రిగారైనా సరే దీనికి సంబంధించిన బిల్ పాసైన తరువాత చెరకు రైతులకు ఉపయోగకరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మీకు ఏ రకమైన అధికారాలు లేకపోవడంవల్ల మీరేమి చర్యలు తీసుకోలేకపోయారని మన సోదరులు చెప్పినారు. నిజాం సుగర్స్‌కు సంబంధించి కొన్ని నిర్దిష్టమైన చర్యలు అనగా వర్కర్స్‌కు సంబంధించి గానీ, రైతులకు సంబంధించి గానీ అదనపు భారం పడని చర్యలు కూడా తీసుకోకుండా ప్రక్కన పెట్టారు. రెండరవది కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలకు ప్రభుత్వం ఇచ్చే రేటు కాకుండా వారు బయట అడ్డగోలు రేటుకు అమ్ముకుంటున్నారు. కానీ రైతులకు మాత్రం గిట్టుబాటు ధర చెల్లించకుండా రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టిలో ఉందా, అధికారుల దృష్టిలో ఉందా? వారిని కంట్రోల్ చేసే పరిస్థితిలో ప్రభుత్వం, అధికారులు లేరు. కానీ నేను ఈ బిల్లును మేం సపోర్ట్ చేస్తున్నాను. కావున ఈ సందర్భంగా మీరు క్యాటగారికల్‌గా రైతులకు సంబంధించిన పూర్తి విషయాలను పరిశీలించి, రైతులకు తగిన న్యాయం చేస్తారా? అందుకోసం మీరు ప్రయత్నం చేస్తారా? మీరు ఛైర్‌పర్సన్ అయితే ఏమవుతుంది? వ్యవసాయ శాఖమంత్రిగారు ఛైర్మన్‌గా ఉంటే ఏమవుతుంది. తల పగలగొట్టుకోడానికి ఏ రాయి అయితేనేమి. అందుకోసం రైతుకు అనుకూలంగా ఉండడంకోసం మీరేమి చర్యలు తీసుకుంటారని నేను అడుగుతున్నాను.

శ్రీమతి ఎం .పద్మా దేవేందర్‌రెడ్డి: అధ్యక్షా, చక్కెర శాఖ మంత్రి గీతారెడ్డిగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను సమర్థిస్తున్నాను. ఏ మంత్రిగారు సలహా మండలికి ఛైర్మన్‌గా ఉన్నా మాకు అభ్యంతరం లేదు. చెరకు రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. గతంలో ఎన్నడూ మనం చెరకు రైతుల ఆత్మహత్యల గురించి వినలేదు. మా మెదక్ జిల్లాలో ఇటీవల చెరకు రైతు ఆత్మహత్య చేసుకొన్నాడు. ఛైర్ పర్సన్‌గా శ్రీమతి గీతారెడ్డిగారు ఉంటే రైతుల బతుకులు ఏమైనా మారుతాయా అనే విషయం ప్రభుత్వం తేల్చాలి. షుగర్ ఫ్యాక్టరీల మీద ప్రభుత్వ అజమాయిషీ లేదు. ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయో, లేదో అర్థం కాని పరిస్థితులున్నాయి. నేడు చెరకు రైతులందరూ కూడా వారికి పర్మిట్లు దొరక్క, అగ్రిమెంట్లు ఉన్నప్పటికీ ప్రభుత్వం సకాలంలో వారి రెస్క్యూకి రాక ఇబ్బందులకు గురవుతున్నారు. టన్నుల

కొద్దీ చెరకు  చెరకు ఫ్యాక్టరీల ముందు ఉంటున్నది.  నాన్ అగ్రిమెంట్ ఏరియాలలోని చెరకు ఫ్యాక్టరీలు సడెన్‌గా మూసివేస్తున్నారు.  నాన్ అగ్రిమెంట్‌వారికి ట్రాన్స్‌పోర్టు ఛార్జెస్ కూడా గిట్టడంలేదు.

ఛైర్మన్ః బిల్లు మీద మాట్లాడండి.

శ్రీమతి ఎం .పద్మా దేవేందర్‌రెడ్డిః  అధ్యక్షా,  బిల్లు మీదనే మాట్లాడుతున్నాను.  మంత్రిగారు ఛైర్‌సర్సన్‌గా వస్తే రేపటినుంచి కనీసం రైతుల సమస్యలు సాల్వ్ చేస్తారా అని గుర్తు చేస్తున్నాను.  వారు చైర్‌పర్సన్‌గా వచ్చిన తరువాత సమస్యలు పరిష్కరించాలి.  గత వారంరోజుల క్రితమే కాల్ అటెన్షన్ ఇచ్చాం. చెరకు రైతుల సమస్యల మీద సభలో చర్చించాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేశాం, కానీ ప్రభుత్వం దానిమీద చర్య తీసుకోలేదు.  ప్రభుత్వం కనీసం స్టేట్‌మెంట్ అయినా ఇవ్వలేదు.  ప్రభుత్వం మాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు.  ఇప్పుడు బిల్లు మీద మాట్లాడే అవకాశం కూడా ఇవ్వడంలేదు.

(అంతరాయం)

ఛైర్మన్ః బిల్లుమీద స్పెసిఫిక్‌గా మాట్లాడండి.

శ్రీమతి ఎం .పద్మా దేవేందర్‌రెడ్డిః  అధ్యక్షా, మెదక్ జిల్లాలో రెండు, మూడు చెరకు ఫ్యాక్టరీలు మూసివేశారు.  మంత్రిగారేమో నాకు ఛైర్‌పర్సన్‌గా అధికారాలివ్వండి, నేను చేయగలుగుతానని చెబుతున్నారు. ఖండసార ఫ్యాక్టరీలు మూసివేశారు.  లక్ష్మాపూర్‌లో నిన్ననే షుగర్ ఫ్యాక్టరీలు మూసివేశారు.  ఆ ఫ్యాక్టరీల ఎదుట మూడు, నాలుగు వేల టన్నుల చెరకు ఉంది.  దానిని తెరిపించడానికి ప్రయత్నం చేస్తారా?  మెదక్ జిల్లాలో అలా చాలా షుగర్ ఫ్యాక్టరీలు మూసివేస్తున్నందున రైతుల పరిస్థితి ఏమిటి?

ఛైర్మన్ః  మీరు ఒక రిప్రజెంటేషన్ ఇవ్వండి.

శ్రీమతి ఎం .పద్మా దేవేందర్‌రెడ్డిః  అధ్యక్షా, మంత్రిగారు నాకు అధికారాలు లేవు, వేరే వారు అధికారంలో ఉన్నారు.  నేను చైర్‌పర్సన్‌గా ఉంటే సమస్యలు పరిష్కరిస్తానని మంత్రిగారు చెప్పారు.  కనీసం వారు ఫ్యాక్టరీలు ఓపెన్ చేపించి, చెరకు కొనుగోలు జరిపించే చర్యలు తీసుకోవాలి.  అధ్యక్షా, మీరు కాంగ్రెస్‌వారికి గంటలు, గంటలు సమయమిస్తున్నారు.  తెలంగాణకు చెందిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి సమయమివ్వడంలేదు.  నేను తెలంగాణా గురించి మాట్లాడడంలేదు.  అధ్యక్షా,  ఈ బిల్లులో మహిళలెవ్వరినీ మాట్లాడనివ్వలేదు.  నేను  నిజాం షుగర్ ఫ్యాక్టరీపై సభా సంఘంలో మెంబర్‌ను.  నా ఆవేదన ఏమంటే పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ప్రిన్సిపల్ సెక్రటరీ పన్వర్‌గారు గతంలో యనమల రామకృష్ణుడుగారు క్యాబినెట్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు........

మిస్టర్ ఛైర్మన్ః  ఒక్క నిమిషం వినండి.  You please listen to me.  You can come in a different form.  Kindly speak on the Bill.  Otherwise I will give mike to Sri Kishan Reddy.

శ్రీమతి ఎం .పద్మా దేవేందర్‌రెడ్డిః  అధ్యక్షా,  దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్లు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌కు ఆయనను ప్రిన్సిపల్ సెక్రటరీగా వేశారు.  కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకవస్తున్నాను.

(మైక్ కట్ చేయబడింది)

రా.7-30

ఛైర్మన్: మీరు బిల్లును బలపరుస్తున్నారా?

శ్రీమతి ఎం .పద్మా దేవేందర్‌రెడ్డి: అధ్యక్షా, మొదటిసారి నేను బిల్లును బలపరుస్తున్నాను. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ పన్వర్‌గారిని తీసివేస్తామని మొదటిసారి చెరకు కొనుగోలు సలహా మండలికి ఛైర్‌పర్సన్‌గా వస్తున్న చెరకు శాఖ మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ చెరకు సలహా కమిటీకి ఈరోజు నుంచి కొత్త చైర్‌పర్సన్‌గా చెరకు శాఖామంత్రిగారిని వేస్తున్నారు. ఇంతకు ముందు వ్యవసాయ శాఖమంత్రిగారు ఛైర్మన్‌గా ఉన్నారు. ఇప్పుడు షుగర్ మినిస్టర్‌గారు ఛైర్‌పర్సన్‌గా నియమించబడుతున్నారు. ఛైర్మన్‌గా అయిన తరువాత చెరకు రైతుల సమస్యలు చెప్పుకోవాలి కదా? మరి బిల్లు ఎందుకు తెచ్చారు. ఇక్కడ ఒక విషయం వినండి. ఈ రోజు చెరకు సలహా మండలికి ఛైర్ పర్సన్‌గా చెరకు శాఖమంత్రిగారిని నియమించడానికి ఈ బిల్లును తెచ్చారు. చెరకు మంత్రిగారే చెరకు సలహా మండలికి చైర్‌పర్సన్‌గా వస్తున్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి ప్రత్యేకంగా సభా సంఘం వేయడం జరిగింది. ఆ విషయం మీకందరికీ తెలుసు. సభాసంఘం వేసిన తరువాత ఆ ఫ్యాక్టరీలను సందర్శించి, స్పీకర్‌గారికి రిపోర్టు కూడా ఇవ్వడం జరిగింది . కనుక ఆ రిపోర్టును ఇంప్లిమెంట్ చేయాలి కదా. దీనిలో రెండు డిమాండ్స్ చేస్తున్నాను. మొదటిది కార్మికులందరికీ ఉద్యోగాలిస్తామని చెప్పారు. రఘువీరారెడ్డిగారు ఆ విషయం పట్టించుకోలేదు. ఆ రిపోర్టు సమర్పించే సమయంలో ముఖ్యమంత్రిగారిని కూడా కలిశాం. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి సిబ్బంది క్వార్టర్లకు సంబంధించి వీఆర్ఎస్ తీసుకున్నవారికి తిరిగి కేటాయించాలి. వీఆర్ఎస్ తీసుకొన్న ఉద్యోగుల నుంచి ఈ క్వార్టర్ల బకాయిల కింద సొమ్ము పట్టుకున్నారు. ఆ కుటుంబాలలోని మహిళలను చూసైనా ఆ క్వార్టర్లను కార్మికుల పరం చేయాల్సిందిగా సభా సంఘం కోరినా అప్పటి ఛైర్మన్ శ్రీ రఘువీరారెడ్డిగారు పట్టించుకోలేదు. ఇప్పుడు ఈ బిల్లు పాసైన తరువాత ఛైర్‌పర్సన్‌గా రానున్న శ్రీమతి గీతారెడ్డిగారైనా పట్టించుకుని, ఆ సభాసంఘం రిపోర్టును ఇంప్లిమెంట్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.శశిధర్‌రెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ చెరకు సరఫరా మరియు కొనుగోలు (క్రమబద్ధీకరణ) బిల్లును పూర్తిగా నేను సమర్థిస్తున్నాను. ఎందుకంటే శ్రీమతి గీతారెడ్డి అజమాయిషీలో అటు చెరకు సరఫరా గానీ, ఇటు కొనుగోలుగానీ ఖచ్చితంగా నూటికి నూరు శాతం జరిగి చెరకు రైతులకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నాను. గతంలో ఎక్కడా కూడా చెరకు రైతులు ఆత్మహత్యలు చేసుకోలేదు. కానీ మొన్నటికి మొన్న నా నియోజక వర్గంలో ఒక చెరకు రైతు ఆత్మహత్య చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం లక్షా యాభై వేల రూపాయలు ఆ రైతు కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ విధంగా ఇక ముందు చెరకు రైతులు ఆత్మహత్య చేసుకోకుండా నివారించేందుకు గీతారెడ్డిగారు ఇక ముందు ఒక్క మెదక్ జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా క్రషింగ్ కాకుండా అగ్రిమెంట్, నాన్ అగ్రిమెంట్ చెరకు ఇంకా చాలా ప్రాంతాలలో ఉంది. తమరిద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి ఏమిటంటే చివర చెరకు గడ క్రషింగ్ అయ్యేవరకు చక్కెర ఫ్యాక్టరీలు నడిపించేందుకు చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ ఎన్.సుబ్రహ్మణ్యం (సూళ్లూరుపేట)ః అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ షుగర్‌కేన్ అడ్వైజరీ కమిటీ బిల్లును పూర్తిగా బలపరుస్తున్నాను. 46 సంవత్సరాల తర్వాతైనా సంబంధిత శాఖ మంత్రి ఈ కొనుగోలు, సరఫరా అడ్వైజరీ బోర్డుకు ఛైర్‌పర్సన్‌గా ఉండడం, వ్యవసాయా శాఖామంత్రి మరియు పరిశ్రమల శాఖామంత్రి ఈ కమిటీలో సభ్యులుగా ఉండడం చాలా హర్షించదగ్గ విషయం. ఈ సందర్భంగా మంత్రిగారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. చెరకు పండించే రైతులనుంచి ఉత్తమ రైతును ఎంకపికచేసి చెరకు ఉత్పత్తిలో మెళకువలను పాటించే నిష్ణాతులను కూడా ఈ కమిటీలో సభ్యులుగా నియమించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా చెరకు పండించే రైతులు ప్రస్తుతం చాలా ఇబ్బందులు పడుతున్నందున, మంచి చెరకు ఎన్నుకొనే విధంగా, మ్యాన్యూర్స్ ఏ విధంగా ఉపయోగించాలి, చెరకు కోతలో ఏవిధమైన మెళకువలు పాటించాలనే విషయాలపై చెరకు రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులు ఏర్పాటుచేసేందుకు చర్యలు చేపట్టాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాసులురెడ్డిః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ, చెరకు కొనుగోలు సలహా కమిటీకి అధ్యక్షులుగా ఉన్న వ్యవసాయ శాఖ మంత్రి స్థానే చక్కెర శాఖమంత్రిని అధ్యక్షులుగా నియమించేందుకు ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు. ఇలా సంబంధిత శాఖామంత్రినే కొనుగోలు సలహా కమిటీ ఛైర్మన్ ఉండడం మంచి వాతావరణం. అలాగే చెరకు పండించే రైతులకు నూతన పద్ధతులు, వ్యవసాయ సూచనలు చేయడంతోబాటు తమరిద్వారా గౌరవ మంత్రిగారికి కొన్ని సూచనలు చేస్తున్నాను. సహకార రంగంలోని చెరకు ఫ్యాక్టరీలను గత ప్రభుత్వం పూర్తిగా అమ్మివేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరువాత శాసనసభ్యుల కోరికమేరకు కొన్ని ఫ్యాక్టరీలను తిరిగి తెరిపించడం జరిగింది. కావున వాటిని పట్టిష్టం చేసుకోవలసిన అవసరం, బాధ్యత ప్రభుత్వం మీద కూడా ఉంది. సహకార చక్కెర కర్మాగారాలు బాగా పటిష్టం కావాలంటే అనుబంధ సంస్థలను ఏర్పాటుచేసుకోవలసిన అవసరముందని గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అవసరాన్ని బట్టి మార్కెట్ ఇంటర్వెన్షన్ కావాలని ప్రభుత్వా న్ని కోరుతున్నాను. చెరకు పండించే రైతుకు ప్రస్తుతం టన్నుకు పదకొండు వందల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. చక్కెరకు తగినంతగా రేటు లేకపోయినా రైతు సంక్షేమ రాష్ట్రం కాబట్టి రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని టన్నుకు పదకొండు వందల రూపాయలు చెల్లించే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. రైతుకు ఇంకా ఎక్కువ ఇవ్వవలసిన అవసరముంది. మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా చెరకు రైతులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. స్థానికంగా ఉన్న చెరకు రైతులనుంచి ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ చెరకు రైతులను ఈ కమిటీలో సభ్యులుగా చేర్చడంద్వారా ఈ కమిటీని విస్తరించాలని మీద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.సత్యనారాయణ (తాడేపల్లిగూడెం)ః అధ్యక్షా, చెరకుకు సంబంధించి రెగ్యులేషన్, సప్లై అండ్ పర్చేస్ గురించి 1961లో చేసిన చట్టానికి ఈరోజు సవరణ తీసుకరావడాన్ని నేను స్వాగతిస్తున్నాను, సమర్థిస్తున్నాను. ఇప్పటివరకు ఈ కమిటీ వ్యవసాయ శాఖ ఆధీనంలో ఉండి, వ్యవసాయ శాఖమంత్రిగారు చెరకు సలహా కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించేవారు. కమిటీలో పరిశ్రమలకు సంబంధించి, ఇతరులు కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. చెరకు రైతుకు సంబంధించినంతవరకు వ్యవసాయశాఖ ఆధీనంలో ఉన్నప్పటికీ, చక్కెర పరిశ్రమలు చక్కెర శాఖామంత్రిగారి ఆధీనంలో ఉంటున్నాయి. చెరకు రైతులకు ఏవైనా ఇబ్బందులు వారు పండించిన పంటకు సంబంధించి గానీ, చెరకు ధర విషయంలోగానీ, చక్కెర ఫ్యాక్టరీలు బకాయిలు

చెల్లింపుల విషయంలోగానీ ఇంటర్వీన్ కావడానికి పరిపాలనాపరంగా కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని 2002-03 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్ధతు ధర కోస్తా ప్రాంతానికి సంబంధించిన కొన్ని ఫ్యాక్టరీలు చిన్న వెసులుబాటును ఆధారం చేసుకొని సుమారు పదిహేను కోట్ల రూపాయలు రైతులకు చెల్లించకుండా ఆపివేశారు. గత ప్రభుత్వం చక్కెర కర్మాగారాల వారికి మద్ధతు పలికినందున చెరకు ఫ్యాక్టరీలు రైతులకు అన్యాయం చేసి, కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తెచ్చుకొని ఇప్పటివరకు కూడా ఆ చెల్లింపులు చేయలేదు. ఇటువంటి విషయాలను వ్యవసాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలోని కమిటీ చూస్తుంటే పరిపాలనాపరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి కాబట్టి చెరకు సలహా మండలికి ఛైర్‌పర్సన్‌గా చక్కెర శాఖామంత్రిని నియమించడం అన్ని విధాలుగా సమర్థనీయం. ఈ సవరణను సమర్థించిన తరువాత ముఖ్యమంత్రిగారితో చర్చించి 2002-03 సంవత్సరానికి సంబంధించి గత ప్రభుత్వ హయాంలో చక్కెర ఫ్యాక్టరీలు రైతులకు చెల్లించకుండా నిలిపివేసిన సుమారు పదిహేను కోట్ల రూపాయలను త్వరలో రైతులకు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. ప్రస్తుత తరుణంలో చెరకు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారి పంట ఖర్చులన్నీ పెరుగుతున్నాయి. చెరకు కోత ఖర్చులుగానీ, రవాణా ఖర్చులుగానీ విపరీతంగా పెరిగాయి కానీ వారికి గిట్టుబాటు ధర రావడంలేదు. కావున మంత్రిగారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సలహా కమిటీ అధ్యక్షులుగా రాబోతున్న మంత్రిగారు రైతులకు న్యాయం చేసే విధంగా వారికి ఉన్న వెసులుబాటును ఉపయోగించి న్యాయం చేయవలసిందిగా కోరుతూ, ఈ బిల్లును నేను సమర్థిస్తున్నానని తెలియజేస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి ): అధ్యక్షా, నేను ప్రసంగించేందుకు సమయమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లుకు నేను సంపూర్ణ మద్ధతు ఇస్తున్నాను. వారు ఛైర్‌పర్సన్‌గా వచ్చిన తరువాత మెట్‌పల్లిలోని షుగర్ ఫ్యాక్టరీని ఒకసారి సందర్శిస్తే బాగుంటుంది. షుగర్ ఫ్యాక్టరీకి వెళ్లే రోడ్లు సరిగా లేవు, రోడ్డు వంతెనలు సరిగా లేవు. ఫ్యాక్టరీని ఒకసారి సందర్శించి గానీ లేక నేరుగా ఇక్కడనుంచి ఉత్తర్వులు ఇచ్చి అయినా రోడ్లు, వంతెనలు మరమ్మతులు చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా.జె.గీతారెడ్డి: అధ్యక్షా, నేను తీసుకొచ్చిన సవరణ చాలా చిన్న సవరణ. ఈ సవరణపై ఇంత మంది మాట్లాడతారని నేను అనుకోలేదు. ఈ సవరణకు మద్ధతిచ్చినందుకు నేను ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక మహిళగా నాకు మద్ధతిచ్చినందుకు మహిళలందరి తరపున నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. సభ్యులు చాలా అంశాలు లేవనెత్తారు.

రా . 7 . 40

చూస్తుంటే ఈ ఎమెండ్‌మెంట్‌లో పేరు మార్పే ఉంది కానీ, రేపు కాల్ ఎటెన్షన్‌లోమోషన్ చాలా చర్చ చేసుకోవచ్చు . పద్మా దేవేందర్ రెడ్డిగారు చెప్పి వెళ్లి పోయారు . నేను కూడా రెడీగా వున్నాను . రోజూ లిస్ట్‌లో వస్తుంది . నేను రోజూ రెడీగా ఉన్నాను . దేముడుగారు మాట్లాడుతూ, దివాళా తీసిన సుగర్ ఫ్యాక్టరీల గురించి గుర్తుచేశారు . చాలా సంతోషం . ఈ సభలో తెలియాలి . ఇది రైతు ప్రభుత్వం డా . వైఎస్ రాజశేఖర రెడ్డిగారు రైతు బాంధవుడు . గత ప్రభుత్వం ఏదైతే నిర్లక్ష్యం చేసి 18 సుగర్ కర్మాగారాలలో 7 అమ్మి వేయడం జరిగిందో ఆ తరువాత తక్కినవి మనము రివైవ్ చేయడం జరిగిందని గుర్తు చేసినందుకు సంతోషిస్తున్నాను . రైతులను ఎలా ఆదుకోవాలో, మొదటిరోజు నుండి

రైతులకు ఉచితకరంటు ఇచ్చిన ప్రభుత్వం అలాంటి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా డా . వైఎస్ రాజశేఖర రెడ్డిగారు ఉన్నారు . వాళ్లకు ఉన్న సమస్యలు శాలరీస్ వంటి విషయాలు చూడాలని అంటున్నారు . అక్కడ వున్న సమస్యలన్ని పరిశీలించి తగుచర్యలు తీసు తీసుకుంటామని దేముడుగారికి చెబుతున్నాను . నిజాం సుగర్స్ మీద హౌస్‌కమిటీ గురించి చెప్పడం జరిగింది . దానిపై **P.E.** డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీతో మాట్లాడాను . చాలా రోజుల నుండి కూడా రిపీటెడ్‌గా మాట్లాడుతుంటే ఆయన దగ్గర రిపోర్టు ఉంది . 300 పేజీల రిపోర్టు చాలా సుదీర్ఘంగా, కూలంకషంగా ఉన్నదానిని చదివి ఒక నిర్ణయం తీసుకున్న తరువాత as per the rules of Legislative Assembly - తప్పనిసరిగా లెజిస్లేటివ్ అసెంబ్లీకి వస్తుంది . We will wait for the comment of the P.E. Department on the recommendations made by the House Committee. నరసింహా రెడ్డిగారికి చెప్పేదేమిటంటే, నాకు తెలిసినంతవరకు ఇది స్టడీ చేయడానికి మూడు నెలల వ్యవధి ఉంటుంది . ఇది పూర్తి కాగానే వాళ్లు రిపోర్టు మనకు అందజేస్తారు . నోము లనర్సింహయ్యగారు ఎన్ఎస్ఎఫ్ గురించి అడిగారు . ప్రైస్ కంట్రోల్ చేయడంలేదు, చేయాలని అంటున్నారు . రైతులను ఆదుకోవాలని అంటున్నారు . పద్మా దేవేందర్ రెడ్డిగారు కేన్‌ఫార్మర్ స్యూసైడ్ చేసుకున్నారు ఆదుకోవాలని అంటున్నారు . మొన్ననే ఎక్స్‌గ్రేషియా ఒకటిన్నర లక్షలు మా శశిధర రెడ్డిగారు కూడా చెప్పడం జరిగింది . ఈ ప్రభుత్వం సత్వరం స్పందించి ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది . ఇది బిల్ గురించి మాట్లాడాల్సిన విషయం . నాన్ ఎగ్రిమెంట్ కేన్ చాలా మిగిలిపోయిందని చెప్పారు . దానిపై చాలా చర్యలు తీసుకుంటున్నాము . రేపు డీటెయిల్స్ చెబుతాను . ముఖ్యమంత్రిగారి స్థాయిలో 2 మీటింగ్స్, మా స్థాయిలో రెండు మీటింగ్స్, ప్రిన్సిపల్ సెక్రటరీ లెవెల్లో మీటింగ్ పెట్టి నాన్ ఎగ్రిమెంట్ కేన్ తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పడం జరిగింది . మామూలుగా క్రషింగ్ సీజన్ నవంబరు నుండి ఏప్రిల్ వరకు ఉంటుంది . ఇంకా రెండు నెలలు అయినా ఫరవాలేదు జూన్ వరకు క్రషింగ్ పూర్తిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది . మా మెదక్ జిల్లాలో జివిస్ఆర్ ఫ్యాక్టరీ తెరవనందుకు సమస్య వచ్చింది . ఒప్పందం ప్రకారం 4 లక్షల టన్నుల చెరకు ఇస్తారు . కొన్ని కారణాల వలన జాప్యం జ రిగింది . సమస్య ఉత్పన్నం అయింది . అయితే ఈ రోజు శుభవార్త ఏమిటంటే, నేను ఘంటాపథంగా చెప్పగలను, ఎన్నోసార్లు పిలిపించి వారిపై వత్తిడి తేవడం, దానికనుగుణంగా ఈ రోజు ఉదయం 9 గంటలకు ఆ చెరకు ఫ్యాక్టరీ తెరవబడిందనే సంతోషకరమైన వార్త తెలుపుతున్నాను . దాని మూలంగా చెరకురైతు ఎలాంటి సమస్య లేకుండా ఎగ్రిమెంట్, నాన్ ఎగ్రిమెంట్ చెరకు కూడా తీసుకుని క్రషింగ్ చేస్తారనే విషయం వారు తెలియజేస్తున్నారు . ఖండసారి ఫ్యాక్టరీ క్లోజ్ అయింది అని అన్నారు . వారి స్వంత నియోజకవర్గం రామాయంపేట, వెల్దుర్తిలో అది ఓపెన్ అయిందని తెలియజేస్తున్నాను . Though, she is not present in the House at the moment, I would like to inform the same to her. లక్ష్మాపూర్‌లో బాయిలర్ ఫెయిలయింది . రిపేరు పూర్తి కాగానే స్టార్ట్ అవుతుంది . కిషన్ రెడ్డిగారు హౌస్‌కమిటీ గురించి చాలా చెప్పారు . ఉన్న లేబర్‌కు జాబ్ ఇవ్వాలని చెప్పారు . విఆర్ఎస్ ఇవ్వాలని చెప్పారు . ఇవన్నీ మేము సపోర్టివ్‌గా పాజిటివ్‌గానే వున్నాము . మా స్వంత జిల్లా నుండి శశిధర రెడ్డిగారు సపోర్ట్ ఇచ్చారు . వారికి నా కృతజ్ఞతలు . వారు కూడా స్యూసైడ్ కేసుల గురించి ప్రస్తావించారు . ఆత్మహత్యలు జరగకుండా చూడాలంటే, ముందుజాగ్రత్త చర్యలు అన్నీ తీసుకుంటాము . నాన్ ఎగ్రిమెంట్ కేన్ గురించి చెప్పారు . ప్రతి ఒక్కటి క్రష్ అవుతుంది . సుబ్రహ్మణ్యంగారు నెల్లూరు జిల్లా కు సంబంధించి సపోర్టివ్‌గా మాట్లాడుతూ , కేన్‌ఫార్మర్స్ అందులో ఉండాలని అన్నారు . కమిటీలో ఎవరు ఉంటారని చెబితే మీకు ఐడియా వస్తుంది . మెంబర్స్

ఎలాగూ ఉంటారు . మినిస్టర్స్ ఉంటారు, సుగర్, హార్టికల్చర్ , ఇండస్ట్రీస్ ఉంటారు . హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ ఉంటారు . సుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి 7 మంది సభ్యులు, ఖండసారి యూనిట్స్, 9 మంది కేన్‌గ్రోవర్స్ ఉంటారు కాబట్టి తప్పనిసరిగా ఈ ఎమెండ్‌మెంట్‌లో అన్ని విషయాలు పొందుపరచబడినాయి . శ్రీనివాస రెడ్డిగారు , కోవూరు సపోర్ట్ చేశారు . సిఎస్ఎల్ రివైవ్ గురించి చెప్పారు . కృతజ్ఞతలు . డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి ఆధ్వర్యంలో ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు . నిర్వీర్యం కాబడిన చక్కెర కర్మాగారాలు అమ్మేశారు . వాటిని రివైవ్ చేయడమే కాకుండా రు . 32 కోట్ల లాభాలతో నడిపించారు . సిక్ ఇండస్ట్రీస్‌గా వచ్చినవాటిని ఈ ప్రభుత్వం రు . 32 కోట్ల లాభాల వైపు నడిపించడం అంటే అతిశయోక్తి కాదు . చిన్న విషయం కాదు . ఏ పద్ధతిలో ఆదుకుంటున్నామో, ఎలా నడిపిస్తున్నాము అనేదానికి నిదర్శనం అని తెలియజేస్తున్నాను . వారు చెరకు రైతులను కమిటీలో వేయాలని అన్నారు . కొట్టు సత్యనారాయణ గారు మాట్లాడుతూ 2002 03 లో కొన్ని అవకతవకలు జరిగాయి, ఆ టైంలో రైతులకు రు . 15 కోట్లు డబ్బు బకాయి చెల్లించాలని తెలియజేశారు . The matter is now pending before the Hon'ble Supreme Court for final hearing. After that we will certainly follow the court orders.

ఇక రాములు, మెట్‌పల్లి, వారు చెబుతూ రోడ్స్ చెరకురవాణా వలన పాడైపోయినాయని అన్నారు . మీరు సుగర్ సెస్‌లో చేయించుకోవచ్చు . తప్పకుండా ఆదేశాలు ఇస్తాము . టూర్ కూడా అన్నారు అది కూడా ఏర్పాటుచేస్తాము . కరీంనగర్ ఎన్నికల సందర్భంగా వారు ధర్నా చేసినపుడు టూర్ చేయిస్తామని చెప్పాము . ఇంకా చాలా విషయాలు ఉన్నాయి . కొన్ని చూచాయగా చెప్పాను . రేపు కాల్ ఎటెన్షన్ మోషన్ వస్తే చాలా విషయాలు చెబుతాను . చెంకు పంట సభ్యులు చెప్పినట్లుగా ఈ సంవత్సరం చాలా ఎక్కువగా వేశారు . ఎందుకు ఎక్కువ వేశారు అంటే మంచి వాతావరణం, మంచి ప్రభుత్వం పాపం ఆశలు పెట్టుకుని ఎక్కువగా వేస్తే 160 లక్షల టన్నులు ఈసారి వేశారు . గత సంవత్సరం 120 లక్షల టన్నులయితే ఈ సంవత్సరం 160 లక్షల టన్నులు వేయడం జరిగింది . దానివలన కొన్ని ఇబ్బందులు వచ్చాయి . వాటిని అధిగమిస్తాము . ఫ్యాక్టరీలలో కూడా డిలే అయింది . యాజమాన్యం వెంటపడి తెరిపించేవిధంగా చేశాము . ఎక్కడ సమస్య వచ్చినా స్పందించాము . అందరినీ పిలిపించి మాట్లాడి తప్పనిసరిగా ప్రతి రైతును ఆదుకోవాలి, రైతుకు ఎలాంటి సమస్య రాకుండా ఉండాలని చెప్పడం జరిగింది కాబట్టి ఎమెండ్‌మెంట్ కాకుండా ఇతర విషయాలు నన్ను అడిగారు . ఈ రోజు స్పందించాను . ఇంకొక రోజు దీని గురించి మాట్లాడవచ్చు .

**రా.7.50**

Sir, now I will request the Hon'ble Members once again to extend their co-operation in passing the Bill

MR. SPEAKER : Now, the question is :

" The Andhra Pradesh Sugarcane (Regulation of Supply ad Purchase) (Amendment) Bill, 2007. be taken into Consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered .

CHAIRMAN : Now, I will put the clauses to vote.

Clauses-2and 1, Enacting Formula and Long Title

"There are no amendments to Clauses-2 and 1, Enacting Formula and Long Title and they are before the House."

Now, the question is :

"That Clauses-2and 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-2 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

CHAIRMAN : Now, I shall request the Minister to move the motion for passing the Bill.

DR. J. GEETHA REDDY : Sir, I beg to move :

" That the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) (Amendment) Bill. 2007" be passed.

CHAIRMAN : Motion moved.

Now, the question is:

"" That the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) (Amendment) Bill. 2007" be Passed.

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 6. 2007, ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయాల (సవరణ) బిల్లు

**(2007/ ఎల్.ఎ.బిల్లు నెం.4 ) (ఆమోదించబడినది)**

CHAIRMAN : Now, shall request the Minister for Higher Education to move the motion for consideration of Andhra Pradesh Universities (Amendment) Bill, 2007.

SRI P. VENKATESWARA RAO : Sir, I beg to move :

" That the Andhra Pradesh Unviersities ( Amendment) Bill, 2007 be taken into Consideration."

CHAIRMAN : Motion moved. Now, discussion on the Bill.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : అధ్యక్షా, నల్గొండ జిల్లాలో నల్గొండ యూనివర్సిటీ స్టార్ట్ చేయబోతున్నాము. కాబట్టి దీని మీద పెద్దగా డిస్కస్ చేయవలసిన అవసరం లేదనుకుంటున్నాను. ఈ బిల్లును అందరూ ఆమోదిస్తారనుకొంటున్నాను.

అయితే బిల్లుకు సంబంధం లేకపోయినా, యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించిన వివరాలు చెప్పదలచుకున్నాను. నల్గొండకు సుమారు 8 కి.మీ. దూరంలో నార్కెట్‌పల్లి--నల్గొండ రహదారిలో గల అనపర్తి-ఎల్లారెడ్డిగూడెం మధ్యలో నల్గొండ యూనివర్సిటీ ఏర్పాటు కొరకు స్థలం చూడటం జరిగింది. 301 ఎకరాలు కావాలని ప్రపోజల్ పెట్టారు. ఆల్‌రెడీ 110 ఎకరాల గవర్నమెంట్ ల్యాండ్ అక్కడ ఉంది. మిగతా 190 ఎకరాల్ని సేకరించవలసి ఉంది. అక్కడ వాటర్ ప్రాబ్లమ్ లేదు. రోడ్డు, రైల్వే, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ యూనివర్సిటీ పరిధిలో 83 డిగ్రీ కాలేజీలు, 13 పి.జి. కాలేజీలు మొత్తం 96 కాలేజీలున్నాయి. ప్రస్తుతం గవర్నమెంట్ నాగార్జున డిగ్రీ కాలేజీలో స్టార్ట్ చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం రూ. పది కోట్లు కేటాయించడం జరిగింది. కాబట్టి, తొందర్లోనే యూనివర్సిటీ పెడతాము. కాబట్టి నల్గొండ యూనివర్సిటీని ఏర్పాటు చేసేందుకు వీలు కల్పించే ఈ బిల్లును సభ ఆమోదం తెలుపవలసిందిగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ : గౌరవ మంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఎందుకంటే మా వెనుకబడ్డ తెలంగాణకు మరో యూనివర్సిటీని అదనంగా ఇచ్చినందుకు. ఈ మధ్య కాలంలో ఎవరు ఏది మాట్లాడినా ఇది హైటెక్ యుగమని, రాకెట్ యుగమని అంటున్నారు. కాని హైటెక్ సిటీ పక్క పొంటే రంగారెడ్డి, మెదక్ జిల్లాలు ఉన్నాయి. ఈ జిల్లాల్లో ఇప్పటికీ నిరక్షరాస్యులు కొంత మంది మంత్రాలు వేస్తున్నారనే నెపంతో వ్యక్తుల్ని చంపేసిన ఉదంతాలు బోలెడు ఉన్నాయి. తెల్లారి పేపరు తిరగేస్తే ఇవే కనపడతాయి. ఎడ్యుకేషన్ డిమాండ్ ఎట్లాగో రాదు, కాబట్టి ఈ బిల్లు సందర్భంగా అయినా అందరికీ అయిదు, పది నిమిషాలు టైమ్ ఇవ్వండి. ఈనాడు ప్రతి మనిషికి విద్య ఎంత అవసరమో ఇలాంటి ఉదంతాలు సూచిస్తున్నాయి. విద్యాపరంగా మన రాష్ట్రం దేశంలో 26వ స్థానంలో ఉందంటే మనమంతా సిగ్గుతో తలదించుకోవాలని దీన్ని బట్టి తెలుస్తోంది. విద్య లేనిదే అభివృద్ధి రాదు అనేది తేటతెల్లమవుతున్నది. అందుకే మానవవనరుల్ని అభివృద్ధి చేయాలని చెప్పేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాగా కృషి చేస్తున్నాయి. మానవ వనరులు అంటే కేవలం శారీరక శ్రమే కాదు, క్రియేటివిటీతో కూడిన, క్వాలిటేటివ్ ఛేంజెస్‌తో కూడిన మానవ వనరుల్ని తీసుకుని రావలసిన అవసరం ఉంది. 20,30 సంవత్సరాల క్రితం అప్పటి అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని యూనివర్సిటీలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈవేళ ఏది సాధించాలన్నా, విద్య లేనిదే ముందుకు పోయే పరిస్థితి లేదు. ఈ దేశంలో కాని, ఈ రాష్ట్రంలో కాని ప్రతి మనిషి తన కాళ్ల మీద తాను బతకాలంటే, తప్పకుండా విద్య అవసరం. విద్య లేకుండా, సమాజాన్ని అర్థం చేసుకోకుండా ముందుకు పోయే ఆస్కారం లేదు. ప్రతి రోజు పేపర్ చూస్తే, మోరల్ వాల్యూస్ లేకుండా, unethical గా ఎన్నో రకాల హింసలు జరుగుతున్న విషయాల్ని మనం చూస్తూనే ఉన్నాము. ఈవేళ సమాజం ఎంతో చెడిపోయిందనే భావన సర్వత్రా వినిపిస్తోంది. అటువంటి సందర్భంలో రాష్ట్రంలో విద్యను బాగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం తీసుకుని వచ్చిన ఈ బిల్లు హర్షించదగ్గది. హైదరాబాద్‌లో పది జిల్లాలు ఉన్నప్పటికీ, హైదరాబాద్ జిల్లా రెండు జిల్లాలతో సమానం. తెలంగాణలోని హైదరాబాద్‌లో ఉన్న యూనివర్సిటీలు అందరికీ సంబంధించినవి. ఇది కనుక తీసేస్తే, మనకు ఇప్పుడు నిజామాబాద్‌లోని

యూనివర్సిటీ, నల్గొండలో పెట్టబోయే యూనివర్సిటీ కలుపుకుని మొత్తం మూడు అవుతాయి. కాని కాలేజీలు వేయి వరకు ఉన్నాయి...

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : మూడు కాదు, నాలుగు ఉన్నాయి.

శ్రీ ఇ. రాజేందర్ : ఉస్మానియా యూనివర్సిటీ తీసేస్తే, మూడు యూనివర్సిటీలే ఉన్నాయి. గతంలో కూడా మేము చెప్పాము. ఇప్పుడు మంత్రిగారు చెప్పిన మాటల్లోనే, కాలేజీలు ఎక్కువ అయిపోయాయి, వాటిని సక్రమంగా మేనేజ్ చేయలేకపోతున్నాము, అందుకుని పరిపాలనా సౌలభ్యం కోసం కొన్ని యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తున్నామని అంటున్నారు. అది వాస్తవం. ఎందుకంటే, తెలంగాణ ప్రాంతంలో వేయి కాలేజీలు పైగా ఉన్నాయి, వాటిని సరిగా మేనేజ్ చేయలేకపోతున్నాము. ఆ సందర్భంగా నల్గొండ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం చాలా సంతోషం. అయితే దయచేసి, మంత్రిగారికి ఒకటే నా విజ్ఞప్తి. విద్యపైన ఖర్చు పెట్టే ప్రతి రూపాయిని ఖర్చుగా చూడకూడదు. దాన్ని ఇన్‌వెస్ట్‌మెంట్‌గా గుర్తించాలి. మనం మన పిల్లల్ని ఎందుకు చదివిస్తున్నాము? వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడటం కోసం. ఇన్‌వెస్ట్‌మెంట్‌గా చూస్తే, దాని ఫలితాలు తిరిగి మనకు అందుతాయి. దాని వల్ల మానవ వనరులు అభివృద్ధి అయ్యే ఆస్కారం ఉంటుంది. కాబట్టి జిల్లాకు ఒక యూనివర్సిటీ చొప్పున తప్పకుండా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా గౌ. మంత్రిగారిని కోరుతున్నాను. మా కరీంనగర్‌లో ఒక విశ్వవిద్యాలయం, ఆదిలాబాద్‌లో మరో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ప్రభుత్వానికి, బిల్లును ప్రవేశపెట్టిన మంత్రిగారికి అభినందనలు తెలియచేస్తున్నాను. మాకు చాలా భయం ఉండేది. తీరా ఈ యూనివర్సిటీని హైదరాబాద్‌కు సమీపంలో ఎక్కడ పెడతారో అని. హైదరాబాద్‌లో నల్గొండ చౌరస్తా కూడా ఉంది. అక్కడ పెడతారామో అని భయం ఉండే. మా మంత్రిగారితోపాటు, అన్ని పార్టీల వాళ్లం సి.ఎం.ని కలిసి యూనివర్సిటీని నల్గొండలోనే పెట్టమని చెప్పాము. జానారెడ్డిగారి ఇంటరెస్టుతోపాటు, ఇంకొకటి కూడా ఉండే. అయినాసరే, జానారెడ్డిగారు నల్గొండలోనే పెట్టాలని కోరారు. నల్గొండ జిల్లా అంటే నాగర్జునసాగర్ వద్ద పెడతారేమో అని కూడా భయపడ్డాం. జానారెడ్డిగారు కూడా ఈ విషయంలో కొంత త్యాగం చేశారు. కాబట్టి వారికి కూడా ధన్యవాదాలు. నేనేమంటున్నాను అంటే, ఆల్‌రెడీ పి.జి. కాలేజ్ సెంటర్ ఉంది. ఇప్పుడు అనుకుంటున్న ఎల్లారెడ్డిగూడెం దగ్గర 110 ఎకరాలు ఉంది. మనం ఇంకొక 200 ఎకరాలు తీసుకోవాలనుకుంటున్నాము. దీన్ని ముందుగా ఎన్.జి. కాలేజ్ ప్రెమిసెస్‌లో స్టార్ట్ చేస్తే బాగుంటుంది అనుకుంటున్నారు. మనం ఇప్పుడు మార్చి, ఏప్రిల్ నెల్లోలోకి వచ్చేశాము. వచ్చే అకడమిక్ ఇయర్‌కు ఒక మూడు, నాలుగు మాసాలు మాత్రమే మిగిలింది.

రా.8.00

ల్యాండ్ ఎక్విజషన్ కోసం యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. తీసుకుని కనస్ట్రక్షన్ స్టార్టు చేస్తే కనీసం ఒకటి రెండు సంవత్సరాలలో పూర్తి అవుతుంది. అందువల్ల తక్షణం ఇస్తే మంచి ప్రయోజనం ఉంటుంది. యూనివర్సిటీలు మానవ వనరుల అభివృద్ధికి చిహ్నంగా ఉంటాయన్నది ఎవరూ కాదనలేని సత్యం. ఇదే సందర్భంగా మానవ వనరుల అభివృద్ధి కొరకు విశ్వవిద్యాలయాలలో మంచి నిష్ణాతులైన ప్రొఫెసర్స్ను నియమించాలి. ఈ ప్రొఫెసర్సుకు అభద్రతా భావం ఉండకూడదు. ఉంటే ఏ రకంగా మంచి మానవ వనరులను చేకూర్చగలుగుతారు? ఇప్పటికే చాలా ఖాళీలు ఉన్నాయి. ఆ వెకెన్సీలు ఫిలప్ చేసి

, ప్రత్యేకంగా నల్గొండకు వస్తున్న ఈ విశ్వ విద్యాలయం పూర్తి స్థాయిలో ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నల్గొండ జిల్లా ఈ మధ్య కాలంలో విద్యలో ముందుకు వచ్చినప్పటికీ ఇంకా ఉన్నత విద్యకోసం అన్ని రకాల సహాయ సహకారాలు అవసరం .

సెల్ఫ్ ఫైనాన్సు కోర్సెస్‌కు సంబంధించి ఒక ఆలోచన చేయండి. మీరు యూనివర్శిటీలు తెస్తున్నారు. ప్రత్యేకంగా పి.జి.లో సెల్ఫ్ ఫైనాన్సు కోర్సెస్ ఎస్సి, ఎస్‌టి పిల్లలకు పెట్టేక, కనీసం వారికి రియింబర్స్‌మెంట్ డబ్బు ఇవ్వలేకపోతున్నాము. అందువల్ల చదువు మధ్యలో చాలించి వెళ్లిపోతున్నారు. నల్గొండలో పెట్టినప్పుడు సెల్ఫ్ ఫైనాన్షియల్ కోర్సెస్ కాకుండా అదనంగా అణగారిన, బడుగు బల హీన వర్గాల పిల్లలకు సంబంధించి ఉన్నత విద్యను విశ్వ విద్యాలయంలో ఏ రకంగా అందించగలము అనేది చూడాలి. ఆ బాధ్యత ప్రభుత్వంపై ఉంది. దీనికి సంబంధించి వెంటనే చర్యలు తీసుకోండి. జిల్లా ఇన్‌చార్జి మినిష్టరు, జిల్లా మినిష్టరు, కలెక్టరు అక్కడ ఉన్న జిల్లా ఎమ్మెల్యేలు అందరినీ పిలిస్తే మేము అన్ని రకాలుగా సహకరించి భూమి ఇప్పించడం, ఏ రకంగా చేయాలనే సలహాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

ఈ బిల్లుకు సంబంధించి అభినందనలు తెలియజేస్తూ, అడ్వాన్సుగా కూడా అభినందనలు మరొక దానికి తెలియజేస్తున్నాము. యూనివర్శిటీలలో ప్రైవేటుపరం చేయకుండా ఉంటే అభినందనలు తెలియజేస్తాము. ఈ మధ్య మీడియాలో బాగా నానింది. ఇంటలెక్చ్యువల్స్, మేధావులు యూనివర్శిటీలను ప్రైవేటుపరం చేశాక మనకు మిగిలింది ఏమిటని ఆందోళన చెందుతున్నారు. అటువంటి ఆలోచన, అభిప్రాయం ఎవరు కల్పించినా, సరస్వతీ దేవిని అసలు పేదవారికి కాకుండా పెద్ద వారికి ఇచ్చే విధంగా ఉంటుంది. ఇప్పటికే సెల్ఫ్ ఫైనాన్సు కోర్సులతో చచ్చిపోతున్నాము. కాబట్టి ఆ రకమైన ఆలోచన చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, నల్గొండ జిల్లాకు యూనివర్శిటీని శాంక్షన్ చేసి, అది కూడా నల్గొండ జిల్లా హెడ్ క్వార్టర్సులో నిర్మాణం చేపడుతున్నందుకు, ముఖ్యంగా మా నల్గొండ జిల్లాకు ఎన్నో సంవత్సరాలు ఎదురు చూసిన తర్వాత ఈ యూనివర్శిటీని ఇస్తున్నందుకు ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, మా జిల్లా మంత్రి జానా రెడ్డి గారికి, ఉన్నత విద్యా శాఖా మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అయితే, ఆ మధ్య కాలంలో నల్గొండ, మహబూబ్ నగర్ ఈ 2 జిల్లాలకు ఒక యూనివర్శిటీ అన్నప్పుడు అది దేవరకొండ నియోజక వర్గానికి వస్తుందని ఆశపడ్డాము. ఎందుకంటే అది రెండు జిల్లాలకు బార్డరు. దేవరకొండలో వస్తే ట్రైబల్ ఏరియాకు హెల్ప్‌ఫుల్‌గా ఉంటుందని భావించాము. అది రెండు జిల్లాలకూ కాకుండా నల్గొండ హెడ్ క్వార్టర్సులో వచ్చినందుకు చాలా సంతోషం . యూనివర్శిటీ శాంక్షన్ ఇచ్చారు. ప్లేస్ ఐడింటిఫై చేశారు. మిగిలిన భూమి 200 ఎకరాల చిల్లర ఎక్వైర్ చేయాల్సిన అవసరం ఉంది. దానికి డబ్బు ఎలాట్ చేసి త్వరగా ల్యాండు ఎక్విజిషన్‌తోబాటు ఒక టైం బౌండు ప్రోగ్రాంతో దానిని పూర్తి చేస్తే బాగుంటుందని భావిస్తున్నాము.

ఎడ్యుకేషన్ మీద మాట్లాడే అవకాశం ఇప్పుడు లేదు. అయినా, దేవరకొండ ప్రాంతంలో ఎమ్.కె.ఆర్ డిగ్రీ కాలేజి ఉంది. అది పూర్తిగా విద్యా కమిటీ, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో నడుస్తున్న పెద్ద కాలేజీ. ఈ మధ్య కాలంలో 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ చేసుకున్నప్పుడు జానా రెడ్డి గారు కళాశాలకు వచ్చారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు దేవర కొండకు వచ్చినప్పుడు ఈ కాలేజీలో బిఎస్‌సి సైన్సు గ్రూపును

శాంక్షన్ ఇచ్చారు. గ్రూపు శాంక్షన్ ఇచ్చారు గాని పోస్టులను శాంక్షన్ చేయలేదు. అనేక సార్లు దీనిని మంత్రి గారి దృష్టికి తెచ్చాము. కళాశాలకు సంబంధించి గ్రూప్ శాంక్షన్ ఇచ్చి, పోస్టులను శాంక్షన్ చేయకపోతే చాలా ఇబ్బందిగా ఉంది. దానిని మినిష్టరు గారు పరిశీలించి మా రెండు నియోజక వర్గాలకు సంబంధించిన ఈ డిగ్రీ కాలేజీకి దయతో సైన్సు పోస్టులను మంజూరు చేయించాలని మనవి.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత): అధ్యక్షా, నల్గొండ జిల్లాకు విశ్వ విద్యాలయాన్ని ఇవ్వాలనే ప్రతిపాదనను ఇచ్చినందుకు మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే, ఒక విషయం . ఒక మనిషి ఆరోగ్యవంతుడా కాదా అని తెలుసుకోవాలంటే అతని గుండెను పరీక్షిస్తారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందిందా లేదా అనేది అక్కడి విద్యా శాతాన్ని పరిశీలించి చెబుతారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రతిపాదనను తీసుకు వచ్చారు. అందుకు గౌ. ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు ప్రత్యేకంగా చెబుతున్నాను.

చీకటిగా ఉందని దిగులు పడుతూ కూర్చోవడం కంటే ప్రయత్నించి ఒక చిన్న దివ్వెను వెలిగించాలని అన్నారు. అలాగే, అందరూ తెలంగాణా వెనుకబడి పోయిందని గోల చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా ఎవరు తెలంగాణా అభివృద్ధికోసం ప్రయత్నించారో ఆలోచించండి. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు తెలంగాణా మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి సాగునీటి ప్రాజెక్టులతోబాటు అన్ని రంగాలనూ అభివృద్ధి చేస్తున్నారు. దానిలో భాగంగానే విద్య మీద కూడా కాన్‌సెంట్రేట్ చేసి విశ్వ విద్యాలయాన్ని స్థాపిస్తున్నారు.

గౌ. ముఖ్యమంత్రి గారు గత సంవత్సరం చెప్పారు, నల్గొండతోబాటు, మహబూబ్ నగర్‌కు కూడా ప్రత్యేకంగా ఒక విశ్వ విద్యాలయాన్ని ఇస్తామని. నేను ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా రిక్వెస్టు చేసేది, ఈ రోజు ఇలా నిలబడి ఈ విశ్వ విద్యాలయం గురించి కృతజ్ఞతలను ఏ విధంగా తెలియజేస్తున్నామో, అదే విధంగా వచ్చే సంవత్సరం మాకు మళ్లీ అవకాశం ఇచ్చి మహబూబ్ నగర్‌కు ఒక విశ్వ విద్యాలయాన్ని ఇచ్చినందుకు మేము కృతజ్ఞతలు చెప్పాలి.

ఇంత పెద్ద విశ్వ విద్యాలయాన్ని స్థాపిస్తున్నారు. మా అమరచింత నియోజక వర్గంలో ప్రభుత్వపరంగా ఒక్క డిగ్రీ కాలేజి కూడా లేదు. మంత్రి గారు దానిని దృష్టిలో ఉంచుకుని మాకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను. కాని ఒకటి. బడ్జెటులో పూర్తి స్థాయిలో నిధులు లేకుండా మనం ఏదో చేతిలో కలం ఉంది కదా అని యూనివర్శిటీ ఇచ్చేస్తే లాభం లేదు. కోఠీ మహిళా కళాశాల ఒక ప్రిస్టేజియస్ మహిళా పి.జి. కళాశాల. ఉస్మానియా యూనివర్శిటీలో రాష్ట్ర రాజధాని నడిబొడ్డున ఉన్న ఈ కాలేజీలో బోధనేతర సిబ్బంది లేరు. డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలల్లో బోధనేతర సిబ్బందిని, బోధనా సిబ్బందిని భర్తీ చేయకుండా సంవత్సరాల తరబడి జాప్యం చేస్తున్న పరిస్థితి ఉంది. ఎయిడెడ్ కాలేజీలకు అయితే దిక్కూ దివాణం లేదు. ఈ రోజు మహిళా కళాశాలలో కాళ్లు లేని మంచాలు, తలుపులు లేని బాత్ రూములు, వెలగని దీపాలు, పాచి తీయని వాటర్ ట్యాంకులు ఉన్నాయి. కనీసం రూ. 20 వేలు పెట్టి ఫిల్టర్ ట్యాంకులను ఇవ్వలేని పరిస్థితి ఉంది. దుమ్మూధూళీ కొడుతూ 30 సంవత్సరాల దినుసుల

బాక్సులు హాస్టలులో ఉన్నాయి. కొత్త యూనివర్శిటీలు పెడుతూ చంకలు కొట్టుకోవడం కాదు. వాటిని పటిష్టం చేయాలి. కావలసిన నిధులు ఇవ్వాలి. అప్పుడే యూనివర్శిటీలు బాగు పడతాయి. అప్పుడే వెనకబడిన ప్రాంతాలు బాగుపడతాయి. ప్రభుత్వం ఆ విధంగా ఆలోచించాలి.
రా . 8 . 10

శ్రీ పి . శశిధర రెడ్డి : స్పీకర్ సర్, మిత్రులు కిషన్‌రెడ్డిగారు తెలంగాణా వెనుకబడిన ప్రాంతానికి వచ్చిన యూనివర్సిటీ విషయంలో హర్షించాలని ఆశిస్తున్నాను . అది వారికే వదిలిపెడుతున్నాను . ఏది ఏమైనా తెలంగాణా ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు కేవలం ఇందిరమ్మ పథకం పెట్టడమే కాదు, ప్రాజెక్టులు కట్టడమే కాదు తెలంగాణా ప్రాంత విద్యాభివృద్ధి గురించి ప్రత్యేకంగా కంకణం కట్టుకున్న విషయం మరొకసారి దీనిద్వారా విదితం అవుతుందా లేదా అని మీద్వారా సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాను . వెనుకబడిన తెలంగాణా ప్రాంతానికి నిజామాబాద్ జిల్లాలో మరొక యూనివర్సిటీ ఇచ్చిన విషయం మరొకసారి గుర్తు చేస్తున్నాను . కమిటీ రికమండేషన్స్ ద్వారా కొత్త కొత్త యూనివర్సిటీలను .......సార్ వెనుక బడిన మెదక్ జిల్లానుండి వచ్చిన వ్యక్తిని . తెలంగాణా గురించి, తెలంగాణాలో వున్న విద్యావకాశాల గురించి పాటుపడుతున్న ప్రభుత్వాన్ని అభినందించాల్సిన అవసరం ఉందా లేదా ? విద్యారంగాన్ని అనేక ప్రాంతాలకు విస్తరించే విషయంలో మరీ ముఖ్యంగా ఎడ్యుకేషన్ అనేది పేదప్రజల ఆర్థిక జీవన ప్రమాణస్థాయి పెంచేవిధంగా ఉండాలి . దానివలన ఎడ్యుకేషన్ రేటు పెరిగి ఆ ప్రాంతాలలో అధికంగా ఉద్యోగాలు వచ్చి తద్వారా కొనుగోలు శక్తి పెరుగుతుంది, ఆ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందనే విషయం మంత్రిగారికి తెలియజేస్తూ, మీద్వారా, రాష్ట్రంలో ఉండే అన్ని వెనుకబడిన ప్రాంతాలకు, ప్రతి జిల్లాకు ఒక యూనివర్సిటీ స్థాపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది . మానవ వనరుల అభివృద్ధికి ఈ యూనివర్సిటీలు ఎంతో దోహద పడతాయి . విశ్వవిద్యాలయాలు నిరుద్యోగ ఉత్పత్తి కర్మాగారాలు కారాదు . జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు ఈ విశ్వవిద్యాలయాల్లో పెట్టాలని మీద్వారా మంత్రిగారిని కోరుతూ దీనిని పూర్తిగా సమర్థిస్తున్నాను .

శ్రీ ఎం . ఎ గఫూర్ : స్పీకర్ సర్, నల్గొండలో యూనివర్సిటీ పెట్టడం హర్షణీయమే . మేము బలపరుస్తున్నాము . మా నాయకుడు మాట్లాడారు . నా బాధ ఏమిటంటే గవర్నమెంట్‌కు ఒక పాలసీ ఉండాలి . 2005 లో ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఏర్పాటుచేశారు . వారు మూడుచోట్ల రికమండ్ చేశారు, పెట్టారు . మళ్లీ ఒకటి ఇక్కడ పెడుతున్నారు . జిల్లాల మధ్య వివాదాలు వస్తున్నాయి . నేను కర్నూలు ను రిప్రజెంట్ చేస్తున్నాను . మా దగ్గర సమస్య ఏమిటంటే విద్యార్థులు ఆందోళనతో ఉన్నారు . చాలా పెద్ద యాజిటేషన్ నడుస్తుంది . అక్కడ పిజి సెంటరు పెట్టి 20 సంవత్సరాలయింది . కర్నూలు ఒకప్పుడు రాజధానిగా ఉంది . నిర్లక్ష్యం చేయబడుతున్నది . ఎవరు పైరవీ చేస్తే వారికే ఇస్తారా ? ప్రభుత్వం సైంటిఫిక్ దృష్టితో పోతుంటే మేము కూడా సమర్థిస్తాము . అట్లా కాకుండా ..........

CHAIRMAN: You need to represent to the Hon'ble Minister. Definitely he will consider.

శ్రీ ఎం . ఎ గఫూర్ ః ఎవరు రిప్రజెంట్ చేసుకుంటే, ఎవరు పైరవీ చేసుకుంటే, ఆ విధంగా ఉండకూడదని అంటున్నాను . నేను చెప్పేదేమిటంటే, ఏ జిల్లాలో ఎన్ని కాలేజ్‌లు ఉన్నాయి ? ఎక్కడ అవసరం ఉందో మరొకసారి పరిశీలించండి . నల్గొండ వెనుకబడిన ప్రాంతం, మహబూబనగర్ చాలా వెనుకబడిన ప్రాంతం అక్కడ ఇవ్వండి . జిల్లాకు ఒక యూనివర్సిటీ పెట్టండి . కర్నూలులో పెద్ద యాజిటేషన్ నడుస్తుంది . మంత్రిగారు ఆయన రాయలసీమకు ఇంతవరకు రాలేదు . రాయలసీమ వారి బాధలు ఎట్లా తెలుస్తాయి ? తెలంగాణా వెనుకబడిన ప్రాంతం కాబట్టి ఇవ్వాలి . దయచేసి ప్రభుత్వాన్ని కోరేది నల్గొండకు ఇవ్వండి, మహబూబ్ నగర్‌కు ఇవ్వండి, కర్నూలులో కూడా పెట్టండి . ఒక పాలసీ పెట్టుకుని ఇవ్వండి . కర్నూలు యూనివర్సిటీ గురించి చెబితే మంచిది . అక్కడ 28 సంవత్సరాలుగా పిజి సెంటరు ఉంది . అక్కడ ల్యాండ్ ఉంది . శ్రీలంకలో ఒక సెంటరు ఉంది అది నడవడంలేదు . అది కర్నూలుకు మార్చి, యూనివర్సిటీగా చేస్తే మీకు మంచిపేరు వస్తుంది . దయచేసి పరిశీలించాలని కోరుతున్నాను .

శ్రీ పేర్ని వెంకటరామయ్య (బందరు) ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాలు, 1991 చట్టానికి ప్రభుత్వం చేపట్టిన సవరణలు బలపరుస్తూ, ఈ రోజు కాలేజెస్ సంఖ్య పెరిగిపోవడం, చదువుకునే వారి సంఖ్య పెరగడం, విశ్వవిద్యాలయాలను వికేంద్రీకరించడం ద్వారా ఏదైతే యాజమాన్యం కోటా ఇబ్బందికరమైన పరిస్థితులను తొలగించి, విద్యావ్యాప్తికి దోహదపడే బిల్లును బలపరుస్తూ, ఈ చట్టంలో ఎక్స్‌పర్ట్స్ కమిటీని నియమించి తద్వారా వారి సూచనల మేరకు నిజామాబాద్‌లో కడప, రాజమండ్రిలలో విశ్వవిద్యాలయాలు ఏర్పాటుచేయడం మంచిది . విద్యావ్యాప్తకి చేపట్టే చర్యలు ముదావహం . నల్గొండ జిల్లాలో విద్యావ్యాప్తికి కొత్త యూనివర్సిటీ పెట్టడాన్ని బలపరూస్తూ ఎక్స్‌పర్ట్స్ కమిటీలో చిన్న లోపాలు నాగార్జున యూనివర్సిటీకి కూడా ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి . కాలేజ్ యాజమాన్యం ఇబ్బంది ఉంటుంది కాబట్టి కృష్ణా యూనివర్సిటీ కృష్ణాజిల్లాలో ఏర్పాటుచేయాలి, దానిని పరిశీలించి కృష్ణాజిల్లాకు కృష్ణా యూనివర్సిటీ విషయం పరిశీలించాలని కోరుతున్నాను .

CHAIRMAN: There is an overall demand for universities from each district.

శ్రీ డి . శ్రీధర్‌బాబు (మంథని) ః స్పీకర్ సర్, ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ ఎమెండ్‌మెంట్ బిల్‌ను మేము పూర్తిస్థాయిలో బలపరుస్తూ ఈనాటి చర్చను మరి కనీసం రెండుగంటల సమయం ఇస్తే బాగుండేది . ఎందుకంటే రాక రాక యూనివర్సిటీలు శాంక్షన్ చేయించిన ఘనత గౌరవ ముఖమంత్రిగారు డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి ప్రత్యేక చొరవతో ఇస్తూ వుంటే పెద్దలు కిషన్‌రెడ్డిగారు , యూనివర్సిటీ ఇస్తే సరిపోదు, చంకలు గుద్దుకుంటే సరిపోదు అని చెప్పడం చాలా విచారకరం . ఒక ప్రయత్నం చేస్తున్నాము . ఆ ప్రయత్నంలో లోపం లేకుండా ఈనాడు విద్యావ్యవస్థను మెరుగుపరచడానికి ప్రత్యేకంగా గుండెమీద చేయివేసుకుని టిఆర్ఎస్ వాళ్లు జవాబు ఇవ్వాల్సిన అవసరం ఉంది . 10 సంవత్సరాలలో ఒక్క యూనివర్సిటీ కూడా శాంక్షన్ చేయించలేని ఘనత బిజెపి, టిడిపి సంకీర్ణ ప్రభుత్వానికి ఉంటే, గత మూడు సంవత్సరాలలో తెలంగాణా యూనివర్సిటీ నిజామాబాద్, నల్గొండలో మరొక యూనివర్సిటీ, ఆదిలాబాద్‌లో మెడికల్ కాలేజ్, కరీంనగర్‌లో జెఎన్‌టియు కాలేజ్, మెదక్‌కు ఐ ఐ టి స్థాపనకు కృషిచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారిది అని గుర్తిస్తారని ఆశించాము . పూర్తిస్థాయిలో ప్రశంశిస్తారని ఆశించాము .

ఎప్పుడూ అనుమానమే . యూనివర్సిటీ పెట్టారంటే నడుస్తుందో లేదో అంటున్నారు . యూనివర్సిటీకి రు . 10 కోట్లు కేటాయింపు ఇచ్చింది . గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్ కు పూర్తిస్థాయిలో ప్రశంశలు పలికి తెలంగాణా ప్రాంత ప్రజలపైన మంచి మనసుతో బలపరుస్తారని అనుకున్నాను . చాలా విచారకరం . రాబోయే కాలంలో కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది . తెలంగాణా అభివృద్ధి విషయంలో విద్యా వ్యవస్థలో విద్యాభివృద్ధి విషయంలో ఆదిలాబాద్‌లో 21 సెంచరీ గురుకుల వ్యవస్థను ఏర్పాటుచేస్తున్నారు . ప్రతిజిల్లాకు యూనివర్సిటీ ఏర్పాటుచేయాలనే ఆలోచన కూడా మా ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారికి దక్కుతుందని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను .

శ్రీ కొండ్రు మురళి (చింతలపూడి) : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ 1991 బిల్‌ను నేను పూర్తిగా బలపరుస్తున్నాను . అదేవిధంగా డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు వచ్చిన వెంటనే కోస్టల్‌లో రాజమండ్రికి ఒక యూనివర్సిటీ ఇవ్వడం జరిగింది . ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు చాలా వెనుకబడి ఉన్నాయి . ఆంధ్ర యూనివర్సిటీ ఉన్నా చాలా ఇబ్బంది పడుతున్నారు . ఎప్పటినుండో శ్రీకాకుళంలో ఉన్న పిజి సెంటరును యూనివర్సిటీగా మార్చాలని ఆ పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు . జెఎన్‌టియు కాలేజి ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు చెప్పకుంటూ, శ్రీకాకుళంలో ఉన్న పిజి సెంటరును ఖచ్చితంగా యూనివర్సిటీ చేయాలని కోరుకుంటూ అందుకు తగుచర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

రా.8.20

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : అధ్యక్షా, దాదాపు 10 మంది సభ్యులు ఈ బిల్లుపై మాట్లాడి, అందరూ కూడా నల్గొండలో యూనివర్సిటీని స్థాపించేందుకు హర్షం వ్యక్తం చేయడం, ఈ బిల్లును బలపరుస్తూ మాట్లాడడం చాలా సంతోషదాయకమైనది, అందరికీ నా హృదయపూర్వక అభినందనలు, ధన్యవాదాలు. రాజేందర్ గారూ, నరసింహయ్య గారూ హ్యూమన్ రిసోర్సెస్‌ను డవలప్ చేయించాలని చెప్పారు. వాటి ఆవశ్యకతను ఈ ప్రభుత్వం గుర్తించింది కాబట్టే, గత సంవత్సరం 3 యూనివర్సిటీలనూ, ఈ సంవత్సరం ఇంకొక యూనివర్సిటవీని, మొత్తం కలిపి 4 యూనివర్సిటీలను నెలకొల్పడం జరిగింది.

ఇవే కాకుండా వేదిక్ యూనివర్సిటీను తిరుపతిలో పెట్టాము. వెటర్నరీ యూనివర్సిటీని తిరుపతిలోనే స్టార్ట్ చేసాము. ఈ సంవత్సరం హార్టికల్చర్ యూనివర్సిటీను తాడేపల్లి గూడెంలో స్టార్ట్ చేయడానికి ఈ ప్రభుత్వం ముందుకు వస్తోంది. హ్యూమన్ రిసోర్సెస్‌ను డవలప్ చేయించాలని, యువతకు మంచి సదుపాయాలను కల్పించాలని, జాబ్ ఆపర్‌ట్యునిటీస్ ఎక్కువగా వుండాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. మనకు స్వాతంత్యం వచ్చినప్పటి నుండీ మన రాష్ట్రంలో కేవలం మూడే మూడు యూనివర్సిటీలు వుండగా, ప్రప్రధమంగా, 1956లో మన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత, మన వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత 6 యూనివర్సివటీలను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది.

7వ యూనివర్సిటీ అయిన హార్టీకల్చర్ యూనివర్సిటీ త్వరలో రాబోతోంది. అటువంటి ముందు చూపు వున్న ప్రభుత్వం వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం కాబట్టి హ్యూమన్ రిసోర్సెస్ డవలప్‌మెంట్ కోసం

ప్రత్యేకమైన చర్యలను తీసుకుంటోంది. రిక్రూట్‌మెంట్ లేకుండా యూనివర్సిటీలు వున్నాయని చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత యూనివర్సిటీలు అన్నిటిలో అన్ని కార్యక్రమాలూ ఆగిపోయాయి, 50 శాతం మంది స్టాఫ్ మాత్రమే వున్నారు, ఇప్పుడు ఇవ్వకపోతే ఈ స్టాఫ్‌ను రిక్రూట్ చేయకపోతే, ప్రొఫెసర్ పోస్టులను ఫిలప్ చేయకపోతే రీసెర్చ్ వర్క్ దెబ్బ తింటుందనే ఉద్దేశ్యంతో అన్ని యూనివర్సిటీల నుంచీ కమిటీలను పంపించి దాదాపుగా 1000 పోస్టులు నింపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ విధంగా వేకెన్సీలను ఫిలప్ చేయడం జరుగుతోంది.

కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ చంకలు ఎగరేసుకుంటూ యూనివర్సిటీలను ఇవ్వడం కాదు, వాటికి కావలసిన సదుపాయాలను, సిబ్బందిని కూడా ఇవ్వాలని అన్నారు. యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ఎంతగా చంకలు ఎగరేసామో, వాటికి కావలసిన బోధన, బోధనేతర సిబ్బందిని, ఇతర మౌలిక సదుపాయాలను ఇవ్వడానికి కూడా అంతగానూ చంకలు ఎగరేస్తాము, వాటికి నిధులను ఇవ్వడానికి కూడా అంతగానూ చంకలు ఎగరేస్తాము. కోఠి వుమన్స్ కాలేజ్ సంఘటన గురించి చెప్పారు. దాని గురించి ఈ ప్రభుత్వం స్పందించింది, అన్ని చర్యలూ తీసుకోవడం జరిగింది. అక్కడ కావలసిన స్టాఫ్‌ను వేసుకునేందుకు గాను పర్మిషన్ ఇవ్వడం, అవుట్‌సోర్సింగ్ మీద భర్తీ చేయడానికి పర్మిషన్ ఇవ్వడం జరుగుతోంది. ఈ రకంగా కార్యక్రమాలను తీసుకుంటున్నాము.

డిగ్రీ కాలేజీల గురించి ప్రస్థావిస్తూ, దేవరకొండ డిగ్రీ కాలేజ్‌కు మంత్రిగారు వెళ్లారా అని అడిగారు. తప్పకుండా ఆ కాలేజ్ పరిస్థితిని పరిశీలించిన తరువాత నిర్ణయం తీసుకుంటాము. కొత్త కాలేజ్ గురించి అడిగారు, ప్రస్తుతం ప్రభుత్వానికి కొత్త కాలేజ్ ఇచ్చే ఆలోచన లేదు. వున్న కాలేజ్‌నే డవలప్ చేయడం జరుగుతుంది. నాలెడ్జ్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం మన ప్రధాన మంత్రి గారు మొత్తం మన దేశంలో 1500 యూనివర్సిటీలు వుండాలని అన్నారు. అన్ని యూనివర్సిటీలను మన రాష్ట్రంలో పెట్టగలిగే పరిస్థితులలో మన ప్రభుత్వం లేదు. 15 శాతం యువత మనకు హయ్యర్ ఎడ్యుకేషన్‌లో రావాలని ఆ రిపోర్ట్‌లో అన్నారు. దానికి అనుగుణంగానే మన రాష్ట్రానికి సంబంధించి 8.5 శాతంగా వున్న హయ్యర్ ఎడ్యుకేషన్‌ను రాబోయే కాలంలో 12 శాతానికి తీసుకువెళ్లడానికి అన్ని ప్రయత్నాలనూ ప్రభుత్వం చేస్తున్నది. ఆ కార్యక్రమంలో భాగంగానే కళాశాలలను కాని, యూనివర్సిటీలను కాని ఏ విధంగా పెంచడానికి అవకాశం వుందో, ఆ విధంగా పెంచేందుకు అన్ని రకాల చర్యలనూ తీసుకొంటుంది.

గఫూర్ గారు మాట్లాడుతూ, అన్ని ప్రాంతాలలోనూ యూనివర్సిటీలు ఏర్పడుతున్నాయి, కర్నూలు జిల్లా గురించి ఏమీ చెప్పలేదని అన్నారు. ఆ విధంగా అడగడం పద్ధతి కాదు. ఎక్కడో ఒక చోట మొదలు పెట్టాలి కాబట్టి అక్కడ మొదలు పెట్టాము. రీజినల్ ఇంబాలెన్సెస్ లేస్తున్నాయని చెబుతున్నారు. ఫేజ్డ్ మానర్‌లో, పరిస్థితులకు అనుగుణంగా ఏ ఏ పరిస్థితులలో పెట్టాలో, ఏ ఏ ఏరియాలలో డవలప్ చేయాలో ప్రభుత్వం తప్పకుండా పరిశీలించి, అన్ని చర్యలనూ తీసుకుంటుందని, ఫేజ్డ్ మానర్‌గా తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తూ, ఈ బిల్లును సపోర్ట్ చేసినందుకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి (కందుకూరు) : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తూ, ఒకటి రెండు విషయాలను తెలియపరచాలి. వాస్తవంగా ఈ బిల్లు ఉగాది పచ్చడి లాంటిది. నల్గొండ

జిల్లా వంటి వెనుకబడిన ప్రాంతంలో యూనివర్సిటీ ఇవ్వాల్సిందే. అది తీపి వార్త. కాని 3 జిల్లాలకు సంబంధించి, ప్రకాశం జిల్లా పేరు ఎక్కడా కనిపించలేదు. ఇది చేదు వార్త. కడప జిల్లాకు ఇచ్చారు, అది శుభ పరిణామం, అభినందించదగినది. నల్గొండ వారు సాధించారు. అయితే ఈ యూనివర్సిటీలకు అన్నిటికీ నిధులను సమకూర్చవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద, ఆర్థిక శాఖ మీద, మరీ ముఖ్యంగా ఆర్థిక శాఖా మాత్యుల మీద వుంది. కాని వారు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రకాశం జిల్లాలో మాత్రం యూనివర్సిటీ లేకపోవడం శోచనీయం, వచ్చే సంవత్సరమైనా యూనివర్సిటీని అక్కడ స్థాపించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇటీవలి కాలంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఒక కమిటీని వేస్తే, యూనివర్సిటీల సంఖ్యను పెంచాలని ప్రతిపాదన చేయడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని మన ప్రియతమ ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ యూనివర్సిటీలను నెలకొల్పే ప్రయత్నం చేస్తున్నారు. అందుకనే ప్రతి జిల్లాలో ఒక యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా వెనుకబడిన జిల్లా అయిన ప్రకాశం జిల్లాలో ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి మా మంత్రి గారు కృషి చేస్తారని, మంత్రిగారు దీనిని దృష్టిలో వుంచుకోవాలని కోరుతున్నాను.

CHAIRMAN: I think the Hon'ble Minister for Finance is reacting.

శ్రీ కె.రోశయ్య : మిత్రులు మహీధర్ రెడ్డి గారి కోరికను పరిశీలించవలసిందే. గవర్నమెంట్ ఒక ఫేజ్డ్ మానర్‌లో ఇవ్వడం జరుగుతుంది. ఒక మెడికల్ కాలేజీను ఈ సంవత్సరం ప్రకాశం జిల్లాలో ఇవ్వడం జరిగింది. కాబట్టి ఒకటి తరువాత మరొకటి ఫేజ్డ్ మానర్‌లో వస్తాయి. తప్పకుండా భవిష్యత్తులో మనం ఒక ప్రయత్నం చేసి సాధించుకుందాము.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : మంత్రి గారు మాట్లాడుతూ, మా ప్రాంతం గురించి నేను అడిగినట్లుగా చెప్పారు. నేను చెప్పింది ఏమిటంటే, మీరు ఇస్తున్నది అశాస్త్రీయంగా వుంది, మీరు ఎక్స్‌పర్ట్‌ల కమిటీ వేసారు, ఆ ఎక్స్‌పర్ట్‌ల కమిటీ రిపోర్ట్ ప్రకారం మీరు 3 యూనివర్సిటీలను ఇచ్చారు, నాల్గవది కూడా దాని ప్రకారమే ఇస్తున్నామని చెప్పడం లేదు. రిపోర్టు గురించి చెప్పకుండా, ఏ ప్రాతిపదికన ఇస్తున్నారో చెప్పకుండా ఇచ్చేస్తున్నామని చెబుతున్నారు, ఇది మంచి పద్ధతి కాదు. మేము చెప్పేది జిల్లాకొకటి ఇవ్వండి. లేదంటే స్టడీ చేయించి, ఆ ప్రకారం ఇవ్వండి. అట్లా కాకుండా మంత్రి గారు మాకు అవగాహన లేదనే పద్ధతిలో మాట్లాడడం మంచి పద్ధతి కాదు.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను నల్గొండలో పెడుతున్న విశ్వవిద్యాలయాన్ని స్వాగతిస్తున్నాను. మనం ఇక్కడ ఏదైనా ఒక చట్టాన్ని చేస్తున్నపుడు దానికి సంబంధించిన పూర్వాపరాలను గురించి చర్చించవలసిన బాధ్యత వుంది. మీరు యూనివర్సిటీ పెడుతున్నారు. దానికి స్వాగతం పలుకుతున్నాను. అనేక డిగ్రీ కళాశాలల్లో, అనేక యూనివర్సిటీలలో సంవత్సరాల తరబడి బోధన, బోధనేతర సిబ్బందిని రిక్రూట్ చేయకుండా, కావలసిన డబ్బులు ఇవ్వకుండా మనం తగ్గించుకుంటూ వస్తున్నాము. ఆ విషయం గురించి ఆలోచన చేయాలి. విప్ గారు ఒక మాట చెప్పారు. బి.జె.పి. ఏమి చేసిందని అన్నారు. అప్పటి మా ప్రభుత్వం యొక్క ముందు చూపు కారణంగా రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు ఇవ్వడం జరిగింది. ఎం.బి.ఎ. కాలేజీలను ఇవ్వడం జరిగింది.

CHAIRMAN: Why are you deviating from what he has mentioned?

శ్రీ జి.కిషన్ రెడ్డి ః సర్, నేను ఏమైనా తప్పు మాట్లాడానా ? నేను ఒకటే విషయం మాట్లాడతాను. ఈ రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ డవలప్ అవుతుందని ముందే ఊహించి అనేకమంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లను రూపొందించడం జరిగింది. 270 ఇంజనీరింగ్ కాలేజీలకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది.

రా.8.30

మెడికల్ కాలేజీలు, ఎం.సి.ఏ.,కాలేజీలు, ఎం.బి.ఏ కాలేజీలు ఇచ్చాము. లిబరల్‌గా ఇచ్చాము కాబట్టి ఆంధ్రప్రదేశ్ యావత్ భారతదేశంలో నంబర్ వన్‌గా మారింది.

శ్రీ ఇ. రాజేందర్ః గౌరవ విప్‌గారు నా మాటలు విన్నట్లు ఉన్నారు. మొదటి మాట నేను ప్రభుత్వాన్ని అభినందించాను. నాది తెలంగాణా అయినా, మంచిని మంచిఅనీ, చెడుని చెడుఅని అంటాను. మొదటి నుండి చెబుతున్నాను. కాలేజీలకు అనుగుణంగా ప్రతి జిల్లాకు తప్పకుండా యూనివర్సిటి ఇవ్వాలని అంటున్నాను. నా పర్సనల్ రిక్వెస్ట్ ఏమంటే, నేను కొత్త ఎం.ఎల్.ఏని. మా జిల్లా గౌరవ శాసనసభ్యులు రత్నాకరరావుగారితో గౌరవ మంత్రిగారిని కలిసాము. మా వద్ద మూడు జూనియర్ కాలేజీలు ఉన్నాయి. అయితే ఎక్కడా బిల్డింగ్స్ లేవు. మూడింటికి అప్లికేషన్స్ పెడితే నా ఒక్కదానికే వారు ఇవ్వలేదు. ఆర్.ఎస్.పై క్రింద మొన్ననే డబ్బులు వస్తే, ఒక్కొక్క కాలేజీకి రు.10,00,000 చొప్పున రు.30,00,000 ఇచ్చారు. పిల్లర్స్ వేసి పని ప్రారంభం చేశాము.

ఛైర్మన్ః మంత్రిగారికి రిప్రజెంట్ చేసుకోండి.

శ్రీ ఇ. రాజేందర్ః రిప్రజెంట్ చేశాము. కాలేదు.

( అంతరాయం )

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుః తప్పకుండా అందరూ బిల్లును పాస్ చేయాలని కోరుతున్నాను. ఇందాకే అన్ని విషయాలు చెప్పడం జరిగింది.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2007 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CHAIRMAN: I shall now put the clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI P.VENKATESWARA RAO: Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2007 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2007 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, i.e., Thursday, the 29th March, 2007.

(The House adjourned at 8.32 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 29th March, 2007.